17-12Pg1exHMNWJQER:Layout 1 1/1/02 6:02 AM Page 1

సాహితీ గవాక్షం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM,,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-12-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 317, పేజీలు : 16 వెల : 8.00

**కేరళలో మళ్లీ పెరుగుతున్న కరోనా** 5లో

**భద్రతా వైఫల్యం కేసు: ఆరోనిందితుడు అరెస్టు**

# వ్యవసాయ మహిళా కూలీల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు

## ● కేన్సర్ బాధితులకు అపరిమిత వైద్య సేవలు ● మహిళల్లో రక్తహీనత నివారణ కార్యక్రమం ● ప్రతి గ్రామంలో 'విలేజ్ క్లినిక్'లు: సిఎం జగన్



**విజయవాడ, డిసెంబరు16, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయకూలీ మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధను తీసుకుంటున్నట్లు సిఎం జగన్ తెలిపారు. ఆ దిశలో అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రయోజనాలు వారికి అందాలని అధికార యంత్రాంగానికి సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు. స్త్రీలల్లో, శిశువుల్లో ఉన్న కీలక ఆరోగ్యసమస్యలను పరిష్కరించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గ్రామాల్లో వ్యవసాయ మహిళా కార్మికుల ఆరోగ్య సమస్యలను గుర్తించి అందుకు తగినట్లు వైద్యం సహాయక చర్యలను అందించేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టింది. వీరిలో కేన్సర్ వంటి సమస్యలున్న వారిని గుర్తించడానికి గ్రామ స్థాయి నుంచే స్క్రినింగ్ పరీక్షలను అందుబాటులోకి తెస్తోంది. వారికి పరిమిత లేకుండా ఉచితసేవలు అందిస్తోంది. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందరికి రూ.25లక్షల వరకు ఉచిత సేవలు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో అంతకు మించిన వైద్యసేవలను అందించాలన్న లక్ష్యం ప్రభుత్వానిది. ఇప్పటికే క్యాన్సరును గుర్తించిన వారికి రూ.27లక్షల వరకు వైద్యసేవలను ప్రభుత్వం అందించిన పరిస్థితులున్నాయి. ఉచిత వైద్యసేవలకు పరిమితిని పెంచినప్పటికి అంతకు మించి కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం వైద్యసేవలు ఉచితంగా అందిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయరంగంలోను, పాడిరంగంలోను మహిళల పాత్ర కీలకంగా ఉంటుంది.

ఆరోగ్యపరంగా గమనించినప్పుడు వ్యవసాయ కార్మిక మహిళల్లో అనారోగ్య సమస్యలను గుర్తించారు. వారిని దృష్టిలో ఉంచుకుని సిఎం జగన్ ప్రతి గ్రామంలో విలేజీ క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చారు. వారికి ఫొలిక్‌యాసిడ్‌తో కూడిన మందులు అందజేస్తున్నారు. ఆరోగ్యకార్యకర్తలు ప్రతి ఇంటికి విధిగా వెళ్లి వైద్యసేవలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ అంశానికి సంబంధించి గ్రామీణ వైద్యసేవలు, మహిళలకు అందుతున్న వైద్య సర్వీసులు ఆరోగ్య పరీక్షలపై ఎప్పటి కప్పుడు తాజాగా నివేదికలను రూపొందించాలన్నారు, గత నివేదికల నాటికి, నేటి పరిస్థితులపై అవగాహన ఉండాలన్నారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీల్లో అత్యధికంగా కన్పించే రక్తహీనత పరిస్థితిని అధిగమించేందుకు చర్యలు చేపట్టింది. ఏడాదిలోగా రక్తహీనత అనే సమస్య ఉండకూడదని సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల గడువును నిర్దేశిస్తూ కీలకాదేశాలు జారీ చేసారు. స్త్రీల్లో రక్తహీనతతో పాటుగా ఎక్కువగానే కన్పిస్తున్న సర్వేకల్ కేన్సర్ నియంత్రణకు అన్ని విధాలుగా ≫2



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

# ప్రభుత్వంతో అంగన్‌వాడీల చర్చలు విఫలం

**కొనసాగుతున్న ఆందోళన**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** కనీస వేతనం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన శనివారం అయిదువ రోజు కొనసాగింది. అంగన్‌వాడీ కార్యకర్తల సంఘాల నాయకులతో ప్రభుత్వ మంత్రివర్గ ఉప సంఘం మరో పర్యాయం చర్చలు నిర్వహించింది. ఈ సందర్భంగా తమ వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీపై అంగన్వాడీ నాయకులు తేల్చి చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను వేతనాలను పెంచేది లేదని, సమీపంలో ఉన్న అంగన్‌వాడీలను ఒకే కేంద్రంగా విలీనం చేసి, కొత్తవారిని నియమించి నిర్వహిస్తామన్నారు. సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రుల బృందం స్పష్టం చేసింది. అంగన్‌వాడీలు సమ్మె విరమిస్తే సోమ, మంగళవారాల్లో మరో పర్యాయం చర్చలకు పిలుస్తామని, లేని పక్షంలో చర్చలు కుడా ఉండవని ప్రభుత్వం తెల్చిచెప్పింది. ≫2



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్. చిత్రంలో మంత్రి ముత్యాలనాయుడు, వైవి సుబ్బారెడ్డి

# 2025 డిసెంబరుకు 'భోగాపురం' సిద్ధం

## వేగంగా సాగుతున్న పనులు

**ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్రకే తలమానికం**

**రూ. 4750 కోట్లతో నిర్మాణం**

**మీడియాతో మంత్రులు అమర్నాథ్, ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి సుబ్బారెడ్డి**

**విజయనగరం డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఉత్తరాంధ్రకు తలమానికమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఉత్తరాంధ్ర నేతలు ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శనివారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించారు. రన్‌వే, టెర్మినల్, అప్రోచ్ రోడ్డు తదితర నిర్మాణ పనుల ప్రగతిపై జీఎంఆర్ ప్రతినిధులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి గుడివాడ మాట్లాడుతూ విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని 2025 డిసెంబరు నాటికి విమానాశ్రయం సిద్ధమవుతుందన్నారు. ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విమానాశ్రయాన్ని ప్రారంభిస్తారని స్పష్టం చేశారు. ఈ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సుమారు 2,203 ఎకరాలను జీఎంఆర్ సంస్థకు అప్పగించడం జరిగిందని 3.8 కిలోమీటర్ల రన్‌వేతో సుమారు 4,750 కోట్లతో నిర్మించడం జరుగుతుం ≫2

# అన్ని గ్రామాలలో 'సంకల్ప'యాత్రలు

## కేంద్ర పథకాలు లబ్ధిదారులకు అందడానికే ఈ కార్యక్రమం

## ప్రధాని మోడీ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు: కేంద్ర మంత్రి దేవుసిన్హ్ చౌహాన్



శనివారం కోడుమూరులో వికసిత భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న కేంద్రమంత్రి దేవుసిన్హ్ చౌహాన్

**కోడుమూరు,డిసెంబరు 16, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర కమ్యూనికేషన్ శాఖా మంత్రి దేవుసిన్హ్ చౌహాన్ అన్నారు. కోడుమూరులో భారీ స్థాయిలో నిర్వహించిన బిజెపి సంకల్ప యాత్రకు స్థానిక సర్పంచ్ భాగ్యరత్నకు పిలుపు లేక పోవడం గమనార్హం. దీంతో ఈ సమావేశంకు వచ్చిన సాక్షాత్ జాయింట్ కలెక్టర్ ఉన్నపటికీ తనకు ప్రొటోకాల్ కల్పించలేదని మండిపడ్డారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో నిర్వహించిన బిజెపి పార్టీ వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రిప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలను వంద శాతం లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలనే సంకల్పంతోనే తాము ఈ పర్యటనలు చేపట్టామన్నారు. గత నెల 25వ తేది నుంచి ఈ నెల 26వ తేది వరకు అన్ని గ్రామ పంచాయితీలలో జరిగే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా ప్రజలు మంచి లబ్దిచేకూరాలనే బిజెపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి నీరు ,విద్యుత్,రోడ్ల వంటి మౌళిక సదుపాయాలు కల్పనతో పాటు ఆయస్మాన్ భారత్ వంటి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ జిల్లాలో 484 గ్రామ పంచాయితీల్లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. అయితే ఇప్పటి వరకు 149 గ్రామ పంచాయితీలో నిర్వహించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని అందజేయడం జరిగిందన్నారు. జన్ ఔషద దుఖాణాలు ఏర్పాటు చేయడంద్వారా పేదలకు నాణ్యమైన మందలు అందజేస్తున్నామన్నారు. ఇందులో భాగమే ఆయుస్మాన్ భారత్ పథకం ద్వారా 5 లక్షల మందికి ఆరోగ్య రక్ష భీమాను అందజేశామన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి, సిఈవో నాసర్‌రెడ్డి, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, సిపివో హిమప్రభాకర్, డిపివో నగరాజునాయుడు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



డిజిపి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును అందుకున్న సిపి క్రాంతిరాణా టాటా

# సిపికి డిజిపి డిస్క్ అవార్డు

## రెండోసారి అందుకున్న వైనం

**విజయవాడ క్రైం,డిసెంబరు 16,ప్రభాతవార్త:** వరుసగా రెండవ సారి విజయవాడ పోలీస్ కమిషనర్ క్రాంతి రాణా టాటా డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును స్వీకరించారు. ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం, నగరంలో, దసరా, దీపావళి, బందోబస్తులు, నేరాలకట్టడికి ప్రత్యేక చర్యలు, మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు పాల్పడే వారిపైన కఠిన చర్యలు, సైబర్ నేరాలు, గంజాయి అక్రమ రవాణా అరికట్టడం, చెడు నడత కల్గిన వారిపై నగర బహిష్కరణలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ధర్నాలు, రాస్తారోకోలు తదితర అంశాలలో సిపి క్రాంతి రాణా టాటా ప్రతి ఒక్క అంశంపై తీసుకున్న ప్రత్యేక కార్యాచరణల వలన నగరంలో చోరీ కేసులు, కొట్లాట కేసులు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరుగు నేరాలు ఘణనీయంగా తగ్గాయి. నగరంలో చోరీ కేసులు త్వరగా ఛేధించి, చోరీ సొత్తును రికవరీ చేయడం, చేధించిన కేసుల్లో కన్విక్షన్ బేస్ట్ పోలీసింగ్ విధానం ద్వారా అధిక సంఖ్యలో శిక్షలు పడేలా చేయడం, రౌడీషీటర్లు, చెడు నడత కల్గిన వ్యక్తులపై నగర బహిష్కరణ, పిడి యాక్ట్‌లను అమలు చేయడంలో ఉక్కుపాదం మోపడం, చెడు నడత కల్గిన వారికి ప్రముఖులతో కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారిని మంచి మార్గంలోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించినందుకు గాను వివిధ విఐపి కార్యక్రమాలు, బందోబస్తులో ఎక్కుడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు ప్రణాళికలను వేయడంలో కీలక పాత్ర వహించిన సిపి క్రాంతి రాణాటాటాను వరుసగా రెండవ సారి డిజిపి డిస్క్ అవార్డుతో రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి అభినందించారు. అంతేకాక ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులైన డిసిపి విశాల్‌గున్ని, మోకా సత్తిబాబు, పశ్చిమ డివిజన్ ఎసిపి డాక్టక్ కె.హనుమంతరావు, ఉత్తర డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ రవికాంత్, సెంట్రల్ డివిజన్ ఎసిపి పి.భాస్కరరావు, దక్షిణ డివిజన్ ఎసిపి డాక్టర్ బి.రవికిరణ్, పటమట పోలీస్‌స్టేషన్ సిఐ కాశీ విశ్వనాథ్, ఒన్‌టౌన్ సిఐ సురేష్‌రెడ్డిలకు డిజిపి తన చేతుల మీదుగా డిజిపి డిస్క్ అవార్డును ప్రదానం చేశారు.



శనివారం యలమంచిలి నియోజకవర్గంలో లోకేష్ యువగళం యాత్ర

# చెరకు రైతులను ఆదుకుంటాం

## ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తామని లోకేష్ హామీ

**విశాఖ ఉమ్మడి జిల్లాలో సాగుతున్న 'యువగళం'**

**విశాఖపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, ఆరాచకపాలనలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం జైత్రయాత్ర, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో విజయవంతంగా ఎంతో ఉత్సాహంగా సాగుతోంది. శనివారం యలమంచలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. యలమంచలి నియోజకవర్గం తిమ్మరాజుపేట క్యాంప్ స్థలం నుంచి 224 రోజు యువగళం పాదయాత్ర నారా లోకేష్ ప్రారంభించారు. నాయకులు అంచనాలకు తలకిందులు చేస్తూ భారీగా ప్రజలు తరలివచ్చారు. అనకాపల్లిలో జనప్రభంజనంగా మారిన యువగళం, యువనేత వేలాది మంది ప్రజలు, అభిమాన్లు, టిడిపి, జనసేన కార్యకర్తలు తరలి వచ్చారు. యలమంచలి నియోజకవర్గానికి చెందిన అరబుపాలెం బీసీలు కలిశారు. వారి సమస్యలను లోకేష్‌కు చెప్పుకున్నారు. నల్లబెల్లంపై ప్రభుత్వం ఆంక్షలు వేధించి, వ్యాపారులను వేధిస్తుండటంతో బెల్లం కొనుగోళ్లు తగ్గిపోయా యని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. టిడిపి ప్రభుత్వం రాగానే బెల్లం వ్యాపారులపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛగా విక్రయాలకు వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పాదయాత్ర అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టిడిపి ఇన్‌ఛార్జి పీలా గోవింద్, జనసేన ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కర్‌లు యువనేతకు స్వాగతం పలికారు. అనంతరం లోకేష్‌ను ప్రైవేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు, అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విని, టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం అనకాపల్లి నుంచి టిడిపిలోకి భారీగా ప్రజలు చేరారు. పార్టీలోకి సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ అక్కిరెడ్డి వెంకటరమణ, పలు వార్డు మెంబర్లు కండువాకప్పి పార్టీలోకి లోకేష్ ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అత్యధికమెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు. ఇదీ ఇలా ఉండగా, అనకాపల్లి రింగ్ రోడ్డులో లోకేష్‌ను బెల్లం రైతులు, వ్యాపారులు కలిసి తమ గోడును వినిపించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంక్షలు ఎత్తివేస్తామని రైతులు లోకేష్ హామీ ఇచ్చారు. డ్యామ్‌కు మరమ్మత్తులు చేయించి, గేట్లును బాగుచేయిస్తామని, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని లోకేష్ చెప్పారు.

# కారుణ్య నియామకానికి అన్న, అక్క అర్హులే

**జిఓను సవరించిన రాష్ట్ర ప్రభుత్వం**

**కర్నూలు, డిసెంబరు 16, ప్రభాతవార్త :** అవివాహితుడైన ప్రభుత్వ ఉద్యోగి సర్వీసులో ఉన్న సమయంలో చనిపోతే మృతుని అన్న, తమ్ముడు మరియు అక్క, చెల్లెలు కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందేందుకు అర్హులని లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణ్ రెడ్డి అభిప్రాయపడినారు. మృతుడి తమ్ముడు లేదా చెల్లెలు మాత్రమే అర్హులంటూ గతంలో ప్రభుత్వం జారీచేసిన జీవో సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం అని స్పష్టం చేశారు. మృతుడి అన్నలేదా అక్కకూడా ఉద్యోగం పొందేందుకు అర్హులు అని లోకాయుక్త చైర్మన్ అభిప్రాయపడ్డారు. సదరు అభిప్రాయంతో ఏకీభవించిన ప్రభుత్వం జిఓలో తమ్ముడు (యంగర్ బ్రదర్), చెల్లెలు (యంగర్ సిస్టర్) అనే పదాలను తొలగించి... ప్రభుత్వం తాజాగా జిఓలో మార్పులు చేసి, హోంశాఖ నివేదికను లోకాయుక్తకు సమర్పించినట్లు లోకాయుక్త రిజిస్ట్రార్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు. లోకాయుక్త ఆదేశాలతో ఓ బాధిత కానిస్టేబుల్ కుటుంబానికి న్యాయం జరిగింది. వివరాలలోకి వెళ్తే... తన చిన్నకుమారుడు ఎస్. మహేష్ పోలీసు శాఖలోని గ్రేహౌండ్స్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో చనిపోయారని, కారుణ్య నియామకం క్రింద తన పెద్ద కుమారుడు ఎస్. అప్పలరాజుకు ఉద్యోగం ఇవ్వాలని కోరినా అధికారుల స్పందన లేదని, విశాఖపట్నం జిల్లా కొయ్యూర్యు ప్రాంతానికి చెందిన సోమల కాంతమ్మ 2021వ సంవత్సరంలో లోకాయుక్తలో ఫిర్యాదు దాఖలు చేసినది. అయితే జీవో 612 ప్రకారం అవివాహితుడైన పెద్ద కుమారుడు చనిపోయినప్పుడు చిన్న కుమారుడు లేదా కుమార్తెకు ఉద్యోగం ఇవ్వాల్సి ఉంటుందని హోం శాఖ ఉన్నతాధికారులు లోకాయుక్తవారికి నివేధించారు. అయితే లోకాయుక్త... మానవతా ధ్రుక్పధంతో పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

**అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్** 5లో

17-12Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:37 AM Page 1





శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఒమన్ సుల్తాన్ హైతం బిన్ తారిక్

# అమెరికాను మించనున్న భారత్

## 2047 నాటికి అన్నిరంగాల్లో అగ్రస్థానం

### వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి మహేంద్రభాయ్

**రేణిగుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం 2047 సంవత్సరానికి అభివృద్ధిలో అమెరికాను దాటిపోతుందని కేంద్ర మహిళా శిశు సంక్షేమ సహాయ మంత్రి ముంజపర మహేంద్రభాయ్ ధీమా వ్యక్తం చేశారు. రేణిగుంట పంచాయతీలో రైల్వే కళ్యాణ మండపం వద్ద వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర సహాయమంత్రికి రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, రాష్ట్ర బిజెపి నాయకులు సామంచి శ్రీనివాసులు, జిల్లా బిజెపి అధ్యక్షుడు చంద్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ పెంచల కిషోర్, జిల్లా ఆరోగ్య వైద్యశాఖ అధికారి శ్రీహరి, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర సహాయ మంత్రి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర రథాన్నిజెండా ఊపి ప్రారంభించారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ని సందర్శించారు. అనంతరం కళ్యాణ మండపం వేదికపై రేణిగుంట సర్పంచ్ నగేషం అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశంలో సంకల్ప ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోనికేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నదన్నారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ఆయుష్మాన్ భవ కార్డులు కేంద్రం ఇస్తున్నదన్నారు. ఈ కార్డు వల్ల దేశంలో ఎక్కడైనా కార్డు ఉన్న వాళ్లు ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చున్నారు. ప్రధాన మంత్రి జన ఔషధి కేంద్రాలు ద్వారా తక్కువ ధరలకు మందులు లభిస్తాయన్నారు. ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన వల్ల దేశంలోని పేదలందరికి ఉచితంగా బియ్యం అందుతుందన్నారు. ఈ పథకాన్ని మరోఐదు సంవత్సరాలు కొనసాగిస్తామన్నారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన ద్వారా చిన్న చిన్న ఉత్పత్తులు చేసే వారిని ప్రోత్సాహిస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన ద్వారా లబ్ధిదారులకు 5 వేలు, బేటీ బచావో, బేటీ పడావో కింద ఆడ పిల్లలను కాపాడడం, చదివించడం కోసం 6 వేలు ఇస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన ద్వారా చేతి వృత్తులకు ప్రాధాన్యతనిచ్చి వారికి 15 రోజుల శిక్షణ తరువాత 15 వేలు విలువచేసే కిట్లు, మూడు లక్షల రూపాయల రుణాలను సమకూరుస్తున్నామన్నారు. ప్రధాన మంత్రి పోషణ అభియాన్ ద్వారా అర్హులకు పోషకాహారాన్ని సమకూరుస్తున్నామన్నారు. పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. 60 సంవత్సరాలు దాటిన తరువాత పింఛన్ ఇస్తున్నట్లు తెలిపారు. మోడీ నాయకత్వంలో దేశం 2047 సంవత్సరం నాటికి అభివృద్ధి విషయంలో అమెరికాను మించిపోతుందన్నారు. ఉపన్యా సానంతరం మంత్రి కర సేవకులు పగడాల జనార్ధన్, రుతు పర్ణయ్య, కృష్ణారెడ్డి, సంస్కృత ప్రదర్శనలు చేసిన విద్యారిథనులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ విజయకృష్ణన్, జడ్పీటీసీసంధ్యారాణి, ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక చర్యలు

≫చర్యలు చేపట్టింది.పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.నవజాత శిశువుల మరణాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది.వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలుచేపట్టింది.ఆ దిశలో సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు స్త్రీశిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖను అప్రమత్తం చేస్తున్నారు. ఆరోగ్య వంతమైన మంచి సమాజాన్ని నిర్మించే క్రమంలో తల్లులు,వారి పిల్లలకు నిరంతరాయంగా పోషకాహారం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పిల్లలు, తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31.9శాతం ఉన్నారన్నారు. 17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు. రాష్ట్రంలో పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లలు మేదస్సు, ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు,.తల్లిదండ్రులకు తగ్గట్లుగా పిల్లలు ఎదుగదల లేకుండా ఉన్నారన్నారు. ఇవన్ని తెలిసినా కుడా ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. ఆ దిశలోనే పిల్లలు, గర్భిణీలు,బాలింతల కోసం పథకాలను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం,వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి అన్నారు. మొత్తంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో బాలింతలు.చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు,నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా,ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.తమ ప్రభుత్వం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు..రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగి పిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు.

ఒక్కో లబ్ధిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. అంగన్‌వాడీల ద్వారా వారి కోసం నిర్దేశించిన సంపూర్ణ పోషణ్,పోషణ్+లను ద్వారా వారికి అందాల్సిన పోషకాహారం అందివ్వాలని ఈ విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.రక్తహీనత(అనేమీయా) సమస్యను గుర్తించిన స్త్రీలకు కచ్చితంగా ఆరోగ్యకార్యకర్తల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

# 700 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పంజాబ్‌లోని తరన్‌తరన్‌జిల్లాకు చెందిన డ్రగ్స్ స్మగ్లర్ అమృత్‌పాల్‌సింగ్‌ను ఎన్ఐఎ అధికారులు అరెస్టులుచేసారు. భారత్ పాకిస్థాన్ సరిహద్దుల్లోని అట్టారి వాఘా సరిహద్దులనుంచి డ్రగ్స్ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్నట్లు తేలింది. అంతేకాకుండా నగదుచెలామణీని కూడా హవాలా మార్గంలో చేస్తున్నట్లు తేలింది. కస్టమ్స్ విభాగం అధికారులు మొత్తం 102.78 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. వీటి విలువ మార్కెట్‌లో 700 కోట్లు ఉంటుందని వెల్లడించారు. ఏప్రిల్‌నెల 24,26 తేదీల్లో తమకు అందిన సమాచారాన్ని అందుకుని కస్టమ్స్ అధికారులు భారీగా స్వాధీనం చేసుకున్నారు. అమృత్‌సర్‌లోని అట్టారి చెక్‌పోస్టు ద్వారా ఆఫ్ఘనిస్తాన్‌నుంచి ఈ డ్రగ్స్ సరఫరా అవుతున్నట్లు ఎన్ఐఎ అధికారులు గుర్తించారు. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈనెల 12వ తేదీనే సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమృత్‌సర్ విమానాశ్రయంనుంచి దుబాయికి పరారయ్యేందుకు యత్నిస్తున్న తరుణంలో అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటికే అమృత్‌పాల్‌సింగ్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయి ఉన్నాయి. ఈసందర్భంగా అమృత్‌పాల్ నిర్వహించిన అనేక లావాదేవీలు, బ్యాంకు ఖాతాలను కూడా పరిశీలించి వాటిని కూడా స్తంభింపచేసారు. గ్లోబల్ సిండికేట్‌తో సింగ్‌కు సంబంధాలున్నాయని, అందుకే భారీ మొత్తంలో కుట్రలుచేస్తుంటాడని ఎన్ఐఎ వెల్లడించింది. డ్రగ్ నెట్‌వర్క్‌తోపాటు ఈ డ్రగ్ వానయపారంద్వారా వచ్చిన సొమ్ముమను వివిధ పంపిణీదారులకు, విదేశాల్లో ఉన్న ప్రధాన నిందితులకు పంపిస్తుంటాడు. సింగ్ ఇందుకోసం ఆతని ట్రావెల్ ఏజెన్సీని వినియోగించి మనీ ట్రాన్స్‌ఫర్‌చేసేవాడు.





శనివారం విజయ్ దివస్ సందర్భంగా నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

# ప్రజలకు మంచి జరగాలంటే బిఎస్‌పి అధికారంలోకి రావాలి

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి

**జగ్గయ్యపేట, డిసెంబరు 16, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మంచి జరుగాలన్నా, అభివృద్ధి చెందాలన్నా బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రావాలని, ఆదిశగా రానున్న రోజుల్లో బిఎస్‌పి ప్రభుత్వం వచ్చి తీరుతుందని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విశాఖ ఉక్కు కళాభవన్‌లో శనివారం పార్టీ రాష్ట్ర కర్యవర్గ సభ్యులు కొదమల ప్రభుదాసు ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాధికార చైతన్య సభలో రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు. తొలుత పట్టణ ప్రధాన వీధుల్లో పార్టీ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో పరంజ్యోతి మాట్లాడుతూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించటంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టటంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా విఫలమైందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతిపక్ష పార్టీ పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తమ పార్టీ ప్రభుత్వం రావటంతోనే భూమిలేని నిరుపేదలకు భూమిని పంపిణీచేస్తామన్నారు. ప్రతి నియోజక వర్గంలో ఒక మల్టీ స్పెషాల్టీ ఆసుపత్రి నిర్మించి అందరికి ఉచిత వైద్యసదుపాయాలు కల్పిస్తామని, మండల స్థాయిలో అంతర్జాతీయస్థాయి కలిగిన ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటుచేసి అందరికి నాణ్యమైన ఉచిత విద్యను అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ మాట్లాడుతూ నిరుపేదలైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీల పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్ధి కొదమల ప్రభుదాస్‌ను ఎన్నికల్లో గెలిపించేందుకు ప్రతిఒక్క కార్యకర్త కృషిచెయ్యాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అధికార ప్రతినిధి లక్కెపోగు వందన్‌కుమార్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార సభను జగ్గయ్యపేటలో సమర్థవంతంగా ఏర్పాటుచేశారని నిర్వాహకులను అభినందించారు.

# చర్చలు విఫలం

≫ఇప్పటికే ప్రభుత్వం గ్రామవాలంటీర్లతో ఈ కేంద్రాలను తెరిపిస్తోంది. ప్రభుత్వం గతంలో చేసిన వాగ్దానానికి అనుగుణంగా తమ వేతనాలు పెంచాలంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను చేపట్టారు. తమకు కనీసవేతనం రూ.26వేలు ఇవ్వాలని,గ్రాట్యూటీతో పాటు తమ డిమాండులన్నింటిని పరిష్కరించాలని వారు కోరుతున్నారు.ఈ క్రమంలో వారితో ఉన్నత అధికార యంత్రాంగం చర్చలు జరిపింది.ఇవి విఫలం కావడంతో ముందుగా ప్రకటించినట్లుగానే అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళనకు కొనసాగిస్తున్నారు, రాష్ట్రంలో అంగన్‌వాడీ కార్యాలయాలు మూతపడ్డాయి.రాష్ట్రవ్యాప్తంగా సిడిపిఒ, మండల రెవెన్యూ కార్యాలయాల సమీపంలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరహారదీక్షలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన దాదాపు లక్షమంది అంగన్‌వాడీ,కార్యకర్తలు ఆందోళనలో పాల్గొంటున్నారు.తాజాగా వారితో ప్రభుత్వం జరిపినచర్చలు విఫలం కావడంతో కార్యకర్తలు సమ్మెను కొనసాగిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-12-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పంచమి సా.5.33, శ్రవణం ఉ.10.19
వ.ఉ.8.19-9.49,
దు.సా.4.07-4.52
శుభసమయం ఉ.6.05-6.40, మూల కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** చిన్న విషయాలపైన కూడా శ్రద్ధను కనబరుస్తారు. టెండర్స్ అనుకూలిస్తాయి.

**వృషభం :** క్రయవిక్రయాలలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు. కొత్తదనాన్ని కోరుకుంటారు.

**మిథునం :** సన్నిహితుల సహాయ సహకారాలను సంపూర్ణంగా అందుకుంటారు. వాహన యోగం.

**కర్కాటకం :** ఎలక్ట్రానిక్ మీడియాపట్ల అమితంగా ఆకర్షితులవుతారు. ఆరంభశూరత్వం కలిగి ఉంటారు.

**సింహం :** విదేశీయాన ప్రయత్నాలు కలిసి వస్తాయి. భూముల కొనుగోలు చర్చలు సాగిస్తారు.

**కన్య :** భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అడుగును జాగ్రత్తగా వేస్తారు. దైవదర్శనం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలను సాఫీగా పూర్తి చేస్తారు. కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం :** ఊహించని అతిథుల రాక మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. ఆత్మసాక్షికి విరుద్ధంగా ఏపనీ చేయరు.

**ధనుస్సు :** ఆరోగ్య పరంగా తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వారు అందుబాటులో ఉండరు. ఖర్చులు అంచనాలకు మించి ఉంటాయి.

**కుంభం :** వ్యతిరేక వర్గం వారితోటి తాత్కాలిక చెలిమి ఏర్పడుతుంది. ఋణాలు కొంతవరకు వసూలవుతాయి.

**మీనం :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:16/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 517841
2nd Prize Rs.7000/- 94284
3rd Prize Rs.3500/-
01792 10203 26086 40215 56402
62359 68571 82181 96047 96681
4th Prize Rs.200/-
0899 0905 1656 3123 3444 5706 6009
8964 8976 9863
5th Prize Rs.100/-
0001 1657 2597 4993 5194 5893 6185
7989 8134 9432
6th Prize Rs.50/-
0012 2042 3193 4854 6599 7905 9006
0139 2090 3442 5102 6614 8115 9045
0175 2199 3461 5155 6708 8170 9091
0412 2271 3613 5268 6745 8181 9118
0513 2357 3791 5282 6762 8227 9290
0595 2490 3804 5362 6820 8263 9609
0608 2558 3996 5370 7008 8384 9678
1270 2580 4125 5649 7061 8404 9698
1501 2707 4172 5804 7069 8589 9714
1555 2949 4353 5838 7105 8645 9840
1564 2954 4523 5861 7150 8692
1610 2975 4607 6068 7385 8722
1651 3031 4672 6146 7416 8818
1908 3047 4697 6160 7511 8865
1987 3054 4736 6373 7630 8992

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 735656
2nd Prize Rs.7000/- 17048
3rd Prize Rs.3500/-
05115 31252 47077 48419 54390
59950 63991 65218 69009 92606
4th Prize Rs.200/-
0887 0908 2116 3530 3615 6120 6135
6154 7001 9466
5th Prize Rs.100/-
3962 5306 5447 6377 7032 7155 7414
8232 9192 9789
6th Prize Rs.50/-
0176 2099 4028 5585 6979 8301 9606
0356 2204 4070 5798 7097 8352 9669
0811 2209 4226 5944 7262 8493 9722
0816 2366 4270 5946 7340 8632 9771
0826 2444 4529 6030 7496 8667 9780
1084 2509 4738 6248 7562 8751 9802
1132 2645 4749 6250 7567 8878 9812
1324 2716 5054 6316 7588 8979 9831
1516 2802 5061 6464 7661 9027 9900
1668 2845 5151 6475 7823 9112 9927
1754 2910 5161 6494 8055 9147
1776 3341 5225 6733 8115 9207
1850 3508 5237 6779 8183 9276
1857 3755 5298 6916 8240 9512
2040 3929 5378 6931 8251 9567

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:16/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 473552
2nd Prize Rs.7000/- 45671
3rd Prize Rs.3500/-
01240 37825 40713 41297 46882
55976 60011 85606 88001 88821
4th Prize Rs.200/-
0541 1261 2897 3035 3081 3306 3999
4410 6272 9901
5th Prize Rs.100/-
1084 2261 2708 2901 2951 3738 4493
6056 7269 9763
6th Prize Rs.50/-
0208 1416 3257 4344 5436 6921 8962
0220 1418 3543 4365 5450 7039 9088
0222 1550 3549 4424 5503 7131 9453
0233 1695 3622 4596 5880 7236 9485
0366 1824 3647 4748 6327 7464 9526
0470 1851 3763 4828 6352 7550 9579
0529 2031 3787 4882 6363 7565 9602
0612 2112 3840 4914 6446 7581 9651
0865 2119 3850 5111 6447 7589 9827
0905 2129 3902 5132 6688 7688 9911
1036 2148 3910 5203 6726 8184
1235 2495 4074 5204 6775 8196
1268 2517 4226 5348 6794 8349
1285 2610 4231 5374 6831 8487
1341 2968 4262 5411 6899 8854

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 345488
2nd Prize Rs.7000/- 29490
3rd Prize Rs.3500/-
23318 23708 33417 52664 59393
61180 67406 73805 77483 97338
4th Prize Rs.200/-
0285 2428 3389 3412 3847 3849 3917
4347 5982 7990
5th Prize Rs.100/-
0689 0740 2210 2332 4598 5251 6104
6692 7113 7719
6th Prize Rs.50/-
0057 1697 3690 4824 6285 7631 9223
0101 1751 3692 4887 6420 7669 9353
0102 1927 3759 4969 6468 7869 9411
0228 1930 3769 5056 6503 7985 9519
0259 2335 3788 5237 6646 8142 9558
0583 2673 3804 5399 6857 8183 9659
0647 2749 3837 5467 6883 8191 9751
0707 2799 3991 5742 7254 8302 9821
0725 2954 4054 5769 7405 8381 9973
0974 3177 4100 5886 7450 8525 9989
1002 3238 4215 5950 7464 8748
1150 3242 4216 5953 7528 8756
1461 3351 4735 6038 7549 8793
1534 3362 4787 6189 7619 8899
1553 3654 4790 6219 7628 9139

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 156306
2nd Prize Rs.7000/- 50659
3rd Prize Rs.3500/-
17132 32268 36551 61827 63653
65559 77027 82591 84437 86079
4th Prize Rs.200/-
0414 0534 1746 1873 2657 3921 5113
6462 7586 8680
5th Prize Rs.100/-
1132 1581 2080 3057 5707 6587 6909
9123 9393 9691
6th Prize Rs.50/-
0116 1323 2573 3660 5290 7461 8663
0121 1389 2687 3724 5332 7498 8717
0159 1441 2741 4024 5603 7559 8908
0219 1454 2782 4453 5715 7864 9072
0224 1475 2900 4562 5763 8240 9386
0299 1516 2929 4579 6022 8290 9392
0428 1586 3125 4620 6111 8296 9456
0469 1613 3187 4624 6114 8318 9508
0704 1634 3229 4715 6243 8425 9772
0764 1831 3273 4748 6245 8440 9917
0956 2016 3291 4750 6343 8452
1032 2137 3341 4836 6555 8500
1130 2143 3358 4880 6570 8503
1245 2232 3367 4891 6948 8585
1251 2380 3575 5102 7289 8622

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824109
2nd Prize Rs.7000/- 63937
3rd Prize Rs.3500/-
01786 19546 28050 31071 36048
41338 45172 50732 58959 72705
4th Prize Rs.200/-
0408 1203 3313 3544 3654 4140 4871
5907 7862 9817
5th Prize Rs.100/-
2461 3147 3948 4657 4957 6137 6385
7139 8788 9338
6th Prize Rs.50/-
0071 1891 3357 4415 5571 6939 9265
0097 1928 3359 4580 5643 7182 9383
0123 1973 3414 4726 5787 7357 9387
0447 1982 3443 4733 5809 7840 9554
0579 1987 3500 4981 5892 7844 9622
0654 2104 3504 5022 5944 7951 9647
0669 2170 3536 5104 6029 8069 9772
0924 2343 3630 5139 6060 8449 9921
1032 2780 3735 5162 6191 8543 9946
1309 2890 3766 5245 6354 8698 9962
1351 2940 3804 5345 6415 8743
1429 3131 4062 5369 6521 8764
1482 3213 4170 5395 6601 8773
1496 3221 4179 5477 6742 8843
1722 3345 4311 5547 6839 9252

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:16/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 956167
2nd Prize Rs.7000/- 33695
3rd Prize Rs.3500/-
03757 26048 27729 29618 46287
54722 57980 63584 70875 81093
4th Prize Rs.200/-
0307 0973 1096 1421 2531 3121 3242
4888 7609 8466
5th Prize Rs.100/-
0986 1377 2159 3592 4138 4635 6073
6903 8140 8909
6th Prize Rs.50/-
0007 1720 3410 4616 6422 7741 9010
0037 1776 3468 4621 6534 7983 9032
0266 1860 3536 5088 6560 8040 9069
0407 1919 3686 5257 6633 8178 9455
0470 1997 3783 5679 6782 8232 9523
0486 2018 3793 5877 6984 8471 9722
0737 2081 3799 5957 7008 8538 9798
0815 2082 3819 6044 7020 8556 9908
0850 2089 3860 6080 7067 8559 9927
0866 2577 3864 6087 7141 8657 9966
0920 2834 4072 6090 7250 8687
1551 3075 4162 6098 7359 8890
1621 3093 4403 6148 7401 8912
1660 3275 4418 6204 7499 8991
1711 3371 4446 6417 7607 9009

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 276384
2nd Prize Rs.7000/- 93683
3rd Prize Rs.3500/-
18183 20911 22465 39513 39813
43558 44734 49371 78441 87268
4th Prize Rs.200/-
1026 2334 2563 2688 4969 5607 6287
7882 9211 9314
5th Prize Rs.100/-
0436 2215 2767 3006 3121 3598 3658
6846 6855 9193
6th Prize Rs.50/-
0088 1603 3188 4758 6572 8010 8965
0330 1664 3211 4836 6600 8022 9119
0406 1801 3306 5291 6605 8050 9169
0774 2079 3369 5303 6607 8087 9395
0823 2375 3403 5595 6856 8210 9407
0878 2450 3427 5714 7134 8297 9498
1047 2586 3612 5823 7247 8308 9540
1075 2922 3736 5895 7431 8495 9601
1122 2936 3913 5931 7433 8612 9614
1271 2978 3958 6005 7583 8613 9700
1415 2980 4092 6037 7824 8616
1416 2983 4114 6181 7891 8756
1531 2999 4384 6183 7912 8873
1539 3075 4509 6261 7926 8932
1601 3138 4543 6263 7984 8933

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:16/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 678741
2nd Prize Rs.7000/- 64307
3rd Prize Rs.3500/-
24418 34108 37795 40219 62527
66761 76952 77086 88028 90629
4th Prize Rs.200/-
0293 0712 2188 3062 5033 5465 6895
7933 9677 9961
5th Prize Rs.100/-
0286 2008 2223 3145 3421 4037 4367
6383 8462 9913
6th Prize Rs.50/-
0111 1309 2715 4132 5748 7228 8751
0173 1406 2929 4179 5805 7336 8842
0179 1504 2982 4417 5834 7537 9034
0321 1517 3080 4436 5970 7614 9048
0415 1526 3108 4501 6184 7760 9143
0440 1536 3435 4559 6256 7831 9310
0470 1581 3516 4666 6377 7917 9411
0489 1629 3549 4684 6565 7931 9707
0580 1726 3594 4831 6604 7937 9858
0627 2225 3735 4833 6657 7943 9876
0716 2227 3753 4854 6712 7984
0747 2422 3824 4913 6716 8065
0840 2508 3936 5268 6810 8112
1030 2569 3995 5642 6917 8453
1112 2677 4076 5687 7026 8674

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 954275
2nd Prize Rs.7000/- 68934
3rd Prize Rs.3500/-
01498 14785 26553 33323 42937
51210 53094 72295 79553 98088
4th Prize Rs.200/-
2237 2979 3379 3613 3704 4622 5140
7551 9504 9547
5th Prize Rs.100/-
0173 0442 1036 1735 2523 3340 3839
4333 4795 5621
6th Prize Rs.50/-
0197 2668 4125 5174 6801 7469 8296
0303 2778 4293 5235 6860 7481 8306
0381 2865 4310 5327 7020 7553 8536
0578 2879 4311 5334 7055 7565 8657
0722 2911 4364 5361 7123 7648 8727
0743 2948 4439 5732 7133 7790 8967
0791 2989 4457 5995 7145 7845 9013
1443 3309 4503 6032 7218 7946 9386
1444 3510 4590 6063 7281 7951 9391
1506 3532 4682 6074 7287 7954 9450
1549 3669 4730 6198 7352 8037
1611 3703 4988 6358 7355 8123
2074 3766 5044 6590 7358 8177
2474 3768 5071 6712 7410 8213
2563 4120 5104 6728 7461 8237

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:16/12/23

SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 782346
2nd Prize Rs.7000/- 58935
3rd Prize Rs.3500/-
14487 25765 36312 47140 58114
58488 69969 71849 82815 93406
4th Prize Rs.200/-
0474 0535 1311 2484 2918 4354 4697
6138 9185 9837
5th Prize Rs.100/-
0896 2157 2705 3241 3313 3874 6550
6577 8857 9542
6th Prize Rs.50/-
0008 1378 3011 4193 5599 7041 8967
0238 1435 3040 4212 5677 7098 8990
0315 1545 3146 4258 5694 7130 9046
0367 1606 3173 4443 5732 7274 9073
0566 1623 3215 4614 5901 7543 9261
0587 1653 3629 4631 6122 7688 9534
0761 1868 3646 4665 6211 7696 9620
0829 1967 3695 4701 6278 7819 9692
0833 2167 3818 5152 6367 7829 9801
0957 2186 3820 5244 6420 8052 9830
1023 2320 3942 5331 6480 8287
1087 2394 3953 5338 6825 8561
1105 2398 4000 5431 6885 8567
1261 2617 4066 5464 6911 8680
1347 2618 4098 5488 6950 8738

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 824146
2nd Prize Rs.7000/- 92500
3rd Prize Rs.3500/-
13356 13755 24330 35542 46723
57348 68273 68881 79928 81164
4th Prize Rs.200/-
0130 0957 2478 2579 5264 5762 5821
6291 6843 8299
5th Prize Rs.100/-
1305 1365 3975 4279 5142 5321 7415
8522 8916 9929
6th Prize Rs.50/-
0029 1541 2511 3583 5578 7262 9225
0060 1564 2566 3633 5621 7402 9267
0205 1637 2615 3735 5739 7422 9375
0483 1665 2828 3904 5811 7488 9417
0592 1763 2864 4082 5959 7668 9578
0674 1834 2869 4166 5971 7840 9644
0887 1839 2874 4353 6080 8089 9682
0897 1909 2907 4524 6254 8181 9718
0928 2045 2984 4742 6272 8213 9777
0952 2050 3038 4927 6557 8349 9813
1121 2068 3158 5007 6623 8668
1143 2112 3263 5015 6885 8820
1275 2340 3499 5451 6888 8877
1408 2422 3544 5460 6894 9082
1465 2464 3549 5576 7033 9201

## వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపొందాలనే

# సిఎం జగన్ లక్ష్యం నెరవేరుతుంది

### ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఎన్నికలో ్ల రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో గెలుపొందాలనే కీలక లక్ష ్యం సీఎం జగన్‌దని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు..అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్ధులు విజయం సాధించాలనే ఆలోచనలో భాగంగానే మంత్రులతో సహా పలువురిని ఇతర స్థానాలనుంచి పోటీ చేసే అవకాశం కల్పించారన్నారు.శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఏపీలో గత ఎన్నికల్లో 29 ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో 28 తాము గెలిచిందన్నారు. గతంలో గెలువని కొండెపి నుంచి మంత్రి ఆదిమూలపు సురేష్‌ను అభ్యర్థి పెట్టామన్నారు. అక్కడ నుంచి ఆయన అత్యధిక మేజార్టీతో గెలుస్తామన్నారు. ఈ మార్పుపై ఎవ్వరిలో అసంతృప్తి లేదన్నారు.ఇదంతా కొన్ని ప్రసార మాధ్యమాల సృష్టి అన్నారు.తాము ఇప్పుడు అన్ని ఎస్సీ స్ధానాలు గెలుస్తామనా న్నరు.నియోజకవర్గాల అభ్యర్ధుల మార్పులో సీఎం జగన్ నిర్ణయాన్ని అక్కడ నుంచి పోటీ చేయనున్న అభ్యర్ధులంతా గౌరవిస్తారన్నారు.చంద్రబాబు గత ఎన్నికల్లో తన పార్ ్టకి 23 స్ధానాలు తెచ్చుకొలేని పరిస ్థతి అనా న్రరు.ఈ ఎన్నికల్లో టీడీపీ పరిస్దితి మరింత దారుణంగా ఉంటుందన్నారు.చంద్రబాబు ఆయన అవినీతిలో భాగస్వాములైన కొన్ని మీడియా సంస్ధలను అడ్డంపెట్టుకుని లబ్ధి పొందాలని చూస్తున్నారని అబియోగించారు.

తమ పార్ట్ అభ్యర్ధుల నియోజకవర్గాలను మారిస్తే, అక్కడ చెల్లని వాళ్ళకు మరోక చోట సీట్లు అంటూ పనికి మాలిన మాటలు చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారు.ఆయన ఎందుకు చంద్రగిరి నుంచి కుప్పంకు అభ్యర్ధిగా మారారన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎందుకు రెండుచోట్ల పోటీ చేయాలను కుంటున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ కోసం హైదారాబాద్‌ను అభివృద్ధి చేసానని చెప్పుకుని తన వర్గ్ యుల ద్వారా ప్రచారం చేసిన చంద్రబాబు ఆ సమీప ప్రాంతంలో ఎన్నిసీట్లు గెలిపించారో చెప్పాలన్నారు.చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన ఉండదనా న్రరు.చంద్రబాబుకు 175 స్ధానాల్లో పోటీలో నిలిపేందుకు అభ్యర్ధులు లేరన్నారు.

# 'భోగాపురం' సిద్ధం

≫ దన్నారు. సుమారు 23 కిలోమీటర్ల ప్రహారీగోడలో ఇప్పటికే దాదాపు 16 కిలోమీటర్లు పూర్తయిందన్నారు. ఎయిర్‌పోర్టుగురించి ప్రతిపక్షాలు దుష్ప్రాచారం చేస్తున్నాయని జరుగుతున్న అభివృద్ధి పనులను చూడాలని సూచించారు. కేవలం 18 నెలల్లోనే రామయపట్నం పూర్తి చేస్తున్న ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సుమారు 500 కోట్లుతో బందరు పోర్టు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. శ్రీకాకుళం జిల్లా మూలపేట పనులు కూడా ఎంతో వేగంగా జరుగుతున్నాయన్నారు. ఉద్దాన ప్రజలు దశాబ్దాలు పాటు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. విజయనగరం జిల్లాలో భోగాపురం ఎయిర్ పోర్టు, ప్రభుత్వ వైద్యశాల, పార్వతీపురం మన్యంజిల్లాలో సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, వైద్య కళాశాల, కురుపాం ఇంజనీరింగ్, శ్రీకాకుళం జిల్లాలో మూలపేట పోర్టు, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, విశాఖలో బీచ్ క్యాడర్, డేటా సెంటర్, త్వరలో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులను ప్రస్తావించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ ప్రాంతంలో ఇంత అభివృద్ధి ఎన్నడూ జరగలేదని మంత్రి గుడివాడ అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి దోహదం చేసే భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చెప్పారు. అన్ని అనుమతులు తీసుకుని భూ సేకరణ పూర్తి చేసిన తరువాతే ఈ ఏడాది మే 3న సిఎం జగన్మోహన్‌రెడి ఎయిర్‌పోర్టుకు భూమి పూజ చేశారన్నారు. వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వై.వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి అయితే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంపిలు బెల్లాన చంద్రశేఖర్, ఎంవి.వి.సత్యనారాయణ, ఎమ్మెల్యేలు బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, అలజంగి జోగారావు, కంబాల జోగులు, కళావతి, దర్మాన కృష్ణదాసు, తిప్పల నాగిరెడ్డి, అదిప్‌రాజ్, ఉమాశంకర్ గణేష్, గొల్ల బాబూరావు, అనకాపల్లి విశాఖ పార్టీ అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, కోలా గురువులు, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు, శ్రీకాకుళం జడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహన్‌రావు తదితర నాయకులు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఆర్డీఒ ఎం.వి సూర్యకళ, తహశీల్దార సి.హెచ్.బంగార్రాజు, ఇతర అధికారులు జీఎంఆర్ ప్రతినిధులు రామరాజు, కోటేశ్వరరావు తదతరులు పాల్గొన్నారు.

17-12Pg3exHMNWJQER:Layout 1 1/1/02 6:11 AM Page 1



## బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి

**విజయవాడ డిసెంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** బాయిలర్ అటెండెంట్ తరగతుల పరీక్షలకు బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. బోర్డు రూల్స్ 2011 ప్రకారం 2024 మార్చి/ఏప్రిల్‌లో నిర్వహించబడే బాయిలర్ అటెండెంట్ మొదటి, రెండవ తరగతి పరీక్షల కోసం అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్, బాయిలర్ల డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు సంబంధించిన తేదీలు, పరీక్షల సెంటర్ తదితర అంశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. అర్హత,అనుభవం, వయస్సు, ఇతర సమాచారం కోసం వెబ్ సైట్ సందర్శించాలని తెలిపారు. దరఖాస్తులు, ఇతర వివరాలు సంబంధిత వెబ్ సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 8 జనవరి 2024సాయంత్రం 5గంటల వరకు స్వీకరించబడతాయని ప్రకటనలో వివరించారు. అదే విధంగా దరఖాస్తుదారులు ఎవరైనా 12 ఫిబ్రవరి 2021న జారీచేసిన బి3/502/2021 ప్రకటనకు అనుగుణంగా దరఖాస్తు చేసుకున్నట్లైతే మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేయాల్సిన అవసరంలేదని బోర్డు ఆఫ్ ఎగ్జామినర్స్ ఛైర్మన్,బాయిలర్ల డైరెక్టర్ స్పష్టం చేశారు.ఈ తరగతుల పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం కచ్చితంగా సంబంధిత వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు.

## గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో భారీగా గంజాయి పట్టివేత

### ఒడిశా నుంచి గోవాకు రవాణా చేస్తుండగా పట్టుకున్న రైల్వే పోలీసులు



గంజాయిని రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసిన రైల్వే పోలీసులు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** ఒరిస్సా నుంచి గోవాకు అక్రమంగా రవాణా చేస్తున్న నిషేధిత గంజాయిని అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో జీఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు పక్కా సమాచారంతో అనుమానాస్పద వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించి ఒకరిని అరెస్టు చేశారు. గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాల మేరకు, రైల్వే డిఎస్పీ షేక్ అబ్దుల్ అజీజ్ స్వీయ పర్యవేక్షణలో స్థానిక జీఆర్‌పిసిఐ బివి.నాగేష్‌బాబు ఆధ్వర్యంలో జిఆర్‌పి ఎస్‌ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఏఎస్‌ఐ సూరి నాయుడు రైల్వే స్టేషన్‌లో ఒకటవ నెంబర్ ప్లాట్ ఫారంలోని వెయిటింగ్ రూంలో ఉన్న ఒరిస్సాకు చెందిన గంజాం జిల్లా, గంటపాడు రాయపల్లి గ్రామానికి చెందిన శిభరాం ప్రధామ్ అనే వ్యక్తి కదలిక అనుమానాస్పదంగా ఉండటంతో అతని ప్రవర్తనపై గట్టి నిఘా ఉంచి, పరిశీలించి, మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకుని విచారించగా 32 బ్యాగులలో రూ.08.96 లక్షల విలువగల 64 కిలోల అక్రమంగా గంజాయి గోవాకు తరలిస్తున్నట్లు నింధితుడు తెలపడంతో అరెస్టు చేసి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా, గంజాయి కేసుకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో జిఆర్‌పి సిఐ నగేష్‌బాబు మీడియాకు వెల్లడించారు. అక్రమ గంజాయిని ఒరిస్సాకు చెందిన శిభిరాం ప్రదాన్ మరొక వ్యక్తి కలిసి ఒరిస్సాలోని బరంపూర్ నుంచి గోవాకు తీసుకెళ్లడానికి గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో గోవా రైలు ఎక్కేందుకు చేస్తున్న యత్నంలో పోలీసులను చూసి శివభరాం ప్రదాన్ అతనితోపాటు ఉన్న మరో వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. అయితే శిభిరం ప్రధాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేసి సుమారు 8 .96 లక్షల రూపాయలు విలువచేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారని, కిలో గంజాయి రూ.14వేలకు విక్రయిస్తారని, ఒరిస్సా నుంచి గోవాకు రవాణా చేస్తే (తీసుకెళ్లే )15వేల రూపాయలు ఇస్తారని అందుకు తీసుకెళుతున్నట్లు విచారణలో నిందితుడు వెల్లడించారన్నారు. మీడియా సమావేశంలో జిఆర్‌పి ఎస్‌ఐ మహేంద్ర, ఆర్‌పిఎఫ్ ఎస్‌ఐ సూరినాయుడు, సిబ్బంది సాయి సర్వేశ్వరరావు, గాది లింగ, ప్రకాష్, అలీ నబీ, పుల్లయ్య, వీరేష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వసుధకు స్ఫూర్తి శిఖరం సాహితీ పురస్కారం

### 24న కరీంనగర్‌లో ప్రదానం



**గుడివాడ డిసెంబర్ 16 ప్రభాత వార్త :** సాహిత్య రంగంలో సుదీర్ఘ కాలంగా కృషి చేస్తున్న గుడివాడకు చెందిన కవి, రచయిత బహుగ్రంథ కర్త వసుధ బసవేశ్వరరావు ను కరీంనగర్ జిల్లా ఆర్యాణి సకల కళా వేదిక అందించే స్ఫూర్తి శిఖరం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్టు వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డి.శ్రీధర్ తెలిపారు. సామాజికసేవ, విద్య, సాహితీ, నృత్యం, గానం, సంగీత కళా పాత్రికేయ, తదితర 15 సేవారంగాల్లోని ప్రసిద్ధులకు కరీంనగర్‌లో ఆర్యాణి సకల కళా వేదిక 13 ఏళ్ళుగా స్ఫూర్తి శిఖరం పురస్కారాలను అందిస్తోంది.ఈ నెల24న వసుధ ఈ పురస్కారాన్ని అందుకుంటారు. స్ఫూర్తి శిఖరం పురస్కారానికి ఎంపికైన వసుధకు గుడివాడకు చెందిన సాహితవేత్తలు,పాత్రికేయులు అభినందనలు తెలిపారు. వసుధ బసవేశ్వరరావు తెలుగుమిని కవితోద్యమంలో తనకంటూ గుర్తింపును పొందారు. 30ఏళ్ళకుపైగా ఆయన ఒక పక్క ఆంధ్రాబ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తునే సాహిత్య రంగంలోను, పాత్రికేయరంగంలోను సేవలు అందిస్తున్నారు.

## శాంతి కోసం శివయ్య ..సంపద కోసం వెంకటేశ్వరునికి పూజలు

### ఎటుచూసినా భక్త జన సందోహామే

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 16 ప్రభాతవార్త:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న రుగ్మతలతో దేవాలయాలు కిట కిట లాడుతున్నాయి.ముఖ్యంగా తిరుపతిజిల్లాలోని కలియుగ దైవం వెలసిన తిరుమల,పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడుతున్నాయి. శనివారం ఓ వైపు ముసారపట్టుకున్నా,తుఫాను హెచ్చరికలు వెలువడినా లెక్క చేయకుండా భక్తులు కదలిత రంగాల్లా కదలి వచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల కాలుమోపటానికి వీలు లేని విధంగా కదలి వచ్చారు.శాంతికోసం భోళాశంకరుని, సంపద కోసం ఎదురుగా వెలసిన అభయవెంకటేశ్వరుని తమ జోలికి రావద్దని శనీశ్వరుని వేడుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయాధికారులు,దర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

**శివనామస్మరణతో పునీతమైన దివ్యక్షేత్రం:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.



అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ రామారావు, ఛైర్మన్ అంజూరుతా రక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు.సుమారు 20వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా.

**అభయవెంకటేశ్వరునికి విశేషాలంకారం:** కాగా స్వామి దర్శనం తరువాత అభయవెంకటేశ్వరునికి నిర్వాహకులు ఆభరణాలతో విశేష అలంకారాలు జరిపారు. పక్కనేశనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించుకుంటున్న వారిసంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.

**శనీశ్వరునికి షోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోడషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 65మంది పోలీసు సిబ్బంది, అధికార యంత్రాంగానికి అవార్డులు

### బంగారు, రజతం,కాంస్యం డీజీపీ డిస్క్ అవార్డులను ప్రదానం చేసిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభావంతమైన రీతిలో సేవలను అందిస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి డీజీ స్థాయి వరకు డీజీపీడిస్క్ అవార్డుల ప్రధానం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల విభాగంతో పాటు దిశ,కన్విక్షన్ బేస్ట్ పోలిసింగ్‌లో ఉత్తమ ప్రతిభను చూపించిన డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు అవార్డులను ఇచ్చి ప్రోత్సహిస్తుంది. డీజీపీ డిస్క్ అవార్డుల పేరిట స్వర్ణ,రజత,కాంస్య పతకాలతో పాటు,జ్ఞాపికలను వీటిని అందజేస్తారు.2022వ సంవత్సరానికి 65మందికి ఈ అవార్డులు లభించాయి. డైరెక్టర్ జనరల్ ఆఫ్‌పోలీసు కార్యాలయంలో శనివారం అవార్డీలకు ఈ డీజీపీ డిస్క్ పురస్కారాలను అందించారు.. వారిలో 15మంది ఎస్పీలు బంగారు పతకాలను,56 మంది కానిస్టేబుల్‌నుంచి ఐపిఎస్ అదికారులకు రజత పతకాలు, 5మంది డీఎస్పీలు, ఏఎస్ఐలు కాంశ్యపత కాలను, అవార్డులు అందుకున్న వారు ఉన్నారు. వారందరిని డీజీపీ కెవి రాజేంద్రనాథ్ అవార్డుల ప్రధానం సందర్భంగా కన్విక్షన్ పోలీసింగ్ కార్యక్రమం మంచి ఫలితాలను అందిస్తోందన్నారు. గత ఏడాది జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానం అమలులోకి వచ్చిన తరువాత తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో మంచిఫలితాలను సాధిస్తున్నామన్నారు.

165కేసుల్లో న్యాయస్థానాల లో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి నూరుశాతం ఫలితాలను సాధించామన్నారు.ఈ కేసులో నేర నిరూపణ చేయడం ద్వారా నిందితు లకు న్యాయస్థానాలు శిక్షణను విధించాయన్నారు. ఏసీబీ, సీఐడీ, గ్రేహండ్స్,అక్టోపస్, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, స్పెషల్ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) విభాగాల్లో కుడా ఉత్తమ ప్రతిభను చూపించిన వారి వివరాలు సేకరించి డీజీపీ డిస్క్ అవార్డులను ఇస్తామన్నారు. అవార్డీలందరితో కలిసి డీజీపీ రాజేంద్రనాధ్‌రెడ్డి గ్రూప్‌ఫోటోను దిగారు.

## నేటి నుంచి శ్రీకాళహస్తీశ్వరుని దర్శన వేళల్లో మార్పు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలను మార్పు చేసినట్లు ఇఓ కె.యస్. రామారావు శనివారం తెలిపారు. ఆదివారం నుంచి ధనుర్మాసం ప్రారంభం అవుతుందన్నారు.ఈ నేపథ్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. నెల రోజుల పాటు దర్శన వేళలకు సంబంధించి వివరిస్తూ వేకువ జాము 3గంటలకు పురవీదుల్లో జేగంట పంపుట. 4గంటలకు మంగళవాయిద్యాలు,, 4.15 గంటలకు తిరుమంజనం 4.30గంటలకు గోపూజ, పళ్ళియార, తేవారం ఉంది. 5గంటలకు ప్రధమ కాలభికేం, (సేవ లుండవు) 6గంటలకు ద్వితీయకాలాభికం, (సేవల్లేదు), 7గంటలకు పరివార దేవతలకు నైవేద్యం, 7.30గంటలకు గొబ్బి ఉత్సవం (గ్రామోత్సవం), 10.30గంటలకు ఉచ్చికాల అభిషేకం, సాయంత్రం 5గంటలకు ప్రదో కాలాభిషేకం,రాత్రి మంగళవారం, బుధవారం, గురువారం రాత్రి 8.30గంటలకు పళ్ళియార, శుక్ర, శని,ఆది,సోమవారం రాత్రి 9గంటలకు పళ్ళియార కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

**స్థానిక సంప్రదాయాలకు పెద్ద పీట:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక ఆచార వ్యవహారాలకు,



సంప్రదాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇఓ వివరించారు.ముఖ్యంగా ఇటీవల నదీ హారతులకు ఎంతో ప్రాధాన్యత వచ్చిందన్నారు. రాబోవు శవరాత్రికి సంబంధించి ఏర్పాట్లు చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు.ఈ నెల 27న శివయ్య జన్మదిన సందర్భంగా అరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఆ రోజు స్వామి వారికి వేడి నీళ్ళతో అభిషేకించనున్నారని ఇఓ రామారావు తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ పరిణామం: ఆర్జెయుపి గౌరవ అధ్యక్షుడు గోపాల్

**తిరుపతి (మహిళావర్శిటీ), డిసెంబర్ 16, ప్రభాతవార్త:** 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకం పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు తెలం గాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే సిపిఎస్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిస్టం రద్దు చేస్తూ లక్షలాది మంది ఉద్యోగులు ఉపాధ్యాయులకు శుభవార్తలాగా పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచుటకు నిర్ణయించడం సంతోషకరమైన విషయమని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ గౌరవ అధ్యక్షుడు టి.గోపాల్ హర్షం వ్యక్తం చేసారు.ఇదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాబోయే ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచే వారికే ఉద్యోగుల మద్దతు తెలుపుతారని అలాగే ఉద్యోగులకు పెన్షనర్లకు పెండింగ్‌లోనున్న ఎనిమిది డిఏలు విడుదల చేయాలని 2022 పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని ఉద్యోగులు ఉపాధ్యాయులు తమ జీవితాల నుండి దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్ సొమ్మును రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వేలాది మందికి కోట్లు రూపాయిలు చెల్లించకుండా ప్రభుత్వాలు పెండింగ్‌లో పెడుతున్నారని వెంటనే ఉద్యోగులు పిఎఫ్ రుణాలు, అర్జిత సెలవులను నగదుగా మార్చుకునే అవకాశాన్ని కల్పించాలని గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## వచ్చే మార్చినెల సేవా టిక్కెట్లు అందుబాటులోకి

### 18న ఎలక్ట్రానిక్ డిప్‌లో

### 21న ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2024 మార్చినెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. మార్చినెల ఆర్జిత సేవాటిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 18వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 20వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కరణ సేవల టిక్కెట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో,కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను



23వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 25వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ విడుదల చేస్తారు. మార్చిలో జరిగే శ్రీవారి తెప్పోత్సవాలకు సంబంధించి ఈనెల 21వతేదీ ఉదయం 10గంటలకు టిక్కెట్లు విడుదల చేయనున్నారు.

## ఆస్తికోసం తండ్రిని చంపి తగులబెట్టిన కసాయి

**విజయవాడ,డిసెంబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం బావదేవరపల్లిలో దారుణం చోటు చేసుకుంది.స్థలం వివాదంలో కన్న తండ్రిని చంపి తగులబెట్టాడో కసాయి కొడుకు. ఇళ్ల స్థలం అమ్మమంటే అంగీకరించ లేదని తండ్రి బండి హరిమోహానరావును కుమారుడు పవన్ కల్యాణ్ కొట్టిపడేసాడు,తీవ్రంగా గాయపడిన తండ్రి అక్కడికక్కడే చనిపోవడంతో ఇంటిలోనే మంచంపై పడేసి తగులబెట్టేశాడు, మృతుడు బండి హరిమోహానరావు భార్య చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు,అతని కుమారుడు పవన్ కల్యాణ్ తాపి పనిచేసుకుంటూ వేరుగా ఉంటున్నాడు. హరిమోహానరావుకు ఇళ్ల స్థలం ఉంది. దానిని అమ్మి డబ్బు ఇవ్వాలని పవన్ కల్యాణ్ తండ్రిపై వత్తిడి చేస్తున్నాడు.అందుకు అతను అంగీకరించకపోవడంతో వాళ్ల మధ్య తరచు వాగ్వాదాలే జరుగుతున్నాయి.ఈ అంశం పెద్ద మనుషుల పంచాయతీలోను నలిగింది,స్థలంపై హక్కులు తనదనంతరమేని హరిమోహానరావు స్పష్టం చేసాడు.ఇప్పుడు స్థలం అమ్మి డబ్బు ఇస్తే కొడుకు వాటిని దుబారా చేస్తాడని అతను పంచాయతీల్లో వాపోయేవాడు.ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి సమయంలో పవన్ కల్యాణ్ తండ్రి వద్దకు వెళ్ళి స్థలంఅమ్మాలని కోరాడు.అందుకు హరిమోహానరావు అంగీకరించలేదు.దాంతో అతని తలపగులగొట్టాడు పవన్ కల్యాణ్,అయితే ఈ దెబ్బకు హరిమోహానరావు తీవ్రంగాగాయపడి చని పోయాడు. భయంతో మంచంపైనె తం డ్రిని తగు లబెట్టి పవన్ కల్యాణ్ పారిపోయాడు.ఈ సమాచారం తెలియడంతోనే అవనిగడ్డ సీఐ రమేష్, నాగా యలంక ఎస్ఐ సుబ్రహ్మణ్యం ఘటనా స్థలా నికి చేరుకుని కేసునమోదు చేసి,విచారణ జరుపుతున్నారు.

# తిరుమల సమాచారం

## పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు ముమ్మరం

### ఆ రోజుల్లో భక్తులు తిరుపతిలోనూ గదులు పొందాలి

### పరిమితంగానే ప్రోటోకాల్ విఐపిలకు బ్రేక్ దర్శనం

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠద్వార దర్శనం ఈ ఏడాది పదిరోజులపాటు తెరచిఉంచి భక్తులకు మోక్షమార్గం ప్రవేశం కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. 22వతేదీ శుక్రవారం అర్ధరాత్రి 12.30గంటలు దాటిన తరువాత ఆనందనిలయంలో బంగారువాకిలికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరుస్తారు. అనంతరం వైకుంఠద్వారాన్ని పూర్తిస్థాయిలో విద్యుత్‌దీపాలు, పుష్పాలంకరణలు చేసి ప్రోటోకాల్ విఐపిలకు దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత సామాన్య భక్తుల వైకుంఠద్వార దర్శనం మొదలవుతుంది. వైష్ణవాలయాల సాంప్రదాయాలను పాటిస్తూ సాక్షాత్తు శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించడంతో తిరుమల ఆలయంలో ఈనెల 23వతేదీ నుంచి జనవరి 1వతేదీ వరకు పదిరోజులు వైకుంఠద్వారం తెరచి ఉంచుతున్నారు. పురాణాల ప్రకారం వైకుంఠద్వార దర్శనం విశిష్టత కలిగింది. వైకుంఠంలో శ్రీమహావిష్ణువుకు ఒకరోజు అంటే భూలోకంలో ఒక సంవత్సరం అని ,అలాగే అక్కడ పగలు 12గంటలు ఇక్కడ 6నెలలు ఉత్తరాయణంగా,రాత్రి 12గంటలు ఇక్కడ 6నెలలు దక్షిణాయణంగా పరిగణిస్తారు. వైకుంఠంలో తెల్లవారుజామున 120 నిమిషాలు భూలోకంలో 30రోజులతో సమానం. దీన్ని ధనుర్మాసంగా పిలుస్తారు. తెల్లవారు




జామున బ్రహ్మముహూర్తంలో 40నిమిషాలు శ్రీమహావిష్ణువు దేవతలకు, ఋషులకు దర్శనమిస్తారు. ఇది వైకుంఠంలో ఆ కాలమానం ప్రకారం ప్రతిరోజూ జరిగే ప్రక్రియ. భూలోకం కాలమానం ప్రకారం సంవత్సరంలో ఒకసారి జరిగే ప్రక్రియ.ఈ 40నిమిషాలు భూలోకంలో 10రోజులకు సమానం కాబట్టి వైష్ణవాలయాలలో ఈ పదిరోజుల వైకుంఠద్వార దర్శనం చేసుకుంటే మహావిష్ణువును ప్రత్యక్షంగా దర్శనం చేసుకున్న భాగ్యం కలుగుతుంది. డిసెంబర్ 22వతేదీ నుండి జనవరి 1వతేదీ వరకు తిరుమలకు వచ్చే భక్తులు తిరుపతిలోనూ గదులుపొంది వసతి సౌకర్యం కల్పించుకోవాలని, పదిరోజులు ప్రోటోకాల్ విఐపిలకు పరి మితంగా మాత్రమే బ్రేక్‌దర్శనం ఇవ్వబడు తుందని, సిఫార్సులు చెల్లవని టిటిడి పేర్కొంది.

## 22నుండి 26వరకు కపిలేశ్వరుని తెప్పోత్సవాలు



**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయలం కపిలేశ్వరస్వామికి ఈనెల 22వతేదీ శుక్రవారం నుండి 26 మంగళవారం వరకు సాలకట్ల తెప్పోత్సవాలు వేడుకగా జరిపించనున్నారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు 22వతేదీ వినాయకస్వామి పుష్కరిణిలో ఐదుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 23వతేదీ సుబ్రమణ్యస్వామి ఐదుచుట్లు, మూడవరోజు 24వతేదీ సోమస్కంధస్వామి ఐదుచుట్లు, నాల్గవరోజు 25న కామాక్షి అమ్మవారు ఏడుచుట్లు, చివరగా ఐదవరోజు 26న చండికేశ్వరస్వామి, చంద్రశేఖరస్వామి తెప్పలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతిరోజూ సాయంత్రం 6.30గంటల నుండి రాత్రి 8గంటల వరకు తెప్పోత్సవాలు జరుగుతాయి. ఈనెల 27వ తేదీ ఆరుద్రనక్షత్రం పురస్కరించుకుని ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు నటరాజ స్వామి,శివగామి అమ్మ, మాణిక్యవాసగస్వామి ఉత్సవవిగ్రహాలను పురవీధులల్లో ఊరేగిస్తారు.

## మొదటిఘాట్‌లో అదుపుతప్పిన కారు

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రికులను తీసుకుని తిరుమల నుండి తిరుపతికి వస్తున్న కారు టైర్ పంక్చర్ కావడంతో మొదటిఘాట్‌లో అదుపుతప్పి చెట్టును ఢీకొంది. ఈ సంఘటనలో తెలంగాణా యాత్రికులు స్వల్పగాయాలకు గురయ్యారు. మొదటిఘాట్‌లో 34వ మలుపువద్ద జరిగిన సంఘటనలో కారు డ్రైవర్ జాగ్రత్త వహించడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది అక్కడకు చేరుకుని కారును తొలగించడంతో ట్రాఫిక్ సమస్య పరిష్కారమైంది.



## హిమగిరులుగా ఏడుకొండలు

### పొంగమంచు ముసుగులో వెంకన్న ఆలయం





**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం,పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహాద్వారం ప్రవేశ ద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



## వెంకన్న ఆశీస్సులతో అందరికి మంచి జరగాలి

### శ్రీవారిసేవలో హైకోర్టు జడ్జి శ్యామ్‌సుందర్

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్ తెలిపారు.కుటుంబంతో కలసి శనివారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు.

రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహి స్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు.గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈ ఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు.కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంట ర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా..అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్తప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధిజరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి.

# దగ్గర పడుతున్న పరీక్షలు, సిద్ధమవుతున్న విద్యార్థులు!

**నాగమణీంద్ర పల్లాపు**

జనవరి వచ్చిందంటే చాలు విద్యార్థులకు పరీక్షల ఫీవర్ ప్రారంభం అవుతుంది. 10వ తరగతి విద్యార్థులతోపాటు.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చిలో వార్షిక పరీక్షలు ఉంటాయి. పరీక్షలు ఇటు తెలంగాణతోపాటు అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షల కంటే ముందు.. ఎస్ఎస్‌సీ వారికి ఫిబ్రవరిలో ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించనుండగా.. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు ఉంటాయి. అవి ముగియగానే మార్చిలో వార్షిక పరీక్షలు బోర్డు ఎగ్జామ్స్ ఉంటాయి. అయితే ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా పరీక్షలనగా విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. టెన్షన్ పడుతూ పరీక్షలకు సిద్ధమవుతూ ఉంటారు. పరీక్షలను నిర్వహించడం ప్రభుత్వానికి సవాలుగా మారుతుంది. అయితే ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10వ తరగతితోపాటు ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి 15 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహిస్తుండగా.. మార్చి 18 నుంచి ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. రాష్ట్రంలో టెన్త్ పరీక్షలకు 6.23 లక్షల మంది విద్యార్థులు హాజరు కానుండగా.. ఇంటర్మీడియట్‌కు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులు 5,29,457 మంది.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,76,198 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు ప్రకటించింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇంటర్మీడియట్ పరీక్షలను మార్చి 1 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరీక్షలకు గత ఏడాది సుమారు 9.70 లక్షల మంది హాజరయ్యారు. ఈ ఏడాది కూడా దాదాపు 9.60 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉంటుంది. అలాగే టెన్త్ విద్యార్థులకు పరీక్షలు ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు ముగిసిన తరువాత టెన్త్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. టెన్త్‌లో సుమారు 5.60 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. టెన్త్‌తోపాటు, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వాలకు టెన్షన్‌తో కూడుకున్న పని. పరీక్షలను నిర్వహించాలంటే వివిధ శాఖలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి జిల్లా కలెక్టర్లను సమన్వయం చేసుకోవడంతోపాటు పరీక్షల నిర్వహణలో ఇన్విజిలేటర్లను నియమించడం..పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తదతర వాటిని పరిశీలించుకోవాల్సి ఉంటుంది.



పరీక్ష కేంద్రాల ఎంపిక నుంచి వాటిలో ఏర్పాట్ల వరకు అధికారులు సమన్వయంతో పనిచేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణలో టెన్త్‌కు సంబంధించి 6 పరీక్షలను నిర్వహిస్తుండగా.. ఏపీలో మాత్రం 11 పరీక్షలను నిర్వహిస్తారు. గత ఏడాది నుంచే తెలంగాణలో ఎస్ఎస్‌సీ పరీక్షలను ఆరు పేర్లకు నిర్వహించాలని నిర్ణయించారు. దాంతో ఈఏడాది కూడా 6 పరీక్షలనే నిర్వహించనున్నారు. కానీ ఏపీలో మాత్రం ఎస్ఎస్‌సీలో ఇప్పటికీ 11 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌లో తెలంగాణలో ఈ ఏడాది ఇంగ్లీష్ సబ్జెక్టుకు సంబంధించి 20 మార్కులు ప్రాక్టికల్స్‌కి.. 80 మార్కులు రాత పరీక్షకు కొనసాగించాలని ఇప్పటికే ఇంటర్ బోర్డు ప్రకటించింది. అయితే అది ఈ ఏడాది నుంచే కొనసాగిస్తారా? లేకపోతే వచ్చే ఏడాది నుంచి కొనసాగిస్తారా? అనేది సందిగ్ధంలో ఉంది. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా.. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొత్త ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగిస్తుందా? లేదా? అని చూడాలి. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి గురువారం తేదీలను ప్రకటించింది. మార్చి 1 నుంచి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఇంటర్మీడియట్‌కు ఒకటే సిలబస్ ఉన్నందున వేరు వేరు తేదీల్లో ఇంటర్ పరీక్షలను నిర్వహిస్తే పేపర్ లీకేజీలంటూ ప్రచారం కావడంతోపాటు.. వేరే రాష్ట్రం విద్యార్థులకు అది లబ్ధి జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయం ఉన్న నేపథ్యంలో రెండు రాష్ట్రాల్లోనూ ఒకేసారి పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి పంపిన మార్చి 1నుంచి 15వరకు తేదీలనే ఫైనల్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఇంటర్‌లో సుమారు 9.60లక్షల మంది పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంటుంది. వార్షిక పరీక్షలు అనగానే విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారు. విద్యార్థులు ఒత్తిడికి గురికావడమే కాకుండా.. విద్యార్థులు తల్లిదండ్రులు సైతం ఒత్తిడికి గురై టెన్షన్ పడుతుంటారు. విద్యార్థులు పరీక్షల్లో ఫెయిలేతే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను ప్రతి ఏడాది చూస్తూనే ఉన్నాము. ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఆత్మహత్యలను నివారించలేకపోతున్నాయి. ఒత్తిడి నుంచి తట్టుకోవడానికి ప్రభుత్వాలు కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నాయి. కౌన్సెలింగ్‌లో విద్యార్థులు వారు ఎందుకు ఒత్తిడికి గురవుతున్నారో తెలుసుకొని వారికి కౌన్సిలింగ్‌ను ఇస్తున్నారు. అయినప్పటికీ ఆత్మహత్యలు ఆగడం లేదు. ఈ ఏడాది వార్షిక పరీక్షలకు ఎన్నికలు గండంగా మారే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా లోక్‌సభకు జరిగే సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగాల్సి ఉన్నాయి. అయితే సార్వత్రిక ఎన్నికలను రెండు నెలల ముందుగానే నిర్వహించే అవకాశం ఉంటుందనే రాజకీయ పార్టీలు అభిప్రాయ పడుతున్నాయి. అంటే ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన ఎన్నికలను కాస్త ఫిబ్రవరిలోనే నోటిఫికేషన్ ఇచ్చి మార్చిలో నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఏపీలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనుండగా.. తెలంగాణలో మాత్రం కేవలం లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలు గనుక రెండు నెలలు ముందుగానేవస్తే పరీక్షల తేదీల్లో మార్పులు ఉండేఅవకాశంఉంటుంది. అపుడు మారిన తేదీల ప్రకారం ఏప్రిల్, మే నెలల్లో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండేఅవకాశం కనపడుతోంది. ఎన్నికల తరువాత గనుక పరీక్షలు జరిగితే అపుడు ముందుగానే ఎస్ఎస్‌సీ పరీక్షలను నిర్వహించి ఆ తరువాత ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉంటుంది. అయితే జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు నిర్వహించాలని ఇప్పటికే ఎన్‌టీఏ తేదీలను సైతం ప్రకటించింది. అయితే సార్వత్రిక ఎన్నికలు అంతకంటే ముందే జరిగితే మాత్రం వాటిల్లో తేడాఉండదు.కానీసార్వత్రిక ఎన్నికలుఏప్రిల్, మే నెలల్లో జరిగితే మాత్రం జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షల తేదీల్లోనూ మార్పులుఉండే అవకాశం ఉంటుంది. ●

---

రాజస్థాన్

# ‘రాజ’యోగం!

**ఎ.వి.వి ప్రసాద్**

రాజయోగం పట్టడమంటే సాధారణ విషయంకాదు. అది కొందరికి తేలికగా పట్టవచ్చు. కొందరికి అసలే లేకపోవచ్చు.తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచి చూస్తే అటువంటి ‘రాజయోగం’ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా నియమితులైన భజన్‌లాల్ శర్మకు చాలా తేలికగా లభించిందనే చెప్పాలి. ఆయన కూడా ఊహించి ఉండకపోవచ్చు తనకు ఇంతతేలికగా రాజ యోగం పడుతుందని. అసలు సిఎం రేసులోనే పేరు వినిపించని వ్యక్తిని బిజెపి కొత్త సిఎంగా ఎంపిక చేసిందంటే దాని వెనుక బలమైన వ్యూహమే ఉందనుకోవాలి. భజన్‌లాల్ శర్మ అనేకసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ఢక్కామొక్కీలు తిన్ననేత ఏమీకాదు. ఈ ఎన్ని కలలోనే మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆయన అప్పటికి అదే పదివేలని అనుకొని ఉండ వచ్చు. గతంలో రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న బిజెపి సీనియర్ నేత వసుంధరా రాజె, రాజస్థాన్ యోగిగా పేరు పొందిన బాబా బాలక్‌నాథ్, ఇంకా కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, అర్జున్ మేఘ్వాల్ పేర్లు కూడా సిఎం రేసులో ఎక్కువగా వినిపించాయి. డిసెంబరు 3వ తేదీన ఫలితాలు రాగా, తర్వాత రెండు వారాలపాటు సిఎం ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. సీనియర్ నేతలను కాదని ఎవరో జూనియర్ ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రి అవకాశం ఎందుకిస్తారనే అభిప్రాయమే అందరిలోను వినిపించింది. పైగా రాజస్థాన్ హిందీ బెల్ట్‌లోని చాలా కీలకమైన రాష్ట్రాలలో ఒకటి. అక్కడ అధికారంలో ఉన్న పార్టీ కేంద్రంలో కూడా అధికారంలోకి వస్తుందనే నమ్మకం వినిపిస్తూంటుంది. అందుకే కాంగ్రెస్, బిజెపి హోరాహోరీగా పోటీపడ్డాయి. గెహ్లాట్ నాయకత్వంలో అధికారంలో ఉన్నకాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగైనా ఆ అధికారం నిలుపుకోవాలని శాయశక్తులా ప్రయత్నించింది. కానీ వరుసగా రెండోసారి ఏ పార్టీకి రాజస్థాన్ లో అధికారం రాదనే ఆనవాయితీయే మరోసారి నిజమైంది. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పక్కన పెడుతూ బిజెపి అధికారం చేజిక్కించుకొంది. ఫలితాలు వచ్చిన తర్వాత పదిరోజుల దాకా వసుంధరా రాజె పేరే గట్టిగా వినిపించింది. కేంద్రం నుంచి అమిత్‌షా, నడ్డా, మరి కొందరు అధిష్ఠాన నేతలు జైపూర్ వచ్చి స్థానిక నేతలతో పలుమార్లు చర్చలు జరిపారు కూడా. బాలక్‌నాథ్‌ను బుజ్జగించడంలో కృతకృత్యులయ్యారు కానీ, వసుంధర రాజెను మాత్రం రేసు నుంచి తప్పించలేకపోయారు. ఆమెను గట్టిగా విభేదిస్తే పార్టీకి ఎంత నష్టమో అధిష్ఠానానికి బాగా తెలుసు. కానీ మూడోసారి ఆమెకు సిఎం పదవి ఇవ్వడానికి పార్టీలో చాలా మంది వ్యతిరేకించడంతో అధిష్ఠానం నాలుగైదు దఫాలుగా ఆమెతో చర్చలు జరిపింది గాని రెండువారాలకు కూడా ఎటువంటి ఫలితం లేకపోయింది. ఆ దశలో అమిత్‌షా ప్రతిపాదించిన ఒక రాజీ సూత్రంతో,



భజన్‌లాల్ శర్మ

ఆమె తనకు నచ్చిన వారిని ఎంపిక చేయవచ్చు నని చెప్పడం భజన్‌లాల్ శర్మకు అనూహ్యంగా రాజయోగాన్ని పట్టించింది. ఎల్‌పి సమావేశంలో ఆమె హఠాత్తుగా భజన్‌లాల్ పేరు చెప్పేసరికి మొదట అంతా ఆశ్చర్యపోయారు. అధిష్ఠానం కూడా ఆయన పేరు పైకి వస్తుందని ఊహించలేకపోయింది. కానీ ఇచ్చిన మాట ప్రకారం ఆమె ప్రతిపాదించిన పేరును ఆమోదించడంతో భజన్‌లాల్ మొన్న శుక్రవారం (15, డిసెంబరు) సింహాసనం అధిష్ఠించారు. ఉప ముఖ్యమంత్రులుగా ఇద్దరు నేతలను కూడా బిజెపి ప్రకటించింది. సిఎం రేసులో ప్రముఖంగా పేరు వినిపించిన దియా కుమారితోపాటు ప్రేమ్‌చంద్ బైర్వాలకు డిప్యూటీ సిఎం అవకాశం కల్పించింది. గత నెల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 199 స్థానాలకు గాను బిజెపి 115 సీట్లలో విజయం సాధించగా, అధికార కాంగ్రెస్ పార్టీ 69 సీట్లకు పరిమితమైంది. కాంగ్రెస్ ఇంత అధికంగా దెబ్బతినడం కూడా అనూహ్యమే. అశోక్ గెహ్లాట్ ఏడు గ్యారంటీలతో దాదాపు తిరిగి అధికారంలోకి తెస్తా నంటే పార్టీ అధిష్ఠానానికి హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీ కూడా రాజస్థాన్‌పై ప్రత్యేకంగా దృష్టి నిలిపి పార్టీ విజ యానికి ఎనలేని కృషి చేశారు. అయితే ఫలి తంమాత్రం తారుమారైంది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ 99 సీట్లతో అధికారంలోకి రాగా, ఈసారి బిజెపి 115 సీట్లతో అధికారం చేపట్టడంతో సమీకరణాలు కూడా చాలా వేగంగా మారిపోయాయి. కాంగ్రెస్ అగ్రనేతలైన గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య గల విభేదాలు కూడా కొంతవరకు బిజెపికి అనుకూల ఫలితాలిచ్చాయనిపిస్తుంది. పైలట్ ప్రాతినిధ్యం వహించే గుజ్జర్ల ప్రాబల్యం ఉన్నతూర్పు రాజస్థాన్ నియోజకవర్గాలుపూర్తిగా బిజెపికే జైకొట్టాయి. వసుంధరా రాజె అనుచరులు దాదాపు 40సీట్లలో పోటీచేసి అన్నిచోట్లా గెలుపొందడంతో సిఎం ఎంపికలో ఆమె కీలకపాత్ర వహించవచ్చనీ,లేదా ఆమె సిఎం కావచ్చనీ అంతా భావించారు. కానీ ‘సంఘ్’ నేతలు ఆమెకు మూడోసారి అవకాశాన్ని తిరస్కరించడంతో చివరికి ఆమె కూడా ఒప్పుకోవలసి వచ్చిందనీ, ఆకారణంగానే తన అనుయాయి అయిన భజన్‌లాల్‌ను తెరపైకి తెచ్చారనీ తెలుస్తోంది. 2018 ఎన్నికల్లో 73 స్థానాలకే పరిమితమైన బిజెపి ఈసారి 115 సీట్లు సాధించిందంటే ఆ విజయంలో వసుంధర రాజె పెద్దవాటయే ఉందనీ, ఆమె అనుచరుడే సిఎం అయ్యారు గనుక ప్రభుత్వం సాఫీగానే సాగిపోతుందనీ చెప్పవచ్చు. నాలుగేళ్లలో 18 సార్లు పరీక్షపత్రాలు లీక్ కావడం వంటి ఘటనలు కాంగ్రెస్‌ను చాలావరకు దెబ్బతీశాయి. అటువంటివి పునరావృతం కాకుండా బిజెపి ప్రభుత్వం ముందుకు పయనించవలసి ఉంది. 2018లో వసుంధరా రాజె పట్లగల వ్యతిరేకత ఈ ఎన్నికల్లో తగ్గింది గనుక రాజ్‌పుత్‌లు, గుజ్జర్ల సమస్యలు కూడా ఉపశమించి బిజెపి ప్రభుత్వం మందుకు వెళ్లగలదనే భావించాలి. ●

---

అమెరికా

# దౌత్యబంధంపై ‘ఖలిస్తానీ’ క్రీనీడలు!

**గన్ని మోహన్**

ఖలిస్తానీ ఉద్యమకారుల హత్యా సంఘటనలు ఇప్పుడు విదేశాల్లో మారుమోగుతున్నాయి. ఇటీవలే కెనడాలో హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యోదంతం తీవ్రప్రకంపనలు సృష్టించింది. ఆ తర్వాత రేడియోజాకీగా ఉంటూ ఖలిస్తానీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్న సిక్‌ఫర్ జస్టిస్ విభాగంలో సలహాదారుగా ఉన్న గురుపర్వంత్‌సింగ్ పన్నుపై హత్యాయత్నం మరో సంచలనం కలిగించింది. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న సిక్‌ఫర్‌జస్టిస్‌కు సలహాదారుగా వ్యవహరిస్తున్న పన్ను భారత్‌కు వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్నట్లు అభియోగాలున్నాయి.హార్‌పదీప్‌సింగ్ నిజ్జర్, మల్కిత్ సింగ్ ఫౌజీ ఇతర విదేశీ పంజాబ్ కేంద్రంగా ఉన్న ఖలిస్థానీ ఉగ్రవాదులతో లింకులున్నాయన్న అభియోగాలున్నాయి. ఖలిస్తాన్ స్వతంత్ర రాజ్యస్థాపనకు కలిసిరావాలని పంజాబ్‌కేంద్రంగా ఉన్న గ్యాంగ్‌స్టర్లకు సైతం పిలుపునిచ్చి మరింత వివాదాస్పదం అయ్యాడు. స్పెయిన్‌లోనికాటలోనియా రాష్ట్రం తరహాలో ప్రత్యేక ఖలిస్తానీ దేశం కావాలని డిమాండ్లు విస్తృత ప్రచారంచేసాడు.అంతేకాకుండా ఇతర పాశ్చాత్యదేశాల్లో పన్ను ఖలిస్తానీ వాదాన్ని విస్తృత ప్రచారంచేసాడు. అందువల్లనే భారతప్రభుత్వం పన్నున్‌ను చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధకచట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. విదేశాల్లో రిఫరెండంకూడా నిర్వహించి ఖలిస్థానీ వాదానికి కీలకనేతగా మారడంతో భారత్‌కు సైతం తలనొప్పిగా ఉంది. వాస్తవానికి ఈ ఖలిస్తానీ వాదులు ఎక్కువగా కెనడానుంచే తమ కార్యకలాపాలను సాగిస్తున్నారన్నది భారతప్రభుత్వ వాదన. అంతేకాకుండా నిజ్జర్ హత్యకు సంబంధించి కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడావు చేసిన వ్యాఖ్యలుకూడా మరింత సమస్యాత్మకంగా మారాయి.నిజ్జర్ హత్యలో భారతదర్యాప్తు ఏజెన్సీల హస్తం ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసారు. భారత్ తీవ్రంగా వ్యతిరేకించినా ట్రుడావు మాత్రం అదే బాటలో నడిచారు. ఇపుడు అమెరికాలో గురుపర్వంత్‌సింగ్ పన్నున్ హత్యాయత్నంపైనా ఇదే దుమారం రేగింది.ఇప్పుడు అమెరికా చట్టసభల్లో సైతం ఇదే అంశం కీలకంగా నడుస్తోంది. భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు పన్నున్ హత్యకు ఒక భారతీయుడి హస్తం ఉందన్న అభియోగాలతో గుప్త అనే వ్యక్తిని ప్రాగ్వే ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. అమెరికా విజ్ఞప్తిపై చెక్ ప్రభుత్వం అదుపులోకి తీసుకోగా అమెరికా ప్రభుత్వం అతడిని తమకు అప్పగించాలన్న విజ్ఞప్తిచేసింది. అంతేకాకుండారేడియో జాకీగా ఉన్న హర్నెక్‌సింగ్‌పైనా ఖలిస్తానీ వేర్పాటువాదులు హత్యకు కుట్రలుచేసారు. అయితే పన్నున్‌పై హత్యాయత్నాన్ని మాత్రం అమెరికా తీవ్రంగా పరిగణించింది. ఈ సంఘటన భారత్ అమెరికా సంబంధాలపై ప్రభావంచూపించే ప్రమాదం లేకపోలేదని కూడా అక్కడి భారతీయ అమెరికన్‌ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. దీనికితోడు అమెరికా ఎఫ్‌బిఐ డైరెక్టర్ క్రిస్‌రే ఈనెలలోనే భారత్‌లో పర్యటించి భారత సిబిఐ, ఎన్‌ఐఎ అధికారులతో కూడా చర్చలుజరిపి వెళ్లారు.



పన్నున్

ఈ హత్యాయత్నంకేసులో భారత ప్రభుత్వం లేదా భారత దర్యాప్తుసంస్థల హస్తం ఉండి ఉంటుందన్న అనుమానాలను కెనడాతరహాలోనే అమెరికా దర్యాప్తుసంస్థలు కూడా భావించాయి. అందువల్లనే ఈ కేసును అత్యంత తీవ్రంగాపరిగణించి ఇరుదేశాలమధ్య ఉన్న పరస్పరఒప్పందాలను మరోసారి సమీక్షించుకుంటున్నాయి.ఇటీవలికాలంలో ఖలిస్తానీ వేర్పాటు వాదుల హత్యలు లేదా వారిపై హత్యకు కుట్రలు వంటివి విదేశాలనుంచే ఎక్కువ వినిపిస్తున్నాయి. కెనడా, అమెరికాల్లోనే గణనీయంగా ఉన్న సిక్కుజనాభాలో ఖలిస్థానీ వేర్పాటువాదులు కూడా ఎక్కువమంది ఉన్నారన్నది భారత్ అనుమానాలు. అందువల్లనే కెనడాలోని ఖలిస్థానీ వాదాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు అగ్రరాజ్యం అమెరికాలో ఉంటున్న పన్నున్‌పై జరిగినహత్యాయత్నం మరోసారి భారత్‌కు దౌత్యపరంగా సమస్యలు తెచ్చిపెడుతోంది. ఈకేసులో ఇప్పుడు నిఖిల్‌గుప్తా అనే ప్రవాసభారతీయుడు భారతప్రభుత్వ ఉద్యోగితో కలిసి పన్నున్ హత్యకు కుట్రలుచేసాడని అమెరికా ప్రాసిక్యూటర్లు అభియోగాలునమోదుచేసారు. ఇందుకు సంబంధించి భారత సుప్రీంకోర్టులో గుప్తా పిటిషన్‌కూడా దాఖలుచేస్తూ తనప్రాథమిక హక్కులను హరిస్తున్నారని, తనకు తన కుటుంబానికి ప్రాణహాని బెదిరింపులు వస్తున్నాయని కోర్టుకునివేదించారు. పిటిషన్ విచారించిన సుప్రీం ఒకదశలో గుప్తానుచెక్‌కోర్టుకు వెళ్లాలనికూడా సూచిస్తూ కేసును వచ్చేనెల 4వ తేదీకి వాయిదా వేసింది. తనను అమెరికా ఏజెంట్లు ప్రాగ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లగానే ఒక నల్ల ఎస్‌యువిలో తీసుకునివెళ్లారని,మూడు గంటలపాటు తననుఇంటరాగేషన్ చేసారని,విదేశీ నగరం చుట్టూ చక్కర్లు కొడుతూవ్యాన్‌లోనే తనను విచారించారని, వేధించారని, ఒత్తిళ్లకు గురిచేసారని, అంతేకాకుండా తనచేత బలవంతంగా గొడ్డు,పందిమాంసాలను తినాలను బలవంతంచేసారని,ఇన్నిరోజులు తాను జైలులో నరకం చూస్తున్నానని వాపోయాడు. ఆయన అభియోగాలు ఎలాఉన్నా విదేశీ హబ్‌లనుంచే భారత్‌పట్ల వేర్పాటువాదం ప్రబలిపోతున్నదన డానికి ఇటీవలికాలంలో చోటుచేసుకుంటున్న సంఘటనలే ఉదాహరణ అనిచెప్పాలి. భారత సార్వభౌమత్వానికి భంగం కలిగించే ఎలాంటి చర్యలనైనా కట్టడిచేసే రాజ్యాంగపరమైన హక్కు భారత్‌కు ఉంటుంది. దౌత్యపరంగాను, ఇరుదేశాలమధ్య జరిగిన పరస్పర ఒప్పందాల కారణంగానో ఇలాంటి వాటిని కట్టడిచేసుకునే అవకాశం ఉంది. అంతేకానీ కెనడా, అమెరికా దేశాలు ఆరోపిస్తున్నట్లుగా భారత దర్యాప్తు సంస్థల ఏజెంట్లు ఆదేశాలకు వెళ్లి ఈ వేర్పాటు వాదులను అంతమొందించే కుట్రలు చేస్తున్నారని ఆదేశ అత్యున్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తుల ఆరోపణలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు పెరుగుతున్న ప్రతిష్టపై బురద చల్లడమేనని నిష్కర్షగా చెప్పవచ్చు. ●

---

# అధికారం ఇచ్చేది, అధఃపాతాళానికి తొక్కేది ఓటరే!

**మేకిరి దామోదర్**

తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రజాతీర్పు పాలక బిఆర్.ఎస్‌ను ప్రతిపక్షానికే పరిమితం చేసింది.అధికార పీఠాన్నికాంగ్రెస్ పార్టీకి కట్టబెట్టడం జరిగింది. ఈ ప్రజాతీర్పు పరిణామాలను విశ్లేషిద్దాం.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో కీలక భూమిక పోషించి రాష్ట్రాన్ని తెచ్చిన పార్టీగా టిఆర్ఎస్‌కు రెండు పర్యాయాలు తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారు. అలా పార్టీ రాష్ట్రసమితి పేరుతో ఉద్యమపార్టీగా ఆవిర్భవించిన రాష్ట్రసాధనలో ప్రముఖపాత్ర పోషించింది.ఆ తర్వాత ఉద్యమ పార్టీని, రాజకీయ పార్టీగా మార్చడం జరిగింది. పాలన చేపట్టిన తొలినాళ్లలోనే ప్రభుత్వ యంత్రాంగాన్ని రాష్ట్రస్థాయిలో పురమాయించి ఒకేరోజు సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. ఆ సర్వేలో తెలంగాణలోని వివిధ సామాజిక వర్గాల వారీగా జనాభా వారీగా ఆర్థిక, సామాజిక స్థితిగతులు తదితర వివరాలను సేకరించింది.ఆ తర్వాత అనేకరకాల సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి, సంక్షేమం సమంగా కొనసాగిస్తూ ముందుకు సాగింది. ఆ తర్వాత వివిధ రాజకీయ పార్టీల నాయకులను అభివృద్ధి పేరుతో తమ పార్టీలో చేర్చుకోవడం జరిగింది. అలా ప్రధాన పార్టీ నాయకులను చేర్చుకొని రాజకీయ శూన్యతకు, ప్రత్యర్థి పార్టీలను బలహీనపరచడానికి పూనుకున్నాడు. రాష్ట్రంలోని అన్నిపార్టీలు అనైతిక విధానాలకు బలైనవే! ఆ తర్వాత అక్కడక్కడ అప్రజాస్వామిక చర్యలను విభేదించే, ప్రశ్నించే పత్రికలకు,ప్రజాసంఘాలకు నిర్బంధం విధించి ప్రశ్నించే స్వేచ్ఛకు విఘాతం కలిగించారు. పాలకవర్గం చర్యలను భరించలేని నాయకులు, కళాలు, గళాలు ఒక్కొక్కరుగా వెనక్కి తగ్గడం జరిగింది. రాష్ట్రంలో ధర్నాలు, నిరసనలు కనిపించకుండా, వినిపించరాదనే భావంతో ఇందిరాపార్క్ వద్ద చౌక్‌ను ఎత్తివేశారు. అలా కార్పొరేట్ ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియాను నియంత్రిస్తూ అధికార దర్పంతో ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడికి అక్కడ కానరాకుండా నయానో, భయానో మేనేజ్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమానికి పురికొల్పిన అంశాలను పరిశీలిద్దాం.నీరు,నిధులు, నియామకాలు ఈ మూడింటిలో తాగునీరు, సాగునీరు విషయంలో పురోగతి సాధించినప్పటికీ, ఎక్కువ నిధులు కాళేశ్వరం ప్రాజెక్టుకు ఖర్చుచేయడం జరిగింది. తీరా ఎన్నికల ముందు ఈప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నిధులు అన్యాక్రాంతమైనట్లు ప్రజలు భావిస్తుండంతోనే ఈ వ్యతిరేకతకు దారితీసినట్లు విశ్లేషకుల అభిప్రాయం. నిధులు అనేక సంక్షేమ పథకాల పేరుతో ఓటు బ్యాంకుగా మార్చుకున్నారన్న అపవాదు నేడు నిజమని ప్రజలు భావించడం కనిపిస్తుంది. రైతుబంధు,బీసి బంధు, దళితబంధు, పెన్షన్లు, డబుల్ బెడ్ రూములు, మన ఊరు మనబడి ఇలా అనేక పథకాలు ఆరంభించి నిధుల కొరతతో కొద్ది మందికి అందివ్వడం అది కూడా వారి పార్టీ క్యాడర్‌కు ఇవ్వడంతో ప్రజల్లో వ్యతిరేకత పైకి కనిపించకుండా ఒక్కసారిగా ఓటు ద్వారా వ్యక్తమైంది. నాయకులు నియోజక వర్గంలో భూదందా చేయడం ధరణితో రైతుబంధు పొందుటకు ఒకరి భూమిని ఇంకొకరికి మార్చడంవల్ల లబ్ధిని పొందడం జరిగింది. రైతుబంధుకు నిర్దిష్టత లేకపోవడంతో ఈ పథకం ద్వారా పేదలకన్నా ధనవంతులే ఎక్కువ లబ్ధి పొందడం లాంటి వాస్తవాలను ప్రజలు ఆలస్యంగా గుర్తించారు. దీంతో ప్రభుత్వ వ్యతిరేకత ప్రజల్లో పెరిగిపోయింది. మద్యం విధానం మీద ఉన్న శ్రద్ధ విద్య, వైద్యం, వ్యవసాయం, నిరుద్యోగం, తదితర రంగాలపై లేకపోవడం గ్రహించారు. పరిశ్రమల పేరుతో ఎన్నోప్రభుత్వ భూములను ఉచితంగా ఇవ్వడం,ఆర్థికలోటును పూడ్చుకోవడానికి ప్రభుత్వ భూములు అమ్మడం లాంటి చర్యలు ప్రజలను పునరాలోచించేలా చేశాయి. ప్రచారానికి అక్కడికక్కడ కొన్ని వైద్య,విద్యా కళాశాలలను చూపి ప్రచారం పొందినప్పటికి,రాష్ట్రంలో చాలా చోట్ల విద్యా,వైద్య మౌలిక వసతులు లేక సిబ్బంది కొరత కనీసం పారిశుద్ధ్య కార్మికులు లేక దుర్భరస్థితిలో కొనసాగుతుందని తన మనుమడే స్పందించిన తీరుతో అర్థమవుతుంది. నియామకాలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్షలాది ఉద్యోగాలు మన నిరుద్యోగులకు దక్కుతాయనే ఆశలు కల్పించడంతో ఉద్యమ కాలంలో నిరుద్యోగ యువత ఆకర్షితులై కాలేజీలను,యూనివర్సిటీలను వదిలి తెలంగాణ ఉద్యమంలో ప్రాణాన్ని పణంగా పెట్టి పాల్గొని ఉద్యమానికి స్ఫూర్తి నింపారు. ఆ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చిన నిరుద్యోగ భృతిహామీని అమలు చేయకపోవడం చూసిన నిరు



ద్యోగుల్లో వ్యతిరేకత రోజురోజుకూ పెరిగిపోయింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాకపోవడం, వచ్చినవి పరీక్షలు వాయిదా వేయడం లాంటి లేదా రద్దు చేయడం జరిగింది. ఇలా నిరుద్యోగ యువత విలువైన జీవితాలతో చెలగాట మాడడం ఆత్మగౌరవ పాలనలో జరిగింది. టీఎస్పీఎస్సీ పరీక్షలలో అవకతవకలు జరగడం చూసిన నిరుద్యోగుల్లో ప్రభుత్వ వ్యతిరేకత అకాశాన్నింటింది. తెలంగాణ రాష్ట్రం వస్తే మన నిధులు మనకే, మన నియామకాలు మనవే అన్న ఆశలు ఆవిరైపోవడంతో అమరుల త్యాగాలు రాజకీయ నాయకుల లబ్ధి కోసమో, ముఖ్యమంత్రి పదవుల కోసమే! అని ఆలోచనలో పడ్డారు యువత. రాజకీయ ఖాళీలను భర్తీ చేసినంత టైం బాండ్‌తో నిరుద్యోగుల నియామకాలు చేయకపోవడం చూసినారు.నిరుద్యోగుల ఆత్మహత్యలతో కూడా ఆత్మగౌరవపాలకుల్లో కదలికలేకపోవడంతో వ్యతిరేకత అంతకంతకు పెరిగిపోయింది. ఉద్యోగులు ఉద్యమ కాలంలో ఉద్యమ పార్టీ బలపడడానికి చేతనైన సహాయం చేశారు.సహాయ నిరాకరణ,సకల జనుల సమ్మె లాంటి అనేక ఉద్యమాలకు ఊపిరి పోశారు. మా ప్రభుత్వం వస్తే దేశంలోనే ఎక్కువగా వేతనాలు పెంచుతామని నమ్మబలికినారు. అధికారంలోకిరాగానే ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను హరిస్తూ క్రమేపీ వారి సమస్యలు గుట్టలుగా పెరిగినాయి తప్ప ఏ ఒక్కటి ఈ ప్రభుత్వం పరిష్కరించిన పాపాన పోలేదు. పైగా ఫ్రెండ్లీ గవర్నమెంట్ పేరుతో కొద్దిమంది సంఘ నాయకులను చేరదీసుకొని వారికి పదవుల ఆశలు కలిపించి ఉద్యోగులను మోసంచేశారు. కనీసం కరవు భత్యంకూడా ఇవ్వలేని స్థితి. అధికార వికేంద్రీకరణ పేరుతో జిల్లాలు, మండలాలు పెంచి నియామకాలు లేకపోవడంతో ఒత్తిడిలో ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తుంది వాస్తవం కాదా! అంతేకుకుండా గత ప్రభుత్వాల కాలంలో మొదటి తారీఖు వేతనాలు, ప్రతి ఆరు నెలలకోసారి డీఏ, ఐదేళ్లకోసారి పీఆర్‌సీ ఇచ్చే సంస్కృతికి విఘాతం కలిగించారు. ఆర్థికంగా ఉద్యోగులు నష్టపరచడం జరిగింది. ఒకటో తారీఖు కాదు కదా 15వతారీఖు కూడా వేతనాలు పడని దుర్భర స్థితికి నెట్టివేయబడింది మన ఆర్థికవ్యవస్థ. ప్రభుత్వ ఉద్యోగుల బ్యాంకు రుణాలు కట్టలేక వారి పరపతి దెబ్బతిని కుటుంబంలో సమాజంలో కక్కలేకమింగలేక జీవితాలను గడుపుతున్నారు. అలా వారిబాధను చెప్పడానికి ప్రగతి భవన్‌లో అవకాశం కల్పించకుండా తన ఏకాసామ్య పద్ధతిలో ప్రజా సమస్యలను కూడా పరిష్కరించకపోవడంతో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రయాణికులు, కార్మికులను ఎన్నో అవస్థలపాలు చేశారు. సమస్యలు పరిష్కరించకుండా ఎగతాళి చేసినారు. వారి అవసరం కోసం ప్రభుత్వంలో కలిపారు.అందుకు కూడా వాటి ఆస్తులపై కన్ను పడిందని ప్రతిపక్షాల వాదన కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తూనే ఉద్యమ పార్టీ టిఆర్ఎస్‌ను ఆ తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్‌గా మర్చడం జాతీయ రాజకీయాలంటూ రాష్ట్ర పాలన గాలికి వదిలేసి దేశం చుట్టిరావడంచూశాం. గతంలో కొండగట్టు ప్రమాదంలో మరణించిన వారికి కనీసం మాన వీయ కోణంలో అయినా పరామర్శించకపోవడం, రాష్ట్ర ప్రజలను కలవకపోవడం,రైతు రుణమాఫీ చేయకపోవడంతో రైతు ఆత్మహత్యలు జరిగినా చలించలేదు. మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, టిఆర్ఎస్‌పార్టీ విస్తరణకు ప్రభుత్వ నిధులు ఖర్చుచేయడం ఇదంతా ప్రజలు గమనించడం జరిగింది.ప్రధాని అధికారిక పర్యటకు రాష్ట్రానికి వచ్చినప్పుడు ప్రోటోకాల్ మేరకు వారికి స్వాగతం పలకకపోవడం,దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న ఉద్యమకాలం నాటి మాట నిలుపుకోకపోవడం, లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్టు చేస్తారననే రాజకీయ పరిణామాలకు తలొగ్గిమళ్లీ ప్రధానిని ప్రాధేయపడడం, ఇలాం ఒక్కమాట మీద నిలబకుండా దంద్వ విధానాలు పాటించడాన్ని ప్రజలు లేటుగా గుర్తించడం జరిగింది. ఉద్యమ పార్టీలో కుటుంబ పౌరసత్వంపెరిగిపోయింది. వ్యక్తి ఆరాధన పెరిగిపోయింది. ఎంతటి వ్యక్తినైనా విమర్శించడం. అవసరంకోసం వెంటనే ప్రాధేయపడడం గమనార్హం. ప్రధానంగా ఉద్యమ కాలంలో పనిచేసిన నాయకులకు పొగబెట్టి బయటకు వెళ్లగొట్టడం,ఉద్యమాన్ని అణచివేసిన నాయకులను మంత్రులుగా చేయడం, ఇలా అనేక తప్పుల మీద తప్పులు చేస్తూ అధికారం ఎల్లకాలం ఉండదనే వాస్తవాన్ని విస్మరించి వారి ఒక్కరి సొంతం అన్నట్లుగా వ్యవహరించారు. వారి చుట్టూ ఒక భజన సంఘం (కోటరి)ఆహా ఓహో అంటూ వ్యతిరేకత కనిపించకుండా చేశారు.ప్రజలు అన్ని పార్టీల సభలకు అధిక సంఖ్యలో హాజరైనట్టే. రాష్ట్రాన్ని తెచ్చిన మన్నపార్టీకి ఓటుతో పదేళ్ల అధికారం ఇచ్చాం. ఇక చాలు మీ వ్యవహారం బాగాలేదు. మార్పుకోసం ఇచ్చామంటున్న పార్టీ నాయకులకు ఒక్క అవకాశం ఇవ్వండని అభ్యర్థించిన కాంగ్రెస్‌కు మరోఅవకాశం ఇచ్చారు.అధికారం ఇచ్చేది. అహంకారం తలకెక్కుతే అధఃపాతాళానికి నొక్కేది ప్రజలే. ●

17-12Pg5:Layout 1 1/1/02 5:49 AM Page 1



# అధ్యక్ష ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్



**మాస్కో, డిసెంబరు 16:** రెండుదశాబ్దాలుగా రష్యాపై ఏకఛ్ఛత్రాధిపత్యం వహిస్తున్న అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఐదోసారి అధ్యక్ష ఎన్నికలకు సై అంటున్నారు. వచ్చే ఏడాదిజరిగే ఎన్నికల్లో ఆయన పోటీచేస్తానని ప్రకటించారు. గతంలోవలే ఈసారి ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈమేరకు క్రెమ్లిన్ సీనియర్ చట్టసభ్యులను ఉటంకిస్తూ రష్యా అధికార మీడియాలో కథనాలు వచ్చాయి. అటు అదికార యునైటెడ్ రష్యా పార్టీప్రతినిధులు కూడా ఇదే అంశాన్ని ప్రకటించారు. ఐదోసారి అధ్యక్ష ఎన్నికల్లో పుతిన్ పోటీచేసేందుకు పార్టీ ఆయనకు పూర్తిమద్దతుప్రకటించింది. అయినా కూడా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలనినిర్ణయించు కున్నట్లు పార్టీ సీనియర్ అధికారి ఆండ్రీ టర్చక్ చెప్పినట్లు రష్యా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఇందుకు గలకారణం మాత్రం తెలియరాలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పుతిన్‌కు మద్దతు కూడ గట్టేందుకు త్వరలోనే దేశవ్యాప్తంగా సంతకాల సేక రణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. 71 ఏళ్ల పుతిన్‌కు ఈ ఎన్నికలు నామమాత్రమే. కొత్తచట్టాలకారణంగా పుతిన్‌ను వ్యతిరేకించే విమర్శకులు, ప్రత్యర్థులు జైలుపాలు కావడం లేదా దేశం వీడి పారిపోవడం వంటివిజరిగాయి. మరోవైపుఉక్రెయిన్‌పై యుద్ధంతో ప్రజలనుంచి ఆయనకు మద్దతు లభించింది. సరైన ప్రత్యర్థిలేకపోవడం అధికారిక మీడియా మద్దతుతో వచ్చే ఎన్నికల్లో పుతిన్ ఎన్నిక లాంఛనప్రాయమే నని తెలుస్తోంది. 2024 మార్చి 17నరష్యాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ప్రధాని అధ్యక్షుడు పదవి ఏదైన రెండుదశాబ్దాలుగా పుతిన్ అధికారంలోకొనసాగుతున్నారు. సోవియట్ పాల కుడు జోసెఫ్ స్టాలిన్‌కంటే ఎక్కువకాలం పదవిలో కొనసాగారు. ఆయన ప్రస్తుతం ఆరేళ్లపదవీకాలం 2024లో ముగుస్తుంది. గతంలో అధ్యక్షుడు వరుసగా రెండుసార్లు మాత్రమే పోటీచేయాలన్న నిబంధన ఉండేది. అయితేరాజ్యాంగ సవరణ ద్వారా మరో రెండుసార్లు అధ్యక్షపదవికి పోటీచేసేందుకు వీలు కల్పించే ఒక చట్టాన్ని 2020లో తీసుకు వచ్చారు. ఇందుకుప్రజలు కూడా అనుకూలంగా ఓట్లువేసారు. దీనితో 2036 వరకూ పుతిన్ ఆపదవిలో కొనసాగేందుకు వీలు కలుగుతోంది.

## భద్రతా వైఫల్యం కేసులో ఆరోనిందితుడు అరెస్టు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటుభద్రతా వైఫల్యం కేసుకు సంబంధించి ఆరో నిందితుడు మహేష్‌కుమావత్‌ను అరెస్టుచేసిన ప్రత్యేక పోలీసులు నిందితుడిని పాటియాలా హౌస్ కోర్టుకు హాజరుపరచగా ఏడురోజుల పోలీస్ కస్టడీకి అనుమతించారు. ఈ ఘటనలో మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఢిల్లీనుంచి తప్పించుకునేందుకు సహక రించాడని మహేష్‌పై అభియోగాలున్నాయి. లలిత్‌ఝాతోపాటే మహేష్‌కూడా స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. వీరిద్దరినీ స్పెషల్‌సెల్‌కు అక్కడిపోలీసులు అప్పగించారు. ఆ తర్వాత ఇంటరాగేషన్‌చేసారు. నిందితులు రూపొందించిన భగత్‌సింగ్ ఫాన్‌క్లబ్ పేజిలో సభ్యుడుగా చేరాడు. కుమావత్‌పై సాక్ష్యాలను తారుమారుచేసి విధ్వంసంచేసేందుకు కృషిచేసాడని, నేరపూరిత కుట్రకు పాల్పడ్డాడని పోలీసులు చెప్పారు. 15 రోజులు కస్టడీ కోరిన పోలీసులకు న్యాయమూర్తి ఏడురోజుల కస్టడీకి అనుమతించారు. అలాగే పోలీసులు పార్లమెంటులో జరిగిన సంఘటన సీన్‌ను రీక్రియేట్‌చేసేందుకు అనుమతికోరినట్లు తెలిసింది. పశ్చిమబెంగాల్‌నుంచి వచ్చిన లలిత్‌ఝా ఈ మొత్తం వ్యవహారానికి కీలక సూత్రధారి అని ఆతడే మాస్టర్‌మైండ్ అని పోలీసులు చెపుతున్నారు.

## కేరళలో మళ్లీ పెరుగుతున్న మహమ్మారి కరోనా

### ఒక్క రోజులోనే 19 వరకూ కొత్తకేసులు, ఇద్దరు మృతి

**తిరువనంతపురం, డిసెంబరు 16:** కేరళలో మరోసారి మహమ్మారి ఉధృతం అవుతోంది. కనుమరుగయిందనిభావిస్తున్న తరుణంలో కరోనా వైరస్‌కేసులు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. కేరళలో ఒక్కసారిగా కరోనా కేసులు తాజాగా 19వరకూ నమోదయ్యాయి. కొవిడ్‌కారణంగా ఇద్దరు మృతి చెందినట్లు అధికారికంగానే ప్రకటించారు. ప్రభుత్వ లెక్కలప్రకారం రాష్ట్రంలో నవంబరునెలలో 470 కేసులు నమోదుకాగా డిసెంబరు మొదటి పదిరోజుల్లోనే 825 కొతనతకేసులు నమోదు కావడం గమనార్హం. శ్వాస సంబంధిత లక్షణాలతో ఆసుపత్రిలో చేరిన రోగుల్లో కొవిడ్‌కేసులు గుర్తించినట్లు వైద్యులు వెల్లడించారు. ఒమిక్రాన్ జెఎన్1 సబ్‌వేరియంట్‌ను కేరళ గుర్తించినట్లు నివేదికలు ఉన్నప్పటికీ వైరస్‌పై నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు స్పష్టంచేసారు. కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభావితప్రాంతాల్లో కేరళ ప్రభుత్వం ఆంక్షలు, నివారణ చర్యలుచేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

## కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ కన్నుమూత



**కువైట్ సిటీ,డిసెంబరు16:** కువైట్ పాలకుడు షేక్ నవాఫ్ అల్ అహ్మద్ అల్ సబా శనివారం కన్ను మూశారని రాజభవన్ వర్గాలు వెల్లడించాయి. 2020 నుంచి కేవలం మూడేళ్ల పాటు కువైట్‌ను పాలించారు. 'కువైట్ పాలకుడి మృతిపట్ల తీవ్రమైన బాధతో సంతాపం తెలియజేస్తున్నాం అని ప్రభుత్వ మీడియా సంస్థ వెల్లడించింది. ఆయన వయసు 86 సంవత్సరాలు. మునుపటి పాలకుడు షేక్ సభ అల్ అహ్మద్' అలా సబా..షేక్ నవాఫ్‌ను 2006లో యువరాజుగా ప్రకటించారు. 2020లో 91 ఏళ్ల వయసులో షేక్ సబా కన్నుమూ యడంతో.. కువైట్ పాలకుడిగా నవాబ్ బాధ్యతలు స్వీకరించారు. కరోనా సమయంలో 2020లో చముల ధరల పతనంతో సంక్షోభంలో చిక్కుకు పోయిన దేశ ఆర్థిక వ్యవస్థను గట్టేక్కించే దిశగా పలు చర్యలు తీసుకున్నారు. కాగా, అత్యవసర ఆరోగ్య సంబంధింత సమస్యలతో ఈ నవంబర్‌లో షేక్ నవాబ్ ఆసుపత్రిలో చేరారు. ఆయన ఆరోగ్య సమస్య మాత్రం వెల్లడి కాలేదు. ఈ క్రమంలోనే ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. 1937లో జన్మించిన ఆయన 2020 సెప్టెంబర్‌లో పాలన పగ్గాలు చేపట్టి మూడేళ్ల అధికారంలో ఉన్నారు. ప్రస్తుత యువరాజు, నవాప్ సవితి సోదరుడు షేక్ మిషల్ అల్ అహ్మద్ అల్ సబా వయసు 83 అయితే వారసత్వ ప్రకారం ఆయనే అధికారం చేపడతారా..?లేక యువరక్తానికి అవకాశం ఇస్తారా అనేది తెలియాల్సి ఉంది.

# ఆఫీసు, ఇంట్లో ఉంటా..దమ్ముంటే దాడిచేయండి

## ఉల్ఫా ఉగ్రవాదులకు అసోం డిజిపి ఛాలెంజ్



**గువాహతి, డిసెంబరు16:** ఉల్ఫా ఉగ్రవాదులు దమ్ముంటే తనను టార్గెట్‌చేయాలని, తాను కహిలి పారాలోని తన కార్యాలయంలోను, ఉలుబరిలోని తన నివాసంలోను ఉంటానని, ఎప్పుడైనా సరే తనను టార్గెట్‌చేసుకోవచ్చని అసోం డిజిపి జిపి సింగ్ సవాల్‌చేసారు. సామాన్య మానవులపై వారి ప్రతాపం దేనికని ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. ఉల్ఫా ఉగ్రవాదులు నిరంతరం తనపైనే ఆరోపణలుచేస్తారని, తనపేరునే స్మరిస్తారని, తనను ఎప్పుడైనా సరే టార్గెట్‌చేసుకోవచ్చని ఉల్ఫా ఉగ్రవాదులకు డిజిపి సవాల్ విసిరారు. గడచిన కొన్ని నెలలుగా పోలీసులు కొన్ని ముఖ్యమైన కేసులు విచారణ చేస్తున్నారని, అసోం పబ్లిక్ సర్వీస్ కమిషన్ క్యాష్ ఫర్‌జాబ్స్ కుంభకోణం, కాల్‌సెంటర్‌కేసు వంటివి దర్యాప్తు వేగం అయ్యాయని, ఈలోపు కొన్ని మందుపాతరలు పేలాయని అందువల్ల పోలీసులు అటుగా వెళ్లాల్సి వచ్చిందన్నారు.

ఇలాంటి దుశ్చర్యల వల్ల సామాన్య మానవులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. జోర్హట్‌లో జరిగిన పేలుడు తమదేనని ఉల్ఫా ఉగ్రవాదులు ప్రకటించిన సంగతి తెలిసిందే. జోర్హట్‌లోని లిచుబరి ప్రాంతంలోని ఒక డస్ట్‌బిన్ సమీపంలో పేలుడు సపంభవించింది.

అయితే ఎలాంటి నష్టం లేదు. అయితే ఇందుకు సంబం ధించి పరిసర ప్రాంతాల్లో నిందితులను పట్టుకునేందుకు భారీ ఎత్తున గాలింపు జరుపు తున్నారు. అదేవిధంగా నవంబరులో కూడా టిన్ సుకియా ప్రాంతంలోని దిరక్‌లో గ్రేనేడ్ పేలింది. ఇందుకు సంబంధించి ఒక వ్యక్తిని అరెస్టుచేసారు. ఈనెల 9వ తేదీ సిఆర్‌పిఎఫ్ శిబిరం వద్ద పేలుడు సంభవించింది. అసోంలో మిగిలి ఉన్న ఉగ్రవా దులను ఏరివేసేందుకు తామంతా కట్టుబడి ఉన్నా మని రాష్ట్ర అభివృద్ధికి ప్రతిబంధకంగా మారిన వారిని ఉపేక్షించేదిలేదన్నారు.

ప్రాణత్యాగా నికి సైతం వెనుకంజవేసేది లేదని డిజిపి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి,ప్రగతికోసం కృషిచేసేవారికి వెన్నంటి నడుస్తుందని డిజిపి సింగ్ స్పష్టంచేసారు. ఈకేసులో ఎన్ఐఎతో కలిసి దరానయప్తు జరుపు తున్నట్లు తెలిపారు.

ఇటీవలి రెండుచోట్ల జరిగిన పేలుళ్లపైఎ న్ఐఎ, కేంద్ర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో తరచూ సంప్ర దింపులు జరుపుతున్నామని, తదుపరి చర్యలుంటా యన్నారు. ఉల్ఫా వేర్పాటువాదులను ఉగ్రవాద చర్యలకు పాల్పడితే సహించేదిలేదన్నారు.

# నిధుల సేకరణకోసం కాంగ్రెస్ క్రౌడ్ ఫండింగ్!



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశంలో అతిపురాతన రాజకీయ పార్టీగా పేరున్న కాంగ్రెస్ పార్టీ ఇపుడు నిధుల కొరతతో అల్లాడుతోంది. ముఖ్యంగా పదేళ్లపాటు అధికారంలో లేకపోవడం వచ్చే ఎన్నికల్లోను కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్న గ్యారంటీ లేకపోవడంతో నిధుల రాక బాగా తగ్గింది. దీనితో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి నిధులలేమితో ఇబ్బందులు పడుతోంది. ఈనేపథ్యంలో పార్టీ 18వ తేదీ 138వ వ్యవస్థాపక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అదే సమయంలో నిధుల సేకరణను కూడా చేపట్టనున్నట్లు పార్టీనేతలు చెపుతున్నారు. డొనేట్‌ఫర్‌దేశ్ పేరుతో ఆన్‌లౌఐన్‌లో ఒక్రౌడ్‌ఫండింగ్ అంటే బహిరంగ నిధులసేకరణ చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధం అవుతోంది. పార్టీ వార్షికోత్సవం రోజునుంచే రూ.138ల వంతున విరాళాలను సేకరించాలని నిర్ణయించినట్లు సమాచారం. 138 గణాంకాలను మల్టిపుల్స్‌లో విరాళాలు అందించాలనికోరుతోంది. ఈమేరకు ఎఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ ఒక ప్రకటన కూడాచేసారు. 1920-21లో మహాత్మాగాంధీ జాతీయోద్యమానికి ఇలాగే నిధుల సేకరణకోసం చరిత్రాత్మకమైన తిలక్‌స్వరాజ్‌పండ్ కార్యక్రమం చేపట్టారు. దాని స్ఫూర్తితోనే ఇపుడు కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ నిధుల సేకరణ జాతాను చేపడుతున్నట్లు పార్టీ నేతలు చెపుతున్నారు సమాన వనరుల పంపిణీ, అవకాశాలతో సమృద్ధిగా ఉన్న భారత దేశాన్ని సృష్టించడంలో తమ పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగాపెట్టుకుందని పార్టీప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలిపారు. పార్టీఆవిర్భవించి 138 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ ఖాతాలో 1389, 1380, 13800 చొప్పున విరాలాలు అందించాలని దేశ ప్రజలకు విజ్ఞప్తిచేస్తున్నట్లు అజయ్‌మాకెన్ తెలిపారు. ఈ నిధుల సేకరణద్వారా మెరుగైన భారత్‌కోసం కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు అందించాలని ఆయన సూచించారు.

# నడిసముద్రంలో విదేశీ నౌక హైజాక్

## రంగంలోకి భారత్ నేవీ



**వాల్లెట్టా(మాల్టా),డిసెంబరు16:** ఐరోపా ద్వీపం దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్యనౌక అరేబియా సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చోరబడ్డారు. ఈ నౌక నుంచిమేడే కాల్ రావడంతో భారత్ నౌకాదళం అప్రమత్తమైంది. దాన్ని కాపాడేందుకు ఎయిర్‌క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దించింది. ఈ మేరకు భారత నేవీ శనివారం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. 'డిసెంబర్ 14 రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే సందేశం పంపింది. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంపై గస్తీ కాస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది అనినేవీ తెలిపింది. హైజాక్ గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారు.

నౌకపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్‌నౌకకు సాయం చేసేందుకు భారత నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియాతీరం దిశగా ప్రయా ణిస్తోంది. దీనిపైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు శనివారం తెల్లవారు జామున భారత యుద్ధనౌక విజయవంతంగా రుయెన్ నౌకను అడ్డగించినట్లునేవీ తెలిపింది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు పేర్కొంది. 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన తొలి అతిపెద్ద దాడి ఇదే, ఈ నేపథ్యంలో అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నౌకాదళం హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పరిస్థితులు అనుమానస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది.

# అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవానికి 1000 రైళ్లు



**అయోధ్య,డిసెంబరు16:** రామ మందిర ప్రారంభాన్ని పురస్కరించుకుని అయోధ్యకు వెయ్యికిపైగా రైళ్లను నడపాలని రైల్వే శాఖ నిర్ణయించినట్లు సమాచారం. దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి ఈ రైళ్లను నడపనున్నట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో నిర్మిస్తోన్న రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జనవరి 22న పవిత్ర ప్రాణప్రతిష్ట కార్యక్రమం పూర్తయిన తర్వాత జనవరి 23 నుంచి సాధారణ ప్రజలకు శ్రీరాముడి దర్శనం కల్పించనున్నారు. దీంతో దేశ విదేశాల నుంచి భక్తులు అయోధ్యకు పోటేత్తే అవకాశాలు ఉండడంతో రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రారంభం నాటి నుంచి తొలి వందరోజుల పాటు అయోధ్యకు 1000కి పైగా రైళ్లను నడిపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రైల్వేశాఖ వర్గాలు ప్రకటించాయి. మందిర ప్రారంభోత్సవానికి కొన్ని రోజుల ముందే అంటే జనవరి 19 నుంచి ఈ రైళ్లను నడపాలని రైల్వేశాఖ భావిస్తోంది.

వందరోజుల పాటు ఢిల్లీ, ముంబయి, చెన్నై,బెంగళూరు, పుణె, కోల్‌కతా, నాగ్‌పూర్,లక్నో,జమ్మూ సహా దేశవ్యాప్తంగా పలు నగరాల నుంచి అయోధ్యకు రైళ్లు నడపనున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ఈ సంఖ్య మరింత పెరగొచ్చని తెలుస్తోంది. దీంతోపాటు, కొన్ని రైళ్లను ప్రత్యేకంగా భక్తుల కోసం రిజర్వ్ చేసి చార్టెర్డ్‌సర్వీసులు అందించనున్నట్లు సదరు వర్గాల సమాచారం. ఇక ఈ రైళ్లలో ప్రయాణించే భక్తులకు ఆహారం అందించేందుకు ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు,భక్తుల రద్దీ దృష్ట్యా అయోధ్య స్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. రోజుకు 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేలా సదుపాయాలను అందుబాటులోకి తెస్తున్నారు. వచ్చే ఏడాది జనవరి 15 నాటికి అయోధ్య స్టేషన్ పనులు పూర్తికానున్నాయి.

అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి ముహుర్తం సమీపిస్తోంది. 2024 జనవరి 22న గర్భగుడిలో శ్రీరాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠంచనున్నారు. వచ్చే ఏడాది జనవరి 14 మకర సంక్రాంతి తర్వాత రామ్‌లల్లా ప్రతిష్ఠాపన ప్రక్రియను ప్రారంభించి, 10రోజుల పాటు 'ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ ట్రస్టు నిర్ణయించింది. ఈ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రధాని మోడీతోపాటు నాలుగువేలమంది సాధువులు, 2500 మంది ప్రముఖులు హాజరు కానున్నారు.



# చొరబాటుకు సరిహద్దుల్లో 250-300 మంది ఉగ్రవాదులు

**శ్రీనగర్,డిసెంబరు16:** జమ్ముకశ్మీర్ సరిహద్దులో 300 వందల మంది ఉగ్రవాదులు నక్కి ఉన్నారని, వారంతా భారత్‌లోకి చొరబడేందుకు వేచి చూస్తున్నారని బీఎస్ఎఫ్ ఐజీ వెల్లడించారు. ఈ మేరకు నిఘా వర్గాలనుంచి సమాచారం వచ్చినట్లు తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో అంతర్జాతీయ సరిహద్దు దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు చేసే ప్రయత్నాలను భారతసైన్యం ఎప్పటి కప్పుడు తిప్పి కొడుతూనే ఉంది. అయినప్పటికీ దాదాపు 300 మంది ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేం దుకు సరిహద్దు వెంబడి వేచిచూస్తున్నారని సరి హద్దు దళ భద్రతా దళం ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ముష్కరులను అడ్డుకునేందుకు భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయని తెలిపారు. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ శనివారం మీడియాతో మాట్లాడారు. 'భారత్‌లోకి అక్రమంగా చొరబడేందుకు 250-300 మంది ఉగ్రవాదుల చొరబడగాని ప్రయత్నిస్తున్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. అయితే, బిఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉందని దాన్ని భగ్నం చేస్తామని వెల్లడించారు. గత కొన్నేళ్లుగా కశ్మీరీ ప్రజలు, భద్రతా దళాల మధ్య అనుబంధం పెరిందని ఐజీ తెలిపారు. ప్రజల సహకారంతో ఈ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల వేగంగా పూర్తిచేయగలుగు తామని అన్నారు.

జమ్మూ కశ్మీర్‌లో ఇటీవల కొన్నేళ్లలో ఉగ్రవాదుల చొరబాటు ఘటనలు తగ్గుముఖం పట్టి నప్పటికీ అడపాదడపా పర్వత ప్రాంతాలు, అడవుల గుండా ముష్కరులు సరిహద్దును దాటేందుకు యత్నిస్తునే ఉన్నారు. వారికి బీఎస్ఎఫ్ దళాలు ఎప్పటి కప్పుడు అడ్డుకుంటూనే ఉన్నారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాద ఘటనలు కూడా తగ్గినట్లు ఇటీవల కేంద్రమంత్రి అమిత్ షా పార్లమెంట్‌కు వెల్లడించారు. పదేళ్ల క్రితంతో పోలిస్తే కశ్మీర్‌లో ఉగ్రదాడు ఘటనలు 70 శాతం, పౌర మరణాలు 72శాతం, భద్రతా దళాల మరణాలు 59శాతం తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు.

# నిరుద్యోగం నిస్పృహాలతోనే పార్లమెంటులోకి చొరబాట్లు: రాహుల్



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతోన్న వేళ.. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలో దూకి అలజడి సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. నిరుద్యోగం వల్లే ఈ ఘటన జరిగిందని మీడియాతో వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం నిజంగానే జరిగింది. కానీ అది ఎందుకు జరిగిందనేది ముఖ్యం అందుకు కారణం నిరుద్యోగం. మోడీ విధానాల వల్ల దేశ ప్రజలకు ఉపాధి దొరకడంలేదు. ప్రస్తుతం దేశపౌరులు ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం' అని రాహుల్ కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ద్రవ్యోల్బణంతోనూ ప్రజలు సతమతమవుతున్నారని వెల్లడించారు. లోక్‌సభ కార్యకలాపాలు కొనసాగుతున్న వేళ .. విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు వ్యక్తులు సభలోకి దూకి అలజడి సృష్టించన సంగతి తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో సభలో రాహుల్ కూడా ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. దేశంలో అరాచం సృష్టించేందుకు నిందితులు కుట్రలు పన్నారని తద్వారా తమ డిమాండ్లు నెరవేర్చేలా ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలనుకున్నారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో కీలక నిందితుడైన లలిత్ ఝాకు కోర్టు ఏడు రోజుల పోలీసు కస్టడీ విధించింది. అతడ్ని విచారించేందుకు వీలుగా 15రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు కోరగా 7రోజులకే అనుమతి లభించింది. ఈ కేసులో నిందితులు సాగర్, మనోరంజన్ నీలం, శిందేలకు కూడా కోర్టు 7రోజుల పోలీసు కస్టడి విధించింది.

# జనాభా గణన తర్వాతే మహిళా రిజర్వేషన్

## నిర్మాలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,డిసెంబరు16:** మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుందో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. 2024 జనాభా లెక్కల తర్వాత మహిళ రిజర్వేషన్ బిల్లు అమలుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన కృషి ప్రశంసనీయమని అన్నారు. దక్షిణ కన్నడ జిల్లాలో రాణి అబ్బక్క స్మారక తపాలబిళ్లను కేంద్రమంతి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లులకోసం ప్రధాని మోడీ చేసిన కృసి ప్రశంసనీయమని, జాతి నిర్మాణంలో మహిళల పాత్ర గణనీయమైనదని ప్రధాని భావిస్తుంటారని మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దానికి వాస్తవ రూపం కల్పించారని అన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను కల్పించను న్నారు. గత సెప్టెంబర్‌లో ఈ బిల్లును పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించగా సెప్టెంబర్ 29 దీనికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోదముద్ర వేశారు. పోర్చుగేసువారికి ఎదురొడ్డిన వీరవతని రాణి అబ్బక్క అని, 16శతాబ్దానికి చెందిన ధీరవనిత అని నిర్మలా సీతారామన్ ప్రశింసించారు. సామ్రాజ్యవాద శక్తులలో పోరాడిన ఎందరో వెలుగులోని రాని వీరుల చరిత్రను డాక్యు మెంటేషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. మహిళా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రపై మూడు పుస్తకాలను తెచ్చేందుకు 'అమర్ చిత్ర కథ్లతో కేంద్ర సాంస్కృతిక సంస్థ ఒప్పందం చేసు కుందని తెలిపారు. కోస్టర్ కర్ణాటకలో రాణి అబ్బక్కపేరుతో సైనిక స్కూల్ ఏర్పాటు జరుగుతుందన్న ఆశాభా వాన్ని నిర్మలా సీతారామన్ వ్యక్తం చేశారు.

# పట్టుబడిన సొమ్ముపై తొలిసారి పెదవి విప్పిన ధీరజ్ సాహు



**భువనేశ్వర్,డిసెంబరు16:** పది రోజులుగా తన మద్యం డిస్టిలరీ, దానికి అనుబంధ సంస్థలపై కొనసాగిన తనిఖీల్లో లెక్కల్లో చూపని 351కోట్ల నగదు కనుగొన్నట్టు ఆదాయం పన్ను అధికారులు ప్రకటించడంపై ఒడిశా కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ శనివారం నాడు తొలిసారిగా పెదవి విప్పారు. పట్టుబడిన సొమ్ము తనది కాదని, వందేళ్లకు పైగా తమ కుటుంబ సభ్యులు వ్యాపా రంలో ఉన్నారని, అదంతా మద్యం అమ్మకాల ద్వారా వచ్చిందనేనని చెప్పారు. ఈ డబ్బుతో కాంగ్రెస్ పార్టీకి కానీ, మరే పార్టీకి కాదని సంబంధం లేదని స్పష్టం చేశారు. తన కుటుంబ వ్యాపారాలను మరింత విస్తరిస్తూ, వందేళ్లకు పైగా తన కుటుంబం మద్యం వ్యాపారంలో ఉందని, పాఠశాలలు, కాలేజీలు ఏర్పాటు చేయడం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని చెప్పారు. లిక్కర్ వ్యాపారం అంతా నగదులోనే జరుగుతుందనే విషయం అందిరికి తెలిసిందేని, ఆ డబ్బాంతా తనది కాదని, తన కుటుంబానికి, ఇతర కంపెనీలకు చెందినదని వివరించారు. పట్టుబడిన సొమ్ము నల్లధనమూ, చట్టబద్ధమైన ధనమా అనేది ఐటీశాఖ చెబుతుందన్నారు.

ఈ వ్యాపారంలో తన ప్రత్యక్ష ప్రమేయం ఏదీ లేదని చెప్పారు. దీనికి సంబంధించిన ఏ ప్రశ్నకైనా తన కుటుంబ సభ్యులు సమాధానం చెబుతారని అన్నారు. సాహుకు చెందిన బౌద్ధ్ డిస్టిలరీ ప్రైవేటు లిమిటెడ్, దాని అనుబంధ సంస్థల్లో ఈ నెల 6న ప్రారంభమైన ఐడీ దాడులు శనివారం ముగిశాయి. ఒడిశా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో జరిపిన ఈ దాడుల్లో రూ. 351కోట్ల నగదు, మూడు కిలోల బంగారం పట్టుబడింది.

17-12Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:07 AM Page 1





మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు

## పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి పనిచేయాలి: మోపిదేవి

**రేపల్లె (బాపట్ల జిల్లా), డిసెంబర్ 16, ప్రభాతవార్త :** వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం నిర్ణయానికి ప్రతి ఒక్క వైయస్ఆర్‌సిపి నాయకుడు కట్టుబడి పనిచేయాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని వైయస్ఆర్‌సిపి పార్టీలో వివిధ పదవులలో ఉన్న నాయకులంతా అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి 2024 ఎన్నికల్లో అభ్యర్థిగా ఎవరిని ప్రకటించినా వారికి మనందరం సహకరించాలన్నారు. విభేదాలు మరచి పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మీకు అండగా నేను ఉంటానని ఆయన హామినిచ్చారు. ఇటీవల కాలంలో రేపల్లె నియోజకవర్గానికి సంబంధించి ఇన్‌చార్జిగా ఈవూరు గణేష్‌ను నిర్ణయించిందని గణేష్‌కు సహాయ, సహకారాలందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షులు గడ్డ రాధాకృష్ణమూర్తి, మండల కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, వైస్ చైర్మన్లు ప్రశాంత్‌కుమార్, టికెవి గుప్తా, కౌన్సిలర్లు, వివిధ పదవులలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.





డిజిపి నుంచి అవార్డును అందుకుంటున్న ఎస్పీ అన్బురాజన్,గోల్డ్ డిస్క్ అవార్డును అందుకుంటున్న డిఐజి అమ్మిరెడ్డి

## అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్ అమ్మిరెడ్డికి గోల్డ్ డిస్క్ అవార్డు

**అనంతపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మకమైన అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డికి డిజిపి కమాండేషన్ గోల్డ్ డిస్క్ అవార్డును రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. అనంతపురం రేంజ్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రశాంత నిర్వహణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, తదితర విభాగాలలో డిఐజి ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు గుర్తించి పతకం అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి రేంజ్ పరిధిలోని అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాలలో సమర్థవంతంగా నిర్వహించారు. కీలక కేసుల్లోని నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా పర్యవేక్షించారు.

## ఎస్పీ అన్బురాజన్‌కు డిజిపి డిస్క్ అవార్డు

### మంగళగిరిలో అవార్డును ప్రదానం చేసిన రాష్ట్ర డిజిపి

**అనంతపురం, డిసెంబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతిష్టాత్మకమైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు డిస్క్ అవార్డు జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్‌కు దక్కింది. రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్‌రెడ్డి శనివారం మంగళగిరిలో ప్రదానం చేశారు. 2022 సంవత్సరంలో శాంతిభద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డు పోలీసింగ్, దిశ కేసుల్లో వేగంగా స్పందించి పరిష్కారం చూపడం, తదితర విభాగాల్లో ఎస్పీ ఉత్తమ ప్రతనిభ కనబరిచినట్టు గుర్తించి పతకం కూడా అందజేశారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని ఎస్పీ అన్బురాజన్ సమర్థవంతంగా నిర్వహించి కీలక కేసుల్లో నిందితులకు 100 శాతం శిక్షలు పడేలా కృషి చేశారు.

## మా కొడుకు అమాయకుడు.. అవసరమైతే కోర్టుకెళ్తాం

### మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా తల్లిదండ్రులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** పార్లమెంటులో భద్రతా వైఫల్యం ఘటనపై ఢిల్లీలోపోలీసుల విచారణ కొనసాగుతోంది. మాస్టర్‌మైండ్ లలిత్‌ఝా ఈ పథకానికి సూత్రధాని అని పోలీసులు తేల్చారు. అయితే ఝా కుటుంబం మాత్రం ఆతడిప్రమేయం లేదని అవసరమైతే కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమని తేల్చి చెప్పింది. తమ కుమారుడు నిర్దోషి అని నా కొడుకు బాధ్యతాయుతమైన పౌరుడని లలిత్ తండ్రి దేవానంద్ ఝా అన్నారు. ఈ సంఘటన గురించి ఇప్పుడే తెలిసిందని, ఇందులో నాకొడుకు ప్రమేయం లేదని, డిగ్రీపూర్తిచేసి కళాశాలలోప్రశంసలు అందుకున్నాడన్నారు. బాధ్యతాయుతమైన పౌరుడు అని అన్నారు. ప్రాథమిక విచారణ తర్వాత పోలీసులుప్రకటనపై మాట్లాడుతూ లలిత్‌కు ఎల్లప్పుడూ మా శ్రేయస్సు గురించే ఆందోళన. నా కొడుకు నేరస్థుడు కాదు. మేం కోర్టుకువెళతాం. మీరు నాకొడుకు గురించి గ్రామస్థులను అడిగితే ఎలాంటి వాడో చెపుతారని అన్నాడు. లలిత్‌ఝా తల్లి తన కుమారుడిని చాలా మంచివాడని, అమాయకుడని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఘటనలో నిందితులు తొలుత తమకు తాము నిప్పంటించుకోవడం, కరపత్రాలను విసిరేయడం వంటి ప్రణాళికలురూపొందించినట్లుపోలీసులు తెలిపారు. చివరకు ఆప్రయత్నాలను విరమించి లోక్‌సభలో ఎంట్రీ ప్లాన్‌తో ముందుకువెళ్లారని పోలీసులు తెలిపారు. నిందితులకు విజిటర్‌పాస్‌లు జారీచేసిన బిజెపి ఎంపి ప్రతాప్‌సింహ వాంగ్మూలం కూడా నమోదుచేసేందుకు పోలీసులు సిద్ధం అవుతున్నారు.

## సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించడం హార్షణీయం

### సిఎం రేవంత్‌రెడ్డికి ఉద్యోగులమంతా రుణపడి ఉంటాం

### తెలంగాణ సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్

**హైదరాబాద్, డిసెంబరు 16, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించడం హార్షణీయమని సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ ఒప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో సిపిఎస్ రద్దు అంశాన్నిచేర్చి రద్దుచేస్తామని చెప్పినప్పుడు రాష్ట్రంలోఉన్న 1లక్షా 70వేలమంది సిపిఎస్ ఉద్యోగులకు ఆనందం వ్యక్తం చేశారన్నారన్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అనేక సార్లు సిపిఎస్ అంశాన్ని ప్రస్తావించినా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

2004 తర్వాత నియామకమైన ఉద్యోగులకు సిపిఎస్ విధానం అమలవుతుందని కొంతమంది ఉద్యోగులు పదవీవిరమణ పొందారని వారిని పెన్షన్ సౌకర్యం లేక కుటుంబాలు రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమడిమాండ్‌ను అమలు చేస్తే ఉద్యోగులంతా ప్రభుత్వానికి అండగా ఉంటారని..సిపిఎస్ రద్దుకు కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి

### ఎమ్మెల్యే దోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

తమపై నమ్మకంతో 2019 ఎన్నికల్లో తమను గెలిపించిన రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి సహకారంతో తమ శక్తి వంచన లేకుండా అందిస్తూ రిటర్న్‌గిఫ్ట్‌ను అందిస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి పేర్కొ న్నారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శనివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిటాల కుటుంబానికి చెందిన హెచ్ఎల్‌సి కంపెనీ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల్లో 52 రోడ్లను 2018లో దక్కించుకుందన్నారు. 52 రోడ్లలో ధర్మ వరం నియోజకవర్గంలో 19, రాప్తాడు నియోజ కవర్గంలో 33 రోడ్డు పనులు ఉన్నాయన్నారు. 2019 ఎన్నికల్లో పరిటాల కుటుంబం ఓడిపోగానే ఆయా పనుల పురోగతిని పరిశీలిస్తే ధర్మవరం నియోజకవర్గంలోని 19 రోడ్లకుగాను 16 పనులను పూర్తి చేశారని, రాప్తాడు నియోజకవర్గంలో 33 రోడ్లకుగాను 3రోడ్లను మాత్రమే చేపట్టారని ఇందులో ఒక రోడ్డుకి ఇంకా బిటి కూడా వేయలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ధర్మవరం నియోజకవర్గం నుంచి పోటీ చేయాలన్న ఆలోచనతో ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని రోడ్లను పూర్తి చేశారని, రాప్తాడు నియోజకవర్గ పనులను మాత్రం విస్మరించారని ఆయన విమర్శించారు. 25 ఏళ్ల పాటు రాజకీయ బిక్ష పెట్టిన రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు మీరు చూపించే విశ్వాసం ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ధర్మవరంపై ఉన్న ప్రేమ రాప్తాడు నియోకవర్గం ప్రజలపై ఎందుకు లేదని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు షూరిటీల మీద బయటికి వచ్చిన తర్వాత బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ టీడీపీ నేతలు ప్రజల వద్దకు వస్తున్నారని, రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీత కానీ, వారి కుటుంబీకులు కానీ ఆ పార్టీ నేతలు కానీ ప్రజల ముంగిటకు వచ్చినప్పుడు 33 రోడ్ల పరిధిలోని ప్రజలు తమ ఊరికి ఎందుకు రోడ్లు వేయించలేకపోయారని రోడ్లు వేసిన తర్వాతనే రావాలని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి చేపట్టకుండా అడ్డుకుంటూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న పరిటాల కుటుంబానికి ఓటు అనే ఆయుధంతో ప్రజలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. 2019 ఓటమి తర్వాత బాధతో అన్నింటికీ దూరంగా పరిటాల కుటుంబం ఉంటుందన్న భావన ప్రజల్లో ఉందని వాస్తవానికి పరిటాల కుటుంబం ఓటమి తర్వాత వారి కుటుంబానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారం కానీ, వ్యాపార లావాదేవీలు, ఆగని పరిస్థితి లేదని జగనన్న ప్రభుత్వంలో ప్రజలు ఏ విధంగా సంతోషంగా ఉన్నారో పరిటాల కుటుంబం కూడా ఆర్థికంగా అంతే ఆనందంగా ఉన్నారని ఇందుకు వీరికి మద్దతు ఉందో తెలియడం లేదన్నారు. తమ కుటుంబానికి రాప్తాడు నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు అందించి గెలిపించారని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తమను గెలిపించిన ప్రజలకు తమ శక్తి వంచన లేకుండా వ్యక్తిగత నిధులు వెచ్చించి, ఇది మా బాధ్యత అని తాను చనిపోయే దాకా ఈ సేవలు కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గంలో 17వేల ఇళ్లను మంజూరు చేయించుకున్నామని, మరో 8వేల ఇళ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపామన్నారు. జలజీవన్‌మిషన్ కింద ప్రతి ఇంటికీ కొళాయిలు ఏర్పాటు చేసేందుకు రూ.150 కోట్లు మంజూరు చేయించామని, ఎన్నికల్లోపు అనంతపురం తగరకుంట రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడమే కాకుండా తోపుదుర్తి రిజర్వాయర్ నిర్మాణం పనుల పురోగతిని సాధిస్తామన్నారు. ఇదే అంశాలను శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తాము స్పష్టం చేసినప్పటికీ కొన్ని మీడియాలలో వాటిని వక్రీకరిస్తూ ప్రచారం చేయడం బాధాకరమన్నారు. తమ రాజకీయ ఎదుగుదలతో పాటు తమకు అండగా నిలుస్తున్న రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో అనంతపురం రూరల్ జడ్పిటిసి చంద్ర, వైసీపీ నేత ధనుంజయయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్‌తో జనసేన నేతల వాగ్వాదం

### అకారణంగా తమ పార్టీ ఫ్లెక్సీలు తొలగిస్తున్నారంటూ ఆందోళన

**నెల్లూరు,డిసెంబరు16 ప్రభాతవార్త-విద్య:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలో జనసేన నాయకులు,కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్‌ల మద య్ శనివారం తీవ్ర వాగ్వాదం జరిగింది. జనసేన పార్టీ నాయకులు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తక్షణం తోలగించాలని కమిషనర్ ఆదేశించగా జనసేన నాయకులు ఫెక్లీల తోలగింపును అడ్డుకున్నారు. అధికార పార్టీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినప్పుడు లేని అనుమతుల తంతు తాము ఒక్క రోజు ఫెక్లీలు ఏర్పాటుచేస్తే వచ్చాయా అంటూ జనసేన నాయకులు ఆందోళన బాట పట్టారు. వివరాల్లోకి వెళ్లితే.. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదిర్శ కొణిదల నాగబాబు రెండు రోజుల పర్యటన నిమిత్తం నెల్లూరు నగరానికి విచ్చేయగా ఆయన సమీక్షలు నిర్వహిస్తున్న కెవిఆర్ సెంటర్ రవీంద్రనాద్‌ఠాకూర్ వేదిక వద్ద జనసేన నాయకులు ఫెక్లీలను ఏర్పాటుచేశారు. ఈ సంగతి తెలుగుకున్న కార్పోరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, హెల్త్ అధికారి వెంకటరమణలు అక్కడి చేరుకుని ఫ్లెక్సీలను తోలగించాలని కార్పోరేషణ్ సిబ్బందికి హుకుం జారీ చేశారు. దీంతో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,



అధికార ప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డిలు అక్కడకి చేరుకుని ఫ్లెక్సీల తోలగింపును అడ్డుకున్నారు. ఈ సంద ర్భంగా కమిషనర్ నేరుగా జనసేన నాయకులతో ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతులులేవని , వెంటనే వాటిని తొలగించాలని దీనిని అట్టుకుంటే అరెస్టులు సైతం చేయిస్తామని హెచ్చరించారు. దీనిని ఖండించిన జనసేన నాయకులు గునుకుల తమ ప్రియతమ నేత పర్యటన సందర్భంగా ఫ్లెక్సీల ఏర్పాటుకు అనేకమార్లు అనుమతుల కోసం అది .కారులు వద్దకు వచ్చామని అయితా వారు ఇవ్వలే దన్నారు. కేవలం ఒక్కరోజు మాత్రమే వాటిని ఉం చేందుకు అనుమతి ఇవ్వాలని కోరినా అధికారులు ఒప్పుకోకపోయ్యేపట్టికి అధికారులకు, జనసేన నాయకులకు తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరికి దగ్గామిట్టి పోలీసులు సిఐ సుబ్బారావు తన్న సిబ్బందితో సంఘటనా స్ధలానికి చేరుకుని జనసేన నాయకులను అక్కడనుండి పంపించేశారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు వైకాపా నాయకుల ఒత్తిడితోనే కారో ్పరేషన్ అధికారులు తమఫ్లెక్సీలను తీసివేసేందుకు పూనుకున్నారని, అనేక మార్లు అధికారుల చుట్టూ తిరిగినా అనుమతులు ఇవ్వకుండా ఇప్పుడు కార్యక్రమం జరుగుతుంటే వచ్చివాటిని తోలగిస్తామనటం దారుణమన్నారు. అధికార వైకాపా నాయకులు పెళ్లిల్లు, పుట్టిన రోజులు, జరిగినప్పుడు నగరం మెత్తం ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తుంటే పట్టిపంచుకోని కార్పో రేషన్ అధికారులు ఒక ్రోజు తమ ఫ్లెక్సీలు ఏర్పాటుచేస్తే వెంటనే తీసేందుకు రావటం సరైన పద్ధతి కాదన్నారు. అధికారులు నిస్వార్ధంగా విధులు నిర్వహించాలి కానీ ఇలా అధికార పార్టీ చెప్పుచేత ల్లో పనిచేయకూడదన్నారు. దీనిని తమ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఫ్లెక్సీల జోలికి వస్తే సహిం చబోమన్నారు. అనంతరం కార్పొరేషన్ వాహానాన్ని అడ్డుకుని ధర్నా చేపట్టారు.

# 18 కోట్లకు సెనగల వ్యాపారులు టోకరా

### రాయదుర్గంలో శనిగల రాజకీయం

### టిడిపి, వైసీపీ నేతల మాటల యుద్ధం

**అనంతపురం, డిసెంబర్ 16 ప్రభాతవార్త బ్యూరో**

.రైతులు కష్టపడి పండించిన శనిగలను కొనుగోలు చేసి వాటికి డబ్బులు కట్టించకుండా వ్యాపారులు తప్పించుకు తీరుగుతున్నారు. కోట్లాది రూపాయలను ఎగరగొట్టిన వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇది ఎక్కడో కాదండి అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కణేకల్ మండలం మాల్యం అనకనహాల్ గ్రామాలకు చెందిన ఇద్దరు సెనగల వ్యాపారస్తులు 18 కోట్లకు ఐపి పెట్టి రైతులను నట్టేట ముంచారు. ముఖ్యంగా దాదాపు ఐదు ఆరు ఏళ్ల నుంచి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతుల నుంచి పప్పు సెనగ కొను గోలు చేస్తూ నమ్మకంగా డబ్బులు ఇస్తూ వస్తున్న క్రమంలో ఇటీవల రైతుల నుంచి 18 కోట్ల మేరకు సెనగల కొనుగోలు చేసి మొహం చాటేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మాల్యం గ్రామానికి చెందిన తిప్పారెడ్డి దాదాపు 100 మంది రైతుల నుంచి మూడు కోట్ల వేరు శనగల కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అనకల హాలు గ్రామానికి చెందిన వ్యాపారి కురుబ కృష్ణారెడ్డి దాదాపు 250 మంది రైతుల నుంచి 15 కోట్ల మేరకు సెనగలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తీవ్ర అనావృష్టితో పొలాల్లో పంటలు లేని పరిస్థితి నెలకొనడంతో విత్తనం కోసం తెచ్చిన శనగలతో పాటు పొలాల్లో పండిన శనగలను కూడా రైతులు వ్యాపారులకు విక్రయించినట్లు తెలుస్తోంది. క్వింటాలు శనిగలను 5500 కొనుగోలు చేసి



ఎరి స్వామిరెడ్డి



కాల్వ శ్రీనివాసులు

రైతులకు వారం పది రోజుల్లో డబ్బులు ఇస్తామని చెప్పినట్లు రైతులు పేర్కొంటున్నారు. పంటలు బాగా పండినప్పటికీ ఆయా వ్యాపారులు గద్దలా తన్నుకుపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రైతులకు కుటుంబం గడపడమే భారంగా మారిందని ఇలాంటి పరిస్థితుల్లో ఏదో కొంత వరకైనా చేతికి అందుతుందని ఆశించిన అధి కాస్త ఆవిరైపోతుందని ఆవేదన చెందుతున్నారు. దాదాపు ఆరు నెలలుగా వ్యాపారం చుట్టూ తిరుగుతున్న వారు మొహం చాటేసి పరారీలో ఉన్నా రని తెలుస్తోంది. 20 రోజుల క్రితం అనకనహాల్‌కు చెందిన శనగల వ్యాపారి రాత్రిపూట గ్రామానికి చేరుకున్నాడని అది గమనించిన బాధిత రైతులు వారి ఇంటిని చుట్టుముట్టి డబ్బుల కోసం డిమాండ్ చేయగా తాను తీవ్రంగా నష్టపోయానని తన వద్ద డబ్బులు లేవని పేర్కొన్నట్టు తెలుస్తోంది. అయితే డబ్బులు ఇవ్వాల్సిందేనని రైతుల డిమాండ్ చేయడంతో కృష్ణారెడ్డి పోలీసులను ఆశ్రయించినట్లు, తనను రైతులు చంపేస్తారని తమకు రక్షణ కల్పించాలని కోరినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వ్యాపారి కురుబ కృష్ణారెడ్డి, పోలీస్‌ల రచనలో ఉన్నాడా లేక పరారీలో ఉన్నారా తెలియ రావడం లేదు. మరో వ్యాపారి తిప్పారెడ్డి కూడా ఎక్కడా ఉన్నాడో కూడా తెలియడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా రాజకీయ నాయకులు అండతో తలదాచుకుంటున్నారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలోనే రైతుల ఒత్తిడిని భరించలేక క ఒంత మంది రాజకీయ నాయకులను శనిగల రైతులు, వారి ప్రతినిధులు ఆశ్రయించేందుకు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని కొంత మంది వైసీపీ, టిడిపి ప్రతినిధులను రైతులు సంప్రదించినట్లు కూడా అర్థమవుతుంది. ఈ విషయంలో టిడిపి, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం చోటు చేసుకోవడం, తమకు అనుకూలంగా శనిగల వివాదాన్ని అనుకూలంగా మార్చుకునేందుకు యత్నించారు. వాస్తవాలు ఏమిటన్నది కణేకల్ ప్రాంత వాసులకే ఎరుక.. ఈ విషయంలో మాజీ మంత్రి రాయదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ కాలవ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ రైతులకు కుచ్చుటోపిప పెట్టిన వ్యాపారులను వైసీపీ నాయకులు కాపాడుకుంటూ వస్తున్నారని, పోలీసు అధికారులు వ్యాపారస్తులపై చర్యలు తీసుకోకుండా ఒత్తిడి చేస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి తన స్వగ్రామమైన అనగన హాల్ వ్యాపారి కృష్ణారెడ్డి చర్యలు తీసుకోకుండా చూస్తున్నారని మాజీ మంత్రి కాలవ ఆరోపించారు.

దీనిపై వైసీపీ నాయకుడు ఎర్రిస్వామిరెడ్డి కూడా స్పందిస్తూ తాము వ్యాపారాలను రక్షించడం లేదని తాము రైతులకు న్యాయం చేసేందుకే ఉ న్నామని, వ్యాపారి కురువ కృష్ణారెడ్డి నుంచి రైతులకు డబ్బులు ఇప్పించేందుకు మాట్లాడిన మాట వాస్తవమే అన్నారు. మా కుటుంబం ఎట్లాంటిదో అని తెలుసుకోకుండా మాజీ మంత్రి కాలవ ఆరోపణలు చేయడం తగదని, కాణిపాకంలోని వినాయ కుని గుడిలో ప్రమాణం చేసేందుకు రావాలని ఎర్రిస్వామిరెడ్డి సవాల్ విసిరారు. ఈ విధంగా టిడిపి, వైసీపీ నేతల మధ్య సవాళ్ల ప్రతి సవాళ్ల చోటు చేసుకున్నాయి.

అయితే శనిగల వివాదాన్ని రాజకీయాలకు వాడుకోకుండా తమ కష్ట నష్టాలను గమనించిన కుచ్చుటోపి పెడుతున్న వ్యాపా రులను దండించి తమకు రావలసిన డబ్బులు ఇప్పించేందుకు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చు

### దేశమంతా మోడీ గాలి వీస్తోంది.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ మద్యే పోటీ

### బిఆర్ఎస్ అడ్రస్ గల్లంతే : బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వమైనా బీఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను బయట పెట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అవినీతి, అరాచకాలతో చెలరేగిపోయి ప్రజల సొమ్మును దోచుకుతిన్న కేసీఆర్ కుటుంబ సభ్యులతో సహా మంత్రులు, ఎమ్మెల్యేలుగా పనిచేసిన బీఆర్ఎస్ నేతల పాస్ పోర్టులను సీజ్ చేయాలని ఆయన సంచలన వ్యాఖ్యలను చేశారు. లేకపోతే వారంతా విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉందని, వారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉండదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో పదవీ విరమణ చేసినప్పటికీ సీఎంఓలో పనిచేస్తూ అడ్డగోలుగా దోచుకుంటూ, కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టిన అధికారుల పాస్ పోర్టులను సైతం సీజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న కేసీఆర్‌ను ఈ విషయంలో మినహాయించాలని కోరారు. శనివారం కరీంనగర్‌లోని ఈఎన్ గార్డెన్‌లో బీజేపీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ పదాధికారుల సమావేశం నిర్వహించారు. కరీంనగర్, వేములవాడ జిల్లాల అధ్యక్షులతోపాటు రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమదేవి సహా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఆ పైస్థాయి నాయకులంతా సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ పరంగా చేపట్టాల్సి న కార్యక్రమాలను, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశాలను వివరించారు. కేసీఆర్ మినహా ఓడిపోయిన ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులంతా అవినీతి, అరాచకాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల సొమ్మును దోచుకుతిన్నారని, వెంటనే వాళ్ల అవినీతిని బయటపెట్టి వాళ్లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అరాచకాలకు కారకులైన కేసీఆర్ సీఎంగా ఉండగా, సీఎంఓలో పదవీ విరమణ చేసిన అధికారులు అడ్డగోలుగా సంపాదించి ప్రజల ఆస్తులను దోచుకుని తెలంగాణను సర్వనాశనం చేశారన్నారు. కేసీఆర్ అనారోగ్యంతో ఉన్నందున ఆరోగ్యం కుదటపడే వరకు ఈ విషయంలో ఆయనను మినహాయించాలి అని డిమాండ్ చేశారు. బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ చేతిలో తెలంగాణను పెట్టామంటూ మాజీ ఎంపీ వినోద్ కుమార్ సహా బీఆర్ఎస్ నేతలు చెబుతుండటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ బంగారు పళ్లెమే అయితే ఫస్ట్ నాడే జీతాలెందుకివ్వలేకపోయారని, రూ.6 లక్షల కోట్ల అప్పు చేసి తెలంగాణను సర్వనాశనం ఎందుకు చేశారని, ప్రభుత్వ భూములను ఎందుకు అమ్ముకున్నారని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలెందుకు ఇయ్యలేదు, నిరుద్యోగ భృతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడైనా రావొచ్చని, దేశమంతా మోడీ ఆధ్వర్యంలో బీజేపీ గాలి వీస్తోందన్నారు. 350 ఎంపీ స్థానాలతో మూడోసారి మోడీ ప్రభుత్వము కేంద్రంలో అధికారంలోకి వస్తుందని సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. తెలంగాణలోనూ మోడీగాలి వీస్తోందని, బీజేపీకి పోటీ రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపించదాన్నారు. బీజేపీ చేయాల్సిందల్లా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటిని ఇంటికి తీసుకెళ్లడమేమని స్పష్టం చేశారు. ఇకపై ప్రతి ఒక్కరూ బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా : ఆడారి



8లో

## అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారితో విశాఖలో అపూర్వ సమ్మేళనం



8లో

# సమస్యలు వింటూ..
# ముందుకు సాగుతూ

- అనకాపల్లి నియోజకవర్గానికి చేరుకున్న యువగళం పాదయాత్ర
- అడుగడుగునా సమస్యల వెల్లువ- అంగన్వాడీలకు లోకేష్ భరోసా
- రైతాంగ కష్టాలు విన్న యువనేత - జనసంద్రంగా మారిన అనకాపల్లి















8లో

## బ్రహ్మారథం

- లోకేష్ యువగళం పాదయాత్ర గ్రాండ్ సక్సెస్
- ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేరుస్తానని లోకేష్ హామీ
- అనకాపల్లిలో జనప్రభంజనం ... చెరకు రైతులను ఆదుకుంటామని భరోసా
- 224 రోజులు ... 3100 కిలోమీటర్ల మైలురాయికి చేరుకున్న యువగళం



8లో

## గ్రీన్ సిగ్నల్

- మెట్రో రైలుకు వచ్చేనెల 15న శంకుస్థాపన



8లో

## గుడ్ మార్నింగ్ వాక్‌లో కెకె రాజు

- వార్డులోని 49,50 వార్డుల్లో పర్యటన



8లో

## భోగాపురం ఎయిర్పోర్ట్ పనులు పరిశీలించిన వైవి సుబ్బారెడ్డి, అమర్నాథ్

-హాజరైన ఉత్తరాంధ్ర వైసీపీ ప్రజాప్రతినిధులు



8లో









8లో

## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- హోమ్ కమింగ్‌లో పేరిట ఘనంగా ఉత్సవాలు

## గాజువాకలో... వైకాపా ఖేల్ ఖతం

- ఇక తిప్పలే దిక్కు...! - ఇంచార్జి చందూ నాయకత్వంపై నీలినీడలు
- దేవన్‌రెడ్డి మార్పుతో అసంతృప్తి సెగలు - తొలి మీడియా సమావేశానికి డుమ్మా కొట్టిన ముఖ్య నేతలు
- మాజీ ఎమ్మెల్యేలు...కార్పోరేటర్లు..డైరెక్టర్లది అదే దారి - అధిష్ఠానం గుర్తించకపోతే...'తిప్పలు' తప్పవు



8లో

# తూర్పులో వైసిపి జెండా ఎగురవేస్తాం..

-ఎంపి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ - 13వ వార్డుల్లో.. 2వ రోజు 8 కిలోమీటర్ల కొనసాగిన పాదయాత్ర
- ప్రజలు నీరాజనం - పాల్గొన్న రీజనల్ కో - ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి





9లో

## తాళ్లవలసలో జగనన్నే ఎందుకు కావాలి

కార్యక్రమంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో

## ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ (స్టీమ్) కోర్సులో స్టూడెంట్స్ ట్రైనింగ్

**విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మహిళా విభాగంలో, గీతం విశ్వవిద్యాలయం కలిసి 10వారాల వ్యవధిలో ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ (స్టీమ్) కోర్సులో స్టూడెంట్ ట్రైనింగ్సు నిర్వహించడానికి సహకరించాయి. 8 నుంచి 12తరగతులు , 5వేర్వేరు పాఠశా లల నుంచి 31మంది విద్యార్థులు స్టీమ్ కోర్సుకు హాజరయ్యారు. ఈ కోర్సు విద్యార్థులకు వ్యవస్థప కతపై ప్రాథమిక అవగాహనను పెంపొందించడానికి సహాయపడుతుంది. 10వారాల కోర్సులో విద్యార్థులు వినూత్న వ్యాపార ఆలోచనలు, వాటి నమూనాలను రూపొందించడానికి చర్చించారు. తరగతిలో పాల్గొనడం అనేది పాఠశాల పిల్లల ప్రత్యేక దృక్కోణం నుంచి నిజజీవిత సమస్యలకు ఆసక్తికరమైన ఆలోచనలు, పరిష్కారాలను అందించడంలో సహాయపడుతుంది. 16డిసెంబర్ 2023 న విసిసిఐ హాల్లో స్టూడెంట్ ట్రైనింగ్ ఇన్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్ మెంట్ (స్టీమ్) కోర్సు ప్రదానోత్సవ వేడుక జరిగింది. దీనికి గీతం చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ క్రిస్ టనన్నెగడ్డ డీన్ ప్రొఫెసర్ బాల్కుమార్ మార్తీ హాజరయ్యారు. వెంచర్ డెవలప్మెంట్ సెల్ గీతం విసిసిఐ మహిళా విభాగం అధ్యక్షురాలు జీజా వల్రాజ్ ఇతర విసిసిఐ సభ్యులు విడిసి, గీతం కోచ్లు, విద్యార్థులు తమ కోర్సు మెంటార్ ప్రొఫెసర్ బాల్కుమార్ మార్తీ నుంచి సర్టిఫికెట్లు అందుకున్నారు.

## జగన్ పాలనలో చంద్రబాబులా గ్రాఫిక్స్ ఉండవు..

- చెప్పాడంటే, చేస్తాడంతే - ఎంపి విజయసాయిరెడ్డి

**జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో చంద్రబాబులా గ్రాఫిక్స్ ఉండవని చెప్పాడంటే చేస్తాడని, రూ.85 కోట్లతో పలాసలో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర స్పెసాలిటి ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్‌సిపి జాతీయ ప్రధానకార్యదర్శి విజయసాయిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేసారు. ఈ మేరకు సోషల్ మీడియాలో శనివారం ఒక ప్రకటనను విడుదల చేసారు. కిడ్నీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపిస్తు రూ.700 కోట్లతో నిర్మించిన వైయస్సార్ సుజలధార ప్రాజెక్టును కంచిలి మండలం మార్కాపురంలో సిఎం జగన్ ప్రారంభించి వాస్తవ రూపంలోకి తీసుకొస్తే, గత చంద్రబాబునాయుడు పాలన అన్ని విషయాలలో గ్రాఫిక్స్ కే పరిమితం అయ్యిందన్నారు.

**ఆరోగ్యశ్రీ వ్యయపరిమితిని రూ. 25 లక్షలకు పెంచిన రాష్ట్రప్రభుత్వం**

ప్రజారోగ్య పరిరక్షణలో మరో విప్లవాత్మక నిర్ణయానికి రాష్ట్ర క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ లభించిందని చెప్పారు. పేద కుటుంబాలకు పునర్జన్మ ప్రసాదిస్తున్న అపర సంజీవిని వైయస్సార్ - మిగతా 8లో

## ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా : ఆడారి

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జీవీఎంసీ 91వ వార్డులో జీవీఎంసీ కోఆప్షన్స్ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సచివాలయం సుసర్ల కాలనీ పరిధిలో బాజీ జంక్షన్ ఎస్పీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సుమారు 400 మంది లబ్ధిదారులకు జగనన్న బ్రౌచర్లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. నిరంతరం ప్రజలు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి సమస్యను నాసమస్యగా భావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలో భవిష్యత్తులో మరిన్ని రూ. కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈసందర్భంగా తెలిపారు. 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలనాయుడు , క్లస్టర్ ఇంచార్జి జి మురళికృష్ణ సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు , పెద్ద ఎత్తున కార్యకర్తలు మహిళలు స్థానిక ప్రజానీకం వాలంటీర్లు గృహసారధులు శనిటేషన్ సిబ్బంది వారు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## అత్యున్నత ఉద్యోగాల్లో స్థిరపడిన వారితో విశాఖలో అపూర్వ సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (సీడాప్) దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన (డి డి యూ జి కె వై) ద్వారా శిక్షణ పొందిన బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో విశాఖలో డిసెంబర్ 21న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం సీడాప్ సీఈవో ఎం కెవి శ్రీనివాసులతో కలిసి విశాఖ అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చిల్డ్రన్స్ ఏరియాలో నిర్వహించే ప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కలలను సాకారం చేయుటకు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్స్‌ని సద్వినియోగం చేసుకుని ఆయా రంగాల్లో స్థిరపడటం హర్షనీయమన్నారు. అనంతరం సీఈవో ఎంకెవి శ్రీనివాసులు మాట్లాడుతూ 2019నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి 31రంగాల్లో 66,125మంది శిక్షణ పొందితే 44,749 మంది ఆయా రంగాల్లో స్థిరపడ్డారని వెల్లడించారు. అదేవిధంగా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి ఇప్పటి వరకు 17,242మంది శిక్షణ పొందితే 13,681మంది 24రంగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. విశాఖలో డిసెంబర్ 21న నిర్వహించే కార్యక్రమం విధి విధానాలపై ఆయా జిల్లాల అధికారులతో సమీక్షా నిర్వహించారు. సీడ్వాప్ ఈడి కె.శ్యాంప్రసాద్, డిఆర్‌డిఏపిడి ఎంఎస్ శోభారాణి స్టేట్ మిషన్ మేనేజర్ ఎం.విజయ కుమార్ ఆయా జిల్లాల జాబ్ డిస్ట్రిక్ట్‌మేనేజర్లు ప్రాజెక్టు ఇమ్మిమేంటేషన్ ఏజెన్సీలు పాల్గొన్నారు.

## మెట్రో రైలుకు గ్రీన్ సిగ్నల్

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న విశాఖ వాసుల కల నెరవేరబోతోంది. లైట్‌మెట్రో రైల్ ప్రాజెక్టు డీపీఆర్‌కు రాష్ట్ర కేబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. దీని ప్రకారం నగరంలో నాలుగు కారిడార్‌లలో మెట్రో నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది.రాష్ట్ర పరిపాలనా రాజధానిగా మార్చబోతున్నామంటూ చెబుతూ వస్తున్న ప్రభుత్వం విశాఖ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. పెరుగుతున్న జనాభా, పెరగనున్న అవసరాల నేపథ్యంలో ప్రజారవాణా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు వేగంగా ముందుకు వెళ్తోంది. దీంతో తాజాగా ఆమోదించిన డీపీఆర్ లో అనేక ఆసక్తికర అంశాలు ఉన్నాయి. డీపీఆర్ ప్రకారం విశాఖలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రతిష్టాత్మక ంగా తీసుకున్న ప్రభుత్వం రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, సంప్రదాయం ప్రతిబించేలా మెట్రో పిల్లర్లు నిర్మాణం చేపట్టే దిశగా ప్రతిపాదనలు తయారు చేశారు. దీని ప్రకారం తొలి విడతలో 76.90 కిలోమీటర్ల మేర లైట్ మెట్రో నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే నెల 15న పనులకు శంకుస్థాపన చేయనున్నారని సమాచారం . తాజాగా పెరిగిన అంచనాల ప్రకారం విశాఖ మహానగరంలో 27 లక్షలకు పైగా జనాభా ఉన్నారు. మె ట్రో నిర్మాణం ప్రతిపాదనలు ఉన్న శివారు ప్రాంతాలలో కలిపితే మొత్తం జనాభా 41 లక్షల వరకు ఉంది.శంకుస్థాపన చేసే లోగా నిధుల సేకరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని కూడా కేబినెట్‌లో చర్చ జరిగింది. అందుకు ఉన్న మార్గాల్ని అన్వేషించాలని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన ఎండీ యుజెఎం రావుకు సైతం కేబినెట్ డైరెక్ట్ చేయడమే కాకుండా పలు సూచనలు కూడా చేశారు. నగరంలో మొత్తం నాలుగు కారిడార్లు,54స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. అయితే, మొదటి దశలో 42 మెట్రో స్టేషన్లతో కూడి మూడు కారిడార్లను నిర్మించనున్నారు.స్టీల్‌ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34.40 కిలోమీటర్లు , గురుద్వారా నుంచి పాత పోస్టాఫీస్ వరకు 5.07 కిలోమీటర్లు, తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కిలోమీటర్లు మేర ఈ లైట్ మెట్రో కారిడార్ పూర్తి చేయాలని డీపీఆర్‌లో పేర్కొన్నారు. ఆ తర్వాత కారిడార్4 లో కొమ్మాది నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వరకు 30.67 కిలోమీటర్లు నిర్మించనున్నారు. ఈ నాలుగు కారిడార్లకు 54 స్టేషన్లు , రెండు డిపోలు ఏర్పాటు చేయనున్నారు.

## గుడ్ మార్నింగ్ వాక్‌లో కెకె రాజు

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం గుడ్ మార్నింగ్ నార్త్ కార్యక్రమంలో భాగంగా 49, 50వ వార్డుల పరిధి సింగరాయిమెట్ట కొండవాలు ప్రాంతాలలో శనివారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈసందర్భంగా కె కె రాజు కొండవాలు ప్రాంతాలలో రక్షణ గోడలు మెట్లుమార్గాలు డ్రైనేజీ కాలువలు వీధి దీపాలు కొళాయిలు పరిశీలించిరు స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకుని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిఈ భరణి, ఏఈలు, కృష్ణారావు, మాస్టర్ అమర్ రెడ్డి బగాతి విజయ్, శ్రీనివాసరాజు, ఢిల్లీ రావు, చంద్రరావు, శేఖర్, వేణు,సబ్బవరపు శ్రీను, ఆదిరెడ్డి, శ్రీను, శివరాం, సిహెచ్ శ్రీను, త్రినాథ్, ఏవిఎన్ రాజు, రాజేశ్వరి, దిలీప్, బుజ్జి, రాంబాబు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం ఎయిర్పోర్ట్ పనులు పరిశీలించిన వైవి సుబ్బారెడ్డి, అమర్నాథ్

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లా భోగాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పనులను మూడు జిల్లాల ఇన్చార్జి వై వి సుబ్బారెడ్డి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వైసీపీ ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు శనివారం పరిశీలించారు. సుమారు 5వేల కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఈ గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ పనుల వివరాలను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధికి ఈభోగాపురం ఎయిర్పోర్ట్ ఒక నిదర్శనమని అన్నారు. ఈఏడాది మే మూడో తేదీన శంకుస్థాపన చేసినప్పటి నుంచి ఆరు నెలలుగా ఎయిర్పోర్ట్ నిర్మాణం పను లు నిరంతరాయంగా సాగుతున్నాయని సుబ్బారెడ్డి అన్నారు గత ప్రభుత్వం ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన మాత్రమే చేసిందని పనులు మొదలు పెట్టలేకపోయిందని అన్నారు. అమరావతిని రాజధానిగా చేయాలన్న ఆలోచనలో చంద్రబాబు ఉత్తరాంధ్ర ను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. విశాఖ పరిపాలన రాజధానిగా చేసి ఉత్తరాం ధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నా లక్ష్యంతో జగన్మోహన్‌రెడ్డి ముందుకు వెళ్తుంటే ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డు తగులుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 5వేల కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మిస్తున్న భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ 30నెలల్లోప్రజలకు అందుబాటులో కి రానుందని తెలియజేశారు. అంతేకాకుండా మూలపేట పోర్టును కూడా శరవేగంగా నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎయిరో ర్ట్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన వారికి పూర్తిగా పరిహారం చెల్లించి వారికి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని సుబ్బారెడ్డి చెప్పారు. మంత్రి అమరా థ్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి వైసీపీప్రభుత్వం శంకుస్థాపనకే పరిమితమైందని పనులు ఎక్కడ జరగడం లేదంటూ ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తూ భోగాపురం ఎయిర్పోర్ట ల పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని గ్రౌండు రియాలిటీని ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతోటే ప్రజా ప్రతినిధులం వచ్చామని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఈ అభివృద్ధి పనులతో ఉత్తరాంధ్ర పై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధి స్పష్టం అవుతోందని అన్నారు. ఎయిర్పోర్ట్ నిర్మాణ పనుల్లో రోజుకు 300మిషన్లు నిరంతరయాంగా పనిచేస్తున్నాయని 3.8 కిలోమీటర్ల వన్ వేని అత్యాధునికమైన టెర్మినల్ భవనాన్ని నిర్మించే పనులు ఏకకాలంలో సాగుతున్నాయని తెలిపారు గతంలో శంషాబాద్ ఎయిర్పోర్టు నిర్మాణానికి వైయస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని తిరిగి ఆయనే ఆ ఎయిర్పోర్టును ప్రారంభించారని అదే విధంగా భోగాపురం ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన జగన్మోహన్‌రెడ్డి ఆ ఎయిర్పోర్టును ఆయనే ప్రారంభిస్తారని మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఈఏడాది ఏప్రిల్ 19వ తేదీన మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేసి జగన్మోహన్‌రెడ్డి రెండు రోజుల క్రితం ఆ పనులను ఏరియల్‌సర్వే ద్వారా పరిశీలించారని చెప్పారు. రామాయపట్నం పోర్టుకు జనవరి లేదా ఫిబ్రవరి నెలలో తొలి నౌక రాబోతోందని అని తెలియజేశారు. ఉద్దానం కిడ్నీ సమస్యలను పరిష్కరిండంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని జగన్మోహన్‌రెడ్డి ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ కిడ్నీ రీసెర్ సెంటర్ ను కూడా ప్రారంభించారని చెప్పారు స్వతంత్రం వచ్చిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేస్తున్న రాష్ట్రం మనదేనని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టే ఇందుకు కారణం అని అమర్నాథ్ చెప్పారు. విశాఖలో బీచ్ కారిడార్, ఆదానీ డేటా సెంటర్ త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి వస్తాయని అంతే కాకుండా బెంగళూరు ఇంటర్నేషనల్ స్కూల్ కూడా విశాఖపట్నం, మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల మంత్రి అమర్నాథ్ కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ నిర్వాసితులకు ఆర్‌ఆర్ ప్యాకేజీ చెల్లించామని తెలియజేశారు.భోగాపురం ఎయిర్పోర్ట్ మూలపేట పోర్టు అందుబాటులో వస్తే ఉత్తరాంధ్ర అనూహ్యంగా అభివృద్ధి చెదుతుందని ఆయన చెప్పారు.

## సమస్యలు వింటూ..ముందుకు సాగుతూ





అనకాపల్లి/ మునగపాక, డిసెంబర్ 16 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర 224వ రోజు మండలంలో తిమ్మరాజుపేట, మండల కేంద్రమైన మునగపాక, గంగాదేవిపేట, ఒంపోలు, నాగులాపల్లి మీదుగా సాగింది. ఈ పాదయాత్రకు మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ అభిమానులు, జనసేన పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో రోడ్డు పొడవునా ఆయన పాదయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు, అభిమానులు లోకేష్‌కు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల ప్రధాన కూడళ్ల పలువురు తమ వెతలను ఆయన తెలిపారు. మునగపాకలో రైతులు తాము పడుతున్న కష్టాలు, తుఫానుల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిని తాము అప్పులపాలు అయినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని ఆయన వద్ద వాపోయారు. తదనంతరం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు శిబిరానికి వెళ్లి ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారి వద్ద కూర్చొని వారి బాధలను విన్నారు. మూడు నెలల అనంతరం టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయమైన మీ డిమాండ్లను తీర్చే విధంగా పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని ఆయన భరోసా ఇచ్చారు. కొంత మంది అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు దుస్థితిపై ఆయనకు తెలిపారు. దీనిపై స్పందించిన ఆయన మానవత్వం లేని శాడిస్ట్ పరిపాలన చేస్తున్నారని రోడ్డు పరిస్థితి బాగోలేక పలువురు ప్రమాదాలకు గురిఅవుతున్న స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే రోడ్డు వెడల్పుతో పాటు ప్రమాదాలు నివారణ చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వర రావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి సుందరపు విజయ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దాడి ముసలి నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటరీ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, యలమంచిలి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్, మొల్లేటి సత్యనారాయణ జనసేన పార్టీ ఎంపీటీసీ పాలిపిని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్, నాయకురాలు ఆడారి జానకి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## లోకేష్ పాదయాత్రకు బ్రహ్మారథం

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:

సీఎం జగన్మోహన్ రెడ్డి అవినీతి, అరాచక పాల నలో బాధితులుగా మారిన ప్రజలకు నేనున్నానని భరోసా ఇచ్చేందుకు యువనేత లోకేష్ చేపట్టిన యువగళం జైత్రయాత్ర, విశాఖ ఉమ్మడి జిల్లాల్లో విజయవంతంగా ఎంతో ఉతా హంగా సాగుతోంది. ఈ ఏడాది జనవరి 27న కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి ప్రారంభమైన యువగళం పాదయాత్ర అయి దు కోట్ల మంది ప్రజలు ఆశలు, ఆకాంక్షలను భరోసా ఇస్తూ జరుగుతోంది. ప్రజా చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.శనివారం యలమంచలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో లోకేష్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనకాపల్లి గౌరీ గ్రంథాలయం వద్ద 3100 కిలోమీటర్ల మైలురాయికి యువగళం పాదయాత్ర చేరుకుంది. యలమంచిలి నియోజకవర్గం తిమ్మరాజుపేట క్యాంప్ స్థలం నుంచి 224 రోజు యువగళం పాదయాత్ర నారా లోకేష్ ప్రారంభించారు. నాయకులు అంచనాలకు తలకిందులు చేస్తూ భారీగా ప్రజలు తరలివచ్చారు. అనకాపల్లిలో జనప్రభంజనంగా మారిన యువగళం . యువనేత వేలాది మంది ప్రజలు, అభిమాన్లు, టీడీపీ, జనసేన కార్యకర్తలు తరలి వచ్చారు. అనకాపల్లి ప్రధాన రహదారి జనంతో కిక్కరిసిపోయింది. అనకాపల్లి ఫైఓవర్ నుంచి వేలాది మంది యువనేతకు సంఘీభావంగా పూలవర్షం కురిపించారు. యలమంచిలి నియోజకవర్గానికి చెందిన అరబుపాలెం బీసీలు కలిశారు. బీసీలకు రక్షణ చట్టం తెచ్చి రక్షణ కల్పించాలని, మునగపాక శివార్లు బెల్లంతయారు చేస్తున్న రైతులను కలిశారు. వారి సమస్యలను లోకేష్‌కు చెప్పుకున్నారు. నల్లబెల్లంపై ప్రభుత్వం ఆంక్షలు వేధించి , వ్యాపారులను వేధిస్తుండటంతో బెల్లం కొనుగోళ్లు తగ్గిపోయారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. టీడీపీ ప్రభుత్వం రాగానే బెల్లం వ్యాపారులపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛగా విక్రయాలకు వెంటనే చర్యలు తీసుకుంటామని లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పాదయాత్ర అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద్, జనసేన ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కర్‌లు యువనేతకు స్వాగతం పలికారు. యువగళం రాకతో అనకాపల్లి పట్టణం జనసంద్రంగా మారింది.భారీ గజమాలలు, డిజె సౌండ్లు, బాణాసంచామోతలతో అనకాపల్లి దద్దరిల్లింది. అనంతరం లోకేష్‌ను ప్రైవేటు టీచర్స్ , లెక్చరర్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, కాపు సంక్షేమ సంఘం ప్రతినిధులు , అనకాపల్లి చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు అందజేశారు. వారి సమస్యలు విని, టీడీపీ ప్రభుత్వం ఏర్పడగానే సమస్యలు పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం అనకాపల్లి నుంచి టీడీపీలోకి భారీగా ప్రజలు చేరారు. పార్టీలో కి సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ అక్కిరెడ్డి వెంకటరమణ , పలు వార్డు మెంబర్లు కండువా కప్పి పార్టీలోకి నారా లోకేష్ ఆహ్వానించారు. పంచాయితీలకు మళ్లీ పూర్వవైభవం తీసుకువస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. పంచాయితీల నిధులు గ్రామాలభివృద్ధికే ఖర్చు చేస్తామన్నారు. ఇప్పటికే 1000 కోట్ల రూపాయలు పైగా పంచాయితీల ఖాతాల నుంచి విద్యుత్ బకాయిలు పేరుతో జగన్ రెడ్డి లాక్కుకున్నారని ఆయన ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధికమెజార్టీతో గెలిపించాలని లోకేష్ కోరారు. ఇదీ ఇలా ఉండగా, అనకాపల్లి రింగ్ రోడ్డులో లోకేష్‌ను బెల్లం రైతులు, వ్యాపారులు కలిసి తమ గోడును వినిపించారు. ప్రభుత్వం నల్లబెల్లంపై ఆంక్షలు విధించడంతో బెల్లంరేటు పూర్తిగా పడిపోయిందని రైతులు, వ్యాపారులు ఆవేదన వ్యక్తంచేశారు. బెల్లం మార్కెట్‌పై ఆధారపడిన సుమారు 800 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆంక్షలు ఎత్తివేస్తామని రైతులు లోకేష్ హామీ ఇచ్చారు. డ్యామ్‌కు మరమ్మత్తులు చేయించి , గేట్లును బాగుచేయిస్తామని, ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటామని, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తామని లోకేష్ చెప్పారు. అధికారంలోకి వచ్చాక చోడవరం-అనకాపలి మధ్య రైల్వే బ్రిడ్జిని పూర్తిచేస్తామని ఆయన హామీ ఇచ్చి , శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. దీని వల్ల అనకాపల్లి, పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుంచి విముక్తి లభిస్తుందని లోకేష్ అన్నారు.

## చంద్రబాబులా గ్రాఫిక్స్ ఉండవు..

7వ పేజీ తరువాయి..

ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య పరిమితి ఏకంగా రూ.25 లక్షలకు పెంచుతూ రాష్ట్రప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ వైద్య కళాశాలలో కార్పొరేట్ వైద్యాన్ని అందించడంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రిలోను అధునాతన వైద్య సేవలు పొందేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని వైసిపి ప్రభుత్వం బలోపేతం చేయడం రాష్ట్రప్రజలకు తెలిసిందేనన్నారు.

## గాజువాకలో... వైకాపా ఖేల్ ఖతం

గాజువాక, డిసెంబర్16, ప్రభాతవార్త

ఇంచార్జ్ మార్పుతో గాజువాక వైకాపాలో అసమ్మతి సెగలు గుప్పుమన్నాయా....? ఏమాత్రం పట్టులేని కార్పోరేటర్ స్థాయి వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తే గెలుపు వరిస్తుందా......? కేవలం కుల సమీకరణలే టికెట్టుకు కొలమానమైతే ...అంగబలం....అర్థబలం అవసరం లేదా....?ప్రత్యర్థులను ఢీకొట్టాలంటే ప్రజాదరణగల బలమైన అభ్యర్థి అవసరం లేదా...?..సాక్షాత్తు ఒక పార్టీ అధ్యక్షుడునే ఓడించి చరిత్ర సృష్టించిన తిప్పల కుటుంబాన్ని కాదని వైకాపాకు విజయం చేకూరగలదా...? కేడర్ నెగ్గుకు రాగలదా....? ఇది గత రెండు రోజులుగా గాజువాక వైకాపాశ్రేణుల్లో గుబులు పుట్టిస్తున్న ప్రశ్నల పరంపర. వై నాట్ ఒన్ సెవన్టీఫైవ్... అంటూ వైకాపా అధిష్ఠానం రానునున్న ఎన్నికలకు గెలుపు గుర్రాలను సమాయత్తం చేస్తున్న నేపధ్యంలో గాజువాక వైకాపా ఇంచార్జ్ దేవన్ రెడ్డి మార్పుతో ముసలం మొదలైంది. ఇది సాక్షాత్తు జనసేనపార్టీ అధ్యక్షుడు సినీ హీరో పవన్‌కళ్యాణ్‌ను ఓడించి చరిత్ర సృష్టించిన ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి కుటుంబం నుంచే మొదలవడం చర్చినీయాంశం అయ్యింది. ఇప్పటివరకు గాజువాక వైకాపా ఇంచార్జ్ గా బాధ్యతలను చేపట్టిన ఎమ్మెల్యే తనయుడు తిప్పల దేవన్‌రెడ్డిని పక్కన పెట్టి, ఏమాత్రం ప్రజలలో పట్టులేని 70వ వార్డు కార్పోరేటర్ ఉరుకూటి రామచంద్రరావు(చందు)ని గాజువాక వైకాపా ఇంచార్జ్‌గా నియమించడంతో పార్టీలో అసంతృప్తి సెగలు భగ్గుమన్నాయి. నూతన బాధ్యతలు చేపట్టిన గాజువాక వైకాపా ఇంచార్జ్ ఉరుకూటి చందు శుక్రవారం చేపట్టిన తొలిమీడియా సమావేశంలో అవిషయం తెటతెల్లమయ్యింది. సమావేశంలో పట్టుమని పది మంది కూడా లేక పోవ డం, ఒకరిద్దరు కార్పోరేటర్లు తప్ప, మిగిలిన కార్పోరేటర్లు మహ్మద్ ఇమ్రాన్,భూపతిరాజు సుజాత, గుడివాడ అనూష, ఇల్లపు వరలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లా చినతల్లి, మాజీ డైరెక్టర్లు యువశ్రీ, మొల్లి చిన్న, అండిబోయిన లక్ష్మి, మండల అధ్యక్షులు కులి కూరి మంగరాజు, రాజాన వెంకటరావు,బొడ్డ గోవింద్, రామచంద్రరాజు,ముఖ్యనేతలు, వార్డు అధ్యక్షు లు, కార్యకర్తలు ముఖ్యంగా మహిళా నేతలు డుమ్మాకొట్టడంతో చందూ నాయకత్వంపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఇంతవరకు ప్రజాదరణగల బలమైన యువనాయకుడు తిప్పల దేవన్ రెడ్డి నాయక త్వంలో వైకాపాకు గాజువాకలో మంచి పట్టుంది. మరో మూడు నెలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న సమయంలో ఒక్కసారిగా దేవన్‌ను పక్కన పెట్టి గాజువాక వైకాపా ఇంచార్జ్‌గా చందూను తెరపైకి తేవ డంతో కేడర్ ఢీలా పడిందనేది స్పష్టంగా కనబడింది. నాలుగున్నరేళ్లుగా నియోజకవర్గంలో గడప.... గడపను తడుతూ తన విజయానికి బాటలు వేసుకున్న తిప్పల దేవన్‌రెడ్డిని కాదని అధిష్ఠానం చందు ను తెరపైకి తేవడం వల్ల 'ఉన్నది పోయింది...ఉం..చు..కున్నది పోయినట్లు' ఉందని ఆ పార్టీలో పెద్ద టాక్ నడుస్తుంది. ఉత్తరాంధ్రలోని 34నియోజకవర్గాలలో బలంగా ఉన్న యాదవ సామాజిక వర్గాన్ని ప్రశన్నం చేసుకోవడంకోసం రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రాధాన్యత కల్పించాలనే క్రమంలో గాజువాకను యాదవులకు కేటాయించినట్లు వైకాపా అధిష్ఠానం వాదన వినిపిస్తుంది. ఇప్పటివరకు వైకాపా విశాఖ తూర్పునియోజకవర్గం బాధ్యతలను యాదవులకు కేటాయించింది. 2014 ఎన్నికలలో యాదవ సామాజిక వర్గంనకు చెందిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, 2019 ఎన్నికలలో అక్రమాని విజయనిర్మల పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి రాబోయే ఎన్నికలలో పోటీ చేయడానికి కమ్మ సామిజిక వర్గానికి చెందిన విశాఖ ఎంపి ఎం.వి.వి.సత్యన్నారాయణ అభ్యర్థిత్వాన్ని అధిష్ఠానం ఖరారు చేసింది. దీంతో యాదవులు తూర్పులో ఆగ్రహంగా ఉన్నారని దానిని కప్పిపుచ్చుకోవడానికి గాజువాకలో ఎటువంటి పట్టులేని కార్పోరేటర్ స్థాయి నాయకుడు ఉరుకూటి రామచంద్రరావు(చందు)ను తెరపైకి తీసుకురావడంతో ఇక్కడ తిప్పలదేవన్ రెడ్డి నాయకత్వంలో బలంగా ఉన్న వైకాపాలో అసమ్మతి సెగలు భగ్గుమన్నాయి. యాదవులను ప్రసన్నం చేసుకోవాలనే అధిష్ఠానం ఎత్తుగడ పారకపోగా....'కొండనాలుకకు మందేస్తే...ఉన్ననాలుక ఊడినట్లు' అయ్యిందని పరిశీలికులు భావిస్తున్నారు. ఉరుకూటి చందూ అభ్యర్థిత్వాన్ని ఖారారు చేయడంతో యాదవులలో అసంతృప్తి పోతుందని వైసీపి భావించింది. కాని ఇక్కడ యాదవ కులానికి ప్రాదాన్యతనిచ్చి మరింత అసమ్మతి సెగలకు వైకాపా ఆద్యం పోసినట్లైందనే వాదన వినబడుతుంది. 'ఇచ్చింది వంకాయ...కోరింది గుమ్మడి కాయ' అన్నట్లుగా.. ఉత్తరాంధ్రలో 34 నియోజకవర్గాలలో ఒకే ఒక్క నియోజకవర్గంలో యాదవులకు అసెంబ్లీ సీటు ఇచ్చి మొత్తం యాదవ ఓటు బ్యాంకును నొక్కేయ్యాలనుకోవడం, అదీ గాజువాకలో గెలుపు గుర్రం అయిన దేవన్‌రెడ్డిని పక్కనపెట్టి కొత్తప్రయోగానికి నాంది పలకడం మూర్ఖత్వం అని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ పరిణామంతో ఒక దశలో దేవన్‌రెడ్డికు మద్దతుగా పార్టీలో వివిధ హో దాలలో కొనసాగుతున్న వైకాపా నేతలు పదవులకు రాజీనామా చేసి, దేవన్‌రెడ్డికి మద్దతుగా నిలిచేం దుకు సిద్దంమయ్యారంటే అసంతృప్తి ఏ స్థాయిలో ఉందోనని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసారు. గత కార్పోరేషన్ ఎన్నికలలో దేవన్‌రెడ్డి మద్దతితో కార్పోరేటర్‌గా గెలిచిన చందు, అసెంబ్లీ ఎన్నికలలో నెగ్గుకొచ్చేటంత సీను లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. నాయకుడు అంటే పిలిస్తే పలికే వ్యక్తిగా, ప్రజలు సమస్యలు పరిష్కరించే దిశగా, నిత్యం ప్రజలతో మమేకమవుతూ... సొంత నిధులతో ప్రజాసేవా కార్యక్రమాలు చేయాలి. కానీ..... ఇందులో ఒక్క అంశం కూడా ఇంచార్జ్ బాధ్యతలను చేపట్టిన చందులో లేవన్నది వైకాపాలోనే వాదన బలంగా వినిపిస్తుంది. కనీసం ప్రజల ఫోన్ కాల్ కూడా ఎత్తని ఆయన రానున్న ఎన్నికలలో ఎలా పార్టీ శ్రేణులను సమాయత్తం చేయగలడని కొందరు నేతలు ప్రశ్నిస్తున్నారు. గాజువాకలో అనువనువు పట్టునున్న, నాలుగు దశాబ్దాలుగా రాజకీ యం అనుభవం కల్గిన, రాజకీయంలో ఆరితేరిన, ప్రత్యర్థులు ఎంతటివారైన చిత్తుచేయగలసత్తా, ఇండిపెండెంటుగా పోటీ చేసి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని, విజయాన్ని శాసించగల సత్తా, కింగ్ కింగ్ మేకర్ ఎమ్మెల్యే తిప్పల నాగిరరెడ్డి. ఆయన తనయుడైన తిప్పల దేవన్ రెడ్డిని పక్కన పెట్టడం అధిష్ఠానం చేసిన పెద్ద తప్పుఅని రాజకీయ వర్గాలలో పెద్ద చర్చనడుస్తుంది. తిప్పల దేవన్‌రెడ్డిని పక్కన పెట్టడంతో 'వైనాట్ ఒన్‌సెవన్టీఫైవ్' లక్ష్యానికి గండి పడడం ఖాయమని పార్టీ శ్రేణులే బహిరంగంగా చర్చించుకుంటున్నారు. పార్టీ క్లిష్ట పరిస్థితిలో ఉన్నప్పుడు తన సొంత చమురుతో పార్టీని నిలబెట్టి 'నాగిరెడ్డి అంటేనే పార్టీ. ..నాగిరెడ్డి అంటేనే వైకాపా అటువంటి ఆ సందర్భంలో 2019 ఎన్నికలలో బల మైన కాపు సామాజిక వర్గం నుంచి పోటీచేసిన జనసేనా పార్టీ అధ్యక్షుడు, సినీ హీరో పవన్ కళ్యాణ్‌ను ఢీ కొట్టి, 17వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో చిత్తు చిత్తుగా ఓడించి చరిత్రలో నిలిచిన అపరచాణుక్యుడు ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి. అటువంటి చతురత కల్గిన నాగిరెడ్డి తనయుడు దేవన్‌రెడ్డిని వైకాపా పక్కన పెట్టడం ఇది పెద్ద తప్పిదం అని రాజకీయ విశ్లేషకులు, మేధావులు సైతం తమ ఆశ్చర్యాన్ని వ్యక్తం పరుస్తున్నారు. ఇప్పటికిప్పుడు తిప్పల వర్గీయులను వైసిపి కంట్రోల్ చేయవచ్చేమో కానీ....వచ్చే ఎన్ని కలలో ఎవరికి టికెట్టు వరించిన గాజువాకలో ఇటువంటి అసంతృప్తి సెగలు ఉండడంతో గాజువాకలో వైకాపా 'ఖేల్‌ఖతం' అయినట్లేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి అనిశ్చిత పరిస్థితి గాజువాక వైకాపాలో నెలకొనడంతో అధిష్ఠానం ఏ మేరకు ఆలోచిస్తాదో వేచి చూడల్సిందే.

## తాళ్లవలసలో జగనన్నే ఎందుకు కావాలి

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక నాయకులు నాయకత్వంలో ఆశేష ప్రజానీకం అడుగడుగునా నీరాజనాలు పలుకుతూ సాదర స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అవంతి చొరవతో సచివాల యం లో ఈ నాలుగు ఏళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనను అధికారులు అందించిన నివేదిక ప్రకారం ప్రజలకు వివరించడం జరిగింది. అనంతరం ప్రజలతో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సంక్షేమం పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల వారికిసమాన న్యాయం చేస్తూ అన్ని వర్గాల వారికి సమాన న్యాయం చేస్తూ విద్య వైద్యం లో వినూత్న రీతిలో పలు నూతన సంస్కరణలు తీసుకువచ్చి పేద మధ్య తరగతి బుడుగు బలహీనుల వర్గాల వారికి మంచి పాలన ను పక్క రాష్ట్రాల ముఖ్యమంత్రులు సైతం అనుసరించేలా మహిళల అక్కా చెల్లిళ్ళు అయిన మీరే ప్రచారం చేసి మరల ఆయనను ముఖ్యమంత్రిగా చేసే పాత్ర మీరు పోషించాలని ఎలక్షన్‌లో మీరు ఫ్యాన్ గుర్తును మరిచిపోకుండా వేసి నన్ను గెలిపించి మరింత సేవలు అందిం చేందుకు మీవంతు తోడ్పాటు ఇవ్వాలని పిలుపునిస్తూ అనంతరం నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన చేసిన అభివృద్ధి ఫ్లెక్సి రూపంలో ప్రదర్శించిన దానిని అవంతి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది.అనంతరం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే విషయాన్ని తెలిపే బుక్ లెట్ లను మహిళలకు అందించి మళ్ళీ ప్రజలకు జగనన్న ఎందుకుకావాలి అనే విషయాన్ని గడపగడపకు వెళ్ళి ప్రజలకు ప్రచారం చేసి వైసీపీ గెలుపే లక్ష్యంగా బాధ్యత తో పని చేయాలని నాయకులు కార్యకర్తలు వాలంటీర్లుకు ముత్తంశెట్టి శ్రీనివాసరావు దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈకారయక్రమంలో భీమిలి రూరల్ తాళ్ళవలస వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు ఆయ పదవుల్లో ఉన్న వార్డు ముఖ్య నాయకులు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## గీతం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

హోమ్ కమింగ్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రెండు రోజులపాటు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీ భరత్ ప్రారంభించారు. దేశ విదేశాలలో నివాసం ఉంటున్న గీతం పూర్వ విద్యార్థుల ఈ ఉత్సవాలకు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఈసం దర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ గీతం ప్రగతిని భవిష్య ప్రణాళికలను వివరించారు. పూర్వ విద్యార్థులు గీతం ప్రగతిలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. గీతం కార్యదర్శి ఎమ్ భరద్వాజ, గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ గీతం స్టూడెంట్ లైఫ్ డీన్ బాలాకుమార్, వివిధ కళాశాలల పాల్గొన్నారు. ఈ ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ప్రముఖ సంస్థలలో ప్రతిభను చాటుతూ కీలక స్థానాలకు ఎదిగిన పలువురు గీతం పూర్వ విద్యారు లను అవార్డులతో సన్మానించారు. పారిశ్రామిక వేత్తగా ఎదిగిన గీతం పూర్వ విద్యార్థి గౌతమ్‌సురాన, పరిశోధన మరియు నూతన అవిష్కరణల ద్వారా గీతంకు పేరు తెచ్చిన పూర్వ విద్యార్థి సుజ్జిన్ అంగవి, క్రీడలు , సాంస్కృతిక రంగంలో రాణిస్తున్న గుర్తింపు పొదిన యార్లగడ్డ గీత, గీతంకు విశిష్ట సేవలు అందించిన ఓ నరేష్‌కుమార్, సేవారంగంలో రాణిస్తున్న వి కె వేణుగోపాల్ లకు విశిష్ట పురస్కారాలను అందజేశారు. ఈసమే ళనంలో భాగంగా విద్యార్థుల సాంకేతిక ఉత్పత్తుల ప్రదర్శన క్రీడా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. గీతం పూర్వ విద్యార్థుల రాకతో ఇంజనీరింగ ఫార్మశీ, సైన్స్, మేనేజ్‌మెంట్ దంత వైద్య విభాగాలల్లో అధ్యాపకులతో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో సహ హాజరు కావడంతో గీతం ప్రాంగణంలో వినోదన్ని పంచే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. గత మూడు సంవత్స రాలుగా విశాఖ హైదరాబాద్ ప్రాంగణాలలో క్రమం తప్పకుండా హోమ్‌కమింగ్ పేరిట కార్యక్రమాలను నిర్వహింస్తున్నామని గీతం పూర్వ విద్యార్థుల సంఘం డిప్యూటీ డైరెక్టర పి. నవీన్ తెలిపారు.

## ఘనంగా ఐఎస్ఎన్ఆర్-2023 కాన్ఫరెన్స్



జగదాంబ,డిసెంబర్ 16,ప్రభాతవార్త

బ్రెయిన్ స్ట్రోక్ అవగాహన సదస్సును ఇండియన్ సొసైటీ ఆఫ్ న్యూరో రేడియాలజీ, యుఎంస్ట్రోక్ అప్డేట్ కార్యక్రమాన్ని మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నోవొటెల్ హోటల్లో నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్ర విదేశాల నుంచి సుమారు 500 మంది ప్రతినిధులు హాజరయ్యారు.ప్రస్తుతం ఎదురవుతున్న బ్రెయిన్‌స్ట్రోక్ సమస్యకు ఎటువంటి జాగ్రత్తలు, వైద్యం అందించాలో సుమారు 30 మంది ప్రొఫెస్‌లు, సీనియర్ డాక్టర్లు అవగాహన తరగతులు నిర్వహించారు. ఈ తరం యువ డాక్టర్స్‌కు, రెగ్యులర్ ప్రాక్టీషనర్స్‌కు ఉపయోగపడుతుంది. పరిమితి సమయంలో అత్యాధునిక పరికరా లతో ఈ బ్రెయిన్‌స్ట్రోక్ సమస్యను ఎలా ఎదుర్కోవాలో వారివారి అనుబవాలను పంచుకున్నారు. ఈ సదస్సు డాక్టర్ శిభాశంకరదళాయి ఆర్గనైజింగ్‌చైర్మన్ ఐఎస్ఎన్ఆర్, ఇంటర్నేషనల్ రేడియోలజిస్ట మెడికవర్ హాస్పిటల్స్ వైజాగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో డాక్టర్ శైలేష్ గైక్వాడ్ ఐఎస్ఎన్ఆర్ ప్రెసిడెంట్, ఆక్టర్ అరవింద్ వర్మడాట్ల ఆర్గనైజింగ్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సినీ సంగీత విభావరి

### -ముఖ్యఅతిథి సినీ నటి జయసుధ

జగదాంబ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

రాగమయి సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు డాబా గార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకురాలు, ప్రముఖ గాయని కందర్పరాధ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సినీ నటి జయసుధ హాజరౌతరని, సంగీతాభిమానులు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ దంపతులు



ఆరిలోవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

స్థానిక 11వ వార్డు గాంధీనగర్‌లో శనివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరయ్యారు. అనంతరం పూజ కార్యక్రమాలతో మేయర్ దంపతులు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సూచనలతో అన్ని వార్డు అభివృద్ధి దిశగా తీర్చుదిద్దుతున్నట్లు మేయర్ తెలిపారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గాంధీనగర్‌లో రోడ్లు నిర్మాణానికి 39 లక్షల జీవీయంసీ నిధులతో శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు



జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ముఖ్య మంత్రి, టిడిపి జాతీయ నాయకుడు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అవ్వాలని కోరుతూ వేలంకినీ మాత చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని మొక్కుకున్న కారణంగా శనివారం జివిఎంసి 33వ వార్డునుంచి తమిళనాడు నాగపట్నంలో ఉన్న వేలంకిని మాత చర్చికి వెళ్ళి విశాఖ టిడిపి పార్లమెం టరీ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి, టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజికవర్గం సాధికారిక సమితి సభ్యురాలు తిరుమలదేవి చక్రవర్తి ఆధ్వర్యంలో 33వ వార్డు నుంచి ఒక బృందంగా బయల్దేరి వెళ్లి వేలంగిని చర్చిలో 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని, చంద్రబాబు మరింత ఆరోగ్యంగా ఉండాలని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చర్చి బిషప్, వార్డు క్లస్టర్ కన్వీనర్లు బూత్ బిఎల్ఎలు గంధాసత్య, సిగంపల్లి మాధవి, పొట్నూరు మీనాక్షి, జి.రాణి, ఎండి శెల్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## పోర్టు ఉద్యోగిని అభినందించిన పోర్టు డిప్యూటీ చైర్మన్

జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఇటీవల పరదీప్‌పోర్టులో జరిగిన ఆలిండియా మేజర్‌పోర్టు కల్చరల్ మీట్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగి బంకపల్లి ఫణి భూషణ్ పాల్గొని అరుదైన స్థానం పొందారు. పది మేజర్‌పోర్ట్స్ పాల్గొన్న సాంస్కృతిక పోటీల్లో శాస్త్రీయ సంగీతంలోను,లలిత సంగీతంలోను ద్వితీయస్థానాలు కైవసం చేసుకున్నారు. కాగా సిఎంఇ విభాగ ఉద్యోగి ఎం.చంద్రరావుకు నాటక రంగ విభాగంలో ఉత్తమ సపోర్టింగ్ ఆర్టిస్ట్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా విశాఖ పోర్టు డిప్యూటీ చైర్మన్‌దుర్గేష్ కుమార్ శుక్రవారం ఫణిభూషణ్,చంద్రరావులను అభినందించారు. కార్యక్రమంలో పోర్టుకార్యదర్శి వేణుగోపాలరావు, పోర్టు సాగరిక కార్యదర్శి ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

## 20న సెమి క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాక

జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఈనెల 20న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్న సెమి క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొంటున్న సందర్భంను పురస్కరించుకుని రా ష్ట్రంలోని క్రైస్తవులంతా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పిలుపునిచ్చారు.సెమీ క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై శనివారం తాడేపల్లిలోని తన కార్యాలయంలో అధికారులతో ఆయన చర్చించారు. రాష్ట్ర వా ్యప్తంగా అన్ని జిల్లాలకు చెందిన క్రైస్తవమత పెద్దలు, వివిద చర్చిలకు చెందిన ఫాదర్‌లు, పాస్టర్లు క్రైస్తవ సంఘాల నాయకులు వేడుకలలో భాగస్వాములు కాఉన్నారన్నారు. వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసే సుమారు 2,500 మంది చర్చి ఫాదర్లతో పాటు 5 వేల మందికి పైగా క్రైస్తవ సోదర, సోదరీమణులు హాజరుకానున్నారని తెలిపారు, దేశంలో ఏ రాష్ట్రంలోను చేయని విధంగా క్రైస్తవుల సమస్యలను సిఎం జగన్ పరిష్కరిస్తున్నారన్నారు. వివిధ శాఖలలో ఆ సమస్యలకు సంబంధించిన ఫైల్స్ అన్ని క్లియర్ అయ్యే దిశగా ఉన్నాయని తెలిపారు. ప్రతి క్రైస్తవుడు ఈ సెమిక్రిస్మస్ వేడుకలకు హాజరుకావాలని విజ్ఞప్తి చేసారు.సభాప్రాంగణం వేదిక ను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్, క్యాండిల్‌లైట్ సర్వీస్,క్రిస్మస్ హైటీ, ఇతర కార్యక్రమాలుంటాయని డా.జాన్‌వెస్లీ తెలిపారు.

## తల్లికి ఉత్తమ చికిత్స అందించకనే దివ్యాంగుల జననం

### -కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత సహాయ మంత్రి ఏ రామస్వామి

### -2015మంది దివ్యాంగులకు రూ. కోటి 62లక్షల విలువైన ఉపకరణాలు



అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

శిశువు గర్భంలో ఉన్నప్పుడు తల్లికి సరియైన చికిత్స అందకం అందకపోవడం వల్లనే దివ్యాంగులు జన్మించడం జరుగుతుందని కేంద్ర సామాజిక న్యాయం సాధికారత సహాయ మంత్రి తెలిపారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఉపకరణాలు అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఇల్లాలు గర్భంతో ఉన్నప్పుడు భర్త ఆమె తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ఆశ, ఏఎన్ఎం, ప్రభుత్వ డాక్టర్ల పర్యవేక్షణలో ఆసుపత్రిలో ప్రసవం జరిపించాలన్నారు. అనకాపల్లి లో దివ్యాంగుల సేవా కార్యక్రమం ఏర్పాటు చేసివారికి చేయూత గా నిలబడం అభినందనీయమన్నారు. నిబద్ధత గల అధికారులు ప్రజా ప్రతినిధులు వల్లనే సంక్షేమం జరుగుతుందన్నారు. దివ్యాంగులలో ఐక్యూ ప్రతిభ ఎక్కువగా ఉంటుందన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాదని వాటి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగించుకోవాలన్నారు. బధిరులకు పూర్తి ఉచితంగా ఆపరేషన్ చేస్తున్నట్లు వెల్లడించారు ప్రభుత్వ ఉద్యోగాలలో దివ్యాంగులకు 3నుంచి 5 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలు అనుసరిస్తూ ఎంపీ సత్యవతి దివ్యాంగ ఉపకరణాలను అందించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో దివ్యాంగులకు జాబ్‌మేళా ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బి వి సత్యవతి మాట్లాడుతూ ఇటువంటి మానవీయ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు అధికారులు జిల్లా యంత్రాంగం సహకరించడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈకార్యక్రమానికి కేంద్రమంత్రి రావడం మన అదృష్టంగా భావించాలన్నారు. నిత్యం జిల్లాలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ఆందరికీ సహాయ సహకారాలు అందించే జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి వారి వల్లనే ఈకార్యక్రమం విజయవంతంమైందన్నారు. వచ్చే నెలలో దివా ్యంగులకు ఉపకరణాలను గుర్తించే మరో శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పారిశ్రామికవేత్తలు కూడా దీనికి సహకారం అందించాలని కోరారు. బధిరులైన చిన్నారి బాలికలు పాటకు అనుగుణంగా చేసిన నృత్యం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈకార్యక్రమంలో విశాఖ మేయర్ హరివెంటకుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అసిసెంట్ కలెక్టర్ స్మరణ రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యేలు పెట్ల ఉమాశంకర్ గణేష్, ఏ అదీప్‌రాజ్, ఆర్డీవో ఏ చిన్నికృష్ణ, డిఆర్డిఎ పిడి శచీదేవి, ఏపీడి డైజీ దివ్యాంగ శాఖ ఏడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సినీ సంగీత విభావరి



జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

స్వరకళా నిధి సంస్థ అధినేత, గాయకుడు రైల్వేప్రసాద్ ఆధ్వర్యంలో ఘంటసాల 101వ జయింతిని, సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్థంతిని పురస్కరించుకుని ఎస్పీ బాలు వర్ధంతి సందర్భంగా వీరందరి పాటలతో 'విశాల గగనంలో అనగనగా ఒక చిన్నది, నా కోసమే నీ ఉన్నది అన్న శీర్షికన ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో సినీ సంగీత విభావరిని నిర్వహించనున్నట్టు గాయకుడు రైల్వేప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధినేత తబలిస్టు కావడం ప్రత్యేకం. గాయకులు అమ్మాజీరావు, భూపతి, వెంకట్, ఎంవిఆర్ దంపతులు, సురేష్ ఖన్నా దంపతులు, జైఉత్తరాంధ్ర చైర్మన్ అండ్ అడ్వకేట్స్ బంగారుజార్జిసురేఖ విచ్చేసి జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్నారు.కార ్యక్రమంలో సంఘం అధ్యక్షుడు భయ్యాశ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఫణిస్వామి, గౌరవసలహాదారులు సన్‌మూర్తి, కోశాధికారి కృష్ణంరాజు,గాయనీమణులు బాగ్యలక్ష్మి, సివి.రాజేశ్వరి, గంటిఉషాకి సత్కారం చేసారు. స్వర్ణ సమన్విత పూర్ణిమమాధురి తదితరులకు జ్ఞాపికలు అందచేసారు.వ్యాఖ్యాతగా రూపవాణి వ్యవహరించారు.

## నేత్ర పర్వంగా 'నాట్యం' 23వ వార్షికోత్సవం

### -మైమరపించిన 'నాట్యాంజలి' భరతనాట్య ప్రదర్శనలు



జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

నాట్యప్రదర్శనలు రస హృదయాలను శృతిచేసాయి. ఒక్కో ప్రదర్శణాంశంలో ఒక్కో సనాతన సంప్రదాయ గుభాళింపు. నాట్యం నాట్య కళాక్షేత్ర మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అసోసియేసన్ 23వ వార్షికోత్సవం శనివారం సాయంత్రం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో నేత్రపర్వంగా జరిగింది.ముఖ్య అతిధిగా కూచిపూడి శ్రీ సిద్దేంద్రయోగి కూచిపూడి కలక్షేత్ర ప్రిన్సిపల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి,విశిష్ట అతిధులు ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక ముఖ్య సంపాదకులు బత్తిన రంగ విక్రమ్‌కుమార్‌గౌడ్, వీఎండిఎ కళభారతి కార్యదర్శి జిఆర్కేప్రసాద్ (రాంబాబు) ప్రియ అతిధులు కూచిపూడి కళాక్షేత్ర ప్రిన్సిపాల్ హరిరామమూర్తి, వాడా వ్యవస్థాపకులు కన్నం వి రమణరావు, నాట్యరవళి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమి వ్యవస్థాపకులు ఉమ్మిడి మహేష్‌బాబు, సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కె.ఆధవి,కె.వెంకట్ లాంఛనంగా జ్యోతి వెలిగించి నాట్యాంజలి పేరిట నిర్వహిస్తున్న నాట్యం సంస్థ 23వ వార్షికోత్సవ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు. ప్రదర్శిత కళలపట్ల అంకితభావంతోపాటు ఓ పక్క భరతనాట్యం, మరోపక్క కర్ణాటక సంగీతంలో సుశిక్షతులైన జంట డాక్టర్ కె.మాధవి, కె.వెంకట్ స్వీయనిర్దేశకతం పర్యవేక్షణలో 23 వసంతాల మైలురాయి దాటుతున్న నాట్యం సంస్థ ఎంపిక చేసుకున్న ప్రదర్శనలన్నీ సంప్రదాయాలకు అద్దంపట్టాయి. హంసధ్వని రాగం/ఆదితాళంలో గణేశ స్తుతి అంశంతో నాట్యప్రదర్శనలకు శ్రీకారం చుట్టారు.ధనశ్రీ రాగంలో థిల్లానా అనంతరం సౌరాష్ట్ర రాగంలో మంగళంతో ఈ సంప్రదాయ నాట్యకచేరీలు ముగించారు. కళాకారులు చక్కటి ప్రతిభా పాఠవాలతో ఆయా నాట్యాంశాలను రక్తి కట్టించారు.ఎన్ఎస్ఆర్ సందర్భోచితమైన వ్యాఖ్యానాలతో సభను ఆద్యంతం రంజింపచేసారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తాను : ఆడారి ఆనంద్

గోపాలపట్నం, డిసెంబరు 16, ప్రభాతవార్త



ప్రభుత్వ సంక్షేమ పథకాలు శతశాతం అందేలా పనిచేస్తానని, నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటానని పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. స్థానిక బాజీజంక్షన్ దరి హరిజనకాలనీలో శనివారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారుగా 400 గడలపలకు తిరిగి జగనన్న కరపత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ పరిదిలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు చేపడుతున్నామన్నారు. స్థానికంగా వున్న సమస్యలపై స్థానికులు అందజేసిన వినతి పత్రాలను స్వీకరించి వాటి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, జి.ఎ.నాయుడు, మురళీకృష్ణ, గునిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారెడ్డిని కలిసిన వంతల త్రినాథ్

విశాఖపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ సమన్వయకర్త వై వి సుబ్బారెడ్డిని అరకు ప్రాంతానికి చెందిన వైసీపీ అభిమాని వంతల త్రినాధ్ శనివారం కలిశారు.అరకు నియోజకవర్గంలో పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేస్తానన్నారు. దీంతో గిరిజన ప్రాంతంలో వైఎస్సారసీపీ పార్టీకి మంచి పట్టు ఉందనీ, అరకకు కొత్త వ్యక్తికి అవకాశం ఇస్తే తనను పరిశీలించాల్సిందిగా కోరారు. కానీ ప్రస్తుతం రాజకీయ సమీకరణాలు వేగవంతం అవుతున్నాయి. మరల గిరిజన ప్రాంతంలో పట్టు సాధించాలని వైసీపీ పార్టీ గట్టి నిర్ణయం ఉండడంతో అనేక మార్పులు చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి తరుణంలో వైసీపీ పార్టీకి అరకు లోయలో ఈ నియోజకవర్గంలో కొత్త అభ్యర్థి వంతల త్రినాథ్ పార్టీ పరిశీలిస్తామని పార్టీ సమన్వకర్త సుబ్బారెడ్డి చెప్పారని సమాచారం. వృత్తి రీత్యా మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా అలాగే వైఎస్సారసీపీ టీచర్స్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారుడుగా వంతల త్రినాథ్ వ్యవహరిస్తున్నారు.

## తూర్పులో వైసిపి జెండా ఎగురవేస్తాం

ఆరిలోవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్రకు ప్రజలు నిరాజనాలు పలుకుతున్నారు. రెండోవ రోజు శనివారం స్థానిక 13వ వార్డులో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆరిలోవ ఆఖరి బస్టాండ్ నుంచి ఆపరేషన్ కాలనీ, ప్రియదర్శిని కాలనీ, పాండురంగాపురం, విష్ణుపురి కాలనీ, వేర్ని దుర్గానగర్‌లో కొనసాగిన ఈ పాదయాత్రకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ కో - ఆర్డినేటర్ వై వీ సుబ్బారెడ్డి పాదయాత్రలో పాల్గొని పాదయాత్రగా గడపగడపకు వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని 8 కిలో మీటర్లు పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా వై వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ పథకాలు అందించారని.. కుల, మల విచక్షణ లేకుండా కూడా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు 100 శాతం అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా అమ్మవొడి, విద్య వైద్య రంగాల్లో కోట్ల రూపాయలు నిధులు వెచ్చింది సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీఠం వేశారన్నారు. రానున్న ఎన్నికల్లో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్మోహన్‌రెడ్డి ని ఆశ్వీర్వదించి ఇక్కడ తూర్పులో ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. తద్వారా నియోజకవర్గంలో అభివృద్ధికి ఎంవీవీ కట్టుబడి ఉంటారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి నియోజకవర్గంలో ఏ సమస్యలున్న వెను వెంటనే సత్వర పరిష్కారానికి దిశగా ముఖ్యయంత్రి సూచనలు మేరకు ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంవీవీతో కలిసి ప్రతి గడపగడపకు పాదయాత్రగా వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎంవీవీ సత్యనారాయణకి స్థానిక ప్రజలు అడుగడుగునా పూలమాలలు వేస్తూ హారతులు పట్టారు. అదేవిధంగా వాడ వాడలా గడపగడపకు వెళ్ళి స్థానిక మౌలిక వసతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 7 గంటలకు మొదలుకొని సాయంత్రం వరకు నిర్వహించిన 2వ రోజు పాదయాత్రలో భాగంగా ప్రజలు దారి పొడుగునా నీరాజనాలు పలికారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా వాటిని పరిష్కార దిశగా ముందుకు తీసుకెళ్లే విధంగా ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశమని, రానున్న కాలంలో మరల ఆంధ్ర రాష్ట్రానికి ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకునే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని వెల్లడించారు. ప్రతి ప్రాంతంలో ప్రతి వీధికి పాదయాత్రగా వెళ్లి వారి సమస్యలను వెంటనే సత్వర పరిరక్షణ కోసం ఎల్లవేళలా ప్రజలకు అండగా నిలుస్తానని పేర్కొన్నారు. మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చంద్ర, చొక్కర శేఖర్, కృపా జ్యోతి, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్ట్‌కోస్ట్ రైల్వేకు రెండు జాతీయ అవార్డులు




జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఈస్ట్‌కోస్ట్ రైల్వే రెండు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డులను పొందింది. అంటే, ఇతర జోనల్‌రైల్వేలతో సంయుక్తంగా వాణిజ్య, భద్రతా విభాగాల రంగంలో సమర్థతా షీల్డ్‌లు, ఇకోఆర్ జనరల్ మేనేజర్ మనోజ్‌శర్మ, ప్రిన్సిపల్ ఛీఫ్ కమర్షియల్ మేనేజర్ వీఆర్ లెనిన్ కమర్షియల్ ఎఫిషియెన్సీ షీల్డ్‌ను అందుకున్నారు. ప్రిన్సిపల్ ఛీఫ్ సెక్యూరిటీ కమిషనర్ అలోక్ బోహ్రాతో కలిసి రైల్వేకమ్యూ ్యనికేషన్ మంత్రి అశ్విని వైష్ణవ్ చేతుల మీదుగా శ్రీపిషియెన్సీ షీల్డ్‌ను అందుకున్నారు. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్మఫర్మేషన్ టెక్నాలజీ , న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 568వ జాతీయ రైల్వే అవార్డుల కార్యక్రమంలో ఇది కాకుండా ఈస్ట్‌కోస్ట్ రైల్వే డివిజన్ ఆపరేషన్ ్స మేనేజర్ , ఖుర్ధారోడ్ డివిజన్‌కు చెందిన శ్రీరంధి మనోజబాబు, సరుకు రవాణాలో ఆదాయాన్ని పెంచడంలో , కొత్త వాటాదారులను ఆకర్షించడంలోసేవకు అంకితభావంతో గౌరవ రైల్వే మంత్రి నుండి 'అతి విశిష్ట రైల్ సేవా పురస్కార్' అందుకున్నారు. కొత్త వస్తువుల రావాణాకోసం.68వ రైల్వేఈక్‌సెంట్రల్‌ఫంక్షన్:అతి విశిష్టరైల్‌సేవా పురస్కార్-2023లో రైల్వే ఉద్యోగులలో ఉత్తమ విధానాలను ప్రోత్సహించినటుందుకు ఉత్తమ పనితీరు కనబరిచిన రైల్వేసిబ్బందికి కేంద్రరైల్వే, కమ్యూనికేషన్ ్స అండ్ ఎలక్ట్రానిక్స ఇన్ఫర్మేషన్ టెక్నాలజి మంత్రి అశ్విని వైష్ణవ్ అవార్డు/షీల్డ్‌లను ప్రదానం చేసారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో నిర్వహించారు. తమ రంగాలలో అత్యుత్తమ పనితీరుకోసం జోనల్ రైల్వేలు/పిఎస్‌యులకు షీల్డ్‌లు అందించబడ్డాయన్నారు. మొత్తంగా దేశవ్యాప్తంగా వివిధ జోనల్ రైల్వేలు, ఉత్పత్తి యూనిట్లు , రైల్వే పిఎస్‌యుల నుండి 100 మంది రైల్వే ఉద్యోగులు 21 సమర్థతా షీల్డ్‌లతో పాటు వారి అత్యుత్తమ సేవలకు అవార్డులు పొందారు. రైల్వేలు, బొగ్గు, గనులశాఖ సహాయ మంత్రి రావుసాహెబ్ పాటిల్ దాన్వే, రైల్వేలు, జౌళి శాఖ సహాయ మంత్రి దర్శన జర్థోష్, రైల్వే బోర్డుచైర్మన అండ్ సిఇఒ సభ్యులు, అన్నిజోనల్ రైల్వేల జనరల్ మేనేజర్లు , రైల్వ, రైల్వ యొక్క పిఎస్‌యుల ఉత్పత్తి యూనిట్ల అధిపతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే

### -ఎపిఎస్సీపిసిఆర్ సభ్యుడు డా.సీతారాం




జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల పాఠశాల్లో భద్రతా ప్రమాణాలకు ప్రాధాన్యత నివ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరోణ కమిషన్ సభ్యుడు డా.గొండుసీతారాం అన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు మేరకు విశాఖ జిల్లా విదా ్యశాఖ నేతృత్వంలో వివిధ యాజమాన్యాల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయకులకు 'జిల్లా పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టాల్సిన వివిధ భద్రతా ప్రమాణాలు, సైబర్ సెక్యూరిటీ అంశాలు' జిల్లాస్థాయి ఒక్కరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. విద్యాశాఖాధికారి సునీత అధ్యక్షతవహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు మంచినీరు, మరుగుదొడ్లు, పిల్లలపై లైంగికవేధింపులు, దాడులపై అందే ప్రతి ఫిర్యాదును సమయస్ఫూర్తితో స్వీకరించి వారిలో అభద్రతాభావాన్ని తొలగించాలన్నారు. అలాగే స్కూల్‌బస్‌లు ఫిట్‌నెస్‌లను బస్‌డ్రైవర్లు, కండక్టర్లు చూసుకునేలా భాధ్యతవహించాలన్నారు.కమిషన్ చైర్‌పర్సన్ కేశలి అప్పారావు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో సైబర్ సెక్యూరిటీ, ఫస్ట్‌ఎయిరడ్ బాక్సులు ఏర్పటు వివిధ ప్రమాణాలతో కూడిన అగ్నిమాపక నిరోధకాలు ఏర్పాటుచేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భీమిలి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ రవిపవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు విషయాలనువివరించారు. కార్యక్రమంలో జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ప్రతినిధి నిహారిక తదితర 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, KOTIKALAPUDI TAMMI RAJU S/o Kotikalapudi Ramu R/o F-302, Sai Bharath Residency, Midhilapuri Vuda Colony, Madhurawada, Vizag changing my name from Kotikalapudi Tammi Raju to Kotikalapudi Thammi Raju S/o Kotikalapudi Ramu henceforth being called as KOTIKALAPUDI THAMMI RAJU for all purposes.

(Ro.No.40765)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకుసూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మనసున్న మా రాజు

## - అనాథ విద్యార్థులకు సామగ్రి అందించిన దుమంతి సత్యనారాయణ



కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త

మనస్సుంటే మార్గాలున్నట్టే, మంచిమనస్సుంటే ఆపదలో అదుకునే గుణముంటుందని మరోసారి నిరూపించారు ఆ రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ. నిత్యం ఏదోఒక రూపంలో, ఏదోఒక చోట, ఏదో ఒక కారణంతో సేవాకార్యక్రమాలు నిర్వహించే కొయ్యూరుకు చెందిన దుమంతి సత్యనారాయణ.. మండలంలోని రాజేంద్రపాలెం బాలికల ఆశ్రమపాఠశాలలో విద్యాభ్యాసం గావిస్తున్న అనాథలైన శెట్టి దీనకుమారి, సీదరిభారతి, కొర్రాశ్యామల, వంతల అంజలి, గెమ్మెలి ప్రమీల మొదలగు ఐదుగురు విద్యార్థులకు శనివారం రగ్గులు, బట్టలు, కాస్మోటిక్స్ అందించారు. దీనితో దాత దుమంతి సత్యనారాయణ సేవాగుణాన్ని పలువురు కొనియాడుతున్నారు. ఉపాధ్యాయులు ఎస్. సుజ్ఞానరత్నం, జె.జ్యోతి, ఎం.రమాకుమారి, ఎం.కనకలక్ష్మి, టి.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొయ్యూరులో సుబ్బారాయుడి షష్టి!



కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త

ఈనెల 18న కొయ్యూరు మల్లికార్జునస్వామి వారి దేవాలయంలో సుబ్రమణ్యేశ్వరస్వామి వారి షష్టి(సుబ్బారాయుడి షష్టి) మహోత్సవంలు నిర్వహించనున్నట్లు ఆలయఅర్చకులు, అలయ కమిటీసభ్యులు ఒకప్రకటనలో తెలిపారు. ఈమేరకు గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ షష్టి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకములు నిర్వహించనున్నట్లు, ఏడాదికి ఒకసారి వచ్చే ఈ షష్టిలో పాల్గొన్న భక్తులకు సమస్త దోషములు తొలగి,ఉద్యోగ,ఉపాధి,సంతాన,ధన ప్రాప్తి కలుగు తుందని అర్చకులు సాయి వివరించారు. కావున భక్తులంతా కావాల్సిన పూజాసామాగ్రి సమకూర్చుకుని, ఈ షష్టిలో పాలుపంచుకోవాలని అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# రాజేంద్రపాలెంలో 'ఆదివాసీ దినోత్సవం'

కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త



శనివారం మండలంలోని రాజేంద్రపాలెంలో ఆదివాసీ అంతర్జాతీయ దినోత్సవాన్ని ఆదివాసీ జెఎసి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జెండావిష్కరణచేసి పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా ఆదివాసీ జెఎసినేతలు శ్యామల వరలక్ష్మి, మాకాడ బూర్గులయ్య, కాకరచిన్నారావు, పిట్టల రాజుబాబు తదితరులు మాట్లాడుతూ-గిరిజనహక్కులను, చట్టాలను పాలకులు తుంగలో తొక్కుతున్నారన్నారు. చట్టాలు, హక్కులతోపాటు గిరిజనసంస్కృతిని కాపాడు కోవాల్సిన బాధ్యత గిరిజనులపై ఉందన్నారు. 1/70చట్టాన్ని తొలగించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. జిఒనెం.3, నవశకం వెబ్‌సైట్ జాబితా నుండి వాల్మీకీలను తొలగించడం చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యం బయటపడుతుందన్నారు. గిరిజనులంతా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.

# కదం తొక్కిన అంగన్‌వాడీలు..!

## - ర్యాలీలో పాల్గొన్న టిడిపి,జనసేన పార్టీల నేతలు




కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త

తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు వేతనాలను పెంచాలన్న పలుడిమాండ్లతో గత కొన్నిరోజులుగా సిఐటియు నేతృత్వంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న అంగనవాడికార్యకర్తలు, వర్కర్లు శనివారం ఆందోళనను మరింత ఉధృతం చేసారు. మండల కేంద్రమైన రాజేంద్రపాలెంలో భారీర్యాలీ నిర్వహించి, తహహాశీల్దార్ కార్యాలయంలో తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని అందించారు. సిఐటియు,సిపిఎం నాయకులు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, ముత్యాలమ్మ, అచ్చియమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన్న ఈ ర్యాలీలో టిడిపినేతలు వై.వరహాలబాబు, జనసేననేతలు గూడెంలక్ష్మణ్, సాగినబుజ్జిబాబు, పీటాసుధీర్ తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలియజేసారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ-ప్రభుత్వం మొండవైఖరి విడనాడి, రెచ్చగొట్టే ధోరణి మానుకుని అంగనవాడి సమస్యలను పరిష్కరించాలని, లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# కాసేపు'రైతు'గా..పిఎసిఎస్ ఛైర్మన్..!



కొయ్యూరు, డిసెంబర్16, ప్రభాతవార్త :

కొయ్యూరు ప్రాధమిక వ్యవసాయ పరపతిసంఘం (పిఎసిఎస్) ఛైర్మన్ సుమర్ల సూరిబాబు శనివారం కాసేపు రైతుగా మారారు. మండలంలోని తన స్వగ్రా మమైన బూదరాళ్లలో తన వరిపొలంలో కోసి ఉంచిన వరిపనలను స్వయంగా ఎత్తుకుని, వరికుప్పగా వేసు కున్నారు. రాజకీయంగా నిత్యం ఏదోఒక కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నప్పటికీ ఇంటిపనికి, సొంత పనికి కూడా కాస్త సమయం కేటాయించాలని కొయ్యూరు పిఎసిఎస్ ఛైర్మన్ సుమర్ల సూరిబాబు చెప్పకనే చెప్పారు.

# గిరిజన కార్మికుల వేతనాల సమస్య పరిష్కారానికి కృషి

## - జిసిసి మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి



పాడేరు,డిసెంబర్16,ప్రభాతవార్త:

ఏజెన్సీలో పర్యాటక శాఖలో పనిచేస్తున్న ఒప్పంద గిరిజన కార్మికుల వేతనాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత పది సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న గిరిజన ఒప్పంద కార్మికుల వేతనాల సమస్యలను 15 రోజుల్లో పరిష్కారం కానుందని గిరిజన సహకార సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతిరాణి పేర్కొన్నారు.శనివారం విజయవాడలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కె రోజాను,ఎపి టూరిజం శాఖప్రిన్స్‌పాల్ సెక్రటరీ రంజిత్‌భార్గవ్‌లను సంఘ ప్రతినిధులతో కలిసి గిరిజన ఒప్పంద కార్మికుల వేతన సమస్యలపై వివరిస్తూ వారికి న్యాయం చేయాలని వినతి పత్రంఅందజేసినట్టు మాజీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి తెలిపారు.దీనికి టూరిజం ప్రిన్స్‌పల్ సెక్రటీరీ వెంటనే స్పందిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 15 రోజుల్లో వేతన సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చినట్టు మాజీ ఛైర్‌పర్సన్ స్వాతిరాణి తెలిపారు.పర్యాటక శాఖలో గత 10 సంవత్సరాలుగా గిరిజన ఒప్పంద కార్మికులు వేతనాల కోసం పోరాటంచేస్తున్నారని ఈసమస్య త్వరలోనే పరిష్కారం కానుందని డా.శోభాస్వాతిరాణి తెలిపారు.మంత్రి రోజా,ప్రిన్స్‌పల్ సెక్రటరినీ కలిసిన వారిలో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# లేఖర్ల నిరసనకు టిడిపి మద్దతు



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త:

నూతన విధానాన్ని వ్యతిరేకిస్తూ దస్తావేజు లేఖర్లు చేస్తున్న నిరసనకు టిడిపి మద్దతు తెలిపింది. ఈ సంధర్భంగా మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ కార్డుప్రైమ్ 2.0 విధానం వలన లేఖర్లు మనుగడతో పాటు ప్రజలందరికీ ఇబ్బంది కలుగుతుందని తక్షణం ఈవిధానాన్ని రద్దుచేస్తూ పాతవిధానంలోనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. మనోప్రక్క ప్రతి వర్గాన్ని ప్రతి డిపార్టుమెం టులను చాలా ఇబ్బందులు పెడుతున్నారని జగన్మోహన్‌రెడ్డి సర్కారుప్రజలను ఇబ్బందిపెట్టడమే పనిగా జరుగుతుందని అంగన్వాడీ కార్యకర్తలను కూడా చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈవిధంగా ప్రజలను ఇబ్బంది పెట్టుకుంటూ పోతుంటే త్వరలో ప్రజలే బుద్దిచెపుతారన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి ప్రెసిడెంటు కోసూరి శ్రీను, తెలుగుదేశం పార్టీ తరుపున తుమ్మల వెంకటరమణ, ఎరిపల్లి అప్పలరాజు,తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు మద్దతుగా పెన్‌డౌన్



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇటీవల కొత్తగా ప్రవేశపెట్టిన కార్డుప్రైమ్ 2.0 విధానాన్ని వ్యతిరేకిస్తూ విజయవాడలోని రాష్ట్రనాయ కత్వం మహాధర్నాతో నిరసన తెలుపుతూ విజయవాడ ధర్నాచౌక్‌లో చేపట్టిన మహాధర్నాకు మద్దతుగా నక్కపల్లి సబ్‌రిజిష్టర్ కార్యాలయం పరిధిలో లేఖర్లు అంతా శనివారం పెన్‌డౌన్ చేసి ఇటువంటి కార్యకలాపాలు చేయకుండా తమ నిరసన తెలిపారు. ప్రభుత్వం కొత్తవిధా నాన్ని రద్దుచేసి పాతవిధానంలోనే రిజిస్ట్రేషన్ చేయాలని దానివల్ల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. కొత్తవిధానం వల్ల లేఖర్ల భవిష్యత్‌కు అవరోధం కలుగుతుందని దీంతో చాలా కుటుంబాలు వీధిన పడతాయని దస్తావేజు లేఖర్ల గౌరవఅధ్యక్షులు కొంగర చిన్నకృష్ణమూర్తి అధ్యక్షులు దాతారం మురళీకృష్ణలు తెలిపారు. డిఎంపి కుమార్, ఎన్వీరమణ, కొంగర రాంబాబు, బత్తులశ్రీను, కుమార్, లోవరత్నం, జినూకరాజు, బిరాజు, టి.గోవింద్,కెసూర్యనారాయణ, పిరమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా మహిళా ఏపిసి ఛైర్‌పర్సన్‌గా జగ్గయ్యమ్మ



పాడేరు,డిసెంబర్16,ప్రభాతవార్త:

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆదేశాల ప్రకారం అల్లూరిసీతారామరాజు జిల్లాలో మహిళా విభాగం జిల్లా కమిటీని ఏర్పాటు చేసారు.జిల్లా మహిళా విభాగం ఏర్పాటుకు జెఎసి అమరావతి అసోషియేషన్ ఛైర్మన్ టివి ఫణిపెర్రాజు,ఎపి జెఎసి మహిళా విభాగం ఛైర్‌పర్సన్ పి.లక్ష్మి,అసోషియేట్ ఛైర్‌పర్సన్ ఎస్.శివకుమారరెడ్డి,జనరల్‌సెక్రటరీ పి.విజయలక్ష్మి,కోశాధికారి జి.పావని అధ్యక్షతన ఈ జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేసారు.అల్లూరి జిల్లా ఛైర్‌పర్సన్‌గా పి.జగ్గయ్యమ్మ,అసోషియేట్ ఛైర్‌పర్సన్‌గా శెట్టి శాంతకుమారి,కో-ఛైర్‌పర్సన్స్‌గా పి.ఝాన్సీ, వి.సుజాత,పి. సునీత,పెద్దమ్మిలను ఎన్నిక చేసారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి

# పర్యటన విజయవంతం చేయండి

పాడేరు,డిసెంబర్16,ప్రభాతవార్త:



ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి చింతపల్లిలో పర్యటించే అవకాశాలు ఉన్నందున సిఎం పర్యటన విజయవంతానికి అందరూ కృషిచేయాలని అధికారులను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు.శనివారం క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ 21వ తేదీన ఉదయం 11 గంటలకు చింతపల్లి హెలికాప్టర్‌లో చేరుకుని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తారన్నారు.అనంతరం చింతపల్లి డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని గిరిజన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు.సిఎం పర్యటన నేపధ్యంలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా అధికారులందరూ విధులు నిర్వర్తించాలన్నారు.హెలిప్యాడ్,బారికేండ్లు ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు.రవాణాకు ఆటంకంలేకుండా రహదారిలో కూడా పోలీస్ శాఖ సూచనలు మేరకు బారికేండింగ్.వాహన పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు.రహదారికి ఇరువైపులా తుప్పలను తొలగించాలన్నారు.బ్లీచింగ్‌చల్లి సభావేధిక పరిసరాలు పరిశుభ్రం చేయాలని పంచాయితీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సభావేధిక ఎగువదిగవ లేకుండా మైదానాన్ని తీర్చదిద్దాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను,పాఠశాల సుంధరీకరణను విద్యుత్ శాఖ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు చేపట్టాలన్నారు.ఇప్పటి వరకూ నాలుగు లక్షల ఎకరాలకు అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయడం జరిగిందనిమరో 500 మందికి హక్కు పత్రాలు ముఖ్యమంత్రి జగన చేతుల మీదుగా అందించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సుమారు పది వేల మంది ప్రజలు హాజరయ్యే అవకాశాలు ఉన్నందున వారికి నీటి కొరత లేకుండా నీటి సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి సంబందించి ఉన్నతస్థాయి అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి శివశ్రీనువాసు,ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్,ఎస్పీ ప్రతాప్ శివకిషోర్,డిఆర్‌డిఎ పిడి మురళి,గిరిజన సంక్షేమశాఖ,ఆర్‌అండ్‌బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 31న రెడ్డి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం

జగదాంబ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

శ్రీవేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెడ్డికుటుంబాల 'ఆత్మీయ సమ్మేళన వనభోజన కార్యక్రమాన్ని ఈనెల 31వ తేదీ ఆదివారం ముడసర్లోవలో గల రోజ్‌గార్డెన్స్‌లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు ఈ ఆత్మీయ కలయిక జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు, పెద్దలకు, మహిళలకు ఆటలపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, మేజిక్,తంబులా త్రిభ గల విద్యార్థిని, విద్యార్థులకు అతిదులచే స్కాలర్ షిప్‌నగదు, గెలుపొందిన వారికి బహుతులు, ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉత్తరాంధ్ర రెడ్డి జాతీయులు, సంఘ జీవితకాల సభ్యులు రెడ్డి కుటుంబాలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. పిక్నిక్ టిక్కెట్లు విశాఖపట్నం ఆర్టీసి కాంప్లెక్సదరిలో గల శ్రీవేమన సంక్షేమ సంఘం కార్యాలయంలో 90306 55681 సంప్రదించాలని సంఘం అధ్యక్షులు నీలాపు వివేకానంద రెడ్డి తెలిపారు.

# కశింకోట జిల్లా ప్రధాన కార్యదర్శిగా పావాడ..

కశింకోట, డిసెంబరు 16 ప్రభాతవార్త



జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర పార్టీ కార్యాలయం నుండి అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పావడ కామరాజుకు పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిల్లా ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావు సహాయ సహాకారాలతో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉత్తర్వులు వెలుపడ్డాయి.ఈ సందర్భంగా కామరాజు మాట్లాడుతూ జనసేన పార్టీ కేంద్ర కార్యలయ మంగళగిరి నుం డి జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించడానికి కారణమైన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్,రాష్ట్ర అధికారి ప్రతినిధి అనకాపల్లి జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పరుచూరి భాస్కరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చిన వారి నమ్మకాన్ని నిలబెడతామని రాష్ట్ర దళిత సీనియర్ నాయకుడిగా దళిత సంఘాల నాయకులందరినీ ఒక తాటి మీదకు తీసుకొచ్చి జనసేన పార్టీ బలోపతానికి కృషి చేస్తానని కామరాజు తెలిపారు.ఈ బాధ్యతలను తనకు అప్పగించడానికి కారణమైన పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు.

# ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు పరిచేలా చర్యలు తీసుకోవాలి



కశింకోట, డిసెంబరు 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్ళపాలెం వికసిత్ భారత సంకల్ప యాత్రలో పీఎంజెన్ సురక్ష కార్యక్రమానికి కేంద్రమంత్రి సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెట్ ఏ నారాయణస్వామీ విచ్చేసిన సందర్భంగా అనకాపల్లి జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రేబాక మధుబాబు కలిసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని పటిష్టంగా అమలుపరిచేటట్టు చర్యలు తీసుకోవాలని కేంద్ర నిధులతో 500 మంది జనాభా దాటిన దళితవాడలను ప్రత్యేక దళిత పంచాయతీలుగా గుర్తించి పూర్తిస్థాయిలో విధులు సమకూర్చాలని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నాధులను ఎలక్షన్ హామీలకు కాకుండా నిబంధనలు మేరకు ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని ఉన్నత స్థాయి విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పూర్తిగ ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలని బ్యాంకర్ల నుండి హామీలేని రుణాలు సబ్సిడీతో మూడు కోట్లు వరకు ఇవ్వాలని అటువంటిప్పుడు వెనుకబడిన ఎస్సీ ఎస్టీలు వ్యాపారాలు వైపు అభివృద్ధి చెందుతారని దానికి కేంద్రం చొరవ చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్సీ ఎస్టీ హాస్టల్లోనూ మెరుగుపరచాలి అలాగే మెసే చార్జీలు కూడా పెంచాలని ఎస్సీ కార్పోరేషన్ ద్వార స్వయం ఉపాధి పొందే అవకాశాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్లో నూతనంగా ఏర్పడిన జిల్లాలలో ప్రతి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనంతో పాటు విగ్రహం కూడా విధిగా ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపు రెడ్డి పరమేశ్వర రావు బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆరుగుళ్ళ కొండబాబు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అవినీతికి తావులేని ప్రభుత్వ పాలన

## - ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్‌భాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మి



రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త

ప్రతీ ఇంటా సంక్షేమ పథకాలను అందిస్తూ అవినీతికి తావులేని పాలన వైకాపా ప్రభుత్వంలో జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్ అన్నారు.శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీలో మంగంపాడులో ప్రారంభమైన వైకాపా వాహన యాత్ర రత్నాలపేట, బలిజిపాడు, కొండలింగంపర్తి,కరుదేవపాలెం. చికిలింత, దుర్గానగర్, కొమరాపురం, ఎబికాలనీ, జెడ్డంగిలో యాత్ర సాగింది. అడుగడుగునా ప్రతీ చోటా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి ప్రజలు పార్టీ శ్రేఫణులు హారతులను ఇచ్చి, పూలవర్షాన్ని కురుపించారు. మంగంపాడులో మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ అద్యక్షతన వైకాపా జెండాను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. మంగంపాడులో కొండపోడు పట్టాలు,రామాలయం కావాలని కోరారు. రత్నాలపేటలో తాగునీటి పథకం, సిసి రోడ్లు, బలిజిపాడు గ్రామంలో వాల్మీకి కులధ్రువపత్రాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ బాస్కర్, ఎమ్మెల్యే ధనలక్ష్మికి తెలిపారు. వంచంగిలో చర్చి నిర్మాణానికి రూ.15 వేలు సహాయాన్ని ఎమ్మెల్సీ సర్పంచ్ కూంట్రు కాంతంకు ఇచ్చారు. వాల్మీకి సర్టిపికెట్లు సమస్యను తెలిపారు. త్రాగునీటి పథకం కావాలని కోరారు. జి.కొత్తపల్లి, కొండలింగంపర్తిలో రామాలయాల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. కొండలింగంపర్తి నుండి జి.కొత్తపల్లి బిటి రహదారి కావాలని కోరారు. వాల్మీకి సర్టిపికెట్ల సమస్య వచ్చింది. కరుదేవపాలెంలో యంపిపి పాఠశాల భవనం పడిపోయేలా ఉందని గ్రామస్థులు అందరూ తెలిపారు. కరుదేవపాలెం నుండి జెడ్డంగి రహదారి కావాలని కోరారు. వాల్మీకి కులధ్రువపత్రాలకు అర్జీలను మీ వద్ద ఉన్న అన్ని ఆధారాలతో అర్జీలు చేసుకోవాలన్నారు. పించన్లు, చేయూత పథకాల ఆగకుండా వాల్మీకి కులధ్రువపత్రం లేకపోయినా ఇవ్వడానికి కృషి చేసానన్నారు. ఒక్కో ప్రాంతంలో రూ.10 లక్షలుతో రామాలయాల నిర్మాణానికి కృషి చేస్తానని సమయం పడుతుందని ఎమ్మెల్సీ అన్నారు ప్రతీ పంచాయతీలో జరిగిన అభివృద్ధి ఇంటింటా అందించిన సంక్షేమ పథకాలను లబ్ధిని ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ భాస్కర్, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వివరించారు. మండల వైకాపా కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జిల్లా వైకాపా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు. సర్పంచులు తొంటా ఆదిరాజు, కూంట్రు కాంతం, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, కొంగర మురళీకృష్ణ, ఆగూరి సుబ్బలక్ష్మి,దాసరి నాగేశ్వరరావు, సవిరాల చంద్రుడు, చీడి శివ,బూసరి సత్యనారాయణ యంపిటిసిలు, కనిగిరి గంగదుర్గ, కానెం అచ్చియ్యమ్మ,కోసూరి చిన్నాలమ్మ, అధికారి సత్యనారాయణ, మంతెన ముసలయ్య, కనిగిరి రాజబాబు,,చీడిపల్లి శాంతకుమారి, అంకం రవికుమార్, చింతలపూడి వెంకటరమణ, నాగులపల్లి కుశరాజు, కనిగిరి దుర్గాప్రసాద్, దూరిపల్లి రత్నరాజు, దుంగా నాగు, కాకర చంద్రుడు, బదిరెడ్డి శ్రీధర్, అన్ని మండలాల పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజవొమ్మంగి సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు విధులను నిర్వహించారు.

## అమేజాన్ ఫ్యాషన్

# వింటర్ స్టోర్ ప్రారంభం

ఆరిలోవ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఉష్ణోగ్రతలు పడిపోవడం వలన, వెచ్చదనం సౌకర్యాలను ఎక్కువగా కోరుకుంటారు. అయితే ఫ్యాషన్ పోకడను నిర్వహించి ట్రెండ్‌కు అనుగుణంగా ఉండటం కూడా అంతే ప్రధానం. శీతాకాలం ఫ్యాషన్ సౌందర్య అవసరాలు గురించి శ్రద్ధవహించడానికి అమేజాన్ ఫ్యాషన్ తమ వింటర్ స్టోర్ దుస్తులు, సౌందర్యం శీతాకాలానికి కావల్సిన ఇతర వస్తువులకు చెందిన ప్రముఖ బ్రాండ్స్ తో సిద్ధంగా ఉందని మీడియా ప్రతినిధి తెలిపారు. హార్ పల్ ఫ్యాషన్ బుల్ గా ఉండడానికి శీతాకాలం మాయిశ్చరైజర్స్ విస్తృత శ్రేణి స్టైలిష్ హుడీస్, స్వెట్ షర్ట్స్, జాకెట్స్, మఫ్లర్స్, గ్లోవ్స్, బూట్స్ మొదలుగుని లభ్యమవుతాయని తెలిపారు.

## లక్కవరపుపేట సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వేశ్వర రాజు



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 16 ప్రభాతవార్త

మండలంలో లక్కవరపు పేట పంచాయితీ సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ కుటుంబాన్ని ఎస్టి కమిషన్ సభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు పరామర్శించారు. శుక్రవారం సర్పంచ్ వాళ్ళ నానమ్మ లక్కవరపుపేట గ్రామంలో తుదిశ్వాస విడవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్టి కమిషన్ సభ్యులు ఆమె అంత్యక్రియలకు పాల్గొని కుటుంబ సభ్యులకు భరోసాని కల్పించారు. లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నమస్కారములతో నివాళులు అర్పించి, లక్ష్మమ్మ పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటు కుటుంబ సభ్యులకు ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు, ఎంపీటీసీ సత్యనారాయణ మాజీ ఎంపిటిసి కంకిపాటి రామారావు, సీనియర్ నాయకులు కంకిపాటీ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## దుప్పులవాడలో పల్లెకు పోదాం కార్యక్రమం

### సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలన : ఎంపీపీ బోయిన కుమారి



గూడెంకొత్తవీధి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ పాలనా సాగుతుందని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. శని వారం మండలంలో దుప్పులవాడ పంచాయితీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ కేలేబు కుమారి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయటం జరిగిందని, సంక్షేమం, అభివృద్ధి జగన్మోహన్ రెడ్డికి రెండు కళ్ళు అని అన్నారు. కులాలకు మతాలకు, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని ఆమె అన్నారు. 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి, వైసీపీ సీనియర్ నాయకులు గోపాలరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు గుండెల్లో జగనన్న... 30 ఏళ్లు ఆయనే



### ఎమ్మెల్యే గొల్ల బాబురావు ముఖ్యమంత్రి

నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాల గుండెల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నారని ఆయన చేసిన అభివృద్ధి మరో 30 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఆశీర్వదిస్తారని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని డిఎల్ పురంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా మండల పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాను సర్పంచ్ కిల్లాడ కృష్ణ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రరావు నాయకత్వంలో ఎగురువేసి ఆ గ్రామానికి చేసిన అభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ప్రతి ఒక్కరు జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని కోరుకుం టున్నారని 2024 ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఊహించిన విధంగా అత్యధికమైన స్థానాలతో రెండోసారి ముఖ్యమంత్రి కానున్నారని మీ అందరి ఆశీర్వాదం అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మణిరాజు, నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబుతో పాటు మెరుగు కొండయ్య, కురం దాసు నానాజీ, లోడగల సూర్యారావు, ప్రసాదుల శ్రీను, అల్లు తమ్మారావు, లొడగల సత్యనారాయణ ఉన్నారు.

## తుఫాను పంటనష్టం 18వతేదీ నాటికి పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త



ఈనెల 18వ తేదీ నాటికి మిగ్జామ్ తుఫాను పంట నష్టం అంచనా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వ్యవసాయాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట నష్టం పూర్తయిన వెంటనే 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు సోషల్ ఆడిట్‌కు ప్రతి రైతు భరోసా కేంద్రంలోనూ జాబితాలను ప్రదర్శించాలన్నారు. రబీ సీజన్లో సాధారణ విస్తీర్ణం మొత్తం అపరాలు, ఆరుతడి పంటలు వేసుకునేందుకు రైతులను ప్రోత్సహిం చాలన్నారు. తుఫానులో నష్టపోయిన రైతులకు దీర్ఘకాలిక రుణాలు ఇప్పించాలన్నారు. నానో ఎరువులు, జీవ సంబంధ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. ధాన్యం సేకరణలో ఎటువంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా సేకరణ చేయాలన్నారు. రంగు మారిన ధాన్యాన్ని సేకరించాలని ముఖ్యంగా నాతవరం, నక్కపల్లి మండలాలలో జాగ్రత్త వహించాలన్నారు. కేసీసీ కార్డులు ఎక్కువగా ఇచ్చి యుబిఎస్ వై లో రైతులు రుణాలు పొందేలా చూడాలన్నారు. జగనన్న పాలవెల్లువ పథకం ద్వారా ప్రస్తుతం ఉన్న 28 వేల లీటర్ల పాల సేకరణను 40 వేల లీటర్లకు పెంచాలన్నారు. 19న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో జరిగే కిసాన్ మేళాకు వ్యవసాయ అనుబంధ రంగాల రైతులు పాల్గొనేలా అందరికీ అవగాహన కల్పించాలన్నారు అనకాపల్లి జిల్లాను సీడ్ హబ్‌గా మార్చాలని వచ్చే ఖరీఫ్లో 900 ఎకరాలలో విత్తనాలు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు, ఉద్యానవన శాఖ ఏడి ప్రభాకర రావు, మత్స్యశాఖ డిడి ప్రసాద్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త రాజేంద్రప్రసాద్ ఎల్ఓవిం సత్యనారాయణ డిసిసిబి అధికారులు జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఎస్. రమణ వి.అప్పం నాయుడు ఆర్.గంగు నాయుడు ఏ.సూరిఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మెకు అడ్డతీగల తెలుగుదేశం పార్టీ మద్దతు సంఘీభావం ...

అడ్డతీగల, డిసెంబర్16, ప్రభాతవార్త



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీ సిఐటియు డివిజన్ నాయకురాలు బి.నిర్మల ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ చేస్తున్న ఐదవ రోజు సమ్మె శిబిరాన్ని అడ్డతీగల మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు జర్తా రమణారెడ్డి ఆధ్వర్యంలో సందర్శించి వారికి మద్దతు తెలియ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అడ్డతీగల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు తమ పార్టీ నుండి పూర్తి మద్దతు ఉంటుందని రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అంగన్వాడీల అన్ని సమస్యలను పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జర్తా రమణారెడ్డి,ప్రధాన కార్యదర్శి వర్ధి రాంబాబు, ఉపాధ్యక్షులు మేడిశెట్టి శ్రీను, సీనియర్ నాయకులు జల్లూరపు శ్రీనివాస్ చౌదరి, యూత్ ప్రెసిడెంట్ చదువు రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు చదేల శ్రీను, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కె .శ్రీనివాసరెడ్డి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ సాలపు రెడ్డి అబ్బాయి రెడ్డి, చదల రామకృష్ణారెడ్డి, చదేల విశ్వనాథం, బూసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి సెంటర్ తాళాలు బద్దలు కొట్టిన అధికారులు....

స్థానిక మండల కేంద్రంలోని గల అల్లూరి సీతారామరాజు కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ తాళాలను అధికారుల బద్దలు కొట్టినట్లు సిఐటియు డివిజన్ నాయకురాలు బి.నిర్మల తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ సమ్మెలో ఉన్న సాయంత్రం సమయంలో అడ్డతీగల ఐసిడిఎస్ ఇంచార్జ్ సిడిపిఓ సూపర్వైజర్ విఆర్ఓ సర్పంచ్ తదితరుల సమక్షంలో అంగన్వాడీ సెంటర్ తాళాలు బద్దలు కొట్టడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ఇటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె తెలిపారు.



**మండలంలోని డిఎల్ పురంలో శుక్రవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన స్థానిక శాసనసభ్యులు గొల్ల బాబూరావు, ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, జడ్పీటీసి గోసలకాసులమ్మ, పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మని రాజు, యలమంచిలి తాతబాబు, లోడగల చంద్రరావు, సర్పంచ్ కిల్లాడ కృష్ణ ఉన్నారు. -నక్కపల్లి, ప్రభాతవార్త**

## మీకు అండగా టిడిపి ఉంటుంది

### అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం... అంగన్వాడీల ఆందోళనకు అనిత మద్దతు..



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తలు వారి సమస్యలపై పోరాడుతున్న సంఘటనపై స్పందించిన టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆందోళనకు మద్దతు తెలుపుతూ టిడిపి అధికారులకు వస్తే సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని టిడిపి మీకు అండగా ఉంటాదని అన్నారు. అంగన్వాడీల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపిన వంగలపూడి అనిత మండల కేంద్రంలో జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడీల సమ్మెకు మద్దతు తెలుపుతూ, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళన న్యాయబద్ధ మైనదని అనిత అంగన్వాడీ మద్దతు తెలుపుతూ అన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ అంగ న్వాడీలకు గ్రాట్యూటి ఇవ్వాలని, గత ఆరు నెలల నుండి పెండింగ్లో పెట్టిన సెంటర్ అద్దెలు, టిఏ బిల్లులు తక్షణం చెల్లించాలని, ఆయాల ప్రమోషన్లకు వయోపరిమితి 50సం.కు పెంచి, రాజకీయ జోక్యాన్ని నివారించాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా గుర్తించి వేతనాలు, ప్రమోషన్లు కల్పించాలని, ఫేస్ రికగ్నైజేషన్ యాప్ రద్దు చేయాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, బీమా అమలు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఏ సమస్య పరిష్కారం కాలేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగులగొట్టే విధంగా ప్రవర్తిం చడం చాలా సిగ్గుచేటు అన్నారు. నాణ్యమైన సరుకులు అందించడంలో విఫలమైందని ఆరోపించారు. చర్చల పేరుతో కాలయాపన తప్ప సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని, విధిలేని పరిస్థి తుల్లో అంగన్వాడి కార్మికులు సమ్మెలోకి వెళ్లడం జరిగిందని తెలియజేశారు. గతంలో రూ.10,000లు పెంచిన ఘనత చంద్రబాబుదని తెలిపారు. తెలంగాణలో అంగన్వాడీలకు 13,650 చెల్లిస్తుంటే, అదనం గా చెల్లిస్తానన్న జగన్ ఆంధ్రప్రదేశ్‌లో 11500 చెల్లిస్తూ, ఆయమ్మకు 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారని విమర్శించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపిస్తూ ప్రభుత్వం అమలు చేసే అన్ని సంక్షేమ పథకాలనుండి జగన్ ప్రభుత్వం దూరం పెట్టిందని, జీతాలు చెల్లించేటప్పుడు మాత్రం మీకు ప్రభుత్వానికి సంబంధం లేదంటూ వ్యవహరిస్తుందని విమర్శించారు. 2024లో చంద్రబాబు సీఎం అయిన వెంటనే అంగన్వాడీల సమస్యలు టీడీపీ పార్టీ దృష్టికి తీసుకెళ్తామని, సమస్యలు పరిష్కారం చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా మీడియా పేనలిస్టుగా శంకరరావు.....శ్రీరామమూర్తి నియామకం





గాజువాక, డిసెంబర్ 16,ప్రభాతవార్త

బీజేపి విశాఖ జిల్లా మీడియా పేనలిస్టుగా గాజువాకకు చెందిన సీనియర్ నాయకులు గూటూరు శంకరరావు, వెన్నా శ్రీరామమూర్తి నియమితులయ్యారని నియోజక కన్వీ నర్ కరణంరెడ్డి నరసింగరావు ఒక ప్రకటనద్వారా తెలి పారు. వారికి అభినందనలు తెలిపారు. గూటూరు శంకర రావు వెన్నా శ్రీరామమూర్తి మాట్లాడుతూ తమపై నమ్మ కంతో పార్టీ పెద్దలు ఇచ్చిన పదవీ బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు పురం ధేశ్వరికి,ఎంపి జీవీఎల్ నరసింహారావుకి,మీడియా రాష్ట్ర అధికార ప్రతినిధి పాతూరు నాగభూషనంకి, జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటికి, కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుకి ధన్యవాదాలు తెలిపారు.

## టిడిపి అరకు అసెంబ్లీ ఇంచార్జీ దొన్నుదొర వ్యాఖ్యలు హాస్యస్పదం

హుకుంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త



గత అసెంబ్లీ ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ నుండి తమకు డబ్బు ఎర చూపిన ఆ పార్టీ వైపు వెళ్లలేదని అరకు అసెంబ్లి తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ దొన్నుదొర వ్యాఖ్యలు హాస్యస్ప దమని స్థానిక జడ్పిటీసీ సభ్యుడు రేగం మత్యలింగం అన్నారు. శనివారం మండల కేంద్రాంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇటివలయ కాలంలో వైఎస్ఆర్సిపి పార్టీ కోసం దొన్ను దొర తప్పుడు వ్యాఖ్యలు చేశారని చెప్పారు. వైఎస్ఆర్సిపి పార్టీకి తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదని అన్నారు. తమ పార్టీ వదిలి వైఎస్ఆర్సిపి పార్టీలో వస్తే పార్టీ టికెట్తో పాటు కోట్లు రూపాయలు ఇస్తామని వైఎఆర్సిపి పార్టీ అధిష్టానం చెప్పిందని ఇటీవల ఆయన ప్రస్తావించడం ఏమాత్రం సబబుకాదని, గతంలో ఆయన వైఎస్ఆర్సిపి పార్టీలో పని చేస్తు అదేపార్టీ ద్వారా ఈ రోజు ఎదిగి పార్టీకోసం తప్పుడు వ్యాఖ్యలు చేయడం తల్లి పాలు తాగి తల్లి రొమ్మును తన్నినట్టు ఉందని ఆరోపించారు. వైసీపి పార్టీలో ఉండి ఆయన ఏం చేశారని పార్టీ మళ్లి పిలుస్తుందని ఆయన అనుకోవడం దండగా అని పార్టీ కోసం ఏం చేశారని ప్రశ్నిం చారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రస్తావించడం కరేక్టు కాదని అన్నారు. గతంలో వైసీపి పార్టీలో ఉన్నప్పుడు ఎవరికి ఏ గొప్ప పనులు చేయలేదని, పార్టీలో టికేట్ ఆశించిన తరవాత టికేట్ రాలేదన ఆలోచనతో కులరాజకీయలు చేస్తు స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేశారని ఆయన ఓటమి పాలై టిడీపి పార్టీలో చేరి ఈ రోజు వైసీపి పార్టీ కోసం తప్పుడు వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని అన్నారు. తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. జెసీయస్ మండల ఇంచార్జీ కే.రామకృష్ణా, మార్కేట్ యార్డ్ వైస్ చైర్మెన్ ఎస్.కొండలరావు, పార్టీ గౌరవ అధ్యాక్షుడు గండేరు. చిన్న సత్యం పాల్గొన్నారు.

## రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దు

### - ఎంపిపి లక్ష్మి, జడ్.పి.టి.సి రంగారెడ్డి



వి.ఆర్,పురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాల్లో అమ్ముకోవాలని, ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డిలు రైతులకు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని ములకనపల్లి గ్రామంలో ఎంపిపి కారం లక్ష్మి, సర్పంచ్ సవలం మారయ్యా, జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డిల చేతుల మీదుగా, రైతు భరోసా కేంద్రం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర యం.టి.యు ఎ గ్రేడ్ కింటా రూ.2,203, సాధారణ రకం కింటా రూ.2,183గా నిర్ణయించారు. కార్యక్రమంలో ఎఐ రఘు, కో.ఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ ముత్యాల మురళి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, నియోజక వర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, స్థానిక రైతుల, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఐదవ రోజు సమ్మెలో వంటా-వార్పు


మాడుగుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మాడుగుల మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 5 రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శని వారం నాటికి ఐదో రోజు ఈ సందర్భంగా తమ న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ బస్టాండ్ ఆవరణలో వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల ప్రాజెక్ట్ యూనియన్ నాయకులు మేడపు రెడ్డు జానకి బేతా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అధనంగా వేతనాలు పెంచుతామని చెప్పి నేటికి 5ఏళ్ళు కావస్తున్న అంగన్వాడీలకు వేతనాలు పెంచకుండా మోసం చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు గ్రాట్యూటీ, పదవీ విరమణ పథకాలను అమలు చెయ్యమన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఇరట నరసింహమూర్తి ఆర్ దేముడు నాయుడు కె.భవాని చీడి కాడ మాడుగుల మండలాల అంగన్వాడి హెల్పర్స్, వర్కర్స్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా దేశం పార్టీ ఉంటుంది

### తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్



మునగపాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అంగన్వాడి కార్యకర్తలు గత ఐదు రోజులుగా చేస్తున్న సమ్మె నిరసన కార్యక్రమంలో భాగంగా మునగపాక మండల కేంద్రంలో ఆందోళన కొనసాగింది. ఈ ధర్నా శిబిరం దగ్గర కు టిడిపి యువగళం యాత్ర నాయకులు నారా లోకేష్ ధర్నా శిబిరంలో అంగన్వాడీ శిబిరాన్ని సంద ర్శించి మాట్లాడారు. దాదాపు 15ని.ల పాటు అంగన్వాడీ లతో శిబిరంలో కూర్చుని నిరసనలో పాల్గొన్నారు. అంగన్వాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి సమస్యలపై మెమోరెండాలు స్వీకరించారు. లోకేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం మరో మూడు నెలల్లో రాబోతుందని అంగన్వాడీలకు పక్క రాష్ట్రంలో ఉన్న వేతనాల ఆధారంగా మీకు వేతనాలు ఇవ్వడం జరుగుతుందని హామీని ఇచ్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తన హామీలను గాలికి వదిలేసి తిరుగుతున్నారు అన్నారు. అంగన్వాడీల కోసం మా కుమారుడు దేవాన్ష్ పుట్టినప్పుడు బ్రాహ్మణి చెప్పిం దని 2 ఏళ్ళ నుండి 4 ఏళ్ళు పిల్లలకు మెదడు ఎదుగుదల ఉంటుందన్నారు. ఆ సమయంలో అంగన్వాడీ సంరక్షణలో పిల్లలు వుంటున్నారన్నారు. అటువంటి అంగన్వాడీ కార్యకర్తల సేవలు నేడు సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. మీ న్యాయమైన సమస్యలు పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానన్నారు.

### ఎమ్మెల్సీ షేక్ షాప్ జికి నివాళి....

పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జి రోడ్డు ప్రమాదంలో అకాల మరణానికి సంతాపంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సిఐటియు నాయకులు కే రామలక్ష్మి, కెఎం. ఎస్.జయలక్ష్మి, అంజలి, తులసి, హేమ, సరస్వతి, ఉమా, మంగ, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు, ఎస్.బ్రహ్మాజీ, రైతు సంఘం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు వారోత్సవాలు



మాధవధార, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విద్యుత్ పొదుపు వారోత్సవాలు 14.12.2023 నుంచి 20.12.2023 వరకు నిర్వహిస్తున్నామని దీనిలో భాగం గా శుక్రవారం ఉదయం మురళి నగర్ సెక్షన్ కంచర పాలెం సబ్ డివిజన్, జోన్-2లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఓ.సింహాద్రి, సిజిఎం,ఎనర్జీ కన్జర్వేషన్, ఎల్.మహరునాథ్ ఎస్ఈ, ఆపరేషన్ వైజాగ్ సర్కిల్, గిరీశ్వరావు జీఎం ఎనర్జీ కన్సర్వేషన్ బి.కె.నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా తమ విద్యుత్ పొదుపు చిట్కాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాళ్ళు మాట్లాడుతూ మహోద్యమంగా విద్యుత్ పొదుపుని తీర్చిదిద్దాం, ఎలక్ట్రానిక్ వస్తువులు రిమోట్‌తో ఆపి,స్విచ్ వద్ద ఆఫ్ చేద్దాం, మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్లు ఉన్న గృహోపకరణాలను వాడుదాం, 30% పైగా విద్యుత్ ఆదా చేద్దాం దాని ద్వారా బిల్లు కూడా ఆదా చేసుకోవచ్చని విద్యుత్ ఆదాపై సూచనలు, సలహాలు ఇచ్చారు. మురలీనగర్ సెక్షన్‌లోని నగర్‌లోని గ్రామ సేవా సంఘం వాళ్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు ముఖ్యమంత్రి నెరవేర్చాలి...

### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు



గొలుగొండ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం చేయా లని సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామనాయుడు డిమాండ్ చేశారు. గొలుగొండలో అంగన్వాడి కార్యకర్తల దీక్షకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రస్తుత ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్త ల డిమాండ్ల మేరకు హామీలు ఇచ్చి చెయ్యి దులుపుకునే విమర్శించారు. కార్యకర్తలకు మద్దతుగా సిపిఐ పార్టీ వెన్నుదన్నుగా నిలుస్తుందని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలని అన్నారు. యాత్రలో ఒక మాట, పాలనలో ఒక మాట చెప్పి ప్రజ లను మభ్యపెట్టారని వారితోపాటు ఉద్యోగస్తులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. డిమాం డ్లు నెరవేరే వరకు ఈ దీక్ష సమ్మెను విరమించకుండా పోరాడాలని అంగన్వాడీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. అంగన్వాడీ యూనియన్ సభ్యులతోపాటు, కార్యకర్తలు, సిపిఐ మండల నాయకులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి ఎయిడ్స్ యాక్ట్ 2017 కార్యక్రమంపై అవగాహన



పీఎం పాలెం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరంలో జిల్లా టి.బి.హాస్పిటల్ నందు ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ విశాఖపట్నం ఎం.వి.శేషమ్మ జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ అధ్యక్షతన హెచ్ఐవి ఎయిడ్స్ ఆక్ట్ 2017 అను కార్యక్రమం మీద అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో హెచ్ఐవి ఎయిడ్స్ రోగు లకు ప్రభుత్వం వారు అందిస్తున్న అన్ని పథకాలు సమానంగా అందాలని ఎం.వి.శేషమ్మ పేర్కొన్నారు. ఆర్ట్ సెంటర్ నందు హెచ్ఐవి ఎయిడ్స్ రోగులకు గల హక్కులు, సంక్షేమ పథకాలు గురించి వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.రమేష్ కిశోర్, డా.నాగభూషణ రావు, ఇంచార్జ్ సూపరింటెండెంట్, డా.శాస్త్రి డా.పూర్ణేంద్ర బాబు, అఖిల, హౌసింగ్ నిర్మల, వెల్ఫేర్, శంకరరావు, వెల్ఫేర్, లక్ష్మి, కార్పొరేషన్, కె.విఆర్.శైలజ, జిల్లా ప్రోగ్రాం మేనేజర్, డా.చంద్రారెడ్డి సిబ్బంది కనకరాజు, పాజిటివ్ నెట్వర్క్, ఎయిడ్స్ రోగులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సైన్స్ ఫేర్



యలమంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

యలమంచిలి కొత్తపేట ప్రభుత్వ పాఠశాలలో మండల స్థాయి సైన్స్ ఫేర్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఈఓ అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ అప్పారావు సైన్స్ ఫెయిర్‌లోని విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక ప్రదర్శనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఈఓ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు విద్యార్థి దశ నుండే ప్రయో గశాస్త్రంపై మంచి అవగాహన ఏర్పాటు చేసుకోవాలని ఇలాంటి సైన్స్ వేరులో పాల్గొంటే వివిధ అంశాలు మరింత పరిజ్ఞానం సంబంధించిన తెలిపారు. మండలంలోని పది హైస్కూల్ నుండి రెండు ప్రైమరీ పాఠశాలలు, పట్టణంలో గల ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్నారు ఈ సైన్స్ ఫెయిర్‌లో 35ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్తపాలెంలో సారె ఊరేగింపు



యలమంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్తపాలెం గ్రామంలో శనివారం సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి రకరకాల పిండి వంటలను తయారు చేసి మహిళలు ఊరంతా ఊరేగించారు అనంతరం అమ్మవారికి పసుపు కుంకుమ రవిక చీరతో పాటు సారే సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కౌన్సిలర్ రాపేటి సంతోష్ ఆడారి భాస్కర్ ఆడారిఅప్పారావు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలకు అంజనాస్ ఫౌండేషన్ బీరువాలు వితరణ



అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలకు శనివారం అంజనాస్ ఫౌండేషన్ అవనిగడ్డ ద్వారా మూడు ఐరన్ బీరువాలును అందజేసి తన వితరణను చాటుకుంది. అంజనా ఫౌండేషన్ ఫౌండర్, అధ్యక్షులు బచ్చు నవీన్ మూడు బీరువాలను స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్‌లు ఆంజనాస్ పౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, మహిళా కళాశాల వార్డెన్ విజయ, అధ్యాపకులు కొర్ర సునీల్ కుమార్, గోపాలకృష్ణ, డాక్టర్ బలరాం, కళాశాల సిబ్బంది సునీల్, అంజనా ఫౌండేషన్ ప్రతినిధులు బచ్చు సతీష్, శరణ్య, సన్యాసిరావు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా మాజీ పెదబయలు కోరుకొండ దళసభ్యుడు చిన్నారావు

### వైఎస్సార్సీపీలో అణగారిన వర్గాలకు పదవులతో పెద్దపీట : అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

వైఎస్సార్సీపి రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శిగా మాజీ పెదబయలు కోరుకొండ దళ సభ్యుడు చిక్కుడు చిన్నారావు అలియాస్ సుధీర్ నియామకమై నట్లు స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలిపారు. శనివారం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా గిరిజన ప్రాంతంలో వెనుకబడిన వర్గాలకు ప్రాముఖ్యమైన పదవులతో సత్కారిస్తున్నా ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఒక మారుమూల కుగ్రామ మైన పెదబయలు మండలం, ఇంజరి గ్రామ పంచాయతీ, కోంద్రు గ్రామంలో నివాసముంటున్న చిక్కుడు చిన్నారావుబిఅలియాస్ (సుధీర్) ఒక అణగారిన పీ.వీ.టీ.జీ (కోదు) సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని, గతంలో 10ఏళ్ళు పాటుగా గత ప్రభుత్వాల నిర్లక్ష్య, రాచరిక పాలనకు విసుగెక్కి పోయి యుక్త వయస్సులో మావోయిస్టులలో చేరానని చెప్పారు. అయితే వైస్సార్సీపీ ప్రభుత్వంలో జగన్ సంక్షేమ పాలనతో మారుమూల గ్రామ పంచాయతీ ఇంజరీ, మద్దిగరువు నుండి కోంద్రు వరకు అలాగే గొల్లెలి నుండి కొంద్రు వరకు సుమారు 24 కోట్ల వ్యయంతో తారు రోడ్డుతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ ఇంట మేలు జరగడంతో సంక్షేమ పథకాల ద్వారా పీ.వీ.టీ.జీ గ్రామ ప్రజలకు మేలు జరగడం చూసి, వైస్సార్సీపీ పై నమ్మకంతో 2022లో మర్రి కామయ్య వర్ధంతి రోజున పార్టీలో చేరడం జరిగిందన్నారు. కాగా చిన్నారావు మాట్లాడుతూ తనను వైస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి నియమించడం చాలా సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీ నాపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని చిక్కుడు చిన్నారావు తెలిపారు. గిరిజన ప్రాంతంలో అన్నీ రంగాల్లో వెనుకబడి ఉన్న పీ.వీ.టీ.జీ సామాజిక వర్గానికి అన్నీ రంగాల్లో ప్రాధాన్యత కలిగిస్తూ పదవులతో సన్మానిస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వానికి మా నియోజకవర్గ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకి రుణపడి ఉంటామన్నారు.

## బాధితుడు సాయికి న్యాయం చేయాలని డిమాండ్



మాడుగుల, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జన సైనికుడు కొనసాయికి జరిగిన అన్యాయం పట్ల మాడుగుల జనసేన పార్టీ సమన్వయకర్త రాయపరెడ్డి కృష్ణ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కుమార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాద్ర, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ ఆధ్వర్యంలో శనివారం మాడుగుల ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. జరిగిన అన్యాయం మరి ఇతర నాయకులకు కూడా జరగకూడదని స్థానిక ఎంపీపీ చేస్తున్న దౌర్జన్యాలు రోజురోజుకీ మితిమీరుతున్నాయని గుణ సాయి ఇచ్చిన పోలీస్ కేసు ప్రకారం నిందితుడికి శిక్ష విధించే విధంగా చేయాలని తహశీల్దార్‌ను కోరారు. మాడుగుల మండల జనసేన నాయకులు తాటికొండ రామకృష్ణ గల్లా గణేష్ కొన శ్రీను నూక రాజు రాజారెడ్డి సాయి రమేష్ శివ జనసేన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సర్జన్ల సదస్సులో ప్రసంగించిన సీపీ సతీమణీ డాక్టర్ సుమితా శంకర్

### ఫైలేరియా కేసులపై అద్భుతమైన ప్రజెంటేషన్




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎస్.ఐ) ఆధ్వర్యంలో విశాఖలో జరిగిన 83వ జాతీయ సదస్సులో నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ సతీమణి ప్రఖ్యాత ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుమితా శంకర్ పాల్గొని అతిథి వక్తగా విశిష్ట పాత్ర పోషించారు. ఈ నెల 13 నుండి 16 వరకూ జరిగిన సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న నిపుణులు ఐదు వేల మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.సుమిత శంకర్ ఎలిఫెంటియాసిస్ (ఫైలేరియాసిస్) పై అద్భుతమైన ప్రజెంటేషన్ అందించారు. డాక్టర్ సుమిత జిజిహెచ్ గుంటూరులో అనేక మంది రోగులకుసేవలు అందించారు. ఇటీవల ముగిసిన 83వ అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సులో డాక్టర్ సుమితా శంకర్‌ను గౌరవ కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలిగా నియమించారు.

## చింతపండు ముసుగులో గంజాయి రవాణా

### టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు -14 కేజీల గంజాయి స్వాధీనం .. ఇద్దరు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో గంజాయి గ్యాంగ్‌లు పోలీసులకు సరికొత్త సవాళ్లు విసురుతున్నాయి. ఎక్కడికక్కడ గట్టి నిఘాతో గంజాయి అక్రమ రవాణను అడ్డుకొంటున్నప్పటికీ గంజాయి నిందితులు సరికొత్త దారుల్లో వెళ్తున్నారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు గంజాయిని పలు రూపాల్లో గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. తాజాగా చింతపండు ముసుగులో గంజాయిని రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేసారు. వివరాల్లోకి వెళ్తే చింతపండు ముసుగులో అక్రమంగా గంజాయి రవాణా జరుగుతున్నట్టు సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్, ఎస్.బి ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు శనివారం ఫోర్ట్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డిఎల్‌ఓ జంక్షన్ వద్ద టాస్క్ ఫోర్స్ ఏసీపీ త్రినాథ్ రావు, ఆధ్వర్యంలో సిబ్బంది నిఘా వేసి దాడులు నిర్వహించారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకుని వారి నుండి 14 కేజీల గంజాయి, రెండు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొన్నారు. తదుపరి చర్యలు నిమిత్తం నిందితులను ఫోర్త్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

## విశాఖ సీపీ రవిశంకర్‌కి విశిష్ట డీజీపీ డిస్క్ అవార్డు

### డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రదానం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)




విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ డీజీపీ డిస్క్ అవార్డును శనివారం మంగళగిరిలో రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా అందుకొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను విశాఖ నగర్ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్‌కి గోల్స్ మెడల్‌ను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది క్షేత్రస్థాయిలో శాంతి భద్రతల విభాగంతో పాటు దిశ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీలు, డిఐజిలు, ఐజిలు, అడిషనల్ డిజిలను గుర్తించి వారు అందించిన సేవల అర్హత ఆధారంగా 65 మందికి డిజిపి డిస్క్ అవార్డులను అందుకొన్నారు. వారిలో 15 మంది ఎస్పీలకి గోల్డ్ మెడల్స్, 56 మంది కానిస్టేబుల్ నుండి ఐపిఎస్‌లకు సిల్వర్ మేడల్స్, 5 గురు డిఎస్పీలు, ఏఎస్ఐలకు బ్రోంజ్ మెడల్స్ అందుకొన్నారు.

### సత్ఫలితాలు ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్ : డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి

కన్విక్షన్ బేస్ పోలింగ్ విధానాన్ని గత ఏడాది జూన్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ విధానం ద్వారా ప్రతి ఒక్క యూనిట్ అధికారి సిపి/ఎస్పీ తమ పరిధిలోని అత్యంత ముఖ్యమైన ఐదు/ఆరు కేసులు తమ పర్యవేక్షణలో ప్రతిరోజు షెడ్యూల్ మేరకు కోర్టులో జరుగుతున్న కేసు ట్రైల్ పురోగతిపై సమీక్ష నిర్వహించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా ఈ ఏడాది తీవ్రమైన నేరాల నమోదు శాతంలో గణనీయంగా అదుపు చేయడం జరిగిందన్నారు. కన్విక్షన్ బేస్ పోలీసింగ్ విధానాన్ని గత ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామునీ, ఈ విధానం ద్వారా నేరాల తీవ్రత ఆధారంగా గత ఏడాదిలో గుర్తించిన 165 కేసుల్లో న్యాయస్థానాలలో విచారణ ప్రక్రియ పూర్తి చేసుకొని నూటికి 100 శాతం నిందితులకు కోర్టులు శిక్షలు విధించినట్టు తెలిపారు. అదేవిధంగా పోలీస్ శాఖలోని వివిధ విభాగాలైన అవినీతి నిరోధక శాఖ, సిఐడి, గ్రేహౌండ్స్, ఆక్టోపస్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఇంటలిజెన్స్, ఏపిఎస్పి బెటాలియన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో(ఎస్ఈబి) విభాగాలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. త్వరలోనే వారికి కూడా డిజిపి డిస్క్ అవార్డులను అందించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ప్రోత్సాహకరంగా ఉండేందుకే ఈ అవార్డులను అందించడం జరుగుతుందన్నారు. పోలీసులు చేస్తున్న సేవలను గుర్తించి ఈ మెడల్స్ అందించడం ద్వారా మరింత ఉత్సాహంతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### -9 మంది జూదరులు అరెస్ట్ - రూ.91,400లు స్వాధీనం



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్ అయ్యన్నార్ ,ఎస్.బి ఏడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథరావు నేతృత్వంలోని సిటిఎఫ్ సిబ్బంది భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో గల తాటితూరు కల్లాలు వద్ద పేకాట స్థావరంపై దాడి చేసారు. ఈ మేరకు పేకాట అడుతున్న 9 మందిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి రూ.91,400లు, తొమ్మిది సెల్‌ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనపరచు కున్నారు. తదుపరి చర్య నిమిత్తం భీమిలి పోలీసులకు అప్పగించారు.


## అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణకు డీజీపీస్ కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా డీజీపీస్ కమాండేషన్ గోల్డ్ డెస్క్ మెడల్‌ను అందుకున్నారు. గత ఏడాది జిల్లాలో దిశ, బెస్ట్ కన్విక్షన్ పోలీసింగ్, ముఖ్యమైన కేసులకు సంబంధించి దర్యాప్తు, కోర్టు షెడ్యూల్ మేరకు ట్రైల్ జరిపించి, స్వయంగా కేసు పురోగతి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా తీసుకున్న చర్యలకు, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, జిల్లాలో నాటుసారా, గంజాయి కట్టడి చెయ్యడానికి, శాంతిభద్రతల పరిరక్షణలో తీసుకున్న చర్యలకు గాను ఈ మెడల్‌ను అందుకున్నారు. అదే విధంగా అనకాపల్లి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్‌లో పి.ఎస్.ఓలుగా విధులు నిర్వహించే ఏ.ఆర్ హెచ్.సి.శ్రీను ఏ.ఆర్ పి.సి2380, టి.కాళిదాసు ఏ.ఆర్ పి.సి 2367, అనకాపల్లి జిల్లా బిటీ కోర్ యూనిట్ పిసి 476 ఆర్.రాంబాబులకు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా సిల్వర్ మెడల్‌ను అందుకున్నారు.

## సమగ్ర శిక్షాభియాన్ సిబ్బంది పెన్ డౌన్ కార్యక్రమం



రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం మండల విద్యాశాఖ కార్యాలయ నందు సమగ్ర శిక్షాభియాన్ సిబ్బంది శనివారం పెన్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, యం.టి.ఎస్ అమలు చేయాలని, సకాలంలో జీతాలు ఇవ్వాలని కోరారు. ఉషాబాల, సుజాత, సతీష్, ఆదినారాయణ, విష్ణు, శ్రీనివాస్, మంగరాజు, కొండబాబు, రూబీవసంత, హరిత, శరత్, ఏసుబాబు పాల్గొన్నారు.. యుటీ ఎఫ్ నాయకులు పొట్టబోయిన రమణ, మిరియాల రమేష్ బాబు, వెంకటలక్ష్మి సంఘీభావం తెలిపారు.

## గిరిజన ఉప ప్రణాళికలో రైతులకు ఉచితంగా బరకాలు స్ప్రేయర్ల పంపిణీ



రాజవొమ్మంగి, డిసెంబరు 16, ప్రభాతవార్త

శనివారం అల్లూరిజిల్లా రాజవొమ్మంగిలో మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వారి ఆధ్వర్యంలో గిరిజన రైతులకు ఉచితంగా బరకాలు, స్ప్రేయర్ల పంపిణీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా.ఎం.భారతలక్ష్మీ అధ్యక్షత జరిగింది. భారతలక్ష్మీ మాట్లాడుతూ గిరిజన ఉపప్రణాళిక పథకం కింద గిరిజన రైతులకు ఆర్థిక స్వాలంబన చేకూర్చాలనే ఉద్దేశంతో 2022 సం.లో విడుదలైన ఎంటియూ రైస్ 1318 వరి రకాన్ని రైతులకు ఉచితంగా అందించామని తెలియజేశారు. సేంద్రియ పద్ధతిని పాటించే రైతులు స్వతహాగా రైతు స్థాయి సీడ్ మిల్లును ఏర్పాటు చేసుకుని సేంద్రియ విత్తనం అమ్ముకోవడం వల్ల రైతులకు అధికంగా లాభసాటిగా ఉంటుందని అన్నారు. గిరిజన ఉపప్రణాళికలో భాగంగా రైతులకు అందజేసిన బరకాలు, స్ప్రేయర్ల సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు డా.ఎన్. శ్రీనివాస్ కోతులు, ఎలుకల యాజమాన్యం గురించి వివరించారు. తక్కువ ఖర్చుతో కూడిన సోలార్ కంచెను ఏర్పాటు చేసుకోవడం వల్ల కోతులు మీ పొలాల్లోనికి రాకుండా నివారించవచ్చునని తెలిపారు. డా.ఎం రామభద్రరాజు ప్రధాన శాస్త్రవేత్త మాట్లాడుతూ వరిలో ఆశించే సుడిదోమ, మానుకాయ, మెడవిరుపు తెగుళ్ల యాజమాన్యంపై వివరించారు. బీద పేడల యాజమాన్యంలో సేంద్రియ విధానాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచారకులు కె.సావిత్రి మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయుడు, డా.ఎం.వి. కృపాకర్ పాల్గొన్నారు.

## ఒరిస్సా నుంచి పశువుల మాంసం అక్రమ రవాణా

### ఐచర్ వ్యాన్ సహా 13.08 టన్నుల పశు మాంసం సీజ్




పాయకరావుపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై అక్రమ రవాణాకు పాల్పడుతున్న వాహనాలపై స్థానిక పోలీసులు ఉక్కు పాదం మోపారు దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే, ఒరిస్సా రాష్ట్రం నుంచి భారీ ఎత్తున అక్రమ రవాణా అవుతున్న ఆవులు, గేదెల మాంసాన్ని ఇక్కడ సమీపంలోని పిఎల్ పురం జంక్షన్ వద్ద గల జాతీయ రహదారి మీద స్థానిక పోలీసులు పట్టుకున్నారు. శనివారం జరిగిన ఈ నేరానికి సంబంధించి స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జోగారావు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ముందుగా అందిన విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు ఎస్సై జోకర్ తన పోలీస్ సిబ్బందితో పి ఎల్ పురం జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నక్కపల్లి నుంచి తనువైపు వెళుతున్న ఓడి 05 ఎ జెడ్ 5441 నంబరు గల ఐషర్ వ్యాన్‌లో అక్రమ రవాణా అవుతున్న 13.08 టన్నుల పశు మాంసాన్ని పోలీసులు నిర్వహించిన దాడుల్లో కనుగొన్నారు. అక్కడ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు చూసిన ఐషర్ వ్యాన్ డ్రైవర్ తన వ్యాన్ ను కొంత దూరంలో నిలిపి వ్యాను దిగి పారిపోతుండగా ఎస్సై జోగారావు తను పోలీస్ సిబ్బందితో వెంటాడి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనంలో అక్రమ పశువుల మాంసం రవాణా అవుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్ఐ వీడియో గ్రాఫర్ సహాయంతో మధ్యవర్తుల సమక్షంలో వ్యాను వెనక ఉన్న పరదా తొలగించి చూడగా అందులో ఐసు ముక్కలతో కప్పబడి, ఎటువంటి అనుమతులు లేకుండా పశువుల మాంసం అక్రమంగా రవాణా అవుతున్నట్లు గుర్తించారు. విచారణ జరుగుతున్న పోలీసులు నేర నిర్ధారణ కోసం మండల పశు వైద్య అధికారిని పిలిపించి మాంసాన్ని పరీక్షించిన మీదట వ్యాన్‌లో ఉన్న మాంసం పశువుల మాంసం (ఆవులు గేదెలు)గా నిర్ధారించిన మీదట 13.08 టన్నుల అక్రమ పశు మాంసం సహా ఐచర్ వ్యాన్‌ను పోలీసులు సీజ్ చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు. కేసు పూర్వపురాలును పరిశీలించిన మీదట పట్టుబడిన అక్రమ పశువుల మాంసాన్ని సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో పూడ్చిపెట్టనున్నట్లు పోలీసులు తెలిపారు.

## గనుల లీజును పునరుద్దరించాలి

### -ఐఎన్టియూసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్



గాజువాక డిసెంబర్ 16,ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సంబంధించిన ఇసుక మాంగనీస్ గనులను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. సారేపల్లి ఇసుక మైన్స్,గర్భం మంగనీస్ మైన్స్ విశాఖ పట్నం స్టీల్ ప్లాంట్‌కు లీజు పునరుద్ధరణ చేయాలని గతంలోనే రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించామని, ఈ అభ్యర్థనను పరిగణలోకి తీసుకొని వెంటనే మైన్స్ యొక్క లీజు రెన్యువల్ చేయాలని, ఇసుక మాంగనీసు మన రాష్ట్రంలో లభ్యం అవుతున్నా కూడా లీజు పునరుద్ధరణ చేయక పోవడంతో కోట్లాది రూపాయలు అధిక ధరలు వెచ్చించి బయట నుండి కొనాల్సి రావడం వల్ల కర్మాగారంపై కోట్లాది రూపాయలు భారం పడుతుందని కావున తక్షణమే రెన్యూయల్ చేయాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు. శ్రీకాకుళంలో వున్న కింతాడ సాండ్ మైన్స్‌ని కేటాయించి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఉక్కు యాజమాన్యం ఈ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సరిగా తీసుకువెళ్లడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఉక్కు యాజమాన్యం దీనిపై దృష్టిసారించి త్వరితగతిన రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు చేపట్టాలని తెలిపారు. జగ్గయ్యపేట లైమ్ స్టోన్ మైన్స్ తెలంగాణలో వున్న మాదారం మైన్స్‌కు సంబంధించి గతంలో నిలిపివేస్తే ఇంటక్ విజ్ఞప్తి మేరకు తెలం గాణ ప్రభుత్వం పునరుద్ధరించిందన్నారు. యాజమాన్యం చేసిన తప్పిదాలను పట్టించుకోకుండా స్టీల్ప్లాంట్ ప్రయోజనాల దృష్ట్యా వెంటనే గర్భం మాంగనీసు, సారిపల్లి సాండ్ మైన్స్ లీజును రెన్యువల్ చేసి కింతాడ సాండ్ మైన్స్ విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మంత్రి రాజశేఖర్ విజ్ఞప్తి చేసారు.

## ఆంధ్రప్రదేశ్ పరిరక్షణే లక్ష్యంగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర

### గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక, డిసెంబర్ 16, ప్రభాతవార్త

గాజువాక డిసెంబర్ అమలుకాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి చేతిలో దగా పడిన నవ్యాంధ్రను పరిరక్షించుకోవడంలో భాగంగానే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టారని విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువగళం పాదయాత్రకి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు అవరోధాలు స్పందించిన 18వ తేదీ సాయంత్రం తో గాజువాక నియోజవర్గం కుర్మన్న పాలెం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ పైలాన్ వద్ద ముగింపు సమావేశంతో ఈ అరాచక ఉన్మాదపాలనకు చరమ గీతం పాడుతారని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల్ని, నిర్వాసితుల్ని మోసం చేస్తూ ప్లాంటును ప్రైవేటుపరం చేయాలని, కుట్ర రాజకీయాలు చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరును దీక్షా శిబిరం వద్ద సంఘీభావం తెలిపి ఎండ కడతారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికల జరిగినా తెలుగుదేశం పార్టీ జనసేన ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని అన్నారు. యువగళం మహా పాదయాత్ర ముగింపు కార్యక్రమంలో ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, మహిళా సోదరీమణులు యువత, తెలుగుదేశం పార్టీ, జనసేన కుటుంబ సభ్యులు, నందమూరి, కొణిదెల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు కార్పొరేటర్లు బోండా జగన్, పల్లా శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, నాయకులు పులి వెంకటరమణారెడ్డి,హరికృష్ణ, మొలకపల్లి పెంటయ్య, నమ్మి అప్పారావు. అలమండ రాజు, శ్రీరామ్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మరో సమ్మె పోరాటానికి సిద్ధపడుతున్న జివిఎంసి కాంట్రాక్ట్....ఔట్ సోర్సింగ్ కార్మికులు



గాజువాక, డిసెంబర్ 16,ప్రభాతవార్త

గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో 75, 76వ వార్డుల మస్టర్ పాయింట్ వద్ద పరిశుద్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం జరిగింది. గాజువాక జోన్ బాధ్యులు, గొలగాని అప్పారావు (జనరల్ సెక్రెటరీ) పాల్గొని మాట్లాడుతూ, సమాన పనికి సమాన వేతనం ఉద్యోగాల పర్మనెంటు ఇంజనీరింగ్ కార్మికులకు, హెల్త్ రిస్కు అలవెన్సు క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 జీతం, తదితర డిమాండ్ల సాధనకై ఈనెల 21వ తేదీ తరువాత ఏ క్షణములోనైనా నిరవేదిక సమ్మెకు సిద్ధం కండి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న టైంలో ఇచ్చిన వాగ్దానం అమలు కానందున సమ్మె శరణం అదే మన ఆఖరి ఆయుధం అందరూ ఐక్యంతో మళ్లీ రొడ్డెక్కే పరిస్థితి వస్తుంది వెంటనే మనం చేసే పోరాటానికి ప్రజలకు కలుగు ఇబ్బందుకు అధికారులు ప్రభుత్వమే సమాధానం చెప్పవలసి ఉంటుందని అన్నారు. ఈ విషయం ప్రతి కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ కార్మికులకు చేరే విధంగా విస్తృతంగా సమ్మె ప్రభావం ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నక్క నాగరాజు, సావిత్రి సూరిబాబు గొల్ల అప్పారావు, ఎం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పత్రీజీ ఆశయాన్ని ధ్యానాన్ని విశ్వవ్యాప్తం చేయాలి



గాజువాక, డిసెంబర్ 16,ప్రభాతవార్త

భగవాన్ పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రంలో పి.యస్.యస్.యం. గ్లోబల్ ఫౌండర్ పరిమళ పత్రి శనివారం పాల్గొని ధ్యానం విశిష్టత, శాఖాహారం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపి, ధ్యాన ప్రచారం చేయాలని కోరారు. పత్రీజీ ఆశయాన్ని ధ్యానాన్ని విశ్వవ్యాప్తం చేయాలి అని కోరడం జరిగింది. పెదగంట్యాడలో అహింస పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శివగణేశ్వరరావు, వనిత, రేవతి దేవి, అప్పలరాజు, నీలకంఠం, దేవిక, చిన అప్పారావు, జంగమయ్య, కనక లక్ష్మీ, తులసి, పిట్ట రెడ్డి, విష్ణుకుమార్, రామారావు, ఈశ్వరరావు, వాణి, లక్ష్మీ, రమణారావు, ఇంకా అనేక మంది ధ్యానులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ పర్యటనను విజయవంతం చేద్దాం: పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి




పాడేరు, డిసెంబర్16, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేసేలా శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబుతో కలిసి పాడేరు మండల ఎంపీటీసీలు, సర్పంచులు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన చింతపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటించ నున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తు న్నారని కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యాలా చూడాలన్నారు. ప్రజాసంకల్పయాత్ర చేస్తున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి మన ప్రాంతానికి వచ్చారని ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అనేకమార్లు ఈ ప్రాంతానికి రావాలని భావించినా వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల ప్రతిసారీ వాయిదా పడిందని ఈసారి తప్పనిసరిగా వస్తారని తెలిపారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత చింతపల్లిలో పర్యటిస్తున్న ఆ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా జగన్ రానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రేణులు భారీ ఎత్తున హాజరయ్యేలా చూడాలని చెప్పారు. జిల్లాలో ప్రతి ఒక్కరినీ సమాయత్తం చేసి చింతపల్లిని జనసంద్రంగా మార్చే బాధ్యతను ప్రతి ఒక్కరూ భుజాలపై వేసుకోవాలని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు కూడా అదే రోజు కావడం ప్రాధాన్యత సంతరించుకుందని చెప్పారు.

## కన్నుల వైకుంఠంగా సాగుతున్న దుర్గాదేవి రథయాత్ర



రాజవొమ్మంగి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, రాజవొమ్మంగి మండలంలో శనివారం ప్రారంభమైన విజయవాడ దుర్గామల్లేశ్వరస్వామి రథయాత్ర కన్నుల వైకుంఠంగా సాగుతోంది. రాష్ట్రస్థాయిలో రెండు గ్రామాల్లో రథయాత్ర జరుగుతుందని వైదిక కమిటీ అర్చకులు మురళీధర శాస్త్రి అన్నారు. బోర్నగూడెం, ఉర్లాకుల పాడు, చెరుకుంపాలెం, జడ్డంగి గ్రామాల్లో గురుభవాని తోట సూరిబాబు ఆధ్వర్యంలో రథయాత్ర జరిగింది. జడ్డంగి గ్రామంలో చిన్నారులు అమ్మవారి అలంకారంలోని రథయాత్రకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గురు భవాని తోట సూరిబాబు, కాళ్ల కూరి రాంబాబు, గణజాల తాతారావు ఆలయ వైదిక కమిటీ మురళీధరశాస్త్రి, మార్తి యగ్న నారాయణ శాస్త్రి, సూరిబాబు శర్మ, రవితేజ, హరికృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ పంపిణి వాహనంపై మోదీ చిత్రపఠం అంటించిన బీజేవైఎం నాయకులు



పాడేరు,డిసెంబర్16, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని పంపిణి చేస్తున్నా రేషన్ వాహనంపై శనివారం బీజేవైఎం నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్ర పఠం అంటించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జోనల్ ఇంచార్జి నెమలి విశ్వతేజ మాట్లాడుతూ కోవిడ్ సమయం నుంచీ ఉచితంగా బియ్యాన్ని పేద ప్రజలకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్నారని అన్నారు. ఈ పథకం కేంద్రనిది ఐతే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మోదీ చిత్రపఠం లేకుండా కేవలం జగన్ మోహన్ రెడ్డి చిత్ర పఠం మాత్రమే రేషన్ వాహనంపై ముద్రించుకుందన్నారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు ఉచిత రేషన్ పంపిణి చేస్తున్నా అన్నీ వాహనాలపై మోదీ చిత్రపఠం పెట్టాలనీ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కలెక్టర్‌లకు, అన్నీ మండలాల ఎం.ఆర్ఓ లకు గత నెల వినతి పత్రం అందించామని పేర్కొన్నారు. కానీ అధికారులు ప్రభుత్వం స్పందించలేనందున డిసెంబర్ 3వ తారీకు నుంచీ రాష్ట్ర వ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో అన్నీ రేషన్ వాహనాల పై మోదీ చిత్రపఠం అంటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండ బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు పీ బంగారు నాయుడు, పీ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో వాలీబాల్ మీట్లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి మాలం దొర



పాడేరు, డిసెంబర్16, ప్రభాతవార్త

ఆంధ్ర యూనివర్సిటీ వాలీబాల్ మీట్లో పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తృతీయ విద్యార్థి మాలం దొర జాతీయ స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలలో అర్హత సాధించాడు. ఈ పోటీలు మైసూర్‌లో జరుగుతాయని కళాశాల పిడి ప్రసాద్ నాయుడు ప్రకటనలో తెలియజేశారు. ఈ అర్హత సాధించిన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి, వైస్ ప్రిన్సిపాల్ డా.టిఎన్ రసూల్ సీనియర్ అధ్యాపకులు కళాశాల సిబ్బంది ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

## మేడేటి శంకర్‌కు సత్కారం...



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో 46వ రోజు అయ్యప్ప స్వామి భక్తులకు బిక్ష ఏర్పాటు చేసిన సందర్భంగా ఆ దాత మేడేటి శంకర్ (నక్కపల్లి)లను గుర్రం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వామి మాల ధరించిన భక్తులు సత్కరించారు.

## శనివారం అర్ధరాత్రి నుండి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగు బంగారం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం అర్ధరాత్రి నుండి ధనుర్మాస అధ్యయన ఉత్సవములు ప్రారంభం అవుతాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు. దీనిలో భాగంగా శనివారం ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమంలో యధావిధిగా నిర్వహించారు. అర్ధ రాత్రి 12 గంటలకు కొండపై గల మూలవిరాట్ కు ప్రత్యేక అభిషేకము విశేష ప్రసాద నివేదనలు తిరుప్పావై సేవా కాలము నిర్వహించిన తర్వాత నీరాజనా మంత్ర పుష్పములు మొదటి పాసుర విన్నపము అనంతరము తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగము నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కొండ దిగునా శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి మరియు ఉపాలయములలోనూ ప్రత్యేక ఆరాధనలు విశేష ప్రసాద నివేదనలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలోనూ, గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద తిరుపళ్ళియెళ్లైచ్చి, తిరుప్పావై సేవా కాలంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం తిరుప్పావై లోని మార్గళిత్తింగళ్ మది నిరైన్ద నన్నాలాళ్ మొదటి పాసుర విన్నపముతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. దీనితో ధనుర్మాస ఉత్సవములు లాంచనముగా ప్రారంభమైనట్టు ఆయన చెప్పారు.

## ఆకట్టుకున్న స్వాగత ఫ్లెక్సీలు...



అనకాపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా బైరా ఫౌండేషన్ బైరా దిలీప్ చక్రవర్తి ఏర్పాటుచేసిన స్వాగత ద్వారాలు పెద్దఎత్తున కార్యకర్తలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గం నుంచి మొదలైన పాదయాత్ర అనకాపల్లి వరకు ఎక్కడ చూసినా జనాలు లోకేష్‌ను ఆదరిస్తూ పూల వర్షం కురిపిస్తూ అడుగులో అడుగు వేస్తూ ముందుకు సాగే విధానం ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. ఆయనతోపాటు బ్రహ్మానాయుడు బషీర్ ఉన్నారు.

## ఘనంగా ముగిసిన రాష్టస్థాయి హాకీ పోటీలు...



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మూడు రోజుల పాటు నక్కపల్లిలో అండర్-19 రాష్ట్ర స్థాయి హాకీ పోటీలు శనివారం సాయంత్రంతో ఘనంగా ముగిశాయి. మూడు రోజుల పాటు నక్కపల్లి హాకీ గ్రౌండ్లో ఎంతో ఘనంగా ఈ పోటీలు జరిగాయి. శనివారం ఫైనల్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. బాలుర విభాగంలో కడప-విశాఖ జట్లు తలపడగా కడప జట్టు గెలిచి విజేతగా నిలిచింది. బాలికల విభాగంలో విశాఖ, చిత్తూరు జట్లు తలపడగా విశాఖ జట్టు విజయం సాధించి విన్నర్గా నిలిచిందని నిర్వాహకులు చెప్పారు. విశాఖ బాలుర జట్టు ద్వితీయ స్థానం, చిత్తూరు బాలుర జట్టు తృతీయస్థానం సాధించగా బాలికల విభాగంలో చిత్తూరు ద్వితీయ స్థానం, తూ.గో జట్టు మూడోస్థానం సాధించాయి. ఈ మేరకు విజేతలకు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పీటీసీ సభ్యురాలు గోసల కాసులమ్మ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, బహుమతులను అందజేసి క్రీడాకారులను అభినందించారు. రామకృష్ణ మాట్లాడుతూ రానున్న కాలంలో నక్కపల్లి హాకీ పోటీలకు జాతి గుర్తింపు తీసుకొచ్చే విధంగా కృషి చేస్తారని నమ్మకం ఉందని అన్నారు. అందుకు సహకారం చేస్తామని చేతుల మీదుగా సర్పంచ్ జయరత్నకుమారి, బీఎస్ హాకీ క్లబ్ వ్యవస్థాపకులు బలిరెడ్డి సూరిబాబు, సెక్రటరీ తాతాజీ ఎసీఎఫ్ జిల్లా సెక్రటరీ రాంబాబు, హాకీ పోటీల పరిశీలకుడు సుధీర్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వీసం రాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీను, వార్డు సభ్యులు గొడుగులు బంగారు రాజు, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, ఎల్లేటి సత్తిబాబు, ప్రణవ్ శ్రీరామ్, ఎన్ఎన్ శర్మ పాల్గొన్నారు.

## లారీ ఢీ... యువకుడు మృతి



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలోని చిన్నదొడ్డిగల్లు జాతీయ రహదారిపై లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. చిన్న దొడ్డి గల్లుకు చెందిన అమలకంటి జయరాం(22) టోల్ ప్లాజా వద్ద పళ్ళు అమ్ముకుంటాడు. తన బైక్‌పై శనివారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు జంక్షన్ వైపు నిలిచిన ఉండగా అదుపుతప్పి లారీ తుని నుంచి విశాఖపట్నం వైపు వస్తుండగా ఢీకొట్టింది. ఆ ప్రమాదంలో అక్కడకు అక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు హెచ్‌సి కిషోర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడాకారులు అభినందనలు...



నక్కపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

నక్కపల్లిలో జరిగిన రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో నక్కపల్లికి చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపిన సందర్భంలో ఆ క్రీడాకారులకు ప్రత్యేక అభినందనలు తెలిపి అభినందించారు. అభినందించిన వారిలో ఉప సర్పంచ్ వీసం రాజు, హాకీ ప్రధాన కార్యదర్శి కోల్నాటి తాతాజీ, మాజీ సర్పంచ్ యెల్లేటి సత్యనారాయణ, ముద్ద శ్రీను తదితరులున్నారు.

## గాజువాక సింహగిరి కాలనీలో ఘోర అగ్నిప్రమాదం

గాజువాక డిసెంబర్16, ప్రభాతవార్త

గాజువాక పోలీస్టేషన్ పరిధి సింహగిరి కాలనీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. శనివారం సాయంత్రం జరిగిన ఈ ప్రమాదంలో రెండు రేకులు షెడ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సర్వస్వం కోల్పోయిన ఆ ఇంటి యజమాని అర్ధనాథాలతో పరిసర ప్రాంగణమంతా దుఃఖసాగరంలోకి చేరుకుంది. హుటాహుటిన స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉందని మండల రెవెన్యూ అధికారులు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

# యాక్టివ్‌గా ఉంటున్నారా... యాక్టింగ్ చేస్తున్నారా...?

బొంకుల దిబ్బ - బాతాఖానీ...





విజయనగరం, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీలో ఫ్యాన్ గాలి వీస్తోందా.. బంగ్లాలోనే కలియదిరుగుతున్న కొంత మంది వైసీపీ కోవర్టులుగా పనిచేస్తున్నారా...ఓ వ్యక్తి వీళ్ళందరికీ నాయకత్వం వహిస్తూ శకుని పాత్ర పోషిస్తున్నాడా...శరవేగంగా వీస్తున్న ఫ్యాన్ గాలి ధాటికి, శకుని విన్యాసానికి తెలుగు తమ్ముళ్ళు విలవిలలాడుతూ ఎటు వెళ్ళాలో తెలియక అటూ ఇటూ తిరుగుతూ ఎటూ కాకుండా పోతున్నారా...? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం అవుననే అంటున్నారు అసలు సిసలైన తెలుగు తమ్ముళ్ళు...ఇందుకు ఇటీవల జరుగుతున్న పరిణామాలు, సంఘటనలు, సన్నివేశాలను కూడా ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు...తమ అధినేత చంద్రబాబు, కింది స్థాయి కార్యకర్తలమైన తాము ఓ విజన్‌తో ఉంటుంటే...తమకు నాయకత్వం వహిస్తూ నడిపించాల్సిన పెద్దలు చిన్న పిల్లల్లా కీచులాడుకుంటున్నారని, ఒకరి మీద ఒకరు నిష్టూరాలాడుతున్నారని ఓపెన్‌గానే చెబుతున్నారు... నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదితి గజపతి రాజు గత మూడు నెలలుగా పార్టీలో క్రియాశీలకంగా లేరు...పార్టీ అధినేత చంద్రబాబు కష్టంలో ఉన్నప్పుడు కూడా ఆమె కనిపించలేదు..తన గళం వినిపించలేదు....పూర్వాశ్రమంలో చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు మాత్రం ఆమె హడావుడి చేశారు. ఆ తర్వాత ఉలుకూ లేదూ, పలుకూ లేదు..ఇప్పుడు మళ్ళీ అదే సీన్ రిపీట్... లోకేష్ యువగళం పూర్తవుతున్న సమయంలో మళ్ళీ ఆమె పార్టీ కార్యక్రమాలకు సంబంధించి చురుగ్గా ఉంటున్నారు...నిజానికి



"బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకి గ్యారంటీ" కార్యక్రమం మూడు నెలల కిందట మొదలై ఈపాటికి పూర్తయిపోవాలి...కానీ ఇప్పటికీ విజయనగరంలోని కొన్ని డివిజన్లలో అసలీ ప్రోగ్రామే స్టార్ట్ అవలేదట...ఈ కార్యక్రమం నిర్వహణలో విజయనగరం నియోజకవర్గం రాష్ట్రంలోనే అథమ స్థానంలో ఉందని కూడా అంటున్నారు...ఇదేంటని పార్టీ హై కమాండ్ నుంచి ఒకటే వత్తిడి వస్తోందని కూడా చెబుతున్నారు...లోకేష్ యువగళం సభ ముగియగానే ఈ కార్యక్రమం నిర్వహణపై నియోజకవర్గాల వారీగా రివ్యూలు నిర్వహించనున్నారని,మొదటి ప్లేస్‌లో విజయనగరం నియోజకవర్గం ఉండొచ్చని కూడా అంటున్నారు... కాబట్టే అదితి గత కొన్ని రోజులుగా బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చెయ్యాలని క్యాడర్‌కి పురమాయిస్తున్నారని చెబుతున్నారు..అయితే, ఆవిడ తిరక్కుండా మనం తిరగడమేంటని తెలుగు తమ్ముళ్ళు నసుగుతున్నారు...అదితి నిజంగానే యాక్టివ్‌గా ఉండి ఉంటే ఉంటుంటే ఈ పరిస్థితి ఎందుకొస్తుందనేది తెలుగు తమ్ముళ్ళ మెదడును తొలిచేస్తున్న ప్రశ్న...మరో ఆసక్తికరమైన అంశం ఏంటంటే...వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కొంతమందికి క్లస్టర్ ఇన్‌ఛార్జులుగా క్రియాశీలక బాధ్యతలు అప్పగించడం...వాళ్ళు తాము చెయ్యాల్సింది చెయ్యకుండా మరొకటి చెయ్యడం...ఈ కోవర్టుల మధ్య, శకుని మామ మధ్య తమ్ముళ్ళు నలిగిపోవడం...ఇంత జరుగుతున్నా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా అదితి గజపతి కిమ్మనకపోవడ ం...! మరో పక్క మీసాల గీత కూడా దాదాపు ఇదే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. కాసేపు యాక్టివ్‌గా తిరగడం..మరి కాసేపు ఇనాక్టివ్ అయిపోవడం...రాజకీయంగా ఇక్కడ చెయ్యాల్సిందేదో చెయ్యకుండా ఎంతసేపూ లోకేష్ చుట్టూ, చంద్రబాబు చుట్టూ తిరగడం...నేరుగా చంద్రబాబో, లోకేషో వచ్చి విజయనగరంలో రాజకీయం చెయ్యరని, అలాంటిది వాళ్ళ చుట్టూ తిరగడం ఎందుకో, ఒకవేళ తిరిగినా అశోకుడిని కాదని వాళ్ళేమీ చెయ్యరనే విషయం గీతకి తెలియదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న... వీళ్ళందరికీ పెద్దాయన అశోకుడి తీరుపై కూడా తెలుగు తమ్ముళ్ళ నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి...నిన్న గాక మొన్న బంగ్లాలో పట్టాభి సమక్షంలో జరిగిన మీటింగ్‌లో అశోక్ గజపతి ఒకట్రెండు కీలక వ్యాఖ్యలు చేశారు...నియోజకవర్గంలో ఒక మాజీ ఎమ్మెల్యే ఉన్నారని, పార్టీ అధినేత చంద్రబాబు వచ్చినప్పుడు కూడా ఆమె రారని, కనిపించరని అని ఆయనన్నారు..అంతేకాదు..ఆమె అక్కడెక్కడికో వెళ్ళి షో వర్క్ చేస్తారని కూడా ఆయన కామెంట్ చేశారు...ఇది విన్న తమ్ముళ్ళంతా షాకయ్యారు...తన దాకా వస్తే గానీ తెలియదన్న చందంగా ఇన్నాళ్ళూ ఆయన కుమార్తె చేస్తున్నదేంటో, చేసిందేంటో ఆయనకి తెలియదా అని, ఆవిడా, ఈవిడా చేస్తున్నది ఇదే కదా అని పైకి అనలేక తమలో తామే నసుక్కున్నారు...వెరసి, నియోజకవర్గ పార్టీలో ఏం జరుగుతోందో తెలియక తమ్ముళ్ళు, అన్నయ్యలు జుత్తు పీక్కుంటున్నారు..చక్కగా ఉన్న పార్టీని అరటి పండు వలిచినట్టు ఎంచక్కా స్వామి చేతిలో పెట్టడం గాక ఇదంతా ఏంటని, ఎందుకని ప్రశ్నిస్తున్నారు...!.

## అగ్ని ప్రమాదంలో వృద్ధుడు సజీవదహనం



వేపాడ, డిసెంబర్ 16, ప్రభాతవార్త

వేపాడ మండలం బొద్దాం గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిపాక దగ్ధమై వృద్ధుడు సిమ్మ నాగమయ్య (72) సజీవ దహనం అయ్యాడు. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నాగమయ్య పశువుల పాకలో నిద్రిస్తున్న సమయంలో చలి తీవ్రంగా ఉన్నందున కుమార్తె మంచి కింద నిప్పుల కుంపటి పెట్టారు. మంచంపై ఉన్న దుప్పటికి నిప్పు అంటుకోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి పాక అగ్నికి ఆహుతైంది. పాకలో ఉన్న పశువులు పారిపోయినప్పటికీ వృద్ధుడు మంటల్లో చిక్కుకుని సజీవ దహనం అయ్యాడు. నాగమయ్యకు భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎల .కోట మండలం చందులూరు గ్రామానికి చెందిన నాగమయ్య అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో రెండేళ్ళుగా చిన్న కుమార్తె ఇంటి వద్దనే ఉంటున్నారు. అయితే ప్రమాదవశాత్తూ అగ్ని ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందడంతో కుటుంబీకులంతా కన్నీరు మున్నీరుగా విలపించిన సంఘటన చూపర్లను సైతం కంటతడి పెట్టించింది.

## బాడంగిలో సెల్ఫీవిత్ టాపర్ కార్యక్రమం



బాడంగి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాడంగిలో హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఎస్‌ఎ వన్ పరీక్షలలో వివిధ సబ్జెక్టులలో టాపర్‌గా నిలిచిన విద్యార్థులచే వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి సెల్ఫీవిత్ టాపర్ కార్యక్రమం విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వారి ఆదేశానుసారం నిర్వహించడం, తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ 2023-24 విద్యా సంవత్సరం రపతీ అసెస్మెంట్ అనంతరం విద్యార్థుల ప్రగతిని చర్చించేందుకు పేరెంట్స్ సమావేశం నర్విహిస్తున్నామని ఈ విద్యా సంవత్సరం ఎస్‌ఎ వన్ పరీక్ష పూర్తయినందున దానికి సంబంధించిన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతి పత్రాలు, అన్సర్ పత్రాలు తల్లిదండ్రులకు అందజేయడం జరిగిందని తల్లిదండ్రులందరూ విద్యార్థులు పాఠశాల సక్రమంగా హాజరయ్యేలా వారి విద్యా స్థాయిలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్రాంతిలోగా ధాన్యం సేకరణ పూర్తి



గరుగుబిల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

జిల్లాలో ధాన్యం సేకరణ సంక్రాంతి నాటికి పూర్తి చేయుటకు అన్ని చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మండలంలోని గొట్టివలస గ్రామంలో ధాన్యం సేకరణ కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర తనిఖీ చేశారు. ధాన్యం సేకరణకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని గమనించారు. తేమశాతం, రవాణా విధానం, రవాణా వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు, దాన్యం బస్తాల పరిస్థితి, ట్రక్ షీప్ జనరేషన్ పరిశీలించారు. దాన్యం కొనుగోలు సజావుగా జరగాలని ఆయన ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో అవసరాలకు పోగా మిగిలిన దాన్యం మొత్తం కొనుగోలుకు అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. సంక్రాంతి నాటికి దాన్యం సేకరణ పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామని, అనివార్య కారణాల వల్ల జాప్యం జరిగితే జనవరి 20 నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

**బిజిలు సమర్పించక పోతే ఇతర జిల్లాల మిల్లర్లకు అవకాశం ...**

మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సమర్పించక పోతే ఇతర జిల్లాల మిల్లర్లకు అవకాశం కల్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. బిజిల జాప్యం మూలంగా దాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తరాదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేముళ్లనాయక్, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన



సాలూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త


అంగన్వాడీల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాటాలు ఉధృతం చేస్తామని పట్టణంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అంగన్వాడీలతో కలిసి శనివారం ఉదయం అధ్యక్షురాలు బలగ రాధ ఆధ్వర్యంలో కళ్లకు గంతలు కట్టుకుని ఎరుపు చీరలతో నిరసన తెలుపుతూ ఐదవ రోజు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు రాధ, సిఐటియు జిల్లా ఉప కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్చిలకు పిలుస్తూ అంగన్వాడీల జీతాలు పంచేది లేదని తేల్చి చెప్పడమే కాకుండా అంగన్వాడీలు రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్వాడీ జీతాలు పెంచేది లేదని సమస్యలు కొంతవరకు మాత్రమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలు తాళాలు మేం పగులగొట్టుమని సచివాలయ సిబ్బందికి చెప్పలేదని, అధికారులు ఎందుకలా చేశారో మాకు తెలియదని ఆయన విలేకర్లకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బందితో తెరిపించి పిల్లలకు వారి తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి కేకులు, బిస్కెట్లు ఇస్తామని ఆశ చూపి ప్రజలను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని హెచ్చరించారు. నాయకులు వరలక్ష్మి, విజయ, శశికళ, నారాయణమ్మ, గౌరీశ్వరి, పార్వతి, తిరుపతి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ సార్... ఇదేంటి...?: జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం అర్బన్, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జగన్మోహన్‌రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పవన్‌కల్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు. తెలంగాణ ఎన్నికల్లో జనసేన పార్టీకి బర్రెలక్క కంటే తక్కువ ఓట్లు వచ్చాయంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించడం సిగ్గు చేటన్నారు. 2014 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపికి నోటా కంటే 56 స్థానాలు తక్కువ ఓట్లు వచ్చాయని, జనసేనను అంటున్నప్పుడు మరి ఇదేంటని ఆయన ఎద్దేవా చేశారు. ఇండిపెండెంట్‌గా నిలబడి పోటీ చేసే దమ్ము బ ర్రెలక్కకైనా ఉంది గాని తెలంగాణలో పోటీ చేసే దమ్ము వైసిపికి లేదన్నారు. గత ఎన్నికల్లో 175 స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులతోనే 2024 ఎన్నికలకు వచ్చే సత్తా ఉందా అని సవాల్ విసిరారు. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారికోసం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నారన్నారు. పవన్‌కల్యాణ్ వల్లే ఉద్దానం కిడ్నీ సమస్య పరిష్కారానికి నోచుకుందన్నారు. సమయం సందర్భం లేకుండా నోటికొచ్చినట్లు ప్రతిపక్ష నేతలను కించపరుస్తూ మాట్లాడడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సీఎం జగన్ ప్రజలకు నాలుగు మంచి మాటలు చెబితే బాగుండేదన్నారు.

## 19నుంచి ప్రారంభం కానున్న కబడ్డీ పోటీలు



విజయనగరం అర్బన్,డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఈ నెల 19,20,21 తేదీల్లో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలను నిర్వహించనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ వ్యవహారాల ఇన్‌చార్జి వై.వి.సుబ్బారెడ్డి, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు జరగనున్నాయి. స్థానిక మహిళా పార్కులో ఈ మేరకు పోటీలు సన్నాహాలు చేపడుతున్నారు. కబడ్డీ పోటీల వివరాలు నిర్వహించిన తీరును డిప్యూటీ మేయర్ కోలగట్ల, వై.వి సుబ్బారెడ్డికి వివరించారు. మొదటి బహుమతిగా యాభై వేలు, రెండో బహుమతిగా 40 వేలు, మూడో బహమతిగా 30 వేలు, నాలుగోబహుమతిగా 20 వేలు చొప్పున ప్రోత్సహక నగదు బహుమతులను అందించనున్నామన్నారు. రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమని వై.వి.సుబ్బారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు జన్మదినం కానుకగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం సముచిత మన్నారు. పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్, నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బొబ్బిలిలో అంగన్వాడీ వర్కర్లుకు జనసేన మద్దతు



బొబ్బిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె కు బొబ్బిలి జనసేన పార్టీ కార్యకర్తలు మద్దత్ తెలియ జేసారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 4వరోజు నిర్వహిస్తున్న సమ్మెకు జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాబు పాలూరి ఆదేశాలమేరకు పారాది ఎంపీటీసీ అబ్బిరెడ్డి బంటుపల్లి దివ్య మద్దత్‌తెలియజేసారు. రానున్న ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని మనసమస్యలకు పరిష్కారం లభించే సమయం ఆసన్నమైందని .మీరు కొద్దికాలం ఓపికపట్టాలని వారికి మద్దత్ తెలియజేసారు. ఈకార్యక్రమంలో లంక రమేస్, బెల్లానశ్రీను,పొట్నూరుజన,వీరమహిళలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం : ఎమ్మెల్యే



బొబ్బిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మండలంలో కోమటపల్లి, గోపాల రాయుడుపేట,కమ్మవలస, సిహెచ్ బొడ్డవలస గ్రామాలలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మీరు ధాన్యం నాణ్యత చూసే మెషిన్ వద్దకు శాంపిల్ తీసుకుని వచ్చి తేమ శాతం 16, 17 ఉన్నవిధంగా చూసుకోవాలని అన్నారు. రైతువద్దఉన్న ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు అందరు ఒక్కసారి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావద్దని అన్నారు.కోనుగోలు కేంద్ర సిబ్బంది చెప్పిన విధంగా దాన్యాన్ని సేకరణ జరుగుతుందని అన్నారు. 21రోజులలో మీకు బిల్లు మీ అకౌంట్‌కు జమచేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంకు ఎంపిపి శంబంగిలక్ష్మి వేణుగోపాలనాయుడు, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి , సర్పంఛ్ పిల్లా వసుందర,అగ్రికల్చర్ ఎడి మజ్జి శ్యామ్‌సుందర్ ,ఎంపిటీసి మర్రాపు చిన్నంనాయుడు తదితర గ్రామస్తులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సత్యనారాయణ మృతి



గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రెండు బైకులు ఢీ కొన సంఘటనలో ఒక కానిస్టేబుల్ మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మృతి చెందిన కానిస్టేబుల్ సత్యనారాయణ స్వగ్రామం గుమ్మలక్ష్మీపురం మండలం కలిగొట్టు గ్రామం ఈయన పాలకొండ పోలీస్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మృతుడు సత్యనారాయణ తన స్వగ్రామం నుంచి విధులు నిర్వహించేందుకు పాలకొండ పోలీస్టేషన్ విధులు నిర్వహించేందుకు వెళుతుండగా మార్గమధ్యంలో కొండ బారిడి నుంచి బైకుపై ఎదురుగా వస్తున్న నిమ్మక సంతోష్ బైకుతో బలంగా ఢీ కొనడటంతో కానిస్టేబుల్ సత్యనారాయణకు చాతిపై బలమైన గాయం తగలడంతో కానిస్టేబుల్ మృతి చెందాడు. ఎందురుగా బైకుపై వస్తున్న సంతోష్‌కు తలకు కాళ్లకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదం చోటు చేసుకున్న వెంటనే భద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి ఇరవురిని తరలించారు. గాయపడిన సంతోష్ పరిస్థిఇ కూడా విషమించడంతో వైద్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ సత్యనారాయణ మృతి చెందిన విషయం ఆయా గ్రామస్తులకు తెలియడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



పాచిపెంట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అదిరోహించాలంటే పాఠశాల కెళ్ళి విద్యార్థులు ఇంటికి వచ్చిన తరువాత వారిని విద్య పట్ల ఏ విధమైన శ్రద్ధ విద్యార్థులు చూపుతున్నారని వారిని కాస్త గమనించి విద్య ఆసక్తి కనబరిచే విధంగా తల్లిదండ్రులు తన పిల్లలకు అవగాహన కల్పించాలని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి తల్లిదండ్రులు గమనిస్తూ వారి మనుగడ భవిష్యత్‌పై విద్య ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్. గోవిందరావు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర వారి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి అధికారి పదోతరగతి విద్యార్థులు అత్యధిక శృాతంలో ఉత్తీర్ణత సాధించేందుకు వారి సూచన సలహాలు అందించి విద్యార్థులకు ఇచ్చాక ప్రత్యేక అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆ మేరకు పాచిపెంట ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు కావాల్సిన సూచనల సలహాలు బాధ్యత తీసుకున్నట్లు ఆయ తెలిపారు. శనివారం స్థానిక ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతివారం ఒకసారి పదోతరగతి విద్యార్థులు అధిక శాతంలో ఉత్తీర్ణతో పాటు అధిక మార్కులు సాధించేందుకు తమ సూచన సలహాలు అందిస్తున్నారు. అదేవిధంగా మన్యం జిల్లా పార్వతీపురం జిల్లాలో ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఒక్కొక్క అధికారిణి ప్రత్యేక బాధ్యత వహించి వారి ఉత్తీర్ణత పెంచేందుకు ఆ అధికారి బాధ్యత వహించాలని కలెక్టర్ ఆదేశించారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ ఈ ఉన్నతమైన ఆశయాలను నెరవేరే విధంగా జల్లాలో ఉన్న అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులు అత్యదిక శాతంతో ఉత్తీర్ణతో పాటు అత్యధిక మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయులు వంతు కృషి చేస్తున్నప్పటికీ తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపించి విద్యార్థులు భవిష్యత్‌కు పునాది పదోతరగతి అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ ఎం.రాజశేఖర్, ఎంపిడిఓ లక్ష్మీకాంత్, హెచ్‌ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : గొంప



శృంగవరపుకోట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

అంగన్వాడీ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం 'ప్రభాతవార్త'తో గొంప కృష్ణ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయపరమైన సమ్మెకు తెలుగుదేశంపార్టీ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నాడు పాదయాత్రలో జగన్ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 2014లోని రాష్ట్ర విభజన టీడీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ అంగన్వాడీలకు 10,500 రూపాయలు వేతనం పెంచారని ఆయన గుర్తు చేశారు. అదే వైసిపి పాలనలో అంగన్వాడీలను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. వైసిపి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షన్ దారులకు సకాలంలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అలాగే కొత్తగా ఉద్యోగవకాశాలు, ఉపాధి లేక యువత ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల ముందు జగన్ పాదయాత్రలో ఎన్నో హామీలు ఇచ్చారని అవి నెరవేర్చలేదని అంతేకాకుండా మద్యం నిషేదం చేస్తామని చెప్పి ఇప్పుడు రేట్లు పెంచుతూ పోతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వంలోనే అందరికీ సమన్యాయం, సంక్షేమం జరుగుతుందని రాబోయే టీడీపీ ప్రభుత్వంలో అంగన్వాడీల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం జరుగుతుందన్నారు. అదేవిధంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు టీడీపీ పార్టీ పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నామని వారికి అండగా ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

## ఒక రోజు గౌరవ వేతనం ప్రకటించిన జనసేన పార్టీ ఇన్‌చార్జి



భోగాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల అధికారంలోకి వచ్చిన తరువాత తుంగలో తొక్కేసి సుప్రీం కోర్టు తీర్పునూ కూడా బేఖాతరు చేశాడని జనసేన పారీ ఇన్‌చార్జి లోకం మాధవి ధ్వజమెత్తారు. గ్రామ పంచాయతీ వ్యవస్థకి ఎంతో ముఖ్యమైన అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెకు మద్దతిస్తూ ప్రభుత్వం వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అధికార యంత్రాంగంతో కలిసి అంగన్వాడీ సెంటర్ల తాళాలు తీయించి, వాలంటీర్ వ్యవస్థతో అంగన్వాడీలు నడపాలన్న చర్యని ఆమె ఖండించారు. తనవంతు సాయంగా అంగన్వాడీ వర్కర్‌లకు ఒక రోజు వేతనం తన సొంత నిధులు నంచి ఇస్తున్నట్లు ప్రకటించారు. దీనికి అంగన్వాడీ వర్కర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించలేదు... సమస్యలు పరిష్కరించలేదు



గరివిడి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

తమకు బిల్లులు అందలేదు, సమస్యలు పరిష్కరిం చలేదు అయినా కార్యాలయాలు స్వాదీనం చేసుకోవడం విచారకరమని అంగన్వాడీ సిబ్బంది మండిపడ్డారు. తమకు చెల్లించాల ఇసన బిల్లులు తక్షణహే చెల్లంచాలని, అంగన్వాడీ కార్యాల యాలపై సచివాలయ సిబ్బంది అజమాయిషీ చలాయించడం నిలుపుదల చేయాలని కోరుతూ శనివారం గరివిడి మండల తహశీల్దార్ తాడ్డి గోవింద్‌కు గరివిడి, గుర్ల మండలాల అంగన్వాడీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నేతలు మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్యాస్ బిల్లులు చెల్లింపు జరగలేదన్నారు కార్యాలయలం అద్దె చెల్లింపులు కూరగాయలు బిల్లులు చెల్లింపులు నిలిచిపోయాయన్నారు. ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెపట్ల ప్రభుత్వంలో స్పందన కరువైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిశీలించేందుకు పరిష్కరించేందుకు సమయం కేటాయించిందని ప్రభుత్వం అంగన్వాడీ కార్యాలయాలను స్వాదీనం చేసుకోవడంపై దృష్టి సారించడం దారుణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయాలకు తాళాలు వేయడం సముచితం కాదని వారు పేరొ న్నారు. వంట సామానులు సైతం సొంతంగా పెట్టుకున్న సిబ్బందిపై పాలక ప్రభుత్వం కన్నెర్ర చేయడం సముచితం కాదని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంగన్వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.కె.వరలక్ష్మి, ఇతర ప్రతినిధులు వినతి పత్రం సమర్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమ్మెకు సిద్ధమైన సర్వశిక్షాభియాన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు



లక్కవరపుకోట, డిసెంబర్ 16, ప్రభాతవార్త

ఎల్.కోట మండలంలో సర్వశిక్షాభియాన్‌లో కాంట్రాక్టుఐ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా పని చేస్తున్న వారు తమ సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 16 నుంచి పెన్‌డౌన్ చేసి నిరసనలు మొదలు పెట్టారు. అలాగే 20వ తేదీ నుంచి సమ్మె చేయబోతున్నట్లు ఆ శాఖ ఉద్యోగులు శనివారం విలేకర్లకు తెలిపారు. జీతాల గత మూడు నెలలుగా బకాయి పెట్టారని జీతాలు పెంపు రెగ్యులర్ చేయాలని సమస్యలపై పోరాటం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎల్.కోటలో ఎంఆర్‌సిలో పని చేసే ఉద్యోగులు శనివారం నిరసన తెలిపారు. ఈ నెల నాలుగు నుంచి జిల్లా, మండల కేంద్రాలలో వివిధ రూపాలలో నిరసనలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం చాలా బాధకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు

# 'సలార్' తొలి టికెట్ కొనుగోలు చేసిన రాజమౌళి

ప్రభాస్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ సలార్-సీజ్‌ఫైర్.. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహించారు.. డొమస్టిక్, ఓవర్సీస్ ప్రాంతాల్లో గ్రౌండ్‌బ్రేకింగ్ కలెక్షన్లు సాధించటానికి సిద్ధంగా ఉంది.. ప్రభాస్‌తో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్




బాహుబలిని అందించిన దర్శకుడు రాజమౌళి ఈచిత్రం ఫస్ట్ టిక్కెట్‌ను కొనుగోలు చేశారు. నైజాంలో సినిమాను విడుదల చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ ఫొటోను షేర్ చేసింది..ఫొటోలో రాజమౌళితోపాటు ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్,ప్రశాంత్ నీల్, మైత్రీ నవీన్, హోంబలే ఫిలిమ్స్ విజయ్ కిరంగదూర్ ఉన్నారు.. హైదరాబాద్ సంధ్య 70ఎంఎం ఉదయం 7 గంటల ఆట టిక్కెట్‌ను రాజమౌళి కొనుగోలు చేశారు. శ్రుతిహాసన్, జగపతిబాబు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# మాస్ మహారాజా మూవీలోకి క్లాస్ మహారాణి ...



మాస్ మహారాజా రవితేజ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు హరీష్‌శంకర్ అప్‌కమింగ్ సినిమాలోకి క్లాస్ మహారాణి వచ్చారు.. ఈ మ్యూజికల్ మాస్ కాంబోలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. ఈచిత్రం లో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతోంది.. మేకర్స్ రిలీజ్ చేసిన క్యారెక్టర్ ఇంట్రడక్షన్ పోస్టర్‌లో భాగ్యశ్రీ చాలా గ్లామరస్‌గా కన్పించింది.. చీరలో చాలా క్లాసీగా అందంగా కన్పించింది.. హరీష్ శంకర్ హీరోయిన్స్‌ను అద్భుతంగా చూపిస్తారు.. రవితేజ భాగ్యశ్రీల క్లాస్, మాస్ కాంబినేసన్ ప్రేక్షకులను అలరించబోతోంది.. రవితేజ హరీష్ శంకర్ ముచ్చటగా మూడోసారి కలిసి చేస్తున్న చిత్రం కావటంతో అభిమానుల్లో ట్రేడ్‌లోనూ క్రేజ్ ఉంది.. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

# 'ఫైటర్' మూవీ నుంచి 'షేర్ కుల్ గయ' సాంగ్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ హృతిక్ రోషన్ హీరోగా దీపికాపడుకొనే హీరోయిన్‌గా దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రంఫైటర్. ఏరియల్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోంది.. ప్రారంభం నాటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. వయాకామ్ 18



స్టూడియోస్, మార్ఫ్లిక్స్ సంస్థలపై మమతా ఆనంద్, రామనన చిట్, అంకు పాండే గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. విశాల్‌శేఖర్ సంగీతం అందిస్తునాననరు. ఈమూవీలో అనిల్‌కపూర్, అక్షయ్ ఒబెరాయ్, సంజీదా షేక్ నటిస్తున్నారు.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 25న విడుదల కానుంది.. ఈచిత్రం షేర్ కుల్ గయ.. సాంగ్‌ను విడుదల చేశారు.. హృతిక్ రోషన్, దీపిక డాన్స్ మూమెంట్స్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం వచ్చేఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా నుంచి శ్రుతిహాసన్ క్యారెక్టర్ పోస్టర్

వరుస హిట్‌లతో పాన్‌ఇండియా ఫేమ్ సంపాదించిన అడివిశేష్, తన అప్‌కమింగ్ పాన్‌ఇండియా యాక్షన్‌డ్రామా శేష్ ఎక్స్ శ్రుతి కోసం హీరోయిన్‌శ్రుతిహాసన్‌తో జతకట్టనున్నారు. హిందీ, తెలుగు భాషల్లో తెరకెక్కుతోంది.. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. అమెరికాలో పుట్టిపెరిగిన షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రం నుంచి శ్రుతిహాసన్ ఫస్ట్ గ్లింప్స్‌ను శనివారం విడుదల చేశారు.. ఆ క్యారెక్టర్‌ను స్వయంగా పరిచయం చేసిన అడివి శేష్ క్యారెక్టర్ పోస్టర్ తర్వాత ఈ కొత్త పోస్టర్ మూవీ రెండో విజువల్ ఎస్సెట్‌గా నిలిచింది.. తాజా పోస్టర్‌లో శ్రుతిహాసన్ తన కళ్లలో కోపం, ఆవేశాన్ని వ్యక్తంచేస్తూ కన్పించింది. ఇంటెన్స్, ఎమోషన్స్‌తో ప్రేక్షకులను ఆకర్షిస్తోంది.. టైటిల్‌ను డిసెంబర్ 18న అనౌన్స్‌చేస్తాని మేకర్స్ తెలిపారు. అడివి శేష్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేజీలో శ్రుతిహాసన్ పోస్టర్‌ను పంచుకున్నారు. ఆమె కళ్లల్లో కోపాన్ని చూడండి... అంటూ కామెంట్ పెట్టారు. సునీల్ నారంగ్ సహనిర్మాత.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని అన్నారు.






# అలాంటి .. పట్టింపులు లేవు

హీరో అడివి శేష్ తాజాగా గూఢచారి2. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న శేష్‌ఎక్స్ శ్రుతి లాంటి మరో రెండు బిగ్గెస్ట్ పాన్‌ఇండియా చిత్రాలతో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతున్నారు.. ఆదివారం అడివి శేష్ పుట్టినరోజు, ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

**2023 ఎలా గడిచింది?**

2023 మొత్తం ప్రిపరేషన్‌లోనే గడిచింది.. గూఢచారి 2తోపాటు నేను, శ్రుతిభాసన్ కలిసి చేసునతన్న సినిమాకు రైటింగ్, ప్రిపరేషన్ చాలా వర్క్‌చేశాం.

**మీ నుంచి ఈ ఏడాదిలో ఒక్క సినిమా కూడ రాలేదనే ఫీలింగ్ ఉందా?**

అలాంటి పట్టింపులేమీ లేవు.. ఫేస్ బౌలర్స్ అందరికీ ఒకే స్పీడ్ ఉండదు..కదా.. (నవ్వుతూ) . ప్రతిమనిషి వాళ్లకి వాళ్ల స్పీడ్ ఉంటుంది..చేసింది బాగుండాలి... అదే ముఖ్యం.. అయితే మేజర్, హిట్2 బ్యాక్‌టు బ్యాక్ వచ్చినట్టు నెక్ట్స్ ఇయర్ ఇపుడు చేస్తున్నరెండు సినిమాలు బ్యాక్‌టు బ్యాక్ వస్తాయి.

**మీ ప్రయాణం ఎక్కడి వరకూ వచ్చిందనేది ఆలోచిస్తుంటారా?**

జర్నీ ఎక్కడి వరకూ వచినచందనే దానిక కంటే ఆ జర్నీని ఎంత ఆనందిస్తున్నామనేది ముఖ్యం.. చాలా కాలలం ఇది చేయాలి... అది చేయాలనే పరుగులోనే ఉండిపోయాను... దీంతో జ్ఞాపకాలు ఉండేవి కాదు.. దీన్ని ఆస్వాదించే సమయం ఉండేది కాదు.. ఇపుడు అనుభూతి చెందాలని కోరుకుంటున్నాను. అందుకే దీనిపై ఎక్కువ ఒత్తిడి తీసుకోను.



**ఇకపై మీ సినిమాలన్నీ హిందీలో కచ్చితంగా ఉంటాయా?**

అది సినిమా కథను బట్టి ఉంటుంది. జి2 చాలా మ్యాసివ్ ఫిల్మ్.. ఐదుదేశాల్లో జరిగే కథ.. ఆ స్కేల్ స్పాన్‌కి హిందీ ఆడియెన్స్‌కు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. శ్రుతిహాసన్‌తో చేసునతన్న సినిమా ప్రోపర్‌గా హిందీ, తెలుగు రెండు భాషల్లో సెపరేట్‌గా షూట్ చేస్తున్నాం.. కల్చర్ ప్రకారం ప్రతి సీన్ ట్రీట్‌మెంట్ కూడ డిఫరెంట్‌గా ఉంటుంది.. నటీనటుల ఎంపికలో కూడ చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

**దర్శకత్వంలో మీ ఇన్‌వాల్వ్‌మెంట్ ఏ మేరకు ఉంటుంది?**

నేను గుడ్ యాక్టర్, గ్రేట్ రైటర్,, బ్యాడ్ డైరెక్టర్ అని ఫీలవుతా(నవ్వుతూ)... దర్శకుడికి చాలా ఓర్పు కావాలి... నేను ప్రతిది మనసుతో ఆలోచిసానతను. అది నటుడిగా చేయాల్సిన పని.. కానీ దర్శకుడు మెదడుతో ఆలోచించారు. అదొక డిఫరెంట్ స్కిల్ సెట్.. నేను యాక్టింగ్ రైటింగ్ ప్రిపేర్ చేస్తాను.. నేను రాసే కథలు కూడ కేవలం నా కోసమే.. ఇపుడు చేస్తున్న రెండు సినిమాల తర్వాత కేవలం నటుడిగానే మరో రెండు చిత్రాలు చేయబోతున్నాను.

**శ్రుతిహాసన్‌తో చేస్తున్న సినిమా ఎలా ఉండబోతుంది?**

వెరీ ఇంటెన్స్ యాక్షన్ లవ్‌స్టోరీ... హైలీ ఎమోషనల్ యాంగ్రీ ఫిల్మ్.. చాలా న్యూ జోనర్ ఫిల్మ్

**ఈచిత్రంలో షానీల్ డియో దర్శకుడిగా పరిచయం చేయాలనే ఆలోచన మీదేనా?**

క్షణం షూటింగ్ జరుగుతున్నపుడు ఒక షార్ట్‌ఫిల్మ్ చూపించాడు.. అది ఆల్‌రెడీ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ఎంపికైందని కూల్‌గా చెప్పాడు.. తనలో అంత ప్రతిభ ఉందా అని సర్‌ప్రైజ్ అయ్యాను.. తన లక్ష్యమే దర్శకత్వమని చెప్పాడు.. అప్పటి నుంచే తనని దర్శకుడిగా పరిచయం చేయాలని ఫిక్స్ అయ్యాను.

# వసంత్ రవి ద్విభాషా చిత్రం టైటిల్ 'ఇంద్ర'



వసంత్ రవి హీరోగా జెఎస్ఎం పిక్చర్స్ , ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రానికి ఇంద్ర టైటిల్‌ను ఖారారు చేశారు. తెలుగు, తమిళ, భాషల్లో రూపొందుతోంది.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. ఈ చిత్రాన్ని జెఎస్ఎం పిక్చర్స్ ఏఆర్ జాఫర్ సాదిక్, ఎంపరర్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇర్ఫాన్ మాలిక్‌తో కలిసి నిర్మిస్తున్నారు.. శబరీష్ నందా ఈచిత్రం ద్వారా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మెహ్రీన్ ఫిర్జాదా హీరోయిన్. అవి కా సురేంద్రన్, సునీల్, కల్యాణ్ మాస్టర్ ముఖ్యపాత్రల్లో కన్పించబోతున్నారు.

# 'కింగ్' నాగార్జునచే 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' పోస్టర్ రిలీజ్

ఎన్ఆర్ఐ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం హనీమూన్ ఎక్స్‌ప్రెస్... తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కళ్యాణి మాలిక్ సంగీతం అందించారు.. కెకెఆర్, బాలరాజ్ సంయుక్తంగా నిర్మించారు.. బిగ్‌బాస్ సెట్‌లో కింగ్ రూమ్‌లో





ఈచిత్రం మొదటి పోస్టర్‌ను నాగార్జున చేతులమీదుగా విడుదల చేశారు. నాగార్జున మాట్లాడుతూ, దర్శకుడు బాల నాకు సుపరిచితుడు అని అన్నారు. మా విద్యార్థులకు ఈచిత్రంలో అవకాశాలు ఇచ్చాడన్నారు. ఈచిత్ర కథ వినోదాత్మకంగా సమాజానికి చక్కటి సందేశం కలిగి ఉందన్నారు.. కళ్యాణి మాలిక్ సంగీతం బాగుందన్నారు. తప్పకుండా విజయం సాధించాలని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ, నేను లాస్‌ఏంజిల్స్ లో ఉంటూ,, హాలీవుడ్ చిత్రాలకు పనిచేశానని తెలిపారు. కానీ తెలుగుసినిమా చేయాలని అనేది నా కల అన్నారు.. అక్కినేని అమల గారి ప్రోద్భలంతో ఇండియాకు వచ్చి నాగార్జున, అమలగారి ప్రోత్సాహంతోనే టాలీవుడ్‌లోకి రావటం జరిగిందాన్నరు.. ఈచిత్రం రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోందని తెలిపారు. హెబ్బాపటేల్ అద్భుతంగా నటించారని అన్నారు. యూత్‌కు నచ్చేఅంశాలన్నీ ఉంటాయన్నారు.త్వరలో రిలీజ్ వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'మాయవన్'లో నీల్ నితిష్ ముఖేష్

హీరో సందీప్‌కిషన్, దర్శకుడు సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్టు జెడ్,మాయవన్‌లో తర్వాత రెండో భాగం కోసం రెండోసారి చేతులు కలిపారు.. మాయవన్ అనే టైటిల్‌తో రూపొందుతోంది.. ఈ సీక్వెల్‌ను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. సైన్స్‌ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈచిత్రాన్ని ప్యాక్డ్ పాత్రలను



పోషించటానికి కొత్తగా మేకోవర్ అవుతున్నారు.. నీల్ తన పాత్ర కోసం తన డిక్షన్‌పై వర్క్‌చేస్తున్నారు. బరువు కూడ తగ్గుతారు. మాయావన్‌లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు ఓటిటి సిరీస్‌లో నటించిన ఆమె మాయావన్‌తో వెండితెరకు పరిచయం కాబోతోంది.. సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు

# నెలాఖరుకు 'ఉమాపతి' ట్రైలర్

గ్రామీణ ప్రేమ కథా చిత్రాలకు ఆడియెన్స్ సపోర్ట్ ఎపుడూ ఉంటుంది.. ఇపుడు అలాంటి ఓ కథతో ఉమాపతి అనే చిత్రంరాబోతోంది.. ఈసినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తున్నారు.. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రిషి క్రియేషన్స్ బ్యానర్‌పై కే.కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. సత్య ద్వారంపూడి దర్శకత్వం వహిస్తునాననరు. ఇప్పటిఏ ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్లు, పాటలకు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా



ట్రైలర్‌ను విడుదల చేశారు. అందమైన గ్రామీణ వాతావరణం, ఊళ్లో రకరకాల మనస్థత్వాలున్న మనుషులు, అల్లరి చిల్లరగా తిరిగే హీరో, రెండు ఊళ్లమధ్య గొడవలు ఉన్నట్టు ..ఆ గొడవలే హీరో, హీరోయిన్ల ప్రేమకు అడ్డంకిగా మారేట్టు చూపించినసీన్లు బాగున్నాయి.. ట్రైలర్‌లోసహజత్వం కన్పిస్తోంది.. విజువల్స్ ఎంతో అద్భుతంగా ఉన్నాయి. ఆర్ఆర్ చక్కగాఉంది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తున్నట్టు ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. శక్తికాంత్ కార్తీక్ సంగీతం అందిస్తునాననరు.. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.

# శ్రీకాకుళం జిల్లా అభివృద్ధిపై కూన రవికుమార్ బహిరంగ చర్చకు రాగలరా?

## వైసీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్

ఆముదాలవలస, డిసెంబర్ 16, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లాకు గత 25 సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు కూన రవికుమార్ సిద్ధమా అని వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ సవాల్ చేశారు. అందుకు సిద్ధమైతే తేదీలను ప్రతికాముఖంగా ప్రకటించాలని చింతాడ రవికుమార్ తెలిపారు. ఆముదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ కూన రవికుమార్ కళ్ళు ఉన్నా చూడలేని గుడ్డివాడని, జగన్మోహన్‌రెడ్డి ఉద్దానం ప్రాంతం దశాబ్దాల కల ఉపరితల త్రాగునీరు సౌకర్యం కల్పించడాన్ని చూడలేని తెలుగుదేశం పార్టీ నాయకులు లేనిపోని మాటలు మాట్లాడుతున్నారన్నారు. ఉద్దాన ప్రాంత ప్రజలు దశాబ్దాలుగా కిడ్నీ వ్యాధులతో బాధ పడుతున్నారని, వేలాది మంది ఉసురులు బాసారని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 750 కోట్లతో త్రాగునీటి సౌకర్యం కల్పించారని, ఈ వ్యాధి నిర్మూలనకు సంబంధించి 200 పడకల కిడ్నీ రీసెర్చ్ ఆసుపత్రిని కట్టించారని తెలిపారు. అధికారం చేపట్టిన వెంటనే కిడ్నీ బాధితులకు నెలకు పది వేల రూపాయల పెన్షన్ కూడా అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలేవన్నీ కూన రవికుమార్ కనపడలేదా అని రవికుమార్ ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు తన 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో శ్రీకాకుళం జిల్లాకు చేసింది శూన్యమని, చంద్రబాబు హయాంలో జరిగిన ఒక్క ప్రాజెక్ట్ అయినా కూన రవికుమార్ చూపించగలరా అని ప్రశ్నించారు. శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ ప్రాజెక్టులైన వంశధార ప్రాజెక్ట్, నారాయణపురం, మడ్డువలస, రిమ్స్ మెడికల్ కాలేజీ, అంబేద్కర్ యూనివర్శిటీ మూలపేట పోర్ట్, మహేంద్రతనయ ప్రాజెక్టు, బుడగట్ల ఫిషింగ్ హార్బర్, వంశధార లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మొదలైన వాటిలో కనీసం ఒక్క ప్రాజెక్టులోనైనా చంద్రబాబు మరియు ఈ జిల్లా నాయకుల పాత్ర ఏమైనా ఉందా అని ఇంకా సిగ్గు లేకుండా కూన రవికుమార్ జగనన్న మీద విషం గక్కుతున్నారని చింతాడ రవికుమార్ మండిపడ్డారు. జిల్లాకు టీడీపీ చేసిందేమీ లేకపోవడంతో జగన్మోహన్‌రెడ్డి మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని, జగనన్న ప్రజల ఇష్టాలను తెలిసిన వ్యక్తి అని చంద్రబాబు పెత్తందార్లకు కొమ్ముకాసే వ్యక్తి అని చింతాడ రవికుమార్ పునరుద్ఘాటించారు. కూన రవికుమార్‌కు దమ్ముంటే ఈ విషయాలపై చర్చించడానికి బహిరంగ చర్చకు రావాలని, అందుకు గల తేదీలను ప్రకటించాలని చింతాడ రవికుమార్ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో దానేటి రామ్మోహన్, బొడ్డేపల్లి శ్రీనివాసరావు, సువ్వారి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# జనవరిలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత : ఏపీఎం పైడి కూర్మారావు

ఆముదాలవలస, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు చేస్తున్న సంక్షేమ మరియు మహిళాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులను మహిళా సంఘాలకు జనవరి నెలలోనే నేరుగా ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేయబోతు న్నట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. శనివారం మండల పరిధిలో గల నెల్లివర్తి గ్రామ సంఘం మహిళలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలో 934 స్వయంశక్తి సంఘాలకు 26 కోట్ల 72లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే 3 విడతల్లో 20 కోట్ల 4లక్షల రూపాయలు సంఘాల ఖాతాలకు గత మూడు సంవత్సరాల్లో అందించినట్లు వివరించారు. చివరి విడతగా 2024వ సంవత్సరం జనవరి నెలలోనే 6 కోట్ల 68లక్షల రూపాయలు అర్హత గల అన్ని మహిళా సంఘాల ఖాతాలకు రానున్నట్లు తెలిపారు. అన్ని గ్రామ సంఘాలలో కూడా సమావేశాలు ఏర్పాటు చేసుకుని సంఘం సభ్యులు వారికి ఇప్పటికే వచ్చిన నిధులు ఎంత? రావల్సిన నిధులు ఎంత? బ్యాంకు ఖాతాలు అన్నీ సరిగా ఆపరేటింగ్‌లో ఉన్నట్లు చూసుకోవల్సిన బాధ్యత అన్ని సంఘాల ప్రతినిధులకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మానుకొండ ధనలక్ష్మి, సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి, క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, వివోఎ భారతితో పాటు స్వయంశక్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సంత నర్సిపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

వీరఘట్టం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



వీరఘట్టం మండలం సంతనర్సిపురం సచివాలయం పరిధిలో శనివారం పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యురాలు విశ్వాసరాయి కళావతి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళావతి గ్రామంలో వున్న ప్రతి గడపకు వెల్లి ప్రజలకు వున్న సమస్యలు గురించి, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీస్తూ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు రకాల సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అధికారులకు గ్రామ అభివృద్ధికి సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2019లో జరిగిన ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు విషయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, సర్పంచ్, ఎంపీటీసీ, మండల ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సోచ్ రెడ్ డాట్ సేల్

మందస, డిసెంబర్ 16, ప్రభాతవార్త

మునుపెన్నడూ లేనంత మెరుగ్గా సోచ్ రెడ్ డాట్ సేల్ తిరిగి వచ్చింది. వివిధ రకాల ఎత్నిక్ వేర్ లుక్‌లను 50శాతం తగ్గింపుతో అందిస్తుంది. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ రెడ్ డాట్ సేల్ నుంచి చీరలు, సల్వార్ సూట్లు, కుర్తాలు, కుర్తాసెట్‌లు, డ్రెస్ మెటీరియల్‌లు, ట్యూనిక్స్ మరియు కప్తాన్‌లతో సహా మీకు ఇష్టమైన అన్ని సోచ్ లుక్‌లను ఎంపిక చేసుకోవడానికి సిద్ధంగా ఉండండి. ఈ ప్రత్యేక విక్రయం కేవలం షాపింగ్ అనుభవం మాత్రమే కాకుండా విస్తృత శ్రేణిలో 50శాతం వరకు తగ్గింపును అందిస్తుంది. రెడ్‌డాట్ సేల్ రూ.749 నుంచి ఎంపికల శ్రేణిని అందజేస్తుంది.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట,
శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532284

**స్వాధీనత నోటీసు**
(రూల్-8(1))(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ శ్రీ దుర్గ భవాని క్యాష్యూ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : శ్రీమతి రాపాక నాగవేణి, భర్త. చిన్నా రావు,** ఎన్.హెచ్-5 రోడ్డు దగ్గర, బొడ్డపాడు గ్రామం, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా. **2) శ్రీమతి రాపాక నాగవేణి, భర్త. చిన్నా రావు, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ శ్రీ దుర్గ భవాని క్యాష్యూ ఇండస్ట్రీ,** గొల్లమకన్నపల్లి గ్రామం & పంచాయితీ, నీలావతి పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా. **హామీదారు : శ్రీ రాపాక చిన్నారావు తండ్రి. లేటు దండసాయి,** గొల్లమకన్నపల్లి గ్రామం & పంచాయితీ, నీలావతి పోస్ట్, పలాస మండలం, శ్రీకాకుళం జిల్లా వారు **తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.10,03,782.91 పై (అక్షరాల పది లక్షల మూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) మరియు తేది.30.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.05.10.2023 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.15.12.2023 న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.10,03,782.91 పై (అక్షరాల పది లక్షల మూడు వేల ఏడు వందల ఎనభై రెండు రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) మరియు తేది.30.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**స్థిరాస్తి వివరములు**

**ఆస్తి నెం.1 :** శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, బొడ్డపాడు గ్రామం మరియు పంచాయితీ వద్ద గల పట్టా నెం.612, సర్వే నెం.75/పి లోని 2420 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం నందు నిర్మించబడిన శ్రీ దుర్గ భవాని క్యాష్యూ ఇండస్ట్రీ యొక్క ఆర్‌సిసి కమ్ జిసిఐ షీట్ రూఫ్ ఫ్యాక్టరీ భవనం **శ్రీమతి రాపాక నాగవేణి, భర్త. రాపాక చిన్నా రావు గారి పేరున గల రిజిష్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.2596/2010, తేది.28.07.2010** ప్రకారం **హద్దులు : తూర్పు :** మెట్టూరు వీర స్వామి గారి మెట్ట భూమి, **పడమర :** రాపాక చిన్నారావు గారి మెట్ట భూమి, **ఉత్తరం :** రోడ్డు, **దక్షిణం :** రాపాక చిన్నారావు గారి మెట్ట భూమి.

**ఆస్తి నెం.2 :** శ్రీకాకుళం జిల్లా, పలాస మండలం, బొడ్డపాడు గ్రామం మరియు పంచాయితీ వద్ద గల పట్టా నెం.612, సర్వే నెం.75/పి లోని 7260 చ॥గ॥లు (2.50 ఎకరాలు) విస్తీర్ణం గల స్థలం నందు నిర్మించబడిన వెంకటరావు లైన్ హోటల్ అను పేరుతో గల టెంపరరీ హోటల్ భవనం **శ్రీ రాపాక చిన్నారావు, తండ్రి. లేటు దండసాయి గారి పేరున గల వైట్ రిజిష్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1979/2008, తేది.13.08.2008** ప్రకారం **హద్దులు : తూర్పు :** మెట్టూరు వీర స్వామి, కె. పద్మ మరియు కె. భారతి గార్ల మెట్ట భూమి, **పడమర :** ఎన్.హెచ్-5 రోడ్డు, **ఉత్తరం :** నంబాల మహేసర్ గారి స్థలం, **దక్షిణం :** ఎన్.హెచ్-5 రోడ్డు.

తేది : 15.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సోంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్


# జయకృష్ణకు అడుగడుగునా అఖండ స్వాగతం

## బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీకి విశేష స్పందన

వీరఘట్టం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలోని గాజులవీధి, మేకలవీధిలలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీకి విశేష స్పందన లభించింది. వీరఘట్టం పట్టణ శాఖ తెలుగుదేశం నాయకులు ఆయా వీధుల గ్రామ పెద్ద బల్ల హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజలు జయకృష్ణకు అడుగడుగునా అఖండ స్వాగతం పలుకుతూ నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా జయకృష్ణ మాట్లాడుతూ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ అంశాలను వివరిస్తూ ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడు రావల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడును గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పరిపాలన సక్రమమార్గంలో ఉండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మళ్లీ రావల్సిందేనని స్పష్టం చేశారు. వీరఘట్టం తెలుగుదేశం పార్టీ పట్టణ శాఖ నాయకులు బల్ల హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ బీసీ సెల్ కన్వీనర్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ్‌భాస్కర్, వీరఘట్టం టౌన్ పార్టీ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ, బల్ల హరి, ప్రధాన కార్యదర్శి చింత ఉమా, మాజీ సర్పంచ్ మాచర్ల నందీశ్వరరావు, జనసేన నాయకులు, మండల ముఖ్య నాయకులు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రిని కోరిన ఇప్పిలి

కంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



కంచిలి మండలం మకరాంపురం గ్రామం వద్ద వైఎస్సార్ సుజల పథకంకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి స్థానిక వైకాపా నాయకుడు ఇప్పిలి కృష్ణారావు పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 80 శాతం వరినాట్లు వేయలేదని, 20శాతం వేసినప్పటికి సకాలంలో వర్షాలు పడకపోవడంతో పూర్తిగా ఎండిపోయాయని అందుచేత నియోజకవర్గంను కరువు ప్రాంతంగా గుర్తించాలని వినతిపత్రం ద్వారా కోరారు. ప్రతిఏటా ఈ ప్రాంతంలో రైతులు వర్షాధారంపై ఆధారపడి పంటలు వేస్తున్నారని కొన్నిసార్లు తుఫాన్లు అవ్వడంతో పంటలు చేతికి రావడం లేదని చెప్పారు. ఈ ప్రాంత రైతులకు న్యాయం జరగాలంటే వంశధార, మహేంద్రతనయ, బాహుదానదులను అనుసంధానం చేయాలని కోరారు. అలాగే కంచిలి మండలంలో జాతీయ ఉపాధిహామీ మహిళ సంఘాలకు నిర్మించిన స్త్రీనిధి భవనం అసంపూర్తిగా ఉందని, ఎస్సీ, ఎస్టీ గ్రామాల సమస్యలు అంతేగాక చెరువులు, భవనాలు, రోడ్ల కోసం నిధులు మంజూరు చేయాలని ఈ ప్రాంతంలో ఇరిగేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు.

# శభాష్ లోలక్క!!

## జెడ్పీటీసీని అభినందించిన ముఖ్యమంత్రి

కంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



కంచిలి జడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షిని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శభాష్ లోలక్క అని పలకరించడంతో ఆమె ఆనందపడిపోయారు. కిడ్నీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి పలాస రైల్వేస్టేషన్‌లో జరిగిన సమావేశంలో కలిసి కంచిలి మండల సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందించడంతో సమస్యల పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# బాబుతోనే ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు

కంచిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్ర భవిష్యత్తు బాబుతోనే అభివృద్ధి జరుగుతుందని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు అన్నారు. శనివారం కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం పంచాయతీ పరిధిలో చిన్న శ్రీరాంపురం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై వివరించారు. మళ్లీ ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధితో పాటు పరిపాలన కూడా బాగా జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని తెలిపారు. మహిళలు కూడా రామారావు వెంట ఇంటింటా తిరిగారు. కార్యక్రమంలో మాదిన ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

# రెండోరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో జగనన్న జన్మదిన వేడుకలు

పాతపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



జగనన్న జన్మదిన వేడుకలు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. రెండోరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో బాగా పని చేస్తున్నాయని, ప్రభుత్వ వైద్యులను ఇంటికి పంపించి ఇంటి వద్దకే వైద్యాన్ని జగనన్న పంపించారని, ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల అదృష్టమని అందుకే మళ్లీ మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగేటి షన్ముఖరావు (వైఎస్సార్‌సీపీ మాజీ మండల అధ్యక్షులు), మజ్జి భుజంగరావు (మాజీ సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు) ఎద్దు భాస్కరరావు, దోల ఆనందస్వామి, కె.హరీష్ అండ్ యూత్, కొయిలాపు సంజీవరావు, సవర రమేష్, ఎంపీపీ ప్రతినిధి అగతముడి నాగేశ్వరరావు, లోతుగెడ్డ ఇందిరామ్, లోతుగెడ్డ ఆనంద్, పడాల వెంకటకృష్ణ, రేగాన తిరుపతిరావు పాల్గొన్నారు.

# ఘనంగా షష్టిపూర్తి వేడుకలు

సంతకవిటి, డిసెంబర్ 16, ప్రభాతవార్త



గట్టి తిరుమలరావు షష్టిపూర్తి వేడుకలు శనివారం జరిగాయి. మండలంలో ప్రముఖ దివంగత నాయకుడు గట్టి ఉమామహేశ్వరరావు కుమారుడు మండల టీడీపీ అధ్యక్షుడు గట్టి భాను తండ్రి అయిన తిరుమలరావుకి 60 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గత మూడు రోజుల నుంచి పూజలు, హోమాలు జరిపించారు. శనివారం పెద్దఎత్తున భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ కొండ్రు మురళీమోహన్, సీనియర్ నాయకుడు కోళ్ల అప్పలనాయుడు, ఇతర నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# యేసు లోకానికి వెలుగు

ఆముదాలవలస, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ఆముదాలవలస పట్టణంలో ఓవర్ బ్రిడ్జి డౌన్‌లో ఉన్న సింధూర ధ్యాన మందిర్ (బైబిల్ మిషన్ చర్చ్) ఆవరణలో మండల, మున్సిపాలిటీ ఫాస్టర్స్ ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన డాక్టర్ కుమానుపల్లి కుమార్‌రాజా, జీసస్ ఫర్ ఆల్ జనరేషన్ మినిస్ట్రీస్, అంతర్జాతీయ వర్తమానికులు ఇచ్చిన వర్తమానం సందేశంలో యేసు ఈ లోకానికి వెలుగు, రక్షకుడు. ఆయన ద్వారానే చీకట్లో ఉన్న ప్రజలకు వెలుగులోకి తీసుకువచ్చిన మహోన్నత దేవుడని, ఆయన యందు విశ్వాసముంచిన వారు నిత్యజీవం పొందుతారని వర్తమానం అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక తహశీల్దార్ గణపతిరావు క్రిస్మస్ కేక్ కట్ చేసి కా ్యండిలైట్స్ నిర్వహించారు. ఆముదాలవలస క్రిస్టియన్ మైనార్టీల కొరకు ప్రభుత్వం ద్వారా మూడు సెంట్లు స్థలాన్ని కమ్యూనిటీ హాల్ భవనం కొరకు కేటాయించినట్లు క్రిస్మస్ కానుకగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంకు బ్రదర్ అసిర్‌కుమార్, రెవరెండ్ శామ్యూల్ అరుణ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ఫాస్టర్ చంద్రశేఖర్, సుజాత ఫాస్టరమ్మలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. రాడ విజయ్‌కుమార్, జార్జ్ ముల్లర్, కృపావరం, ఆనందరావు, శ్యామ్, రవీంద్రబాబు, శుభకర్, మెండా శ్రీను, సూర్యనారాయణ, ఆముదాలవలస మున్సిపాలిటీ, మండలంలో ఉన్న ఫాస్టర్స్ ఫ్యామిలీ సుమారు 100 మంది కుటుంబాలతో పాల్గొని ఘనంగా నిర్వహించారు.

# ట్రెడ్స్ ఆధ్వర్యంలో ఆదివాసి యువతకు రెండు రోజులు శిక్షణ

పాతపట్నం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



ట్రెడ్స్ ఆధ్వర్యంలో ఆదివాసీ యువతకు రెండు రోజుల పాటు ఆదివాసీ కుటుంబాలకు అమలవుతున్న ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పథకం దాని విధి విధానాలు, పథకం అమలు చేస్తున్న డిపార్ట్‌మెంట్, పథకం అందని వాళ్లని గుర్తించి వాళ్లకు ఏ విధంగా అందజేయాలా, సచివాలయం లెవల్, మండలం లెవల్, ఐటిడిఎ లెవల్ అధికారులతో ఎవరిని సంప్రదించాలి అనే విషయాలతో పాటు ఆన్‌లైన్ ద్వారా పథకం వివరాలు, స్టేటస్ చెక్ చేయడం ఎలా? అనే దానికి ప్రొజెక్టర్ సహాయంతో యూత్‌కు ఆన్‌లైన్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పథకాలుతో కూడిన పుస్తకాలను తయారు చేసి అందివ్వడం జరిగింది. దీనిని యువత గ్రామస్తుల అవసరాలు తీర్చుటకు ఉపయోగమని ఈ కార్యక్రమంను అజీమ్ ప్రేమ్‌జీ ఫౌండేషన్ సహాయంతో చేస్తున్నామని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వి.రమణ వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రెడ్స్ ప్రెసిడెంట్ సాంబమూర్తి, ప్రాజెక్ట్ డైరెక్టర్ కోదండపానీ, బి.ఆనంద్ పాల్గొన్నారు. రిసోర్సు పర్సన్‌లుగా రామకృష్ణ, ధర్మారావు, సిద్ధు, నవీన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు హిరమండలం, సారవకోట, పాతపట్నం, మెళియాపుట్టి మండల పరిధిలోని గ్రామాల నుంచి 40 మంది యువత పాల్గొన్నారు. ఈ విధంగా 82 గ్రామాల యువతకు విడతల వారీగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. గ్రామాల్లో యువత అవగాహన జరగాలి తద్వారా వారు వారి గ్రామాలను అభివృద్ధి చేసుకొనుటలో భాగస్వాములు అవ్వాలన్నది మా ఉద్దేశమని ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జె.వి.రమణ వివరించారు.


శ్రీకాకుళం వార్త 25


# అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

ఇచ్ఛాపురం, డిసెంబర్ 16, ప్రభాతవార్త



అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు ను పరిష్కరించాలని ఎమ్మెల్యే బెం దాళం అశోక్ అన్నారు. స్థానిక బస్టాండ్‌లో మూడు రోజులుగా రిలే నిరాహారదీక్ష చేస్తున్న అంగన్వాడీలకు ఎమ్మెల్యే అశోక్ సంఘీభావం తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు, బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, నందికి జాని, సాడి సమదేవరెడ్డి, కాళ్ల జయదేవ్‌యాదవ్, రెయ్యి జాని, కౌన్సిలర్లు పత్రి తవిటయ్య, కాళ్ల దిలీప్‌యాదవ్, పొందల కృష్ణారావు, రామారావు, బి.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా రిలయన్స్ హెల్త్ గ్లోబల్ ఆవిష్కరణ

సరుబుజ్జిలి, డిసెంబర్ 16, ప్రభాతవార్త

రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్‌బిఐసిఎల్) రిలయన్స్ హెల్త్ గ్లోబల్ అనే హెల్త్‌కేర్ పాలసీని ప్రారంభించినట్లు రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ సీఈఓ రాకేష్ జైన్ తెలిపారు. భారతీయులకు గ్లోబల్ హెల్త్‌కేర్‌ను అందుబాటులోకి తీసుకు రావడానికి రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పాలసీ హెల్త్ అసమానమైన పీచర్లను కలిగి ఉందన్నారు. ఆరోగ్య బీమా ఆఫర్ల ల్యాండ్ స్కేప్‌ను పునర్నిర్వచించిందని తెలిపారు. క్యాన్సర్, బైపాస్ సర్జరీ వంటి క్లిష్టమైన అనారోగ్యాలతో సమా విదేశీ చికిత్స కోసం దాని సమగ్ర కవరేజీకి మించి ఈ పాలసీ దాని అసాధారణమైన దేశీయ కవరేజీకి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. అపరితమైన మొత్తం బీమాతో ఇది పాలసీదారులకు అసమానమైన భద్రత, మనశ్శాంతిని అందిస్తూ ఆరోగ్య బీమా నమూనాను పునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట,
శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532284

**స్వాధీనత నోటీసు**
(రూల్-8(1))(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు & హామీదారులు : 1) శ్రీ కొఠారి చండి ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ బదే తిరుపతి రావు, తండ్రి. లేటు గోపాల్,** డి.నెం.1-141, పూండి, పూండి కాశీబుగ్గ రోడ్డు, వజ్రపు కొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532220. **2) శ్రీ బదే తిరుపతి రావు, తండ్రి. లేటు గోపాల్, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ శ్రీ కొఠారి చండి ట్రేడర్స్,** డి.నెం.1-210, పాత కాలనీ, కవిటి అగ్రహారం గ్రామం, నందిగాం మండలం, శ్రీకాకుళం జిల్లా వారు **తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.8,12,684.31 పై (అక్షరాల ఎనిమిది లక్షల పన్నెండు వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) మరియు తేది.30.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.05.10.2023 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.15.12.2023 న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.29.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.8,12,684.31 పై (అక్షరాల ఎనిమిది లక్షల పన్నెండు వేల ఆరు వందల ఎనభై నాలుగు రూపాయల ముప్పై ఒక్క పైసలు మాత్రమే) మరియు తేది.30.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**స్థిరాస్తి వివరములు**

**భాగం-1 :** అన్ని నిల్వలు మరియు రావలసినవి బ్యాంకుకు హైపోథికేటెడ్ చేయబడినవి.

**భాగం-2 :** శ్రీకాకుళం జిల్లా, నందిగాం మండలం, కవిటి అగ్రహారం గ్రామంమరియు పంచాయితీ వద్ద గల పట్టా నెం.207, అసెస్‌మెంట్ నెం.234, డోర్ నెం.1-20, సర్వే నెం.132/9 లోని 280 చ॥గ॥లు విస్తీర్ణం గల స్థలం నందు నిర్మించబడిన ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ నివాసయోగ్యమైన భవనం **శ్రీ బదే తిరుపతి రావు, తండ్రి. బి. గోపాల్ లేటు గారికి చెందిన దస్తావేజు నెం.522/2016, తేది.18.02.2016** ప్రకారం **హద్దులు : తూర్పు :** దర్రపు యెరుకులు గారి స్లాబ్ ఇల్లు, **పడమర :** బాడె అప్పారావు గారి స్లాబ్ ఇల్లు, **ఉత్తరం :** వీధి రోడ్డు, **దక్షిణం :** హక్కుదారులు వదిలిన 3 అ॥ల వెడల్పు గల రోడ్డు.

తేది : 15.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సోంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
సోంపేట బ్రాంచ్ (00964), మెయిన్ రోడ్డు, సోంపేట,
శ్రీకాకుళం జిల్లా, ఆం.ప్ర-532284

**స్వాధీనత నోటీసు**
(రూల్-8(1))(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆక్టు 2002 ప్రకారము & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 3తో చదివే సెక్షన్ 13(12) ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీతలు & హామీదారులు : 1) మెస్సర్స్ శ్రీ రామ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : హరికృష్ణ గొరకల,** అల్లిమెరక గ్రామం, రంగోయి పోస్ట్, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా. **2) శ్రీ హరికృష్ణ గొరకల, ప్రొప్రయిటర్ : మెస్సర్స్ శ్రీ రామ ట్రేడర్స్,** కోదండ రామ కాంప్లెక్స్, షాప్ నెం.4, హరిపురం, మందస మండలం, శ్రీకాకుళం జిల్లా వారు **తేది.28.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,95,690.94 పై (అక్షరాల ఐదు లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల తొంభై రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **తేది.05.10.2023 న డిమాండ్ నోటీసును** జారీ చేసినారు.

ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 8తో చదివే సదరు చట్టంలో సెక్షన్ 13(4) ప్రకారము **తేది.15.12.2023 న** దిగువ పేర్కొన్న ఆస్తిని **నిర్మాణాత్మకంగా స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు(ల)కు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవి అయినా **తేది.28.09.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,95,690.94 పై (అక్షరాల ఐదు లక్షల తొంభై ఐదు వేల ఆరు వందల తొంభై రూపాయల తొంభై నాలుగు పైసలు మాత్రమే) మరియు తేది.29.09.2023** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్యవడ్డీ మరియు ఇతర అయిన ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్ (కోడ్ : 00964), శ్రీకాకుళం జిల్లా** వారి చార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తి విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

**స్థిరాస్తి వివరములు**

**భాగం-1 :** అన్ని నిల్వలు మరియు రావలసినవి బ్యాంకుకు హైపోథికేటెడ్ చేయబడినవి.

**భాగం-2 :** శ్రీకాకుళం జిల్లా, మందస మండలం, బలిగం పంచాయితీలోని, బలిగం గ్రామం, మందస ఎస్‌ఆర్‌ఓ వద్ద గల 111.1111 చ॥గ॥లు లేదా 93.3333 చ॥మీ॥లు విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా 1000 చ॥అ॥లులోని నిర్మాణంతో ఉన్న డి.నెం.2-4 తో గల ఆర్‌సిసి స్లాబ్ ఇల్లు **శ్రీ హరికృష్ణ గొరకల గారి పేరున ఉన్న రిజిష్టర్ డీడ్ నెం.1019/2015, తేది.04.11.2015** ప్రకారం **హద్దులు : తూర్పు :** రైల్వే డిపార్ట్‌మెంట్ యొక్క ఖాళీ స్థలం, **పడమర :** రాజమార్గం రోడ్డు, **ఉత్తరం :** తలగాన రామమూర్తి గారి ఇల్లు, **దక్షిణం :** ధర్మాన మహాలక్ష్మీ గారి టిన్ రేక్ ఇల్లు.

తేది : 15.12.2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : సోంపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సోంపేట బ్రాంచ్

17-12Pg10exHMNWJQER:Layout 1 1/1/02 5:55 AM Page 1



# ఒకే ఇన్నింగ్స్‌లో విజయం సాధించిన ఉమన్ ఇండియా



## ఇంగ్లండ్‌పై 347 పరుగుల భారీ తేడాతో విక్టరీ

**న్యూఢిల్లీ:** మహిళల క్రికెట్‌లో టీమిండియా తన పట్టుకొనసాగిస్తోంది. 17 ఏళ్లుగా ఓటమిలేని జట్టుగా కొనసాగుతోంది. ఇంగ్లండ్‌జట్టుపై సొంతగడ్డపై జరిగిన ఏకైక టెస్ట్‌లోకూడా భారీ విజయం సాధించింది. ముంబై వేదికగా శనివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో సమిష్టిగా చెలరేగిన టీమిండియా 347 పరుగుల భారీ తేడాతో గెలిచింది. మహిళల క్రికెట్ చరిత్రలోనే భారీ పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ విజయాన్ని భారత ఆటగాళ్లు వినూత్న రీతిలోసంబరాలు చేసుకున్నారు. ట్రోఫీతో ఫోటోలు దిగే సమయంలో విభిన్నంగా సెల్ఫీలు తీసుకుని ట్రెండింగ్‌లోనిలిచారు. జెమీమా రోడ్రిగ్స్ నేలపై పడుకుని సెల్ఫీ తీయడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఏకైక మ్యాచ్ విజయానంతరం ట్రోఫీ అందుకుని నేరుగా జట్టులోకి కొత్తగా వచ్చిన అరంగేట్ర ప్లేయర్‌కు అందించింది. 2007 టి20 ప్రపంచకప్ విజయానంతరం టైటిల్ అందుకున్న అప్పటి కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ తీసుకెళ్లినేరుగా యువ ఆటగాళ్లకు ఇచ్చాడు. అప్పటినుంచి ప్రతి కెప్టెన్ టైటిల్ తీసుకెళ్లి టీమ్‌లోనియువ ఆటగాళ్లకు అందిస్తొన్నారు. 479 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ జట్టును దీప్తిశర్మ 32/4, పూజావస్త్రాకర్ 23/3, రాజేశ్వరి గైక్వాడ్ 20/3 వికెట్లు తీయడంతో 131 పరుగులకే కుప్పకూలింది. ఒక్కసెషన్‌లోనే ఇంగ్లండ్ ఆలౌట్ కావడం గమనార్హం. ఒకే ఒక్క సెషన్‌లోప్రత్యర్థిని ఆలౌట్‌చేసిన జట్టుగా భారత్ రికార్డ్ సాధించింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో ఛార్లీడీన్ 33 బంతుల్లో 3 ఫోర్లతో 20 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. మొదట బ్యాటింగ్‌చేసిన హర్మన్‌సేన తొలి ఇన్నింగ్స్‌లోనే 428 పరుగుల భారీస్కోర్ చేసింది. అరంగేట్రప్లేయర్ సతీశుభా 69, జెమీమా రోడ్రిగ్స్ 68, యస్తికా భాటియా 66వ, దీప్తిశర్మ 67 అర్ధసెంచరీలతో చెలరేగిపోయారు.




# సన్‌రైజర్స్ జట్టులోకి రోహిత్‌శర్మ?

**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌నేపథ్యంలోకెప్టెన్‌ను మారుస్తూ ముంబై ఇండియన్స్ తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంశం అయింది. రోహిత్‌శర్మను తప్పించి పాండ్యాను కొత్తకెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ ప్రకటించడంతో రోహిత్‌ఫ్యాన్స్ సుమారు నాలుగు లక్షలమందివరకు ముంబయి ఇండియన్స్ సోషల్‌మీడియా హ్యాండిల్‌ను అన్‌ఫాలోచేశారు. కొందరయితే జట్టు జెర్సీ, క్యాప్‌లను తగలబెడుతున్నారు. రోహిత్‌శర్మ ముంబయి జట్టునుంచి తప్పుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల అభిమానులు కొంతమందికూడా తెరపైకి తెచ్చారు. రోహిత్ ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి వచ్చేయాలని కోరుతున్నారు. ఆరంభంలో రోహిత్ హైదరాబాద్ జట్టు డెక్కన్ ఛార్జర్స్‌తోనే ఆడాడు. 2009లో టైటిల్ గెలవడంలోకూడా రోహిత్‌కీలకపాత్రపోషించాడనిగుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీకి కెప్టెన్ అవసరం ఉందని, రోహిత్ జట్టులోకి వస్తే తిరుగుండదని పోస్టులు వెల్లువెత్తిస్తున్నారు. సన్‌రైజర్స్‌మేనేజ్‌మెంట్‌కూడా రోహిత్‌తో సంప్రదింపులు జరపాలనికోరుతున్నారు. సన్‌రైజర్స్‌ను రోహిత్ అంగీకరిస్తాడా అంటే అవునని చెప్పలేం. రోహిత్‌ను సంప్రదించాకేహార్దిక్‌కు కెప్టెన్సీ ఇచ్చినట్లు ముంబయి మేనేజ్‌మెంట్ తెలిపింది. పాండ్యా ట్రేడింగ్‌ద్వారానుంచి కెప్టెన్‌గాప్రకటించేవరకూ ప్రతి విషయం రోహిత్‌కు తెలుసునని ఆతడితో మాట్లాడామని చెప్పింది. అందువల్ల ముంబయి జట్టును వీడి సన్‌రైజర్స్‌లోకి రోహిత్ ప్రాధాన్యత ఇవ్వబోడనికూడా భావించలేమని కొందరు రోహిత్ ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. తన చివరిమ్యాచ్ ముంబయి ఇండియన్స్‌తోనే ఆడతానని కూడా రోహిత్ గతంలో చెప్పాడు. అవసరమైతే ఐపిఎల్‌నుంచి తప్పుకుంటాడేమోకానీ ఫ్రాంచైజీ మారడని రోహిత్ వీరాభిమానులు నెట్టింట కామెంట్లు హోరెత్తించారు.

# ఆసీస్ తొలిటెస్ట్ మ్యాచ్‌లోనే బాబర్ ఘోర వైఫల్యం



**పెర్త్:** ఆస్ట్రేలియాతో తొలిటెస్ట్ సందర్భంగా పాకిస్తాన్ జట్టు మాజీ కెప్టెన్ బాబర్ ఆజమ్ విఫలం అయ్యాడు. స్థాయికి తగినట్లు రాణించలేక విమర్శలు ఎదుర్కొంటున్నాడు. భారత్ వేదికగా వన్డే ప్రపంచకప్ 2023లో పాక్ ఘోర ఓటమి నేపథ్యంలో బాబర్ కెప్టెన్సీనుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే. మూడు ఫార్మాట్లలోను కెప్టెన్‌గా నిష్క్రమించాడు. ఆతడి స్థానంలో టెస్టుకెప్టెన్‌గా షాన్ మసూద్, టి20 నాయకుడుగా షాహీన్‌అఫ్రిదిలు బాధ్యతలు చేపట్టారు. ఈ నరకములో కెప్టెన్ మార్పు తర్వాత పాక్‌జట్టు తొలిసారి ఆసీస్ పర్యటనకువెళ్లింది. తొలిఇన్నింగ్స్‌లో ఆసీస్ 113.2 ఓవర్లలో 487 పరుగులకు ఆలౌట్ అయింది. ఓవర్‌నైట్ స్కోరు 346/5తో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆసీస్ 141 పరుగులు జోడించి మిగిలిన ఐదు వికెట్లుకోల్పోయింది. ఈక్రమంలో శనివారం మూడోరోజు ఆటసందర్భంగా పాకిస్తాన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన బాబర్ 54 బంతుల్లో 21పరుగులుమాత్రమే చేసి ఔట్ అయ్యాడు.మిచెల్ మార్ష్ బౌలింగ్‌లో అలెక్స్ కారెయ్‌కి క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌చేరాడు. ఈనేపథ్యంలో ఆతడి బ్యాటింగ్ తీరుపై మరోసారి విమర్శలు వస్తున్నాయి. ఆసీస్ పాక్ మ్యాచ్‌కు కామెంట్రీ ఇస్తున్న పాక్ దిగ్గజ పేసర్ వసీం అక్రమ్ సైతం బాబర్‌ప్రదర్శనపై పెదవి విరిచాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది.

## వన్డేవరల్డ్‌కప్‌కు ముందే కెప్టెన్సీ మార్పుపై రోహిత్ లీక్

**ముంబయి:** రోహిత్‌శర్మను కెప్టెన్‌గా మారుస్తారన్న అంశానిసిన ప్రపంచకప్‌కుముందే రోహిత్ శర్మ చెప్పాడు. వన్డే ప్రపంచకప్‌కు ముందే రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పుపై ముంబయి ఇండియన్స్ చెప్పేసిందని తెలుస్తోంది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్రాంచైజీ రోహిత్‌శర్మకు కెప్టెన్సీ మార్పు వెల్లడించిందని తెలుస్తోంది. దీనితో పాండ్యా సారథ్యంలో ఆడేందుకు రోహిత్‌కూడా అంగీకరించినట్లు తెలుస్తోంది. ముంబయి ఇండియన్స్ జట్టు తమ జట్టు మాజీ ప్లేయర్ హార్థిక్ పాండ్యాను దక్కించుకోవాలనిభావించగా ఆతడిని సంప్రదించింది. తనకు జట్టు పగ్గాలు ఇస్తేనే వస్తానని కండిషన్ పెట్టడని సమాచారం. ముంబయి ఇండియన్స్ ఆతడిని కొనుగోలుచేసిన దానికంటే రెట్టింపు మొత్తం డిమాండ్‌చేసిందని, అయినా సిద్ధంఅయి ముంబయి మేనేజ్‌మెంట్ గుజరాత్‌టైటాన్స్‌కు ఇచ్చేందుకు ఒప్పుకుంద ని తెలుస్తోంది. అలాగే రోహిత్‌నుద్దేశించి ముంబయి ఇండియన్స్‌కూడా పోస్టుపెట్టింది. 2013లో జట్టుకెప్టెన్‌గా వచ్చావు. నువ్వు అప్పుడు ఒక్కటేఅడిగావు. మావైనమ్మకం ఉంచం డి అని నువ్వుమాకు చెప్పావు.నీ కెప్టెన్సీలో ఐదు ఐపిఎల్‌ట్రోఫీలు, ఒక ఛాంపియన్‌ట్రోఫీని అందించావు. ధన్యవాదాలు కెప్టెన్ రోహిత్‌శర్మ అని ట్వీట్‌చేసింది.

# వన్డేసిరీస్‌కు సంజూశాంసన్ ఎంట్రీ



**జోహాన్స్‌బర్గ్:** దక్షిణాఫ్రికాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు సంజూశాంసన్ బరిలోకి దిగుతున్నాడు.ఆదివారం మధ్యాహ్నం జరిగే ఈ మానయచ్‌లో భారత ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్ సంజూశాంసన్‌లు బరిలోకి దిగుతారని అంచనా. ఫస్ట్‌డౌన్‌లో తెలుగుతేజం తిలక్‌వర్మ, నాలుగో స్థానంలోశ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌కు వస్తారు. చాలా రోజుల తర్వాత టీమిండియా పిలుపు అందుకున్న వెటరన్ వికెట్‌కీపర్ సంజూశాంసన్ ఈసిరీస్‌తో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. సంజూతోపాటు యుజ్వేంద్రచాహల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్‌పటేల్‌లు వన్డేసిరీస్‌కు ఎంపికయ్యారు. దక్షిణాఫ్రికా పర్యటనలో టి20 సిరీస్‌ను 1-1తో సమం చేసిన టీమిండియా వన్డే ఫార్మాట్‌కు సిద్ధం అవుతోంది. కొంతమంది ఆటగాళ్లకు రెస్ట్ ఇచ్చారు. సూర్యకుమార్‌యాదవ్, ఇషాన్‌కిషన్, శుభ్‌మన్‌గిల్‌తోపాటు రవిబిష్ణోయ్, జితేశ్‌శర్మలకు వన్డేసిరీస్‌నుంచి విశ్రాంతినిచ్చారు. దీనితో టీమ్‌ను కెఎల్‌రాహుల్ నడిపిస్తున్నాడు. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌కూడా ఈ సిరీస్‌కు దూరంగా ఉంటాడు. విక్రమ్‌నాథోడ్‌పర్యవేక్షణలో రాహుల్‌సేన ఈ వనేనడ సిరీస్ ఆడే అవకాశాలున్నాయి. జట్టులోకొత్త ఆటగాళ్లు ఉన్ననేపథ్యంలో తుదిజట్టుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక టీమ్‌లో ఐదో ప్లేస్‌లో వికెట్‌కీపర్‌కమ్ కెప్టెన్ రాహుల్ ఉంటాడు. ఆరోస్థానంలో నయా హిట్టర్ రింకూసింగ్, స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్‌పటేల్, స్పెషలిస్టు స్పిన్నర్లుగా కుల్దీప్‌యాదవ్ బరిలోకి వస్తున్నారు. యుజ్వేంద్రచాహల్‌ను ఆడించాలనుకుంటే కుల్దీప్ యాదవ్‌ను పకనకనపెట్టాల్సి ఉంటుంది. కానీచివరి టి20లో కుల్దీప్‌యాదవ్ ఐదు వికెట్లతో సత్తా చాటాడు. పేసర్లుగా ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్, అర్షదీప్‌సింగ్ ఆడతారు. తన తండ్రి అనారోగ్యం కారణంగా దీపక్‌చాహర్ ఈ సిరీస్‌నుంచి తప్పుకున్నాడు. ఇక భారత్ వన్డేజట్టులో రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్‌వర్మ, రజత్ పటీదార్, రింకూసింగ్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, సంజూశాంసన్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్,యుజ్వేంద్రచాహల్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్,అర్షదీప్‌సింగ్ ఆకాశ్‌దీప్ తదితరులున్నారు. కొత్తకోచింగ్ స్టాఫ్‌గా సితాన్షుకోటక్, బౌలింగ్‌కోచ్ రాజీబ్‌దత్తా, పీల్డింగ్‌కోచ్ అజయ్‌రాత్రాలతోకూడిన ఇండియా ఏ కేటగిరీ కోచింగ్ స్టాఫ్ వన్డేసిరీస్‌కు అందుబాటులోకి వస్తోంది.

# పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 నిర్వహణకు సంబంధించి భారత్‌పాక్‌లమధ్య చాలా వివాదాలే నడిచాయి. బిసిసిఐ టీమిండియాను పాక్‌కు పంపించేందుకు నిరాకరించింది. తర్వాతకొన్ని మ్యాచ్‌లు మాత్రమే పాకిస్థాన్‌లోజరిగాయి. ఇపుడు ఛాంపియన్స్ న్స్‌ట్రోఫీ 2025పైనా నీలినీడలు కమ్ముకున్నాయి. ఎందుకంటే పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. దీనికోసం టీమిండియా పాకిస్థాన్‌కువెళుతుందా లేక గతంలో మాదిరిగానే మ్యాచ్‌లు రెండు వేదికలుగా జరుగుతాయా అన్న సందేహాలు పెరిగాయి. అయితే ఐసిసి పాకిస్థాన్ మధ్య ఒప్పందాలు జరిగాయి. ఆతిథ్యంపై పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ప్రకటన చేసింది. దుబాయిలోని ఐసిసి ప్రధాన కార్యాలయంలో బోర్డుఛైర్మన్ జకా అష్రఫ్, ఐసిసి జనరల్ కౌన్సెల్ జోనాథన్ హాల్‌మధ్య హోస్టింగఖ్ హకునకల ఒప్పందంపైసంతకంచేసినట్లు పీసీబీ వెల్లడించింది. దీనితో ఇపుడు పాకిస్థాన్‌లోనే ఛాంపియన్స్‌ట్రోఫీ జరుగుతుందని నిర్ధారణ అయింది. అయితే టీమిండియా పాల్గొనడంపై బిసిసిఐ మళ్లీకసరత్తులుచేసి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, డిసెంబరు 16:** ఈ వారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శనివారం రూ.450 తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరంలో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,900, ముంబైలో రూ.57,300, ఢిల్లీలో రూ.57,450, కోల్‌కతాలో రూ.57,300, బెంగళూరులో రూ.57,300, కేరళలో రూ.57,300, పుణెలో రూ.57,300, వడోదరలో రూ.57,350, జైపూర్‌లో రూ.57,450, లక్నోలో రూ.57,450, కోయంబత్తూరులో రూ.57,900, నాసిక్‌లో రూ.57,330, మైసూరులో రూ.57,300, బళ్లారిలో రూ.57,300, గురుగావ్‌లో రూ.57,450, నోయిడాలో రూ.57,450గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.490 దిగివచ్చింది. దీంతో చెన్నైలో రూ.63,160, ముంబైలో రూ.62,510, ఢిల్లీలో రూ.62,660, కోల్‌కతాలో రూ.62,510, బెంగళూరులో రూ.62,510, కేరళలోరూ.62,510, పుణెలో రూ.62,510, వడోదరలో రూ.62,560, జైపూర్‌లో రూ.62,660, లక్నోలో రూ.62,660, కోయంబత్తూరులో



రూ.63,160, నాసిక్‌లో రూ.62,540, మైసూరులో రూ.62,510, బళ్లారిలో రూ.62,510, గురుగావ్‌లో రూ.62,660, నోయిడాలో రూ.62,660 వద్ద ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,300, 24 క్యారెట్ల బంగారం ధర 62,510 రూపాయలుగా కొనసాగుతున్నాయి.

# రతన్ టాటాకు బెదిరింపు కాల్స్!

**ముంబై, డిసెంబరు 16:** ఈ మధ్యకాలంలో ప్రముఖ వ్యాపార వేత్తలకు బెదిరింపులు వస్తున్నాయి. గతంలో రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీకి కూడా బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. అయితే ముంబై వేదికగా మరోసారి ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణానికి ముప్పు ఉందని కాల్స్ వచ్చిన విషయం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తు తెలియని వ్యక్తి నుంచి కాల్ వచ్చినట్లు తెలుస్తోంది. కాల్ చేసిన వ్యక్తి రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని చెప్పినట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఆయనకు భద్రత పెంచాలని లేకుంటే సైరస్ మిస్త్రీలాగే అవుతుందని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తోంది. సైరస్ మిస్త్రీ టాటా సన్స్‌కు మాజీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. గత యేడాది అహ్మదాబాద్ నుంచి ముంబై వస్తుండగా రోడ్డు ప్రమాదానికి గురై మరణించారు. ఈ వారం ప్రారంభంలో ఈ ఘటన చోటు చేసుకుంటే, మూడు రోజుల ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు ముంబై పోలీసులు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.



వెంటనే రతన్ టాటా భద్రతను పెంచేందుకు చర్యలు ప్రారంభించారు. ఆయన ఇంటి పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. రతన్ టాటాకు ప్రాణ హాని ఉందని పోలీసులకు వచ్చిన కాల్‌ని ట్రేస్ చేశారు క్రైం బ్రాంచ్ పోలీసులు. అయితే ఈ కాల్ కర్ణాటక నుంచి వచ్చినట్లు తెలిసింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకుని ముంబైకి తీసుకొచ్చారు. అతనిని విచారించగా పుణెకు చెందిన వాడిగా గుర్తించారు. నిందితుడు మానసిక సమస్యతో బాధపడుతున్నట్లు తెలుసుకున్నారు.

# వాణిజ్యం

## భారీగా పెరిగిన విదేశీ కరెన్సీ నిల్వలు

**ముంబై, డిసెంబరు 16:** భారత విదేశీ నిల్వలు భారీగా పెరిగాయని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. ఆర్‌బిఐ విడుదల చేసిన డేటా ప్రకారం, ఈ నెల 8వ తేదీ నాటికి విదేశీ నిల్వలు 2.816 బిలియన్ డాలర్లు పెరిగి 606.859 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పేర్కొంది. గడచిన యేడాది నుంచి అంతర్జాతీయ పరిణామాల కారణంగా భారత కరెన్సీ రూపాయిపై ఒత్తిళ్లు పెరగడంతో విదేశీ నిల్వలు క్షీణించాయి. అనంతర పరిణామాల్లో ఈ నెల మొదటి వారానికి విదేశీకరెన్సీ ఆస్తులు 3బిలియన్ డాలర్లు పెరిగి 536.699 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని ఆర్‌బిఐ వెల్లడించింది. యూరో, యెన్, పౌండ్ వంటి ఇండెక్స్‌లలో ఒడుదుడుకుల కారణంగా భారత విదేశీ కరెన్సీ ఆస్తులపై ప్రభావం కనిపించిందని ఆర్‌బిఐ వివరించింది. కాగా 2021 అక్టోబర్‌లో విదేశీ కరెన్సీ నిల్వలు ఆల్‌టైమ్‌గరిష్టం 645బిలియన్ డాలర్లుగా నమోదైన విషయం విదితమే.



# ఆపిల్ యూజర్లకు కేంద్రం అలర్ట్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ఇటీవల శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీచేసిన విషయం విదితమే. తాజాగా ఆపిల్ ఉత్పత్తులకు కూడా ఇదే తరహాలో హై-రిస్క్ అలర్ట్ ఇచ్చింది. ఈ కంపెనీకి చెందిన పలు ఉత్పత్తుల్లో



సెక్యూరిటీ లోపం ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ, కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. దీనివల్ల యూజర్ల వ్యక్తిగతడేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. యూజర్లు వెంట నే తమ ఉత్పత్తులను లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. ఐఫోన్, ఆపిల్ వాచ్, మ్యాక్ బుక్, ఐపాడ్, ఆపిల్ టివి ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్‌లో ఈ భద్రతా పరమైన లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'ఆపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీనివల్ల హ్యాకర్లు ఆపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితులను అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే ప్రమాదం ఉంది' అని తెలిపింది. ఈలోపాలను హ్యాకర్లు గుర్తించి చొరబడితే వారు సెక్యూరిటీ పరిమి తులను బైపాస్ చేయగలరని, ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారాన్ని దొంగలించగలరని సెర్ట్-ఇన్ పేర్కొంది. ఐఒఎస్, ఐప్యాడ్‌ఒఎస్ 17.2కంటే ముందు వెర్షన్లు, ఐఒఎస్, ఐప్యాడ్ ఒఎస్ 16. 7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ ఒఎస్ సొనోమా 14.2, వెంట్యూరా 13. 6.3, మానిటరీ 12. 7.2, ఆపిల్ టివి ఒఎస్ 17.2. ఆపిల్ వాచ్ ఒఎస్ 10.2, సఫారీ 17.2కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాలను గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది. కాగా ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలోనూ పలు మార్లు ఇలాంటి అలర్ట్‌లు జారీ చేసింది. ఇక రెండురోజుల క్రితం శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కూడా కేంద్రం హెచ్చరికలు జారీ చేసిన విషయం విదితమే. ఆండ్రాయిడ్ 11, 12, 13, 14 ఒఎస్‌తో పనిచేసేశాంసంగ్ ఫోన్లలో భద్రతాపరమైన లోపం ఉందని, దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. కాబట్టియూజర్లు ఫోన్ సెట్టింగ్స్‌లోని అబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్-ఇన్ సూచించింది.

# చరిత్ర సృష్టించిన అదానీ కంపెనీ..


**ముంబై, డిసెంబరు 16:** హిండెన్‌బర్గ్ నివేదిక వల్ల ఈ యేడాది ప్రారంభంలో తీవ్ర ఒడుదుడుకులు ఎదుర్కొన్న అదానీ గ్రూప్, తర్వాత మెల్ల మెల్లగా పుంజుకుంది. భారీ మొత్తంలో ఇన్వెస్ట్‌మెంట్‌ను సమీకరించిన తర్వాత టాప్ స్థానాన్ని తిరిగి దక్కించుకుంది. వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మాత్రం రాకెట్ వేగంతో దూసుకు పోతోంది. అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఓ ఘనత సాధించింది. 2018-2023కి గాను మోతీలాల్ ఓస్వాల్ రూపొందించిన టాప్ 10 వెల్త్ సృష్టికర్తలలో అసాధారణమైన ఫీట్ నెలకొల్పింది. గౌతమ్ అదానీ నేతృత్వంలోని ఈ సంస్థ వరుసగా రెండోసారి ఉత్తమ ఆల్‌రౌండ్ సంపద సృష్టికర్తగా పేరు గాంచింది. అతిపెద్ద వేగవంతమైన, స్థిరమైన ప్రమాణాల ఆధారంగా మోతీలాల్ ఓస్వాల్ ఈ ర్యాంకులను ఇచ్చింది. స్కోర్‌లు టై అయిన చోట స్టాక్ ధర కార్గ్ ద్వారా ఆల్ రౌండ్ ర్యాంకును నిర్ణయించింది. ఈ మేరకు తన 28వ వార్షిక సంపద సృష్టి అధ్యయనానికి సంబంధించిన వివరాలను విడుదల చేసింది. స్టాక్ ధర కనీస బెంచ్ మార్క్‌ను అధిగమించిన కంపెనీలను మోతీలాల్ ఓస్వాల్ పరిగణలోనికి తీసుకుంది. ఆయా సంస్థలు సృష్టించిన సంపద ఆధారంగా అవరోహణ క్రమంలో టాప్ 100 కంపెనీలకు ర్యాంకు ఇచ్చింది. ఈ క్రమంలో వాటి వేగాన్ని కూడా లెక్కలోకి తీసుకుంది. ఈ జాబితాలో



రిలయన్స్ ఇండస్ట్రీస్ వరుసగా ఐదవసారి అతిపెద్ద సంపద సృష్టికర్తగా అవతరించింది.

# మొబైల్ తయారీ రంగంలో 12 లక్షల కొలువులు..

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొబైల్ తయారీ రంగం 50 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ రంగంలో మొత్తం ఎగుమతులు 15 బిలియన్ డాలర్లకు చేరుకుంటాయని కేంద్రమంత్రి తెలిపారు. ఇక దేశంలో మొత్తం ఎగుమతులు లక్ష కోట్ల డాలర్లకు చేరుకోనున్నాయని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. మొబైల్ తయారీ రంగంలో రానున్న రోజుల్లో 12 లక్షల ఉద్యోగాలు రానున్నాయని మంత్రి తెలిపారు. మీడియాతో మాట్లాడిన అశ్విని వైష్ణవ్, భారతదేశం నుంచి ఎగుమతి అవుతున్న కేటగిరీల్లో మొబైల్ ఫోన్స్ నాల్గవ అతిపెద్ద ఎగుమతి కేటగిరీగా ఉంది. వచ్చే యేడాది లేదా రెండేళ్లలో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు మొదటి 2 లేదా 3వ స్థానానికి చేరుకోనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రాసెస్ చేసిన పెట్రోలియం, వజ్రాలు, ఇనుము, ఉక్కు, ఫార్మాస్యూటికల్స్ టాప్5 జాబితాలో ఉన్నాయి. భారతదేశం అక్టోబరు 2022 నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఒక బిలియన్ డాలర్లకు పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగానూ మొదటి 6 నెలల్లో, స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 6.53 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇక 2022-23లో మొత్తం 10.95 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో గణనీయమైన పెరుగుదలకు ఆపిల్ ఇండియా కీలక పాత్ర పోషించింది. మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ 62శాతంగా నమోదయ్యాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో భారతదేశం వేగవంతమైన వృద్ధి సాధించిందని అశ్విని వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం విజయవంతమైందని ఆయన అన్నారు. భారతదేశం మొత్తం ఎగుమతుల్లో 2023 యేడాదికిగాను 775.5 బిలియన్ డాలర్లుగా ఉందని, వీటిలో సరుకుల ఎగుమతులు 450.4 బిలియన్ డాలర్లు కాగా, సేవల ద్వారా 325.4 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.